
జూన్ 2016

వైశాఖము – జ్యేష్ఠము | శాలివాహన శకం 1938   ₹ 5

ఆంధ్రప్రదేశ్



విభజనతో అధోగతి పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి రెండేళ్లుగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం అహరహం చేసిన కృషి ఇప్పుడిప్పుడే ఫలిస్తోంది.

2 వత్సరాలు

ప్రత్యేక సంచిక


నవ్యాంధ్రకి రెండేళ్లు


బాటలు నడచీ, పేటలు కడచీ, కోటలన్నిటిని దాటుకుంటూ...

ప్రభావశీలురతో ముఖ్యమంత్రి మాటామంతీ


ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి చర్చలు


టోక్యోలో జపాన్ ప్రధాని షింజో ఏబెతో భేటీ


ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతో సమాలోచన


మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో ఆత్మీయ సమావేశం



ఆధ్యాత్మిక గురువు జగ్గీవాసుదేవన్‌కు అభివందనం


పెప్సీ కంపెనీ సిఈవో ఇంద్రా నూయితో చర్చలు


యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో ఆలింగనం


మైక్రోసాఫ్ట్ సిఈఓ సత్య నాదెళ్లతో సమావేశం

రెండేళ్ల ప్రస్థానం...



కొత్త రాష్ట్రానికి, కొత్త పాలనకీ ఇది రెండవ వార్షికోత్సవం. అందరి కోసం ఒక్కడై నిలిచిన మూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ఆంధ్రప్రదేశ్

తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రచురితం

సంపుటి 60 సంచిక 12

శాలివాహన శకం 1938 వైశాఖము–జ్యేష్ఠము

కమిషనర్
ఎస్ వెంకటేశ్వర్ ఐఐఎస్

సంపాదకుడు
కందుల రమేష్ బాబు

నిర్వాహక సంపాదకుడు
నున్నా నరేష్

సహ సంపాదకులు
నీరుకొండ ప్రసాద్
జాస్తి గోపాల ప్రసాద్
డబ్బీరు రామకృష్ణ పట్నాయక్

ముఖచిత్రం
రెండేళ్ల ప్రస్థానం

రెండవ కవర్
ప్రముఖులతో ముఖ్యమంత్రి

మూడవ కవర్
ముఖ్యమంత్రి కార్యక్రమాల చిత్రమాలిక

నాల్గవ కవర్
ద్వితీయ వార్షికోత్సవ ప్రకటన

ప్రచురణ
సమాచార, పౌరసంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి.గార్డ్స్
హైదరాబాద్ – 500 028
ఫోన్: 040 – 23300258

రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు
తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవి
కానక్కరలేదు.

రూపకల్పన
కార్తీక్ బీసు

ముద్రణ
కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

www.andhrapradeshmagazine.org
Email: apchiefeditor@gmail.com
www.ipr.ap.nic.in

సంపాదకీయం

పదండి ముందుకు, పదండి తోసుకు..!

అత్యంత దయనీయ పరిస్థితుల్లో 2014, జూన్ 2 న ఏర్పడిన అవశేష ఆంధ్రప్రదేశ్‌కి రెండేళ్లు నిండాయి. అదే నెల 8న పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వానికి అన్నీ గడ్డు పరిస్థితులే. ఎటు చూసినా చిక్కుముడులే. కష్టనష్టాలే. ఆర్థిక పరిస్థితి అనర్థదాయకంగా ఉండటమే కాకుండా, పరిపాలన కొనసాగించడానికి కనీస వసతులు కూడా కొరవడ్డ ఏకైక రాష్ట్రం దేశంలో బహుశా విభజనానంతర ఆంధ్రప్రదేశ్ ఒక్కటే.

ఈ రెండేళ్లలో, శ్రీశ్రీ మాటల్లో చెప్పాలంటే, బాటలు నడచీ, పేటలు కడచీ, కోటలన్నిటిని దాటుకుంటూ ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లింది. అడ్డంకులని అధిగమిస్తూ, సమస్యలను ఎదుర్కొంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఈ ప్రయాణంలో చాలా అడుగులు ముందుకు పడ్డాయి. రాష్ట్రానికి ఇవాళ ఒక దశ, దిశ ఏర్పడ్డాయి.

వెనక్కి తిరిగి చూసుకుంటే, ఈ స్వల్ప కాలంలో వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి అబ్బురపరుస్తుంది. సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదన్న సామెత మరోసారి గుర్తుకు వస్తుంది.

రాష్ట్ర ఆవిర్భావం మన ప్రజలకు మిగిల్చింది దు:ఖమే. ఆ సన్నివేశాన్ని పదేపదే తలచుకోవాల్సిన పనిగానీ, సంబరపడాల్సిన అవసరం కానీ మనకు లేవు. అయితే, ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏం చేసిందో, మదింపు చేసుకోవాల్సిన బాధ్యత ఉంది. మనం సాధించింది చూసి గర్వపడటమే కాదు, ఉత్తేజపడాల్సిన సమయం ఇది.

అందుకే, ఈ నెల ఆంధ్రప్రదేశ్ పత్రిక ప్రత్యేక సంచికగా వెలువడుతోంది. ఈ రెండేళ్లలో రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని అక్షరబద్ధం చేసే ప్రయత్నమిది. ఇంత కొద్ది సమయంలో ఇంత బహుముఖంగా కార్యక్రమాలు చేపట్టడం వెనక ఎంత కృషి దాగి ఉందో, ఈ సంచికను ఒకసారి తిరగేస్తే అవగతమవుతుంది.

ఎంత చేసినా ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. మిగతా రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని ఒక గాట కట్టలేం. మనకున్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా, మిగతా వారికన్నా ఎక్కువ కష్టపడాలి, ప్రణాళికాబద్ధంగా అడుగులు ముందుకు వేయాలి.


ఈ రెండేళ్ల ప్రయాణంలో మనకు ఒక విషయం స్పష్టం. చంద్రబాబుది చేతల ప్రభుత్వం. ఇది తెలుసుకోవడానికి ఒక్క అమరావతి నగర ప్రతిష్ఠాపన చాలు. నవ్యాంధ్రప్రదేశ్‌కిదే పెద్ద భరోసా. ఇప్పుడిక శ్రీశ్రీని తలచుకొని, మనమూ మహాప్రస్థానం చేద్దాం.

మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు, పదండి తోసుకు, పోదాం, పోదాం పైపైకి!

కందుల రమేష్

కందుల రమేష్ బాబు
ఎడిటర్

Printed and Published by RAMESH BABU KANDULA on behalf of Director/Commissioner, Information and Public Relations Dept.; Printed at M/s Caxton Offset Pvt. Ltd., 11.5.416/3, Red Hills, Hyderabad - 500 004; Published at Office of Director/Commissioner , I&PR Dept, Govt of Andhra Pradesh, Samachar Bhavan, AC Guards, Hyderabad - 500028.
Editor: Ramesh Babu Kandula, Ph: 040-23300258.



ఆకట్టుకొనే రీతిలో 'ఆంధ్రప్రదేశ్' పత్రిక

ఆంధ్రప్రదేశ్ పత్రిక చాలా బాగుంటున్నది. ప్రతి ఆర్టికల్ ప్రత్యేకమైన రీతిలో పాఠకులను ఆకట్టుకొనే విధంగా తీర్చిదిద్దుతున్నారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్న వ్యాసం చదివి సంతోషపడ్డాము. అమరావతిని అందంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయం. గన్నవరం రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంపునకు ఆయన స్వయంగా సూచనలు ఇవ్వడంపై ప్రచురించిన వ్యాసం బాగుంది.

– తాటికోల పద్మావతి, గుంటూరు

ఏపీ అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం చంద్రబాబు అభినందనీయులు

నవ్యాంధ్రప్రదేశ్‌లో నూతనంగా పెద్దఎత్తున చేపడుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రమే మారుతుంది. మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనీయులు. అభివృద్ధి మంత్రం జపిస్తూ, అన్ని రంగాలలో సాటిలేని మేటిగా ఆంధ్రప్రదేశ్‌ను అత్యున్నత శిఖరంపై వుంచటానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దేశానికే ఆదర్శనీయుడుగా నిలబడటం తెలుగువారి అదృష్టం. ఇలాంటి పుత్రుడిని కన్న వీరి తల్లిదండ్రులు ఎంతో ధన్యులు.

– గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం

'నీటిబొట్టు కోటిపట్టు'

గాలి తర్వాత 'నీరు' అత్యవసరమని ఏనాడో గుర్తింపబడింది. నీటిబొట్టు కోటిపట్టు అన్న నినాదాన్ని సాకారం చేయడానికి రాష్ట్రంలో ఇంకుడు గుంటలు తవ్వకానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయం. ముఖ్యమంత్రి చంద్రబాబు మేధస్సు నుంచి ఇంకుడు గుంతలు లక్షల్లో తవ్వాలన్న ఆలోచన అమలవడంతో వాటి ఫలాలు సామాన్యులకు అందుతాయని ఆశిద్దాం. ప్రజోపకార్యాలకు 45 పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోంది. నీరు, విద్యుత్ ఇస్తే చాలు ప్రజలకు అంతకుమించిన మేలు మరేముంటుంది.

– వాస్తు రామచంద్ర, రాంజీనగర్, నెల్లూరు

విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో సీఎం సిద్ధహస్తులు

రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం ప్రాకులాడటం వృథా. కేంద్రం రూ.49 వేల కోట్లు ఇస్తే చాలు. నవ్యాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతర శ్రమ అనన్య సామాన్యం. విదేశీ పెట్టుబడిదారులను రాష్ట్రానికి తీసుకొని రావడంలో ఆయన సిద్ధహస్తులనడంలో సందేహం లేదు. జూన్ నాటికి అమరావతి రాజధానిలో తాత్కాలిక సచివాలయం సిద్ధం అవుతోంది. అలాగే ప్రగతిశీలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో నూతన అమరావతి నిర్మాణం దిగ్విజయంగా సాగడానికి ఆయనకు అందరి ఆశీస్సులు లభిస్తాయని భావిద్దాం.

– దాసరి సుబ్బారావు, తెనాలి

రైతులకు మేలు– ఎనర్జీ ఎఫీషియెన్సీ పంపు సెట్లు

వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో 15 లక్షల పంపు సెట్ల స్థానంలో ఎనర్జీ ఎఫీషియెన్సీ పంపు సెట్లను ఉచితంగా అందజేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. గత పదేళ్ళకాలంలో నిర్లక్ష్యం మూలంగా రాష్ట్రంలో నెలకొన్న కరవును అధిగమించేందుకు ప్రయత్నించడం, సంక్షోభాల్లోను తానెలా పని చేస్తానో, ఫలితాలు సాధిస్తానో నదుల అనుసంధానం చేసి చూపించిన ఘనత చంద్రబాబుది.

– పి. సుబ్బారావు, వీరవరం


ఎస్ వెంకటేశ్వర్

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ కొత్త కమిషనర్‌గా ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసుకు చెందిన ఎస్ వెంకటేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ విధులతో పాటు, చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్‌గా, సమాచార శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా కూడా వెంకటేశ్వర్ వ్యవహరిస్తారు.

'ఆంధ్రప్రదేశ్' ఏడాది చందా 50 రూపాయలే

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును 'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్' పేరిట పంపాలి. (మీరు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసుకునేట్లయితే, బ్యాంకు నిబంధనల ప్రకారం రూ. 60 కి డిడి పంపాలి.) తమ పూర్తి చిరునామాను, తాము 'ఆంధ్రప్రదేశ్ ' పత్రికను ఏ భాషలో కోరుకుంటున్నారో కూడా ఆ మనియార్డరులో రాయాలి. ఆ మనియార్డర్‌ను ఈ క్రింది చిరునామాకు పంపాలి.


అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి.గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ – 500 028. చందాదారులు తమ చిరునామా మార్పు, కాపీలు అందకపోవడం గురించి ఈ ఫోన్ నెంబరుకు కాల్ చేసి వివరాలు కనుక్కోవచ్చు: 91-9989662462.

రచయితలకు గమనిక

'ఆంధ్రప్రదేశ్' పత్రికపై అభిమానంతో రచనలను పంపుతున్న రచయితలు రచనతోపాటు తమ బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజీ ఫోటో కాపీ గానీ, బ్లాంక్ చెక్కు కొట్టేసి పంపితేనే, ప్రచురితమైన రచనలు పారితోషికం ఆయా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని అకౌంట్స్ అధికారి తెలియజేస్తున్నారు. రచయితలూ, రచయిత్రులు దీని ప్రాధాన్యత గ్రహించి, మాతో సహకరించవలసిందిగా కోరుకుంటున్నాం.

– సంపాదకులు

ఆంధ్రప్రదేశ్ (తెలుగు, ఇంగ్లిష్) పత్రికను పాఠకులు ఇంటర్నెట్‌లో **www.andhrapradeshmagazine.org** లో కూడా చదువుకోవచ్చు.



రెండేళ్ళ ప్రయాణం... దిగ్విజయ ప్రస్థానం

చంద్రబాబు పాలన అద్వితీయం

కొత్త రాష్ట్రానికి, కొత్త పాలనకీ ఇది రెండవ వార్షికోత్సవం. తొలి నాళ్లలోనే విభజన నాటి దుర్భర దృశ్యం మారింది. నవ్యాంధ్రకి దిశ, దశా నిర్దేశం జరిగింది. దానికి ముందూవెనకలున్నాయి; వాటి వెనక కష్టసుఖాలున్నాయి; ఆకాంక్షలు ఆలోచనలై, ఆనక భూమార్గం పట్టి ఆచరణలైన సాధకబాధకాలున్నాయి. ఆ ఆశయం వైపు నవ్యాంధ్రని నడిపించిన స్ఫూర్తి, అందరి కోసం ఒక్కడై నిలిచిన మూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.



రోజుకు 18 గంటల పైగా సడలని చైతన్య స్ఫూర్తిగా పనిచేసే చంద్రబాబు, మొక్కవోని పట్టుదల, సడలని సంకల్పబలం, విరామమెరగని కార్యకర్తృత్వం కలగలిసి ఐదుకోట్ల మంది ఆంధ్రుల్ని, అశేష ప్రవాసాంధ్రుల్నీ ఉద్రూతలూగించడమే కాదు, స్వపక్ష విపక్ష నేతల్ని, దేశ విదేశ ప్రముఖుల్నీ కూడా సంభ్రమాశ్చర్యాలకి గురిచేశాయి.

ఆమె ఆంధ్ర మాత, మన తెలుగు తల్లి.

ఆయన ఆమె ముద్దుబిడ్డ, మన అధినేత.

అది–

తొలినాళ్లలో ఆమె అవశేషాంధ్రగా నిలిచిన నిస్సహాయ దృశ్యం.

నేనున్నానంటూ ఆయన కొండంత భరోసాలా నిలిచిన అసహాయ సన్నివేశం.

రెండేళ్లు గడిచాయి. దశాబ్దాల అంగలతో దాటి వెళ్లిపోయే కాలానికి రెండు సంవత్సరాలకి ఏమంత ప్రాధాన్యం ఉంటుంది?

కానీ, మన వరకూ ఈ రెండేళ్లూ అతి కీలకం. కదం తొక్కి పదం పాడినట్టు ప్రతిరోజూ నవ చైతన్యం.... ప్రతి అడుగూ ఒక ముందంజ!

చరిత్రకి ఎన్ని నూతన అధునాతన నిర్వచనాలు చేసినా, అది నిన్నటి తలపోతల చిట్టా. కానీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో సాగుతున్న ఈ రెండు సంవత్సరాల నవ్యాంధ్రలో ప్రతి సందర్భం– చరిత్రకి కొత్త చేర్పు, ప్రతి విజయం నవ సంకలనం, ప్రతి పుట అపురూపం!

రాజధాని అమరావతికి దిశ–దశ... వనరుల పెంపులో దేశానికి విసిరిన సవాల్ ... పెట్టుబడుల వరద... దాన్నంటే ఉరుకుతున్న ఉపాధి ఉత్పాతం... వ్యవసాయం లాభదాయకం... వికేంద్రీకరణతో అధికారం పందేరం.. పేదవారి లోగిళ్లలో సాంకేతిక దీపశిఖ... విశ్వవిద్యాలయాలతో విద్యాసుగంధం.. సంస్కృతిని దాటని నాగరికత... కరవుని చూడని పాలన... పాలనలో పారదర్శకత... అభివృద్ధి కాంక్ష... సంక్షేమానికై దీక్ష ...వాణిజ్యానికి అనుకూలం..... పర్యాటకానికి స్వర్గధామం!

– కొత్త బంగారు లోకంలో అన్నీ ఉదంతాలే.... అన్నీ ఉల్లాసాలే....


ఆంధ్రులుగా వర్తమాన చరిత్రకి సాక్షులు కావడం కాదు మన అసలు అదృష్టం, ఈ నవీన ఇతిహాసంలో పాత్రలు కావడం... అందులో అంతర్భాగం కావడమూ.

అడుగడుగునా విజయ ప్రస్థానం ఆయనది.

రోజుకు 18 గంటల పైగా సడలని చైతన్య స్ఫూర్తిగా పనిచేసే చంద్రబాబు, మొక్కవోని పట్టుదల, సడలని సంకల్పబలం, విరామమెరగని కార్యకర్తృత్వం కలగలిసి ఐదుకోట్ల మంది ఆంధ్రుల్ని, అశేష ప్రవాసాంధ్రుల్నీ ఉద్రూతలూగించడమే కాదు, స్వపక్ష విపక్ష నేతల్ని, దేశ విదేశ ప్రముఖుల్నీ కూడా సంభ్రమాశ్చర్యాలకి గురిచేశాయి. ఆ విధంగా చూస్తే, ఈ రెండేళ్లు కచ్చితంగా సుదీర్ఘం, కీలకం కూడా.

* * *

చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం, సంక్షోభం వచ్చాక స్పందించడం చంద్రబాబు తత్వం కాదు. కానీ, రాష్ట్ర విభజన వంటి విధ్వంసాలకు ముందు జాగ్రత్తలేముంటాయి. 2014 జూన్– అవశేషాంధ్ర ముంగిట నిలిచిన చంద్రబాబులో ఉత్సవాల ఉత్సాహం కంటే, దీర్ఘకాలిక లక్ష్యాన్ని గమ్యం చేర్చే బాధ్యత తాలూకూ ఉద్వేగం, గాంభీర్యమే ఉండిఉండాలి. అసలు ఆనాడు ఉన్న వాటి కంటే లేనివే ఎక్కువ. యంత్రాంగం లేదు. జరుగుబాటు లేదు. ఆదాయం లేదు ఆస్తులు లేవు. ఆప్త మిత్రులు లేరు. పరిపాలనకి అసలు రాజధానే లేదు. అయినా, ఆయనకి బస అక్కర్లేదు, వసతులు అంతకంటే ఖాతరు లేదు. క్యాంపు కార్యాలయం అంటూ ఏ గూడూ లేనప్పుడే నెలల తరబడి చంద్రబాబు విడిది– బస్సు. అందులోనే గడిపి, ప్రభుత్వాన్ని నడిపారు; నడపటం కాదు, పరుగులు పెట్టించారు. ప్రాంతం.. ప్రదేశం.. వారం.... వర్షం.... వేటితోనూ నిమిత్తం లేదు. హుద్ హుద్ తుపాను బీభత్సం తర్వాత రెక్కలు తెగిన విశాఖని నిలబెట్టడానికి రెండువారాలు అహర్నిశలూ పాటుపడినప్పుడు, గోదావరి పుష్కరాల్ని అంగరంగ వైభవంగా దగ్గరుండి నిర్వహించినప్పుడు, రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేసినప్పుడూ... ఆయన ఇల్లు ఆ బస్సే. సౌకర్యాలతో పనిలేదు...



ఆధునికత ఊతగా, సాంకేతికత చుక్కానిగా ఆయన రెండేళ్ల ప్రయాణం సాగింది. సమకాలిక అవసరాలని గుర్తించి, ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన, చారిత్రిక పాత్రని సమర్థంగా నిర్వహించిన చంద్రబాబు నాయుడుకు ప్రత్యామ్నాయం లేదని ఇటీవల జరిగిన ఒక సర్వే చాటి చెప్పింది. రెండేళ్ల ప్రభుత్వ పాలనపై సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సీఎంఎస్) జరిపిన నిష్పాక్షిక సర్వేలో పాలకుడిగా చంద్రబాబుకి ప్రత్యామ్నాయమే లేదని ఆ సర్వే తేల్చింది.

విశ్రాంతి అవసరం లేదు... రేయింబవళ్ల తేడా లేదు... కాళ్లకి చక్రాలు, కాలానికి రెక్కలు తొడిగిన ఆ అవిశ్రాంత పథికుడు రెండేళ్లుగా తన సహచర మంత్రులకీ, అధికారులకీ మార్గదర్శకమయ్యారు.

సమస్యలని సానుకూలంగా, సవాళ్లని అవకాశాలుగా తీసుకొమ్మని పదే పదే చెప్పుకొచ్చే ముఖ్యమంత్రి, నాయకుడిగా ముందు తాను చేసి చూపించారు. అడ్డంకులని ఎదిరించారు, అవరోధాలని ఎదుర్కొన్నారు. ఆధునికత ఊతగా, సాంకేతికత చుక్కానిగా ఆయన రెండేళ్ల ప్రయాణం సాగింది. సమకాలిక అవసరాలని గుర్తించి, ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన, చారిత్రిక పాత్రని సమర్థంగా నిర్వహించిన చంద్రబాబు నాయుడుకు ప్రత్యామ్నాయం లేదని ఇటీవల జరిగిన ఒక సర్వే చాటి చెప్పింది. రెండేళ్ల ప్రభుత్వ పాలనపై సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సీఎంఎస్) జరిపిన నిష్పాక్షిక సర్వేలో పాలకుడిగా చంద్రబాబుకి ప్రత్యామ్నాయమే లేదని ఆ సర్వే తేల్చింది. రెండేళ్ల కాలంలోనే కాదు, ముందు ముందు గర్వంగా చెప్పుకోవల్సిన విజయం– రైతు రుణమాఫీ. అన్న మాటకు కట్టుబడి ఇరవై నాలుగు వేల కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు మాఫీ చేసింది. రాష్ట్ర రైతులకిది పండగే! ఎన్నికల మ్యానిఫెస్టోల్లో హామీలు ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేర్చడం ప్రజాస్వామ్యంలో ఒక మేలుమలుపు.

ఈ రెండేళ్లలో గుణాత్మకమైన మార్పు– ఎక్కడా హింసాత్మక సంఘటనలు లేకపోవడం. రోడ్ల మీదకొచ్చి ప్రజల ఆందోళనలు చేయడం లేవు. ధర్నాలు లేవు. సమ్మెలు లేవు. ఎంత ఆర్థిక లోటున్నా, జీతాల చెల్లింపులు ఠంచనుగా జరిగాయి. రైతులకి కరెంటు కోతలు లేవు. ఏడు నుంచి ఎనిమిది గంటల వరకు విద్యుత్ నిక్కచ్చిగా వస్తోంది. విద్యుత్‌లో లోటు నుంచి మిగులు స్థితికి మారాము. అన్నింటి కంటే ప్రధానంగా చెప్పుకోవల్సింది– రైతుల ఆత్మ హత్యలు లేకపోవడం. విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కిన దాఖలాలు లేవు. ఎరువుల కొరత లేనే లేదు. వర్షాలు లేకున్నా, ప్రత్యామ్నాయ విధానాలు సిద్ధంగా ఉన్నాయి. అన్ని వర్గాల్నీ అలరించే బడ్జెట్, అనూయంగా పెరిగిన వ్యాట్ ఆదాయం. నవ్యాంధ్రకి రాని, ఇప్పటికే లేని విశ్వవిద్యాలయాలు లేవంటే అతిశయోక్తి కాదు.

* * *

యుద్ధానికి ఆయుధం కంటే వ్యూహం ముఖ్యమన్నట్టుగా ఉంటుంది ఆయన వ్యవహార శైలి. నీటి మీద, కరవు మీదా, వర్షాభావం మీద ఆయన ఎక్కుపెట్టిన అస్త్రాలు: పంటకుంటలు... ఇంకుడు గుంటలు... రెయిన్ గన్లు.

జలవనరులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల్ని సమన్వయం చేసి రాబోయే వానాకాలం నాటికి పంటకుంటల్ని సిద్ధం చేయాలని సంకల్పించారాయన. వ్యవసాయ పంపుసెట్లకు రిమోట్‌తో ఆన్–ఆఫ్ చేసే సౌకర్యం కల్పించడం, వినూత్నంగా భూగర్భజలాల నమోదు పరికరాల ఏర్పాటు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడటానికి 15 వేల రెయిన్‌గన్లు కొనుగోలు వంటి చర్యలు కూడా ఆయన వ్యూహంలో భాగాలే. చంద్రబాబు విజయాలన్నీ ఒకెత్తు– పట్టిసీమ మరొకెత్తు. వర్షాలు లేవు ఎక్కడా నీటి ప్రవాహం లేదు, కృష్ణా డెల్టాలో వరి పంట పొట్ట దశలో వున్నది. ఈ పరిస్థితులో నీరు చాలా అవసరం. ఈ సమయంలోనే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రికార్డు స్థాయిలో పూర్తిచేసి కృష్ణా డెల్టాను ఆదుకున్నది ముఖ్యమంత్రి దూరాలోచనే. పట్టిసీమ పూర్తిచేసి పోలవరం కుడి కాలువ ద్వారా రోజుకు 1500 క్యూసెక్కుల గోదావరి నీరు బుడమేరు డైవర్షన్ చానెల్ ద్వారా కృష్ణా నదిలో కలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి రూ.1200 కోట్లు ఖర్చుచేస్తే, ఆ నీటితో కృష్ణా డెల్టాలో తొలి విడత రూ 2400 కోట్ల విలువైన పంట రక్షించబడింది.

కాగా, ఆంధ్రప్రదేశ్ యావత్ రాష్ట్రానికి మూడో కన్ను మాత్రమే కాదు, దన్ను, ధైర్యం కూడా రాయలసీమే. నవ్యాంధ్ర సారథ్యాన్ని స్వీకరించిన ఏడాదిన్నర వ్యవధిలోపే రాయలసీమ ప్రాంత ఆర్థిక– సామాజిక– సాంస్కృతిక పురోగతికి, సర్వతోముఖాభివృద్ధికీ బంగారు బాటలు పరిచారు చంద్రబాబు. అటువంటి ప్రాంతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని అపూర్వమైన అభివృద్ధి చోటుచేసుకుంటుంది, ప్రగతి వెల్లివిరుస్తుంది.

రాష్ట్రానికి ప్రకృతి వరంగా ప్రసాదించిన దాదాపు వెయ్యి కిలోమీటర్ల తీరాన్ని వినోద పర్యాటకానికి వాడుతూనే, మరో పక్క నౌకాశ్రయాల నిర్మాణాలతో ఆర్థికంగా పుంజుకోవాలని తలపెట్టారు. పెద్ద ఎత్తున ప్రపంచ దేశాలకు సరకులను ఓడల ద్వారా రవాణా చేయడం ద్వారా సింగపూర్ ఆర్థికంగా

బలపడిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆంధ్రప్రదేశ్ తీరాన్ని ఆగ్నేయాసియా దేశాలకు లాజిస్టిక్స్ హబ్ (సరకు రవాణా కేంద్రం) గా చేసే ప్రయత్నాల్లో ఉన్నారు చంద్రబాబు .

జీతాలు ఇవ్వడానికి వెతుక్కుంటున్న పరిస్థితుల్లో కూడా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్టీసీ కార్మికులకు 43 శాతం ఫిట్ మెంటును ప్రకటించి, రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరూ కలిసివచ్చేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించారు. ఉద్యోగులు కొత్త రాజధానికి తరలింపువల్ల ఇంటి అద్దె భారం పెరుగుతుందన్న ఉద్దేశంతో ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇచ్చే 30శాతం ఇంటి అద్దె (హెచ్ఆర్ఏ) ఇవ్వడమే గాక, వారానికి ఐదు పనిదినాలే ఉండేలా చంద్రబాబు అంగీకరించారు.



జాతీయ అభివృద్ధి రేటు (7.3) కంటే ఎక్కువగా 10.5 శాతం అభివృద్ధి సాధించింది ఆంధ్ర ప్రదేశ్. ఇన్ని సమస్యల మధ్య కూడా సాధించిన విజయం కంటే ముఖ్యమంత్రి పనితనానికి, సమర్థతకి ఇంతకంటే నిదర్శనం ఏముంది? సాధించిన దానితో సంతృప్తి పడిపోయే మనస్తత్వం కాదు ముఖ్యమంత్రిది. అందుకే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటును 15 శాతం సాధించేలా కృషి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అపారమైన పట్టుదల ప్రదర్శించి, ప్రపంచం నలుమూలల నుంచీ పెట్టుబడుల వరద తెచ్చారు. సంపద సృష్టించే దిశలో ఉన్నారు. అందుకు దన్నుగా సాంకేతిక నైపుణ్యం, సామర్థ్యం ఉన్న మెరికల్లాంటి యువ సైన్యాన్ని తయారు చేసే యజ్ఞంలో ఉన్నారు. ఈ లక్ష్యాల వల్ల పెట్టుబడుల కోసం జపాన్, చైనా, సింగపూర్ దేశాల్ని విస్తృత స్థాయిలో చుట్టి వచ్చారు. పర్యటనలు కేవలం చర్చోపచర్చలకే పరిమితం కాకుండా ఎనో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవడం విశేషం..

* * *

జాతీయ అభివృద్ధి రేటు (7.3) కంటే ఎక్కువగా 10.5 శాతం అభివృద్ధి సాధించింది ఆంధ్ర ప్రదేశ్. ఇన్ని సమస్యల మధ్య కూడా సాధించిన విజయం కంటే ముఖ్యమంత్రి పనితనానికి, సమర్థతకి ఇంతకంటే నిదర్శనం ఏముంది? సాధించిన దానితో సంతృప్తి పడిపోయే మనస్తత్వం కాదు ముఖ్యమంత్రిది. అందుకే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటును 15 శాతం సాధించేలా కృషి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

చంద్రబాబు ఆకర్షణ శక్తికి రాజధాని భూముల సేకరణకు మించి వేరే రుజువక్కర్లేదు. దేశ, విదేశీ ఆర్థిక నిపుణులకు కేస్ స్టడీ అయ్యిన చంద్రబాబు- ల్యాండ్ పూలింగ్ ద్వారా 33 వేల ఎకరాలు సులభంగా సేకరించారు. 'నాల్గవ పారిశ్రామిక విప్లవం' అనే అజండాతో జరిగిన దావోస్ సదస్సులో, అదే నినాదంతో నవ్యాంధ్రను ఆ పారిశ్రామిక విప్లవం వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుని ఆర్థికరంగ నిపుణులు, ఆర్బీఐ గవర్నర్ రఘురాం రాజన్ ప్రత్యేకంగా అభినందించారు. భూసేకరణకు చంద్రబాబు అనుసరించిన ల్యాండ్ పూలింగ్ విధానాన్ని ఆదర్శమంటూ ప్రశంసించారు. అంతకు ముందు, మరో ఆర్థిక నిపుణులు స్వామినాథన్ కూడా ల్యాండ్ పూలింగ్ దేశానికే ఆదర్శమన్నారు. దావోస్ పర్యటన మీద ప్రముఖ పాత్రికేయుడు శేఖర్ గుప్తా ప్రత్యేకంగా చేసిన ఇంటర్వ్యూలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుని దేశానికే రోల్ మోడల్ గా ఆర్బీఐ గవర్నర్ అభివర్ణించారు.

ఇన్ని చేసినా, ముందున్న సవాళ్లు ఎన్నో. కేంద్రం నుంచి ఆశించిన రీతిలో, ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. ప్రత్యేక హోదా ఊసు లేదు. ఆర్థిక లోటును పూడ్చే ఉద్దేశం కనిపించడం లేదు. అటు పోలవరానికి గాని, ఇటు రాజధాని అమరావతికి గాని, మాటలు స్థాయిలో చేతలు కనిపించడం లేదు. ఇన్ని ఇబ్బందుల నడుమ కూడా, ఇన్ని ముందడుగులు వేయడం ముఖ్యమంత్రి దీక్షాదక్షతలకు సంకేతం.

పట్టుకుంటే వదిలే తత్వం కాదు ఆయనది. పథకం చిన్నదైనా, పెద్దదైనా తాను ముందుండి నడిపించాలన్న తపన ఆయనది. కాంపెయిన్ విధానంలో 'పేదరికంపై గెలుపు', 'పొలం పిలుస్తోంది', 'బడి పిలుస్తోంది', 'నీరు-చెట్టు', 'పరిశుభ్రం -ఆరోగ్యం', అనే విషయాల మీద స్వయంగా ఆయనే రంగంలో దిగి మరీ, ప్రజానీకాన్ని, అధికార గణాన్ని ఉత్తేజితుల్ని చేసే నైజం ముఖ్యమంత్రిది.

2022 నాటికి దేశంలో మూడో అగ్రగామి రాష్ట్రంగా, 2029 నాటికి నంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను రూపొందించేందుకు విజన్ 2029 ని రూపొందించారు చంద్రబాబు . 2050 నాటికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రపంచానికే గమ్య స్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం. విభజన వలన ఒక దశాబ్ద కాలాన్ని కోల్పోయిన రాష్ట్రాన్ని పురోగామి దిశగా నడిపించడం ఆయనకి ముళ్ళబాట మీద నగ్నపాదాలతో ప్రయాణం వంటిదే. అందుకు వెరవని ధీరుడని ఆయన రెండేళ్ల పాలన చెబుతోంది.

❖

ఎన్టీఆర్ భరోసా

దేశంలోనే అతిపెద్ద సామాజిక భద్రత పథకం



ఎన్టీఆర్ భరోసా అంటే మండుటెండలో చెట్టునీడ... పిడచగట్టిన గొంతుకి నీటిఊట... ఆకలేసిన కడుపుకి అన్నంముద్ద! అంతే కాదు. నెలనెలా 45 లక్షల పింఛనుదారులకి భుజం కాస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పథకమంటే కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకని కూడా అర్థం. ఆ కొడుకు పేరు– నారా చంద్రబాబు నాయుడు!

ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు గుండెలు ఉంటాయి కాని హృదయం అరుదుగా ఉంటుంది. అటువంటి అరుదైన ప్రభుత్వాన్ని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తొలిసారి చూస్తున్నారు ప్రజలు.

జీవన వ్యయం పెరిగిపోవడంతో నేడు వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు బాధ్యతగా కాకుండా, భారంగా పరిగణిస్తున్నారు. తల్లిదండ్రులను ఇళ్ల నుండి గెంటివేస్తున్న సందర్భాలు తారసపడుతున్నాయి. అందుకే నేడు వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుం బిగించారు. అందుకే వారి జీవితాలకు సామాజిక భద్రత కల్పించాలని ఆర్థిక సంక్షోభంలో అల్లాడిపోతునప్పటికి 200 నుంచి 1000 రూపాయలకు వికలాంగులకు రూ.1500 పెంచుతూ ప్రమాణ స్వీకారం చేసిన రోజునే పింఛను ఫైల్ పై సంతకం చేశారు.

గాలిలో దీపం లాంటి అసంఖ్యాక బతుకులకు ఆసరాగా, రెక్కాడితే గాని డొక్కాడని శ్రమ జీవులకు ఆలంబనగా సామాజిక భద్రత ప్రయోజనాలను అందించడమే ధ్యేయంగా పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పెంచి, అందించి, ఆదుకుంటున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటే.

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2014 అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి వృద్ధులకు 5 రేట్లు రూ. 200 నుండి రూ.1000 కు, వికలాంగులకు మూడు రేట్లు రూ.500 నుండి 1500 కు పెంచి దాదాపు 43 లక్షల పైగా పింఛన్దారులకు నెలకు 500 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 6000 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ 5 ఏళ్లలో ఒక్క పింఛన్ దార్లకే 30,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నది. పొరుగు రాష్ట్రాలయిన మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు కూడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లకు ఖర్చు చేయటం లేదు.

వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు,చేనేత కార్మికులు,కల్లు గీత కార్మికులకు 5 రెట్లు పింఛన్లు పెంచి వారిని వెలుగుల నడిపిస్తున్నారు ముఖ్యమంత్రి. ఈ ఎన్టీఆర్ భరోసా పథకం దేశంలోనే అతి పెద్ద సామాజిక భద్రతా పథకం.

2014-15 మరియు 2015-16 లో ఖర్చు చేసిన పెన్షన్ వివరాలు

ఆర్థిక సంవత్సరం	ఖర్చు(కోట్లలో)
2014-15	3442.00
2015-16 5	229.00

- గత ప్రభుత్వం ఏడాదికి రూ.1349.64 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు పెడితే చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది ఏడాదికి రూ.5,645.76 కోట్లు.
- దక్షిణ భారతదేశంలో పింఛన్లకు అత్యధికంగా ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- పింఛన్ల సంఖ్యలో కర్నాటక మొదటి స్థానంలో వున్నా అక్కడ ఇస్తున్న పింఛన్ ఇస్తున్న మొత్తం తక్కువ కావడంతో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్న రాష్ట్రంగా ఏపీనే నిలిచింది.

రాష్ట్రం	లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో	నెలకు ఖర్చు రూ. కోట్లలో
ఆంధ్రప్రదేశ్	43.75	480
తెలంగాణ	35.74	394
తమిళనాడు	34.44	355
కర్నాటక	53.63	292
కేరళ	34.00	200

S. No	District	Old Age	Weavers	Disabled (>=80)	Disabled (<80)	Widow	Toddy Tappers	ART Pensions	Grand Total
1	శ్రీకాకుళం	145015	4173	8212	23425	98090	659	2303	281877
2	విజయనగరం	123694	2321	15576	21059	94156	993	2346	260145
3	విశాఖపట్నం	154698	2354	12532	26028	127901	1072	3420	328005
4	తూర్పు గోదావరి	235199	8657	25531	37843	175921	3295	5415	491861
5	పశ్చిమ గోదావరి	192607	3339	26021	19353	106365	1996	3683	353364
6	కృష్ణా	149660	5292	23484	24126	136168	2754	3328	344812
7	గుంటూరు	193022	6598	20367	23126	130100	895	5409	379517
8	ప్రకాశం	159716	6556	13502	19893	95830	158	4043	299698
9	నెల్లూరు	121242	4728	9265	21582	95416	948	2586	255767
10	చిత్తూరు	210539	5766	17855	29640	135588	306	2342	402036
11	కడప	130144	8913	11299	21317	81008	52	1402	254135
12	అనంతపురం	213174	11651	17410	39166	118774	193	3185	403553
13	కర్నూల్	150131	3725	21503	19143	124765	163	269	319699
	మొత్తం	2178841	74073	222557	325701	1520082	13484	39731	4374469

దిగాలు పడ్డ రైతన్నకి దిటవు

రైతుకి ఆకుపచ్చ అభయం - రుణ ఉపశమనం!



ఎండిన కాల్వలు... ఎడతెగని కరవు... కురవని మేఘం... తడవని నారు... వాయిదాల వ్యవసాయం... ఎగబాకిన ఎరువుల ధరలు... దిగజారిన దిగుబడి... తరిగే రాబడి... పెరిగే అప్పులు.... గిట్టుబాటు ధర లేక నష్టం... కష్టం. మధ్య మధ్య తప్పని పంట విరామం. అధః పాతాళంలో నిన్నటి ఆంధ్ర రైతాంగం. అయితే, వ్యవసాయమంటే మహా నిస్సహాయం కారాదనీ, అన్నపూర్ణాంధ్ర రైతు అనాథ ఎంతమాత్రం కాకూడదని నారా చంద్రబాబు నాయుడు పూనిన ప్రతిన, పట్టిన సంకల్పం, చేసిన నేటి ఆచరణ- రైతు రుణ ఉపశమన పథకం!

"పాదయాత్రలో ప్రతి రైతునీ కలిశాను. వారి కతలు.... వెతలు విన్నాను. రైతుల కష్టాలు, కడగండ్లూ కళ్ల ముందు కదులుతూనే ఉన్నాయన్నారు. అందుకే ఇన్నాళ్లూ రైతులు మోస్తున్న అప్పుల కావడిని నా భుజంపైకి ఎత్తుకున్నాను. ఇకపై ఏ బ్యాంకు జీపు కూడా రైతు ఇంటి ముందు ఆగడం కానీ.. నోటీసులు ఇవ్వడం కానీ జరగదు. వస్తే గిస్తే ఆ జీపులు నా ఇంటికే వస్తాయి"

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రధానమైన వ్యవసాయ రంగం కొన్నేళ్ళుగా వరుసగా వచ్చిన ప్రకృతి విపత్తుల మూలంగా ఇబ్బందులకు లోనవుతోంది. ఆరుగాలం కష్టించి పండించిన రైతన్నల బతుకులు బక్కచిక్కిపోయాయి. వేసిన పంట పండక, పండిన పంటకు గిట్టుబాటు ధరలేక అల్లాడుతున్న రైతుల సంక్షేమం, అభివృద్ధి, సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నో బృహత్ కార్యక్రమాలకు నాంది పలికింది. అందులో రైతు రుణ ఉపశమన పథకానికి అత్యంతప్రాధాన్యమిచ్చి రైతులకు అండగా నిలబడుతోంది. రైతు రుణ ఉపశమన పథకాన్ని అమలు చేయడానికి 'రైతు సాధికారత సంస్థ'ను నెలకొల్పింది. రైతులకు పలు విధాలుగా చేయూతనందించేందుకు ఈ సంస్థ తోడ్పాటునందిస్తోంది.

'రుణ ఉపశమనం' బిల్లుపై తొలి సంతకం

ఎంతో వ్యయప్రయాసలకు లోనైనా రైతులకు రుణ ఉపశమనం కలిగించాలన్న బృహత్ ఉద్దేశాన్ని నిరాటంకంగా అమలు చేసి రైతు జన బాంధవ్యుడనిపించుకుంటున్నారు ముఖ్యమంత్రి. 2014 జూన్ 8న ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన రోజు ఆయన చేసిన తొలి సంతకం 'రైతు రుణ ఉపశమనం' బిల్లుపైనే. ఒక కుటుంబానికి లక్షన్నర వరకూ రైతుకు రుణ ఉపశమనం కలిగించాలని నిర్దేశించారు. రూ. 50 వేలలోపు వరకూ ఒక్క విడతలోనే రైతు రుణ ఉపశమనం కలిగించారు. మిగిలిన వారికి అయిదు విడతల్లో వడ్డీతోసహా రుణ ఉపశమనం కలిగించడానికి బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తత్ఫలితంగా రాష్ట్రంలోని 54.98 లక్షల రైతులకు ఈ రైతు రుణ ఉపశమన పథకం వల్ల లబ్ధి పొందుతున్నారు. వీరిలో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతులు 46.82 లక్షల మంది ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ రైతుల సంఖ్య 4.80 లక్షలు. మొదటి

- బ్యాంకులో నమోదైన మొత్తం ఖాతాలు – **82.41** లక్షలు
- లబ్ధిపొందడానికి అర్హత సాధించిన ఖాతాలు – **54.98** లక్షలు
- రుణ ఉపశమనం కలిగించనున్న మొత్తం (అసలు మాత్రమే) – **రూ.19,669** కోట్లు
- మొత్తం రైతు (వ్యవసాయ, ఉద్యాన రైతులు కలిపి) రుణ ఉపశమన పథకం ఖర్చు (వడ్డీతో సహా) – **రూ.24,000** కోట్లు

విడతలోనే బ్యాంకులకు జమ చేసిన మొత్తం రూ. 7,565 కోట్లు కాగా, ఇందులో ఒకేసారి (రూ. 50వేలకన్నా తక్కువ)రుణ ఉపశమనం కింద చెల్లించిన మొత్తం రూ. 4,509 కోట్లు ఉంది. రూ.1.5 లక్షలలోపు రుణ ఉపశమనం పొందిన రైతు కుటుంబాలు 4.20 లక్షలు ఉండగా, ఒక్కవిడతలోనే(రూ.50వేలకన్నా తక్కువ)లబ్ధిపొందిన రైతు కుటుంబాలు 22.41 లక్షలు ఉన్నాయి.

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చెప్పిన మేరకు రైతుల రుణ భారాన్ని తొలగించడానికే చంద్రబాబు ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తోందని రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ సి.కుటుంబరావు వెల్లడించారు.

ఉద్యాన వన పంటలకు కూడా ఉపశమనం

జనవరి 2016లో ఉద్యాన వన పంటలను కూడా పరిగణనలోకి తీసుకుని విడిగా వివరణాత్మక మార్గదర్శకాలు విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉద్యానవన పంటలకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున రూ. 50 వేలవరకూ సంబంధిత రైతులకు రుణ ఉపశమనం కలిగించారు. రుణ ఉపశమనం వల్ల లబ్ధిపొందిన ఉద్యానవన రైతు ఖాతాలు 2.23 లక్షలు ఉండగా, లబ్ధిపొందిన ఉద్యానవన రైతు కుటుంబాలు 1.60 లక్షలు ఉన్నాయి. మేనెలలో కడపలో జరిగిన కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలో ఉద్యానవన పథకం కింద ప్రభుత్వం సంబంధిత రైతులకు రూ. 384.47 కోట్లు పంపిణీ చేసింది.

ప్రభుత్వ హామీలు తుచతప్పక అమలు

ప్రభుత్వం రైతుల ఉపశమన పథకాల అమలుకు, రైతు సంక్షేమానికి రైతు సాధికార సంస్థను స్థాపించిన ఉద్దేశాన్ని తుచతప్పక అమలు చేసి రైతులకు అండగా నిలబడుతోంది. రైతు ఉపశమన పథకం అమలుకు లక్షాలాది రైతులనుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలించడానికి, ఖచ్చితమైన పరిష్కారానికి సమగ్ర, పారదర్శక ఐటీ ఆధారిత విధానాన్ని వినియోగించారు. ఈ విషయంలో వాణిజ్య బ్యాంకుల సాయాన్ని తీసుకున్నారు.

రుణమాఫీ జనరంజక పథకం కాదు

ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రాంతాలకి అతీతంగా రైతుల దైన్యంలోంచి పుట్టిన ఆలోచనే రుణ మాఫీ పథకం. పాలన మొదలుపెట్టే నాటికి చంద్రబాబు ప్రభుత్వానికి ముందు కనిపించిన వాస్తవం – ఒక గుండు సున్నా.

భూతమంత మొదటి సమస్య నిధుల లేమి. అటువంటి పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి ఆడిన మాట తప్పలేదు. స్మగ్లర్ల దగ్గర నుంచి స్వాధీనం చేసుకొన్న పన్నెండువేల టన్నుల ఎర్రచందనం దుంగలను అంతర్జాతీయ మార్కెట్లో అమ్మటం, వున్న చెట్లను సెక్యూరిటీగా చూపించటం, బాండ్లు జారీ చెయ్యటం, స్థిరఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెట్టడం వరకు అన్నింటినీ చర్చించారు. బాండ్లు జారీ చెయ్యటానికి రిజర్వ్ బ్యాంకు ఒప్పుకోలేదు.

ఇదిలా ఉండగా, మరో పక్క కోటయ్య కమిటీ ఏర్పాటు చేసి, నలభై ఐదురోజుల గడువులోపల ప్రభుత్వం బ్యాంకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేసి ఎన్నివేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు ఉన్నాయో లెక్క తేల్చుకొని మొదట మొండికేసిన బ్యాంకులను, రిజర్వుబ్యాంకు గవర్నర్‌ను ఒప్పించి రుణమాఫీ ని ప్రకటించింది చంద్రబాబు ప్రభుత్వం. ❖

4.30కోట్ల మందికి ఒక్క రూపాయికే కిలో బియ్యం

చంద్రన్న హయాంలో కూడులేని పేదోడికి ఆహార భద్రత



అన్నపూర్ణ అంటే అమ్మే గానీ.... కచ్చితంగా రూపమే కానక్కర్లేదు.. అరక పట్టిన రైతు ... ఆకలెరిగిన మనసు ... అంబలి తాపిన చెయ్యి... ముద్ద పట్టిన వేళ్లు .... అన్నపూర్ణ అంటే భావం కూడా కావొచ్చు. విశాలమైన రాష్ట్రంలో పొయ్యి వెలగని స్థితి... నూకలుడకని దుస్థితి ఉండకూడదని అహర్నిశలూ పాటుపడుతూ, పౌరసరఫరాల విభాగాన్ని మొదలంటా ప్రక్షాళన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నపూర్ణ ఎందుకు కారు!

నవ్యాంధ్రప్రదేశ్‌లో అనునిత్యం వెక్కిరిస్తున్న పేదరికాన్ని ఎదిరించలేక కూడు కోసం అలమటిస్తున్న పేదోడికి కడుపు నిండా పట్టెడన్నం పెట్టి, వారి కుటుంబాలలో వెలుగురేఖలు నింపాలన్న ప్రధాన లక్ష్య సాధన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలూ పాటుపడుతున్నారు. అందుకే 2015 ఏప్రిల్2న పేదలకోసం ప్రత్యేక ఆహార భద్రతా చట్టాన్ని ఎంతో సాహసోపేతంగా ప్రవేశపెట్టారు.

రాష్ట్ర విభజన తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందుల ఊబిలో మన రాష్ట్రం నిండా మునిగిపోయినప్పటికీ, నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగు పడాలన్న తపన, పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కొత్త చట్టాన్ని అమలులోకి తెచ్చారు. పేదోడి ఆహార భద్రత తన బాధ్యతగా స్వీకరించడంతో...అర్హులందరికీ ఆహార భద్రతా పథకం ఒక హక్కుగా మారింది. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాకరంగా ప్రవేశపెట్టిన ఈ పథకం రాష్ట్రంలో విజయపథంలో ముందుకు దూసుకుపోతోంది.

నవ్యాంధ్ర సమగ్రాభివృద్ధి, బడుగు, బలహీన, మైనార్టీవర్గాల సంక్షేమమే ప్రధాన ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనలో అధికారులను సైతం పరుగులు పెట్టిస్తూ, రోజుకు 18గంటలు నిర్విరామంగా పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో పౌరసరఫరాలశాఖమంత్రి పరిటాల సునీత పర్యవేక్షణలో గత రెండేళ్లుగా ఈ శాఖ అనేక విజయాలను సాధించింది.

అంత్యోదయ అన్నయోజన పథకం కింద రేషన్ కార్డుదారులు నెలకు 35కిలోల బియ్యాన్ని ఒక్కో కిలో ఒక్క రూపాయి ధరపై ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. బియ్యంతోపాటు, గోధుమ, చక్కెర కిరోసిన్ తదితర నిత్యావసర సరుకులు కూడ లబ్ధిదారులు పొందుతున్నారు.

పౌరసరఫరాలశాఖ పరిధిలో ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న తపనతో వినూతన సంస్కరణలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఈ వ్యవస్థలో అవినీతిని పూర్తిగా నియంత్రించేందుకు వీలుగు ఇ=పాస్, ఇ=తూకం యంత్రాలను, జియోగ్రాఫికల్ పొజిషనింగ్ సిస్టమ్, వేహికల్ ట్రాకింగ్ తదితర నూతన సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టారు.

తూర్పుగోదావరి జిల్లాలో 100చౌకధరల దుకాణాలలో చేపట్టిన ఇ=పాస్ పైలట్ ప్రాజెక్టు కూడ విజయవంతంమైంది. దీంతో ఈ ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా 28,942 దుకాణాలలో ఇ=పాస్, ఇ=తూకం యంత్రాలతోపాటు ఐరిష్ రీడర్లు ఏర్పాటు చేశారు.

బడ్జెట్‌లో మిగులు చూపుతున్న ఇ=పాస్ విధానం

రాష్ట్రంలోని 28,942 చౌక దుకాణాలలో ఇ=పాస్ విధానం అమలుచేయడంవల్ల బియ్యం పంపిణీలో కేంద్రానికి రూ.174.97కోట్లు మిగులగా రాష్ట్రానికి రూ.47.45కోట్లు మిగులుతోంది. పంచదార పంపిణీలో అక్రమాల నియంత్రణతో కేంద్రానికి రూ.6.32కోట్లు, రాష్ట్రానికి రూ.75లక్షలు మిగులుతోంది. గోధుమపిండి పంపిణీలో కేంద్రానికి రూ.4.45కోట్లు మిగులుతోంది. కిరోసిన్‌లో కేంద్రానికి రూ.5.16కోట్లు ఆదా సమకూరింది.

మీ ఇంటికి మీ రేషన్

మీ ఇంటికి మీ రేషన్ పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులు, కదలలేని స్థితిలో ఉన్న వారికి తమ ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు సరుకులు తెచ్చుకోవడానికి వారంతా ఇతరులపై ఆధారపడేవారు. ఈ పథకంవల్ల ఇతరులపై ఆధారపడనవసరంలేదు.

ఎస్ఎంఎస్ సదుపాయం

రేషన్ కార్డుదారుల సౌలభ్యంకోసం సరుకులు ఎప్పుడు వస్తాయన్న వివరాలను ఎస్ఎంఎస్ మెసేజ్‌ల ద్వారా తెలియజేస్తున్నారు. ఇ=పోస్ పద్ధతివల్ల రేషన్ పంపిణీలో అనేక మార్పులు వచ్చాయి.

పంపిణీపై నిఘా

ఇ=పోస్ విధానంతో లబ్ధిదారులకు సరుకులను సత్వరమే పంపిణీ చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ప్రతీ నెలా మొదటి తేదీ నుంచి దుకాణాలన్నీ తెరిచి ఉంచాలని ఆదేశించారు. సరుకుల పంపిణీపై వీఆర్వో నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ వరకు నిఘా పెట్టారు.

ధాన్యం సేకరణ

కేంద్రప్రభుత్వం నూతన లెవీ విధానాన్ని అమలు చేయడంవల్ల ధాన్యం సేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టి, రైతులకు మద్దతు ధర ఇస్తున్నది. పౌరసరఫరాలశాఖ ద్వారా 1,110 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులందరికీ కనీస మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. గ్రేడ్=ఏ రకం ధాన్యానికి టన్నుకు రూ.1400లు, సాధారణ రకానికి టన్నుకు రూ.1360 మద్దతు ధర కల్పించారు.

మహిళలకు దీపం పథకం

గ్రామీణ నిరుపేద, బలహీనవర్గాల మహిళలు కట్టెలు, బొగ్గు, వంటచెరకు ఆధారంగా ఎంతో కష్టంతో వంట చేసుకోవడంవల్ల వారంతా నేత్ర సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. ఈ సమస్యల నుంచి బయటపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపం పథకం ద్వారా గ్యాస్ పొయ్యి కనెక్షన్లను ఇస్తున్నారు. గతంలో అంటే 1999లోనే చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడే ఈ పథకాన్ని తొలిసారిగా అమలుచేశారు.

చంద్రన్న కానుకలు

రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రలో ముఖ్యమైన పండగల్లో ఒకటైన సంక్రాంతిని అధికారికంగా జరపడమే కాకుండా, ఈ పండుగను పేద, బలహీన వర్గాలకు చెందిన ఒకకోటి 30లక్షల కుటుంబాల వారు కూడ సంతోషంగా జరుపుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న కానుక పేరుతో వినూతన పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద ఉచితంగా నిత్యావసర సరుకులను పేదలకు పంపిణీ చేస్తున్నారు.

నవ్యాంధ్రకు అంబేద్కర్ మూర్తి... స్ఫూర్తి!

దార్శనికుడి దారిలో దళితాభ్యుదయం



దళితులకి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రబోధం ఇది: బోధించు – సమీకరించు – పోరాడు! దళితమంటే– విరిగిన... పగిలిన...చితికినతనం. కందళితమంటే– చిగురించే.... మొలకెత్తే... ప్రభవించే తత్వం. దళితం కందళితం కావడమే అంబేద్కర్ సారాంశమైతే, ఆ ఆదర్శాన్ని అమలుచేస్తున్న కార్యక్షేత్రం ఆంధ్రప్రదేశ్, కార్యపాలకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.

"బౌద్ధ క్షేత్రమైన నాటి అమరావతికీ, బౌద్ధ మతం స్వీకరించిన అంబేద్కర్‌కూ ఎంతో అనుబంధం. నూతన రాజధాని అమరావతిలో 15 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నిర్మిస్తాం. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సేవలను వివరిస్తూ అతి పెద్ద మ్యూజియం ఏర్పాటు చేస్తాం. ప్రతి జిల్లాలో అంబేద్కర్ భవనాలు కట్టి, ఏడాది పొడవునా అంబేద్కర్ జయంతిపై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాం"

– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బాబా సాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా గత ఏప్రిల్ 14 నుంచి ఏడాదిపాటు ఉత్సవాలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పూనుకుంది. అది మాత్రమే కాదు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిలో 15 ఎకరాల విస్తీర్ణంలో ఆ మహనీయుని ఆలోచనలకు, ఆశయాలకూ నిలయంగా 'అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్'ను నిర్మించ తలపెట్టింది. అంటే, అంబేద్కర్ స్ఫూర్తి.... మూర్తీ కూడా రాష్ట్రానికి అవసరం, ఆదర్శప్రాయమని తన విధాన నిర్ణయమేమిటో చాటి చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం. ఆ మూర్తిని తలుచుకొని, ఆ స్ఫూర్తిని నింపుకొని దళిత జాతికి కొత్త వెలుగులు తీసుకురావడానికి కృషిచేస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

నిరంతరంగా దళిత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు సద్వినియోగం అయ్యేలా కార్యాచరణ రూపొందించి ఎప్పటికప్పుడు పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయనట్టుగా వేల కోట్ల రూపాయలను దళితుల అభ్యున్నతికి ఖర్చుపెడుతూ సంక్షేమ రాజ్యానికి సరికొత్త రూపు తెచ్చారు.

2014–15, 2015–16 ఆర్థిక సంవత్సరాలకు గాను ఎస్సీ సబ్‌ప్లాన్ కోసం రూ. 10,453.96 కోట్లు కేటాయించగా, రూ. 9,081.43 కోట్లు వినియోగమయ్యాయి. 2015–16 బడ్జెట్ కేటాయింపుల కన్నా 59 శాతం ఎక్కువగా 2016–17 బడ్జెట్లో రూ. 8,724 కోట్లను కేటాయించి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.

నెలనెలా ఉపకార వేతనాలు

ఉపకార వేతనాల కోసం విద్యార్థులు ఏడాది పాటు ఎదురుచూడకుండా చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ప్రతీ నెలా చెల్లిస్తోంది. రెండేళ్లలో 5,50,598 మంది ఎస్సీ విద్యార్థులకు రూ. 1,084.10 కోట్ల నిధులతో పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులను ఇచ్చారు. ఐదు నుంచి పదో తరగతి చదివే 5,22,025 మందికి రూ. 86.33 కోట్లను ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కింద చెల్లించారు.

అట్టడుగువర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్య అందని ద్రాక్షపండు కాకూడదని అది అందరికీ అందేలా ఉండాలన్నది ప్రభుత్వ ఆశయం. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో 18,404 మంది షెడ్యూల్ కులాల విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందుకోసం రూ. 35.25 కోట్లు వ్యయం చేసింది. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎక్కువమంది చదువుకునేలా ఐదు జిల్లాల్లోని ఒక్కో రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్ల సంఖ్యను 100 నుంచి 200కు, మిగిలిన 8 జిల్లాల్లో 100 నుంచి 300కు పెంచింది. అలాగే ఇక్కడ విద్యార్థులకు ఏడాదికి రూ. 20 వేలుగా వున్న స్కాలర్‌షిప్‌ను రూ. 30 వేలు చేసింది. 1,08,814 మంది విద్యార్థులతో 1,259 ప్రీమెట్రిక్ హాస్టళ్లను, 25,311 మంది విద్యార్థులతో 268 కాలేజ్ హాస్టళ్లను నిర్వహిస్తోంది. 998 హాస్టళ్లలో అవకతవకలకు తావులేకుండా బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి హాజరు నమోదు చేస్తోంది. ఈ రెండేళ్లలో ఎస్సీ హాస్టళ్ల నిర్వహణకు ప్రభుత్వం రూ. 606.19 కోట్లు ఖర్చు పెట్టింది.

నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంలో భాగంగా ప్రభుత్వ హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తోంది. 2015–16 విద్యా సంవత్సరంలో 186 ఎస్సీ హాస్టళ్లను 118 రెసిడెన్షియల్ పాఠశాలల్లో విలీనం చేయడంతో అదనంగా 2,500 మంది విద్యార్థులకు మంచి వసతి, నాణ్యమైన విద్య సమకూరింది. తరగతి గదులను డిజిటలైజ్ చేయడం ద్వారా రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అత్యాధునిక విద్యా విధానాన్ని పరిచయం చేసింది. ఇందుకోసం ఒక్కో సెంటర్‌కు రూ. 10 లక్షలు వినియోగించింది. ప్రతీ విద్యార్థి సమాచారాన్ని ఆధార్‌తో అనుసంధానించి డేటాను భద్రపరుస్తోంది.

'చంద్రన్న చేయూత'

'చంద్రన్న చేయూత' పథకం కింద రూ. 20 కోట్లతో పది వేల మంది నిరుద్యోగ ఎస్సీ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించింది. వీరిలో 70 శాతం మందికి ఉపాధి లభించింది. నెలకు 50 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన 14,91,733 ఎస్సీ కుటుంబాలకి ఇప్పటివరకు రూ. 61.64 కోట్ల రాయితీ ఇచ్చింది. దళితవాడల్లో 'చంద్రన్న దళిత బాట' పేరుతో సీసీ రోడ్లు, ఇంకా డ్రైనేజీ వ్యవస్థ తదితర మౌలిక వసతుల కోసం ఈ రెండేళ్లలో రూ. 1061.97 కోట్లు ఖర్చు పెట్టింది.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి

పేద దళితులు సైతం తమ పిల్లల్ని విదేశాల్లో ఉన్నత చదువులు చదివించేలా చూడాలన్నదే చంద్రబాబు సంకల్పం. ఈ రెండేళ్లలో 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి' పథకం కింద రూ. 8.65 కోట్లు ఖర్చుపెట్టి 117 మంది విద్యార్థులను విదేశాల్లో చదువుకునేలా ప్రోత్సాహకం అందించారు. విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని 5 నుంచి 15 దేశాలకు విస్తరించడంతో మరింతగా విద్యార్థులకు ఈ పథకం ఉపకరిస్తోంది. మరోవైపు ఆలిండియా సర్వీసెస్‌లో అత్యధికంగా దళితులకు ప్రాతినిధ్యం వుండాలన్న ఆశయంతో 'ఎన్టీఆర్ విద్యోన్నతి' పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. 2015–16 ఆర్థిక సంవత్సరంలో 315 మంది విద్యార్థులకు దేశంలోని ఐదు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో రూ. 5.07 కోట్లతో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు శిక్షణ ఇప్పించింది.

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను బలోపేతం చేసిన ప్రభుత్వం, భారీగా నిధులు సైతం కేటాయిస్తూ వస్తోంది. దళిత యువత స్వయం ఉపాధి పొందేందుకు 2014–15లో రూ. 383 కోట్లతో 30,609 ఎస్సీ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించింది. 2015–16లో రూ. 467 కోట్లతో 76,426 ఎస్సీ కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చింది. 'చంద్రన్న సంక్షేమ పాలన' పథకం కింద 83,694 మంది లబ్దిదారులకు రూ. 591.24 కోట్ల విలువైన వస్తువులు పంపిణీ చేసింది.

ప్రగతి– సంస్కృతి మేలు కలయికగా

ఆదివాసీ అభ్యున్నతిలో సరికొత్త అధ్యాయం



అడవి ఆగకపోతే అభివృద్ధి... మైదానం ఉండవు. మైదానం విస్తరిస్తే సంస్కృతి... అడవి అంతరిస్తాయి. నిన్నటి సంప్రదాయానికి – రేపటి వికాసానికీ నేడు సమన్వయం చేయడమే అడవి బిడ్డలకు అసలైన తోడ్పాటు. అటువంటు తోడ్పాటై, తోడై గిరిజనుల్ని నవ నాగరికుల్ని చేయడమే నారా చంద్రబాబు నాయుడు రెండేళ్ల సంక్షేమ పాలన సారాంశం

ఓ మంచి కాఫీ లాంటి పర్యాటక ప్రాంతం అరకు లోయంతా ఇప్పుడు కాఫీ రాగం... కాఫీ పరిమళాలే. కాఫీ తోటలు అందాల అరకుకి మరింత శోభనివ్వడమే కాదు, అరకుని అంతర్జాతీయ వేదిక మీద నిలబెడుతున్నాయి.

2016-17 బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం చేసిన కేటాయింపులు గత ఏడాదితో పోల్చితే 63 శాతం ఎక్కువ. ఈ ఏడాది బడ్జెట్లో కేటాయించిన మొత్తం రూ. 3,100 కోట్లు కావడం ఒకెత్తు, వాటిని చివరి రూపాయి వరకూ అడవి బిడ్డల కోసం ఎక్కడా వెనకాడకుండా వెచ్చించడం మరో ఎత్తు. సబ్‌ప్లాన్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది ఆంధ్రప్రదేశ్.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లు

ఆదివాసీలను విద్యావంతుల్ని చేయడంలో భాగంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 10 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయబోవటం ఒక ముఖ్యాంశం. అక్షరాస్యత అందరాని చందమా వున్న ఏజెన్సీలోని గిరిజన బాలబాలికల కోసం 345 ఆశ్రమ పాఠశాలల ద్వారా రెండు లక్షల మందిని విద్యావంతుల్ని చేస్తోంది. 8 జిల్లాల్లోని 80 ఎస్టీ హాస్టళ్లను దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తోంది. లోని 30 గిరిజన సంక్షేమ వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మారుస్తోంది. 5,400 మంది చదువుకునేలా చేస్తోంది. ఒక్కో పాఠశాలలో మౌలిక వసతుల కోసం రూ. 12 కోట్లు ఖర్చు పెడుతోంది.

విదేశాల్లో విద్య - స్వదేశంలో 'సివిల్స్'

విదేశాల్లో చదవాలనుకునే గిరిజన విద్యార్థుల కోసం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి' పథకాన్ని తీసుకువచ్చింది చంద్రబాబు ప్రభుత్వం. విదేశాలకు వెళ్లేందుకు ఆర్థికంగా సాయం చేస్తోంది. ఎంపిక చేసిన 15 దేశాల్లో ఏదో ఒక చోట చదువుకునేలా ప్రోత్సహించి, ఏడాదికి రూ. 6 లక్షలు అందిస్తోంది.

మరోవైపు దేశంలోని అత్యున్నత సర్వీసైన సివిల్ సర్వీసెస్ పరీక్షలకు గిరిజన అభ్యర్థులను ప్రభుత్వం సన్నద్ధం చేస్తోంది. రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో గిరిజన అభ్యర్థులను ఆలిండియా సర్వీసెస్‌కు ఎంపికయ్యేలా 'ఎన్టీఆర్ విద్యోన్నతి' పథకం కింద శిక్షణ ఇప్పిస్తోంది. దేశంలోని 5 ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఇప్పటివరకు 92 మందికి శిక్షణ అందించింది. ఇందుకు ఒక్కో అభ్యర్థికి 2 లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది.

అంతర్జాతీయంగా పరిమళిస్తున్న అరకు కాఫీ

సరైన లక్ష్యాన్ని పెట్టుకోవడమే ఆ లక్ష్య సాధనలో సగం విజయం సాధించినట్టు అంటారు. అది నిజమే అనిపిస్తుంది- 100 టన్నుల కాఫీ అమ్మకాలు లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాం చర్యలు. ఫలితంగా, అరకు ఏజెన్సీలో రూ.521 కోట్లతో అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ సాగుకు సర్కార్ గత ఏడాది శ్రీకారం చుట్టింది. ప్రతీ ఏటా 100 టన్నుల అరకు కాఫీని అమ్మేలా జీసీసీకి లక్ష్యాన్ని నిర్దేశించింది. 'ఇ-ఆక్షన్' విధానం తీసుకురావడంతో కాఫీకి మంచి ధర పలుకుతోంది. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ ద్వారా కాఫీ తయారీ చేస్తుండగా, త్వరలోనే సొంతంగా పల్వరైజింగ్ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఆర్గానిక్ సర్టిఫికెట్లు పొందిన 13 జీసీసీ ఉత్పత్తులకు లేబిలింగ్, పబ్లిసిటీపై దృష్టి పెట్టింది. వీటిని ఆన్‌లైన్ మార్కెట్‌లో సహా వాల్‌మార్ట్ వంటి ఔట్‌లెట్‌లలో లభించేలా చూడాలని జీసీసీకి ప్రభుత్వం మార్గదర్శనం చేసింది.

అల్లూరి సీతారామరాజు మెమోరియల్ ట్రైబల్ మ్యూజియం

విశాఖపట్టణంలో విప్లవజ్యోతి, గిరిజనుల ఆరాధ్యుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరిట మెమోరియల్ ట్రైబల్ మ్యూజియాన్ని రూ. 20 కోట్లతో నిర్మిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. అల్లూరి జయంతి రోజైన జూలై 4 ను స్టేట్ ఫెస్టివల్‌గా నిర్వహిస్తోంది. ట్రైకార్ కింద గిరిజనులు స్థాపించే యూనిట్‌కు లక్ష రూపాయలు సబ్సిడీ అందుతోంది. అటు 50 యూనిట్ల లోపు విద్యుత్‌ను వాడుకునే గృహ వినియోగదారులకు రాయితీ ఇస్తోంది. దీంతో 90 వేల ఎస్టీ కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. 'గిరిపుత్రికా కల్యాణం' పథకం కింద ఇప్పటివరకు వెయ్యి మంది గిరిజన యువతులకు రూ. 50 వేలు అందించింది.

చింతూరు కేంద్రంగా నూతన ఐటీడీఏ

ఏజెన్సీ ప్రజలకు మరింత చేరువలో అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు తూర్పుగోదావరి జిల్లా చింతూరు కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇంకా మరెన్నో....

గిరిజన సంక్షేమంలో భాగంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. లంబసింగిలో ఎస్సీ, ఎస్టీలకు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, 'ఫిజికల్ లిటరసీ' పేరుతో క్రీడలు తప్పనిసరి చేయడం, ఒకే గొడుగు కిందకు అన్ని పాఠశాలల నిర్వహణను తీసుకురావడం, విలీన మండలాల్లోని ఆశ్రమ పాఠశాలలకు కామన్ కిచెన్ ఏర్పాటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సేవలను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు ఇవ్వడం, ఆగస్టులో అందరు విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించడం, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రత్యేక మెనూ, బయోమెట్రిక్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం, ఉపాధ్యాయులకు సైతం శిక్షణ ఇవ్వడం, కార్పొరేట్ స్కూళ్లు, పక్క రాష్ట్రాల విద్యార్థులు సాధించిన ఫలితాలతో బేరీజు వేసుకోవడం, రెసిడెన్షియల్ స్కూళ్లకు గ్రేడింగ్ ఇవ్వడం, ప్రతి విద్యార్థికి న్యూట్రిషన్ ఫుడ్, గిరిజన గ్రామాల్లో పూర్తిస్థాయిలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం, ప్రతీ ఇంటికి విద్యుత్ కనెక్షన్, అన్ని ఎస్టీ కాలనీల విద్యుదీకరణ, ప్రతీ ఎస్టీ కుటుంబానికి రెండు ఎల్ఈడీ బల్బుల పంపిణీ, ఏజెన్సీలో గిరిజన ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాంగింగ్, దోమతెరల సరఫరా, ప్రతీ గిరిజన గ్రామానికి తాగునీటి సరఫరా సహా వివిధ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గిరిజనులు సమాజంలోని మిగిలిన వర్గాలతో సమానంగా ఎదిగేలా చంద్రబాబు ప్రభుత్వం ప్రతిక్షణం శ్రమిస్తోంది.

❖

సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు క్షేమం... సంక్షేమం!

వెనకబడ్డ కులాలకు రేపటి వెలుగులు!



ఐదుకోట్ల జనాభాలో 45 శాతంగా 139 కులాలుగా విస్తరించి ఉన్న వెనకబడిన కులాలు (బీసీలు) సమాజ ప్రగతి రథానికి చక్రాలు, ఇరుసులూ. ఆ బలహీన వర్గాల శ్రేయం- సమాజానికి హితం.... ప్రభుత్వానికి బలం- ఇది చంద్రబాబు ప్రభుత్వ ఆలోచనా విధానం. ఆ ఆలోచనే బీసీ సంక్షేమ విధానాల చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఆ అధ్యాయం పేరు- బీసీ సబ్ ప్లాన్.

వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి జోతిబాపూలే సిద్ధాంతాలను ఆచరణలో చూపిన ఏకైక వ్యక్తి దేశంలో ఎన్టీఆర్ తప్ప మరొకరు లేరు. రూ. 6 వేల కోట్లతో బిసిలకు ఉపప్రణాళికలను అమలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ తప్ప మరేదీ లేదు. కమ్మరి కొలిమీ, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం..... సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు....ప్రపంచీకరణ పాలిట బడి కనుమరుగు కాకుండా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నాం. 139 కుల వృత్తులు వారు మిగతా వారితో సమానంగా, గౌరవంగా బతికేలా చేస్తాం. 10 బిసి ఫెడరేషన్లను అన్ని విధాల ఆదుకుంటామని, 13 జిల్లాలోనూ బిసీ భవన్‌లను నిర్మిస్తాం"

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

రాష్ట్ర జనాభాలో సగం వరకూ ఉన్న బీసీలకు విధాన నిర్ణయాధికారాల్లో కూడా అటువంటి హోదా దక్కాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి తపన. ఆదర్శాలు, ఆశయాలూ వ్యక్తిగత స్థాయి నుంచి ఎదిగి వ్యవస్థీకృతం కావాలని చూసే చిత్తశుద్ధి ఆయనది. అందుకే, బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసి పంపింది. బీసీల సంక్షేమానికి కేంద్రకేబినేట్ లో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం బలహీన వర్గాల అభివృద్ధి పట్ల చంద్రబాబు ప్రభుత్వ నిబద్ధతను చాటుతోంది. ముఖ్యంగా, సంక్షేమ పథకాల రూపకల్పన, ఆర్థిక వనరుల విడుదల, వినియోగం ఆ జనాభా నిష్పత్తి ప్రకారమే జరగాలని, తద్వారా బీసీలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దాని ఫలితమే బీసీ సబ్-ప్లాన్.

బీసీ సబ్‌ప్లాన్‌కు 25 శాతం నిధులు

బడ్జెట్‌లో బీసీ సబ్‌ప్లాన్‌కు 25 శాతం నిధులు కేటాయించాలని తీర్మానం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తాజా బడ్జెట్లో వెనకబడిన కులాల సంక్షేమానికి, అభివృద్ధికి రూ. 8,832 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. ఇది 2015-16 కేటాయింపుల కన్నా 31.5 శాతం అదనం. గత ఆర్థిక సంవత్సరం బీసీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా 10 లక్షల మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద 2013-14, 2014-15 సంవత్సరాలకు రూ. 2,683 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. అలాగే 2015-16లో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ కోసం కేటాయించిన రూ. 1894 కోట్లలో రూ.1762 కోట్లను చెల్లింపులకు వినియోగించింది. 2015-16 విద్యా సంవత్సరానికి బీసీ విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 221 కోట్లు వినియోగించగా 2016-17కు రూ.475 కోట్లు కేటాయించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు 2015-16లో రూ. 889 కోట్లు, 2016-17కు రూ. 993.30 కోట్లు కేటాయించింది. ఆర్థికంగా వెనకబడిన వారి(ఈబీసీల)కి కూడా చంద్రబాబు చేయూత ఇస్తున్నారు. ఈబీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం గత ఏడాది రూ. 574.58 కోట్లు చెల్లించగా, ఈ ఏడాది రూ. 632.50 కోట్లు కేటాయించారు.

బీసీ సహకార సమాఖ్యలకు 50 శాతం సబ్సిడీ

వెనకబడిన తరగతుల సహకార సమాఖ్యలకు సంబంధించి 15 మంది సభ్యులుగా వున్న గ్రూపునకు గరిష్ఠంగా 50 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఒక్కో సభ్యునికి రూ. 25,000 వేల చొప్పున 15- సభ్యుల బృందానికి రూ. 3,75,000 వరకూ సబ్సిడీ అందిస్తోంది. బీసీ నిరుద్యోగ అభ్యర్థుల కోసం బీసీ స్టడీ సర్కిళ్లను నెలకొల్పింది. గడిచిన ఏడాది బీసీ స్టడీ సర్కిళ్లలో 1,733 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. ఈ ఏడాది బీసీ ఉప ప్రణాళికలో 500 మంది బీసీ విద్యార్థులను 'ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ' పథకం కింద విదేశాల్లో చదివించాలని నిర్ణయించింది. ఒక్కో విద్యార్థికి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేస్తుంది.

నేటి వసతి గృహాలు రేపటి రెసిడెన్షియల్ స్కూళ్లు

రాష్ట్రంలో బీసీ విద్యార్థుల కోసం మొత్తం 897 ప్రీమెట్రిక్ వసతి గృహాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. వీటిలో 90 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో 875 హాస్టళ్లను వచ్చే మూడేళ్లలో రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌లో 1500 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం వుంటుంది. రాష్ట్రంలోని 349 కాలేజ్ బీసీ హాస్టళ్లలో సుమారు 33 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ప్రతీ నియోజకవర్గంలో బీసీ విద్యార్థులకు ఒక రెసిడెన్షియల్ స్కూల్, ఒక రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ వుండేలా చర్యలు తీసుకుంటుంది.

మెగా బీసీ రుణ మేళాలు

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో బీసీలు అనే వర్గీకరణ కిందకి వచ్చేవి 139 కులాలు. ఈ విస్తరణని వైరుధ్యంగా కాక, సామాజిక వైవిధ్యంగా చూడాలన్నది చంద్రబాబు ప్రభుత్వ ప్రధానాశయం. అందుకే, ఆ బిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే క్రమలో రూపుదిద్దుకున్న పథకమే 'చంద్రన్న స్వయం ఉపాధి'. ఈ పథకం కింద మెగా బీసీ రుణ మేళాలు నిర్వహించి బీసీలు అందరికీ ఆర్థికంగా అండగా నిలిచింది రాష్ట్ర ప్రభుత్వం. కమ్మరి కొలిమీ, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం..... సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు....ఆధునీకరణ పాలిట బడి కనుమరుగు కాకుండా వృత్తి పనివారికి అవసరమయ్యే పరికరాలను రుణమేళాలో అందించారు. రజకులు, మత్స్యకారులు, నేత, గీత కార్మికుల సంక్షేమంపై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రజకులకు రూ. 20 కోట్లతో దోభీఘాట్లు నిర్మిస్తోంది. క్షురక వృత్తి వారికి బ్యూటీపార్లర్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తోంది.

నేతన్నకు నేస్తం

రాష్ట్రంలోని 24,309 చేనేత కుటుంబాలకు, 674 చేనేత స్వయం సహాయక బృందాలకు, 584 మరమగ్గాల కార్మికులకు లబ్ధి చేకూర్చేలా రూ. 110 కోట్లకు పైగా రుణాలను మాఫీ చేసింది. 2016-17 బడ్జెట్లో చేనేత, జౌళి రంగాల అభివృద్ధి కోసం రూ. 125.84 కోట్లు కేటాయించింది. ఒక్కో క్లస్టర్ రూ. 2 కోట్లతో రాష్ట్రంలో 50 చేనేత క్లస్టర్ల ఏర్పాటుకు మొత్తం రూ. 100 కోట్ల ఖర్చు చేయనుంది. ఉత్పత్తులకు ఆప్కో, ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారు. గీత, చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛను 55 ఏళ్లకే ఇవ్వాలని నిర్ణయించింది. అసమానతలు... అంతరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కుపెట్టిన బీసీ సబ్-ప్లాన్ అస్త్రం బలహీన వర్గాల జీవన స్థితిగతుల్ని ఎంతగానో మెరుగు పరిచింది, రానున్న రోజుల్లో మరింత మెరుగుపరుస్తుందనడంలో సందేహం లేదు. ❖

కాపు.... బ్రాహ్మణ సంక్షేమానికి కార్పోరేషన్లు

పేద కులీనుల కాపు కాచి...



అంతరాల్నీ, అసమానతల్నీ, సమాజంలో వెనకబాటుతనాన్ని బేరీజు వేయడానికి కొత్త కొలమానాలు ఉండాలి. ఉన్నత వర్గాలుగా నిర్ధారించబడ్డ కాపు, బ్రాహ్మణ కులాలు అణగారుతున్న వాస్తవాన్ని గుర్తించడానికి చంద్రబాబు నాయుడిలా సామాజిక చలనసూత్రాలు తెలిసి ఉండాలి. ఆ సవర్ణుల సంక్షేమానికి కాపు, బ్రాహ్మణ కార్పోరేషన్ల ఏర్పాటుకు మాత్రం ఆయనంత నిబ్బరం... నిలువెత్తు నిబద్ధత ఉండి తీరాలి.

ఏడాదికి కుటుంబ ఆదాయం రూ. 6 లక్షల లోపు వుంటే ఒక్కో కాపు విద్యార్థికి 'చంద్రన్న విదేశీ విద్యా దీవెన' పథకం కింద రూ.10లక్షల వరకు ఆర్థిక సాయమందిస్తారు. అంతేగాక వీసా కోసం అయ్యే ఖర్చు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. ఈ ఏడాది 400 మంది విద్యార్థులకు ఈ పథకం కింద సాయమందించాలని నిర్ణయించారు. టోఫెల్, ఐఈఎల్ టీఎస్, జీఆర్ ఈ, జీమాట్ వంటి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ పథకానికి అర్హులు.

కాపు సామాజికవర్గం (కాపు, బలిజ, తెలగ, ఒంటరి) ఆర్థికంగా బలహీనంగా ఉందనీ, ఆ వెనకబాటుతనం పోయి సమానావకాశాల గోదాలో బతుకు సమరానికి సిద్ధం కావాలంటే ప్రభుత్వ చేయూత కావాలనీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అభిప్రాయం. కానీ, రాజకీయంగా పబ్బం గడిచిపోవడానికి కంటి తుడుపు చర్యలకు పాల్పడటం ఆయన స్వభావంలోనే లేదు. కాపుల్ని బీసీ జాబితాలో చేర్చుతూ తక్షణం జీవో ఇవ్వాలని కొంతమంది డిమాండ్ లేవదీశారు. కమిషన్ వేయకుండా, చట్ట సవరణ చేయకుండా కాపులను బీసీల్లో చేరుస్తూ జీవో తీసుకొచ్చినా, ఆ అంశం కోర్టు హాళ్లలో మగ్గిపోతుంది. అనుకున్నది సాధించడమే గానీ, కాలయాపన చేయడం ఇష్టం లేదు గనుకనే కాపు సామాజికవర్గాన్ని బీసీల్లో చేరుస్తామన్న తన మాటను నిలబెట్టుకునేందుకు కర్నాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎంఎల్ మంజునాథ నేతృత్వంలో కాపు కమిషన్‌ను ఏర్పాటు చేశారు చంద్రబాబు. గతేడాది డిసెంబర్ 30న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం 9 నెలల్లోగా జస్టిస్ మంజునాథ కమిషన్ నివేదిక అందిస్తుంది. నివేదిక అందడమే తరువాయి కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించే ప్రక్రియ మొదలుకానుంది.

ఒకే రోజు... ఒకే జీవో... 8 పథకాలు

రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఆర్థికంగా వెనకబడిన కాపు సామాజికవర్గానికి స్వావలంబన కల్పించాలని అధికారంలోకి రాక ముందే సంకల్పించిన చంద్రబాబు చిత్తశుద్ధికి మరో ఉదాహరణ ఇది. కాపు లబ్ధిదారులకు రూ. 1,563 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చేలా ఒకే రోజు 8 పథకాలను ప్రవేశ పెడుతూ ప్రభుత్వం జీవో నెం.16ను జారీ చేసింది. ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇస్తుండగా, మరో రూ. 500 కోట్లు బ్యాంకుల నుంచి రుణం అందించనుంది. దాదాపు రూ. 63 కోట్లు లబ్ధిదారుల వాటాగా వుంటుంది.

కాపుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరింకెన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో ప్రధానమైనది 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీకేడబ్ల్యుడీసీఎల్)' ఏర్పాటు. 2015, సెప్టెంబర్ 2న ప్రభుత్వం 'కాపు కార్పొరేషన్' ఏర్పాటు చేయడం కాపుల జీవితాల్లోనే మేలిమలుపుగా చెప్పొచ్చు. 'కాపు కార్పొరేషన్'కు అదే సామాజికవర్గానికి చెందిన చలమలశెట్టి రామానుజయను 2015, డిసెంబర్ 18న చైర్మన్ గా, మరో ఏడుగురిని డైరెక్టర్లు, సభ్యులుగా నియమించారు. అంతే కాకుండా, 2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను 'కాపు కార్పొరేషన్'కు రూ. 100 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, 2016-17 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని పది రెట్లు పెంచింది.

రుణం.... సబ్సిడీ

స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కాపులకు 'చంద్రన్న స్వయం ఉపాధి' పథకం కింద గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణంలో కాపు కార్పొరేషన్ రూ. 50 వేల సబ్సిడీ అందిస్తుంది. ఈ పథకం కింద ఉపాధి పొందేందుకు 21 నుంచి 50 ఏళ్ల లోపు వయసు, వార్షికాదాయం రూ. లక్ష లోపు వుండి, తెల్ల రేషన్ కార్డు కలిగినవారంతా అర్హులు. వ్యవసాయ, సాగునీటి, ఆహార, పాడి, అటవీ, భూగర్భ వనరులు, చేతివృత్తులు, బయోటెక్, రసాయన, సేవ తదితర రంగాల ఆధారిత వ్యాపారాలు ప్రారంభించుకునేందుకు ఈ పథకం కింద సాయమందిస్తారు.

కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

కాపు విద్యార్థులు చదువులో రాణించేలా ప్రోత్సాహకంగా స్కాలర్షిప్‌ను ప్రభుత్వం ఇస్తోంది. కుటుంబ వార్షికాదాయం రూ. లక్ష లోపు వుండే విద్యార్థులకు సాయం చేయడం ఈ పథకం ఉద్దేశం. పదో తరగతి తర్వాత విద్యను అభ్యసించేవారికి పుస్తకాలు, వసతి తదితర అవసరాల కోసం ప్రభుత్వం ఉపకార వేతనాలు అందించనుంది. డిగ్రీ, ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఎంపీహెచ్‌డబ్ల్యు తదితర కోర్సులు చదివే విద్యార్థులకు ఏడాదికి రూ. 6 వేలు, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అంటే ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, సీపీఎల్, ఎంఫిల్, పీహెచ్‌డీ, సీఏ, జీఎంఎం వంటి కోర్సులు చదివే వారికి ఏడాదికి రూ. 10 వేలు ఉపకారవేతనంగా చెల్లిస్తుంది.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 65 కోట్లు

అగ్రవర్ణంలో పేదలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చంద్రబాబు తీసుకున్న చర్యల్లో భాగమే బ్రాహ్మణులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం. 2015-16 ఆర్థిక సంవత్సరంలో 12 వేల బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, 2016-17 బడ్జెట్‌లో 50 వేల బ్రాహ్మణ కుటుంబాలకు చేయూతనివ్వాలని సంకల్పించింది. ఇందుకోసం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 65 కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. వృద్ధాశ్రమాల్లోని బ్రాహ్మణులకు రూ. 3 వేల వంతున సాయం చేస్తోంది. వృద్ధాశ్రమాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలనుకునే బ్రాహ్మణులకు ఖర్చులో 50 శాతం కార్పొరేషన్ భరిస్తుంది.

'సంక్షేమ నిధి ట్రస్ట్'

దేవాలయాల్లో సేవలు అందిస్తున్న అర్చకులు, ఇతర ఉద్యోగుల కోసం 'సంక్షేమ నిధి ట్రస్ట్'ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రూ. 20 లక్షల వార్షికాదాయం దాటిన ప్రతీ దేవాలయం నుంచి వచ్చే ఆదాయంలో మూడు శాతాన్ని 'సంక్షేమ నిధి ట్రస్ట్'కు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేలా నిబంధన విధించింది. డిపాజిట్‌పై వచ్చే వడ్డీని అర్చకులు, ఉద్యోగుల గృహ నిర్మాణం కొరకు, ఇంటి మరమ్మతుల కోసం, పిల్లల చదువులకు రుణం రూపంలో అందిస్తుంది. కుటుంబ సభ్యుల పెళ్లి, ఉపనయనానికి ఆర్థిక సాయం చేస్తుంది. పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యుటీ కింద 2014-15లో 727 మందికి రూ. 8.03 కోట్లు, 2015-16లో 781 మందికి రూ. 9.98 కోట్లు చెల్లించింది.

❖

మైనారిటీ బహుముఖాభివృద్ధికి బాటలు

అల్పసంఖ్యాకులకు అనల్ప అవకాశాలు!



మైనారిటీలు అంటే సంఖ్యలో తప్ప ఆశయాల్లో.... అవకాశాల్లో కూడా తక్కువ కాదని చంద్రబాబు సంక్షేమ రాజ్యం నిరూపిస్తోంది. ఆకాశమే హద్దుగా ఎదుగుతున్న అల్పసంఖ్యాక వర్గాలకు అనల్పమైన అవకాశాలు అందిరావడంతో అది రూఢి అవుతోంది. లబ్ధిదారుల్ని అలా సాధికారత దిశగా వేయించే అడుగులే సంక్షేమ పథకాల సార్థకతకి గుర్తులని చంద్రబాబు రెండేళ్ల పాలన రుజువుచేస్తోంది.

"కాంగ్రెస్ పదేళ్ల పాలనలోనూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ చేయనంతగా మైనారిటీల సంక్షేమానికి భారీ ఎత్తున నిధులు ఖర్చుచేస్తున్నాం. రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హన్ నుంచి దుకాణ్-మకాన్ వరకు ఎన్నో పథకాలు తీసుకువచ్చాం. దేశంలో ఇమామ్‌లకు గౌరవవేతనం ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటే. కడప, విజయవాడల్లో హజ్ హౌస్‌లను నిర్మిస్తున్నాం"

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి తాజా బడ్జెట్టులో రూ. 710.57 కోట్లు కేటాయించింది చంద్రబాబు ప్రభుత్వం. గత ఏడాది కేటాయింపుల కంటే ఈ సంవత్సరం 87.53 శాతం ఎక్కువ నిధులు కేటాయించడాన్ని బట్టి మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో స్పష్టమౌతుంది.

మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కృషి

మైనారిటీలు సాధికారత సాధించాలంటే అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. అందుకే, మైనారిటీల సర్వతోముఖాభివృద్ధి పథకం కింద రూ. 22 కోట్ల 67 లక్షలు విడుదల చేసింది. వివిధ జిల్లాల్లో మైనారిటీ విద్యార్థుల కోసం అదనపు తరగతిగదులు నిర్మించడంతో పాటు బాలికలకు సైకిళ్ల పంపిణీ చేస్తోంది. విద్య, ఆర్థిక పురోగతీ పరస్పరాశ్రితాలని గుర్తించి, ఉపకారవేతనాల ద్వారా ముస్లింలు చదువులో రాణించేలా ప్రోత్సహిస్తోంది. 2014-15 విద్యాసంవత్సరంలో 1,31,062 మైనారిటీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వగా, 2015-16లో అంతకు మించి 1,44,605 మందికి ఇచ్చారు. అలాగే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను 2014-15లో కొత్తగా 46,111 మంది విద్యార్థులకు ఇవ్వగా, 2015-16లో 55,435 మందికి ఇచ్చారు. మరో 60,570 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను ఈ ఏడాదికి పునరుద్ధరించారు. 329 మంది కళాశాల స్థాయి మైనారిటీ విద్యార్థులకు 2014-15లో వసతి సౌకర్యం కల్పించగా, 2015-16లో 350 మంది విద్యార్థులకు వసతి కల్పించారు. ఉన్నత విద్యాభ్యాసానికి రూ. 20 కోట్లతో కర్నూలుజిల్లా ఓర్వకల్లులో అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటౌతోంది.

మైనారిటీ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలిగించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2015-16లో 5,174 మంది మైనారిటీ యువతీ యువకులకు రూ.8 కోట్ల వ్యయంతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరిగింది. అటు పోటీపరీక్షల కోసం కర్నూలు, గుంటూరు, విశాఖలో మైనారిటీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయగా, ఒంగోలు, కడప, అనంతపురంలో కూడా స్టడీ సర్కిళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది.

చంద్రన్న తోఫా

చంద్రన్న తోఫా కింద రాష్ట్రంలోని 9 లక్షల 93 వేల 405 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక అందించారు. ఒక్కో కుటుంబానికి 5 కిలోల గోధుమపిండి, 2 కిలోల చక్కెర, కిలో సేమ్యా, 100 గ్రాముల నెయ్యి పంపిణీ చేశారు. రూ. 48 కోట్లతో 14,287 మందికి ఆర్థికాభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చింది. ఈ ఏడాది లక్ష కుటుంబాలు లబ్ధి పొందేలా రూ. 250 కోట్లతో ఆర్థికసాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పేద ముస్లిం యువతుల వివాహం కోసం చంద్రబాబు ప్రభుత్వం 'దుల్హన్' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒకొక్కరికి రూ. 50 వేలు చొప్పున అందిస్తోంది. అధికారంలోకి వచ్చాక 3,200 మంది యువతుల వివాహాలకు రూ.16 కోట్లు విడుదల చేసింది. 'దుకాణ్-మకాన్' పథకం కింద స్వయం ఉపాధి పొందే పేదింటి ముస్లింలకు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 70 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.80 వేలు సబ్సిడీ ఇస్తోంది. ఈ పథకం కింద వెయ్యి మంది ముస్లిం మైనారిటీలకు రూ. 8 కోట్ల 20 లక్షలు మంజూరు చేసింది. మైనారిటీ వితంతువులు, నిరాదరణకు గురైన మహిళలు, అంగవైకల్యం వున్నవారికి 75 శాతం సబ్సిడీతో రూ. 20 వేల తత్కాల్ రుణ సదుపాయం అందిస్తోంది. తత్కాల్ పథకం కింద 2 వేల మంది లబ్దిదారులకు రూ. 3 కోట్ల రుణాలు, ఆదరణ కింద 9,823 మందికి రూ. 10 కోట్ల రుణాలు, చిన్నతరహా రుణాల కింద 6 వేల మందికి రూ. 9 కోట్లను అందివ్వడం జరిగింది.

వక్ఫ్ భూముల పరిరక్షణ చేపట్టిన తొలి రాష్ట్రం

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృతనిశ్చయంతో చర్యలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్, ఆ దిశలో అడుగేసిన మొట్టమొదటి రాష్ట్రంగా పేరొందింది. రాష్ట్రంలో 65,770 ఎకరాల వక్ఫ్ భూములు వుండగా, వీటిలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల 31,594 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. కబ్జాపాలైన వక్ఫ్ భూములను తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగించేందుకు, ప్రత్యేకంగా వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా, జిల్లా స్థాయిలో కమిటీలు నియమిస్తూ జీవో నెంబర్. 18ని జారీ చేసింది. వక్ఫ్ యాక్ట్ సెక్షన్ 52 ప్రకారం ఐపీసీలో వివిధ సెక్షన్ల కింద కబ్జాదారులపై సుమారు వంద కేసులు వరకు నమోదయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల కబ్జాలపాలైన వందల ఎకరాల భూముల్లో కొంతవరకు తిరిగి స్వాధీనంలోకి వచ్చాయి. కాగా, రిజిస్ట్రేషన్ యాక్ట్ 22 ప్రకారం ఇకపై వక్ఫ్ భూములను రిజిస్ట్రేషన్ చేసే వీలు లేకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ప్రసిద్ధ దర్గాలను ఆధునీకరించి, సంవత్సరం పొడవునా దర్గాలలో జరిగే కార్యక్రమాలకు ప్రచారం కల్పించనుంది. రూ. 7 కోట్లతో మసీదుల మరమ్మతులు, మౌలిక సౌకర్యాల కోసం ఖర్చు చేశారు. హజ్ యాత్రకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. ప్రభుత్వ సాయంతో 2015లో హజ్ యాత్రకు 2,404 మంది వెళ్లారు.

ఇక, క్రిస్టియన్ మైనారిటీలకూ అంతే ప్రాతినిధ్యమిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. గుంటూరులో రూ.10 కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.15.6 కోట్ల సబ్సిడీ ద్వారా 279 కుటుంబాలకు, 2015-16లో 120 కోట్ల సబ్సిడీతో 2,400 కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. జెరూసలెం వెళ్లే క్రిస్టియన్ మైనారిటీలకు సబ్సిడీ అందించడంతో ఇప్పటివరకు 200 మంది జెరూసలెం యాత్ర చేశారు.

❖

ఉపాధి హామీ అమలులో అగ్రస్థానం

చెమటచుక్కలో మెరిసిన శ్రామికాంధ్ర



నరేగా నిధులను సమర్ధవంతంగా వినియోగించుకోవడంలోనే కాదు, సద్వినియోగం చేసుకోవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆలోచిస్తోంది. అమలులో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అంతకుమించి సాధించినది మరొకటి ఉంది: పని చేసిన శ్రామికుడి చేతికే నేరుగా వేతనం ఇచ్చే విధానం.

కేవలం 15 రోజుల్లోనే కూలీల వేతనాలను చెల్లించడం, ఆధార్‌ను సంపూర్ణంగా అనుసంధానించడం వంటివి ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా చేశాయి. ఏడాదికి కనీసం 100 రోజుల పనిదినాలను కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కరువు ప్రాంతాల్లో మరో అడుగు ముందుకేసి కనీసం 150 పనిదినాలు వుండేలా చర్యలు తీసుకుంది.

రెక్కాడితే గాని డొక్కాడని పేదలున్న దేశంలో ఉపాధికి హామీ ఇవ్వడం మంచి సాయం. ఇచ్చిన హామీని నెరవేర్చడం ఔదార్యం. మరి ఆ హామీని అమలు చేయడంలో అందరికంటే ముందు నిలిస్తే ఏమంటారు? ఆ వరప్రదాయినిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని అంటారు, చంద్రన్న పాలన అంటారు.

చెమట చుక్కకి ఖరీదు కట్టే షరాబు లేదన్నది నిజమే. దానర్థం– అది చిందించిన శ్రమజీవికి మొండిచేయి చూపించడం కాదు. కూలిడబ్బులు ఠంచనుగా దక్కేలా చూడటం కనీస ధర్మం. భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (నరేగా) పథకం అమలులో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అంతకుమించి సాధించినది మరొకటి ఉంది: పని చేసిన శ్రామికుడి చేతికే నేరుగా వేతనం ఇచ్చే విధానం ముందుగా అమలు చేసిన రాష్ట్రం! అందుకే, ఆంధ్రప్రదేశ్ విషయంలో జరిగింది నిధుల వినియోగం కాదు, సద్వినియోగం!

నిర్వహణలో నిబద్ధతకి జాతీయ పురస్కారం

ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి 2015-16 సంవత్సరానికి రూ 4,424.63 కోట్ల నిధులు వినియోగించింది ఆంధ్రప్రదేశ్. తత్ఫలితంగా, జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 13,099 గ్రామ పంచాయతీల్లో 35.72 లక్షల కుటుంబాలకు చెందిన 59.93 లక్షల కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం పని కల్పించింది. మొత్తం మీద 19.68 కోట్ల పని దినాలు చూపించగా, 6.46 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని లభించడం విశేషం. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రం చేపట్టిన పనులను గుర్తించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2014-15కు గాను ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఇజీఎస్ సమ్మేళనంలో ఉత్తమ రాష్ట్ర అవార్డ్ లభించింది.

కాగా, అధికారం చేపట్టిన తొలి ఆర్థిక సంవత్సరం నుంచే రాష్ట్రంలో పేదలకు ఉపాధి కల్పించి ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఉపాధి హామీ పథకం కింద రూ.2,961 కోట్లు వ్యయం చేసింది. 2014-15లో 33.44 లక్షల కుటుంబాలకు చెందిన 55.7 లక్షల కూలీలకు పని కల్పించింది. 2.14 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, 18,889 కి.మీ. భూమి అభివృద్ధి, 530 కి.మీ మేర సీసీ రోడ్ల నిర్మాణం, 165 గ్రామా పంచాయితీ స్థాయి, 55 మండల స్థాయి భవనాల నిర్మాణం ఈ పథకం కింది జరిగాయి.

అలాగే, రూ. 349.98 కోట్లు వెచ్చించి 34,998 కి.మీ పొడవైన పంట కాలువలను తవ్వడంతో పాటు, పంట సంజీవని కార్యక్రమంలో భాగంగా రూ. 234.50 కోట్లతో 1.20 లక్షల సేద్యపు నీటి కుంటలు నిర్మించి జలసంరక్షణకు ఉపాధి హామీ పథకం పనులు దోహద పడేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించింది.

'చంద్రన్నబాట' కింద రికార్డు స్థాయిలో రోడ్లు

నరేగా నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలోనే కాదు, సద్వినియోగం చేసుకోవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆలోచిస్తోంది. గ్రామాలు అనగానే గతుకుల రోడ్లు అనే ముద్రను చెరిపేసేలా రాష్ట్రమంతటా ప్రతీ ఊరులోనూ సిమెంట్ రహదారులను నరేగా నిధుల కింద నిర్మిస్తోంది.

'చంద్రన్నబాట' పేరుతో 2015-16లో రూ. 1,015 కోట్లతో 3,287 కి.మీ సీసీ రోడ్ల నిర్మించి రికార్డ్ సృష్టించింది. రూ. 85 కోట్ల వ్యయంతో 915 కి.మీ. డబ్ల్యూబీఎం రోడ్లు, రూ. 35 కోట్లతో 2,113 కి.మీ మేర కంకర రహదారులను వేసింది. అలాగే రూ. 16.55 కోట్లతో 1,473 గ్రామ పంచాయితీ భవనాలు, రూ. 18 కోట్లతో 238 మండల స్థాయి భవనాలు, రూ. 1489.60 కోట్లతో 87,126 నీటి సంరక్షణ నిర్మాణాలను పూర్తి చేసింది. రూ. 358.90 కోట్ల వ్యయంతో 10,519 భూ తేమ సంరక్షణ పనులు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం వున్న 34,816 నీటి సంరక్షణ నిర్మాణాల మరమ్మతులు, పునరుద్ధరణకు సంబంధించి 22,926 పనులు ఈ కార్యక్రమం కిందే చేపట్టింది.

కేవలం 15 రోజుల్లోనే కూలీల వేతనాలను చెల్లించడం, ఆధార్‌ను సంపూర్ణంగా అనుసంధానించడం వంటివి ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా చేశాయి. ఏడాదికి కనీసం 100 రోజుల పనిదినాలను కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కరువు ప్రాంతాల్లో మరో అడుగు ముందుకేసి కనీసం 150 పనిదినాలు వుండేలా చర్యలు తీసుకుంది. అంతేకాదు అక్కడ కనీస వేతనాన్ని రూ. 169 నుంచి రూ. 185కు పెంచింది.

ఈ ఏడాది లక్ష్యాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద 5 వేల కి.మీ. సీసీ రోడ్లు, పంట సంజీవనిలో భాగంగా 6 లక్షల 5 వేల సేద్యపు నీటి కుంటలు, 1,504 గ్రామ పంచాయతీ భవనాలు, 250 మండల స్థాయి భవనాలు, 7,500 అంగన్ వాడి కేంద్రాల ఏర్పాటు, 5 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పంట సంజీవని, నీరు-చెట్టు, ఫామ్ పాండ్స్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, 'చంద్రన్న బాట' వంటి కార్యక్రమాలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.

పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర అవార్డ్

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖకు 2014-15 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 'ఇంక్రిమెంటల్ డెవల్యూషన్ ఇన్డెక్స్' అవార్డు ప్రకటించింది. ఈ అవార్డును ఈ ఏడాది ఏప్రిల్ 24న, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జంషెడ్‌పూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అందుకున్నారు.

❖

'డ్వాక్రా'తో చంద్రన్న చేయూత

సాధన దిశగా సంపూర్ణ మహిళా సాధికారత



కొన్ని సంక్షేమ పథకాలు మౌలికమైన మార్పుకి ఉత్ప్రేరకాలు అవుతాయి; మరి కొన్ని పథకాలు సామాజిక చైతన్యానికి సాధనాలవుతాయి; అతి కొద్ది పథకాలు మాత్రం వాటికవే విప్లవాలవుతాయి. అటువంటి నిశ్శబ్ద విప్లవమే డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధించిన గ్రామీణ మహిళల అభ్యున్నతి.

ఆకాశంలో సగం... అవనిలో సగం.... జగానికే సర్వం... విజయానికి వాసం- మహిళ! ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకొన్న అధినేత ఎవరైనా ఉన్నారంటే ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అనడం అతిశయోక్తి ఎంతమాత్రం కాదు. ఆయన దూరదృష్టి ఫలితమే పలు మహిళా సంక్షేమ పథకాలు, ఉద్యమంగా సాగుతున్న ఆచరణ, సాకారమౌతున్న సంపూర్ణ మహిళాభ్యున్నతి!

డ్వాక్రా- డెవలప్‌మెంట్ ఆఫ్ విమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్- అంటే: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల, బాలల అభివృద్ధి. బీజప్రాయమైన ఈ ఆలోచనని వివిన్న పథకాల శాఖోపశాఖల విస్తృతితో ఆచరణాత్మకం చేసి, మహిళా స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో తిరుగులేని ఆర్థిక శక్తిగా డ్వాక్రా సంఘాల్ని తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రిదే. నాటి డ్వాక్రా సంఘాలకు కర్త... కర్మగా వ్యవహరించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ జవసత్వాలు తీసుకొచ్చారు. సుమారు 500 రకాల ఉత్పత్తుల అమ్మకానికి డ్వాక్రా బజార్లను ఏర్పాటు చేయడమే కాకుండా, దేశ విదేశాల్లో జరిగే వివిధ ఎగ్జిబిషన్లలో డ్వాక్రా ఉత్పత్తులను ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నారు. గత ఏడాది జరిగిన గోదావరి పుష్కరాలలో రూ. 3 కోట్ల విలువైన ఉత్పత్తులను డ్వాక్రా సంఘాలు విక్రయించగలగటం ఒక ఉదాహరణ మాత్రమే.

మహిళల మధ్యాహ్న భోజనం

మధ్యాహ్న భోజన పథకం అమలు బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించింది రాష్ట్ర ప్రభుత్వం. సంక్షేమ వసతి గృహాలకు కూరగాయలు, పాలు సరఫరా చేసే అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలకే ప్రభుత్వం ఇచ్చింది.

చిత్తూరు జిల్లాలో 150 భారీ పాల శీతలీకరణ కేంద్రాలను డ్వాక్రా సంఘాల మహిళలే నిర్వహిస్తున్నారు. దుస్తులు కుట్టడం, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 87 కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఆర్థిక సాధికారతకై 10,298 కోట్లు

అమరావతిలో నూతన సచివాలయం ప్రారంభోత్సవ దినాన డ్వాక్రా సంఘాలకు ఉద్దేశించిన రూ. 2,400 కోట్లను మంజూరు చేస్తూ ఫైల్‌పై సంతకం చేయడం మించి మహిళాభివృద్ధిపై ముఖ్యమంత్రి నిబద్ధతకి వేరే రుజువు ఏముంటుంది? కాగా, స్వయం సహాయక బృందాల ఆర్థిక సాధికారత కోసం రూ. 10,298 కోట్ల పెట్టుబడులు సమకూర్చాలని సిఎం నిశ్చయించారు. ఇదిలా ఉండగా, డ్వాక్రా సంఘాలు సాంకేతికతను వినియోగించుకుని పోటీ ప్రపంచంలో దూసుకుపోయేలా 1,800 పీసీ ట్యాబ్లెట్లను ఇచ్చారు. 'అన్న అభయహస్తం' పేరుతో బీమా పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.

మహిళాభ్యున్నతిలో మరో చరిత్ర

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆంధ్ర రాష్ట్రంలోని మహిళలకు పత్యేకం. స్త్రీ సంక్షేమం, రక్షణ, ఇంకా మహిళలకు మరిన్ని అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో వివిధ పథకాలు, కార్యక్రమాలను ప్రకటించారు. అలా ఒట్టి ప్రకటనలకే పరిమితం కాలేదు; తన ప్రకటనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 15ను కూడా తీసుకువచ్చింది.

పురిటి నవ్వులు పూయిస్తాం

'అన్న అమృత హస్తం' పథకం కింద 104 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 2015-16లో రూ. 91.04 కోట్లతో 3.45 లక్షల మంది తల్లులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. పురిటి నవ్వులు విరబూయించడమే లక్ష్యంగా సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసీడీఎస్) కింద 8.56 లక్షల మంది గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అదనంగా పౌష్టికాహారం అందిస్తోంది. 26.45 లక్షల మంది పిల్లలకు కూడా ఇదే పథకం కింద పౌష్టికాహారం అందుతుంది. అంతే కాకుండా, గిరిజన ప్రాంతాల్లో 6 నెలల నుంచి 6 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల కోసం గతేడాది ఆగస్ట్ 15న 'గిరి గోరుముద్దలు' అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా 1,33,733 పిల్లలు లబ్ధిపొందారు. అటు ఆడవారిలో గైనిక్ సమస్యలు పరిష్కరించేందుకు 200 మంది గైనకాలజిస్టులు, అవసరమైన సహాయ సిబ్బందిని కొత్తగా నియమిస్తోంది. వంద పడకలతో పది మాతాశిశు వైద్యశాలలు నెలకొల్పనుంది.

అతివలకు అభయం

మహిళలు, విద్యార్థినులపై రోజురోజుకు అఘాయిత్యాలు అధికమైన దృష్ట్యా వీటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినదే 'అభయం' యాప్. మహిళ రక్షణ కోసం 15 నిమిషాల్లో స్పందించేలా దీన్ని రోపొందించారు.

విజయవంతమైన 'షి ఆటో'

మహిళల సాధికారికత విషయమై నిత్యం తపించే ముఖ్యమంత్రి మరో వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. మగాళ్లకు దీటుగా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి, అన్ని రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో "షి ఆటో" పథకాన్ని ప్రారంభించారు. 'షి ఆటో" పథకం కింద సుమారు రూ. కోటి విలువ చేసే ఆటోలను 7 శాతం సబ్సిడీపై 49 మంది మహిళలకు పంపిణీ చేశారు.

మహిళా సాధికారానికి మరి కొన్ని....

మహిళల కోసం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలు, సేవలను సమీకృతం చేసి, లబ్ధిదారులను సమన్వయ పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికార సంస్థను ఏర్పాటు చేసింది. 2019-20 నాటి కల్లా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి వుండేలా పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది. మళ్లీ అధికారం చేపట్టిన తర్వాత తిరిగి 'దీపం' వెలిగించారు చంద్రబాబు. 'దీపం' పథకం కింద 2015-16లో 11 లక్షల కనెక్షన్లను మంజూరు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం నాటికి ప్రతి ఇంటికీ 'దీపం' గ్యాస్ కనెక్షన్ అందించాలని అధికారులకు నిర్దేశించారు. ఇందుకోసం ఈ బడ్జెట్‌లో 4,020.31 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల గౌరవ వేతనాలను పెంచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే. ఈ జీతాల పెంపుతో ప్రభుత్వంపై రూ. 234.73 కోట్ల భారం పడినా వెనకడుగు వేయలేదు ప్రభుత్వం.

❖

బీమాతో కార్మిక కుటుంబాలకు ధీమా

కార్మిక సంక్షేమానికి పెద్దన్న చంద్రన్న



పారిశ్రామికాభివృద్ధి- కార్మిక సంక్షేమం ఒకదానికొకటి విరుద్ధాంశాలు కావని నిరూపించిన నేత చంద్రబాబు నాయుడు. వాటిని జంట కార్యాలుగా నిలిపి సాధించిన సాధకుడూ ఆయనే. రాష్ట్ర విభజన మూలంగా లోటు బడ్జెట్టుతో ఆంధ్రప్రదేశ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, దార్శనికుడైన ముఖ్యమంత్రి కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేశారు. వారి శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతిఫలంగా, సంక్షేమ హారాన్ని బహూకరించారు.

"శ్రమజీవుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో 8 లక్షల మంది డ్రైవర్లకు రూ 5 లక్షల మేరకు ప్రమాద బీమా పథకాన్ని, రాష్ట్రంలో కోటిమంది అసంఘటిత కార్మికులకు రూ.5 లక్షల బీమా కల్పిస్తున్నాం. నవ్యాంధ్ర నిర్మాణంలో కార్మికులు భాగస్వాములు కావాలి"

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కర్షకులు, కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లు. వ్యవసాయ రుణ ఉపశమనంతో ఎంతలా కర్షకుల సంక్షేమానికి పాటు పడిందో, కార్మికుల జీవితంలో సంతోషం కోసం వివిధ పథకాలు, కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టింది. రాష్ట్ర ప్రగతికి, పారిశ్రామికాభివృద్ధికి కార్మికులే వెన్నెముక. . ప్రత్యక్షంగా పరిశ్రమల మనుగడ మీదే కార్మికుల జీవితాలు ఆధారపడి ఉంటాయి. పరోక్షంగా అసంఘటిత కార్మికులకు భవిష్యత్తుపై భరోసా ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంది. ఈనేపథ్యంలో మూతపడే స్థితికి చేరిన కొన్ని పరిశ్రమలకు రూ.2 వేల కోట్ల ప్రభుత్వ బకాయిలు చెల్లించి ప్రాణవాయువు అందించింది. రాష్ట్రంలోని అసంఘటిత కార్మికులకు అండగా ఉండేందుకు బీమా సౌకర్యాన్ని పెద్దెత్తున అమలుకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ప్రభుత్వానిది. ఇప్పటికే రాష్ట్రంలోని 5 లక్షల మంది డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద బీమాను అమలు చేస్తోంది. గడిచిన ఏడాదిలో రూ.5 కోట్లతో 500 మంది డ్రైవర్ల కుటుంబాలకు బీమా చెల్లించింది కూడా. బీమా పొందిన కుటుంబంలోని ఇద్దరు పిల్లల చదువుకు రూ. 1,200 వంతున స్కాలర్ షిప్ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని కోటిన్నర మంది అసంఘటిత కార్మికులకు భద్రత కల్పించేలా బీమా పథకం తీసుకురావడం సువర్ణాధ్యాయంగా చెప్పొచ్చు. అసంఘటిత కార్మికుడు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల పరిహారం చెల్లించేలా 'చంద్రన్న బీమా' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మే డే కానుకగా ప్రకటించారు. మే డే ఉత్సవాలను అధికారికంగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో తొలిసారిగా మూడో వంతు ప్రజలకు ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ బీమా కింద ప్రమాదంలో మరణించినా, పూర్తి అంగవైకల్యం కలిగినా రూ. 5 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి 3,62,500, సహజ మరణానికి రూ.60 వేలు అందిస్తుంది. అలాగే మహిళా కార్మికులను, కార్మికుల పిల్లలను దృష్టిలో పెట్టుకుని ప్రసూతి సాయం కింద రూ. 20 వేలు ఇస్తోంది. రాష్ట్రంలోని 7 లక్షల మంది ఇంటి పనివాళ్లు, చిన్నతరహా ఫ్యాక్టరీలు, షాపులు, దుకాణాల్లో పనిచేసే 38 లక్షల మంది, వ్యవసాయ కూలీలు 60 లక్షల మంది, స్వయం ఉపాధి పొందుతున్న 8 లక్షల మంది కార్మికులు, ఇంకా మిగిలినవున్న హమాలీలు, భవన నిర్మాణ, దింపు కార్మికులు, తదితర 37 లక్షల మంది అసంఘటిత కార్మికులకు 'చంద్రన్న బీమా' పథకంతో లబ్ధి కలుగనుంది. 18 నుంచి 70 సంవత్సరాల వయసున్న కార్మికులంతా 'చంద్రన్న బీమా' పొందేందుకు అర్హులు. అలాగే 'అటల్ పెన్షన్ పథకం'లో చేరిన కార్మికులకు 50 శాతం ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న వ్యాపారులకు తనిఖీలు, డాక్యుమెంట్ల పేరుతో ఎలాంటి వేధింపులు లేకుండా చేసింది. 15 కార్మిక చట్టాల కింద ఒకే రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని తీసుకువచ్చింది. షాపు లేదా ఇంటి నుంచే ఆన్‌లైన్లో సులంభంగా, సత్వరంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మహిళా ఉద్యోగులకు నైట్ డ్యూటీలు లేకుండా చేయాలన్న ఉన్నత ఆశయంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీసిటీలోని పెప్సీకో పరిశ్రమ నుంచి ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేయగలిగారు.

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలికి నిధులు

భవన నిర్మాణ కార్మికుల కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిర్మాణం పనులపై ప్రభుత్వం 1% సెస్సు విధించడంతో 'ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి'కి పెద్దమొత్తంలో నిధులు చేకూరుతున్నాయి. ఈ సెస్సుతో ఇప్పటివరకు రూ.1,150 కోట్లు మండలికి జమ అయ్యాయి. ఇందులో రూ.200 కోట్లను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వినియోగించారు. సుమారు 16 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు 'ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి'లో సభ్యులుగా వున్నారు. ఈ మండలి ద్వారా 12 పథకాలను ప్రభుత్వం కార్మికుల కోసం అమలు చేస్తోంది.

నిర్మాణరంగ కార్మికులే కాకుండా వారి పిల్లలు, కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటూ అండగా నిలుస్తోంది. వీరికి తయారీరంగం, నిర్మాణరంగం, కంప్యూటర్, నర్సింగ్, బ్యాంకింగ్, అకౌంటింగ్ తదితర 60 రంగాలలో శిక్షణ కార్యక్రమాలు చేపడుతోంది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన 'ఎన్‌సీవీటీ' సర్టిఫికెట్ జారీ చేసి ఉపాధి కల్పిస్తోంది. కార్మికుని కుమార్తె, మహిళా కార్మికురాలి వివాహ సందర్భంగా మూడు సంవత్సరాలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన రూ. 20 వేల బాండ్‌ను, దీర్ఘకాలిక వ్యాధులు (గుండె, కాలేయం, కేన్సర్, బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం, కిడ్నీ, హిస్టరెక్టమీ, ట్రామా, హెచ్ఐవీ) వున్న వారికి రూ. 50 వేలు ఇస్తోంది.

కార్మికులు, కర్షకుల శ్రమలేనిదే ప్రపంచం లేదు. వీళ్లు కష్టపడితే తప్ప భవిష్యత్తు లేదని అంటున్న చంద్రబాబు భవిష్యత్తులో వారికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నారు. "నేను దేశాలు తిరిగి రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నాను. అయితే ఇక్కడ పరిశ్రమలు స్థాపించే వాతావరణం ఉండాలి. కార్మిక అశాంతికి తావు ఉండకూడదు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుంది" అంటూ హామీఇచ్చిన చంద్రబాబు కార్మిక సంక్షేమంపై తన వైఖరిని, విధానాన్ని చెప్పకనే చెప్పారు. పరిశ్రమల రాకకు, కార్మిక సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కార్మికలోకం అన్ని విధాలా మద్దతు ఇస్తే అటు పరిశ్రమల స్థాపన వెల్లువెత్తడంతోపాటు, ఇటు కార్మిక జీవితాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతాయనడంలో సందేహం లేదు.

❖

కొత్త పేరు... కొత్త స్ఫూర్తి!

జన చైతన్యానికే జన్మభూమి



పిలుపునిచ్చే గొంతూ... ముందు పడే అడుగూ ఒక్కరివి అయితేనే అతను అసలైన నాయకుడు. "తరలుదాము రండి మనము జన్మభూమికి... తల్లి పాల రుణం కొంత తీర్చడానికి.." అని రెండు దశాబ్దాల క్రితమే పిలుపు నిచ్చి, జననీ... జన్మభూముల రుణం తీర్చుకోవడానికి నడుస్తున్న, నడిపిస్తున్న చంద్రబాబు నాయుడే ఆ నాయకుడు.

చేతులెత్తి దీనంగా నిలుచున్నది ఎవరామె.... చిన్ననాడు మనల ఒడిలో ఆడించిన గ్రామమె!
పల్లె తల్లి కళ్ళ నీళ్ళు తుడిచే బాధ్యత నాది... అనుకుంటే మనసుంటే ఊరువాడ మనది!
తరలుదాము రండి మనము జన్మభూమికి... తల్లి పాల రుణం కొంత తీర్చడానికి...

– 'జన్మభూమి' స్ఫూర్తి గీతం

తరలుదాము రండి మనము జన్మభూమికి... తల్లి పాల రుణం కొంత తీర్చడానికి..' అనే పాటతో అదే స్ఫూర్తితో మొదలైన జన్మభూమి కార్యక్రమం 1997 జనవరి 1న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 'కడుపున పాతాళగంగ ఉబుకుతున్న బీడు... భగీరథుడివై రమ్మని పలుకుతుంది చూడు...' అని అపరభగీరథుడైన చంద్రబాబుని ఉద్దేశించే రాశాడేమో ఆ కవి. జన చైతన్య గీతమై తెలుగు నేల నలుచెరగులా మార్మోగిందది. 'జన్మభూమి' తెలుగు జాతి చరిత్రలో అపూర్వమైన ప్రజా ఉద్యమమయ్యింది. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ, గ్రామాన చైతన్యం వెల్లివిరిసి వ్యక్తిగతంగా, సమిష్ఠిగా ప్రజలందరూ అభివృద్ధికి తమ వంతు కృషి చేసే ఈ మహోజ్వల కార్యక్రమం 1997 నుండి 2004 మధ్య రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం 19 విడతలలో సాగింది. అయితే ఈ మహోన్నత కార్యక్రమం గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయింది.

రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు 'జన్మభూమి- మా ఊరు' పేరిట మళ్ళీ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు.

సమాజ పునర్నిర్మాణానికి ఉపయోగపడే త్యాగనిరతి, నిరంతర కృషి, ఆత్మగౌరవం, కష్టించి పనిచేయడం, సమానత్వం, చురుకైన భాగస్వామ్యం, పారదర్శకతం, జవాబుదారితనం వంటి విలువలున్న జన్మభూమి కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, ప్రజల భాగస్వామ్యంతో కొనసాగే నిరంతర ప్రక్రియగా మళ్లీ ముందుకొచ్చింది.

కొత్త పేరు... కొత్త స్ఫూర్తి!

పాత పథకానికి కొత్త పేరు మార్చడం- కొత్త సీసాలో పాత సారా కాదనీ, 2014 గాంధీ జయంతి రోజు తిరిగి ప్రారంభమైన 'జన్మభూమి- మా ఊరు' స్ఫూర్తిదాయకంగా చాటి చెబుతోంది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మెరుగైన జీవనాన్ని సమకూర్చే లక్ష్యంతో చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రతి సారి అన్ని గ్రామ పంచాయితీలలో, మున్సిపాలిటీలలో, పట్టణాలలో, వార్డులలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలు తమ అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యతలు నిర్ణయించడం ద్వారా ప్రభుత్వ వాటి పరిష్కారానికి కృషి చేస్తుంది. 2014 అక్టోబర్2 నుంచి నిర్వహించిన మొదటి జన్మభూమి కార్యక్రమంలో 12,676 గ్రామాల్లో 3,387 వార్డులలో గ్రామ సభలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 90% పైగా, గ్రామాల్లో, వార్డుల్లో గ్రామ సభలు పూర్తి చేయడం జరిగింది.

'పొలం పిలుస్తోంది' కార్యక్రమం క్రింద 1,59,602 భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందించారు. 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో ఇంత వరకు బడిలో చేరని 41,825 మంది పిల్లలను, బడిలో చేరి చదువు మానేసిన 14,460 మంది పిల్లలను గుర్తించడమైంది.

గత రెండు విడతల జన్మభూమి కార్యక్రమంలో సమస్యలు,అర్జీల పరిష్కారానికి కృషి చేసి గత జులై 2015 నుండి జన్మభూమి దరఖాస్తుల పరిష్కార పురోగతిని మీ కోసం వెబ్ సైట్ లో వుంచి ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. core.ap.gov.in వెబ్ సైట్ లో జన్మభూమి అర్జీల పరిష్కార సమాచారం అందరికీ అందుబాటులో వుంచబడింది.

గత రెండు జన్మభూమి కార్యక్రమాలలో అత్యధికంగా రెవెన్యూ విభాగంలో 13,43,286 అర్జీలు రాగా వాటిలో 13,6,726 దరఖాస్తులపై తగు చర్యలు తీసుకొని లోపాలను సరి చేయడం జరిగింది. ఇందులో దాదాపు 97.28% పరిష్కారం అయ్యాయి. ప్రజా పౌర సరఫరాల శాఖలో 7,25,371 దరఖాస్తులు రాగా 6,98,518 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయి. దాదాపు 96.30% పరిష్కారం అయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా కృష్ణా జిల్లాలో 5,80,248 అర్జీలు రాగా 5,76,752 అర్జీలు పరిష్కారం అయ్యాయి. పరిష్కార క్రమంలో 99.40% తో కృష్ణా జిల్లా మొదటిస్థానంలో వుంది. అదేవిధంగా, ప్రకాశం, అనంతపురం, పశ్చిమ గోదావరి, విజయనగరం, కర్నూలు, శ్రీకాకుళం జిల్లాలు 95% పైగా సమస్యల అర్జీలు పరిష్కారం అయ్యాయి. ఒక్క గుంటూరు జిల్లాలో మాత్రమే 88.73% అర్జీలు పరిష్కారం అయ్యాయి.

నవ్యాంధ్రలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడో విడత జన్మభూమి కార్యక్రమం 2016 జనవరి 2 నుంచి ప్రారంభించారు. స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు, ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరు, 43.74 లక్షల మందికి ఫించనులు,12,43,000 మందికి రేషన్ కార్డుల పంపిణీ, ఈ-పోస్ సమర్ధవంతంగా అమలు, కొత్త ఇళ్ల మంజూరు, భూమి రికార్డులు డిజిటలైజేషన్, అంతర్గత రోడ్లు, డ్రైనేజి గ్రామీణ నీటి పారుదల పనులు, ఎన్‌టిఆర్ జలసిరి కార్యక్రమం కింద లక్ష బోర్లు, ఆరోగ్య పశువైద్య శిబిరాల నిర్వహణ ఈ జన్మభూమి కార్యక్రమంలో చేపట్టారు. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేశారు. జన్మభూమి కార్యక్రమం పర్యవేక్షణకు సీనియర్ ఐఎఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను జిల్లా ఇంచార్జ్‌గా నియమించారు. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒక్కో సీనియర్ అధికారి చొప్పున 51 మంది అధికారులకు బాధ్యతలు అప్పగించారు. త్రాగునీరు,పారిశుధ్యం,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్,పచ్చదనం,నీటి సంరక్షణ నిర్మాణాలకు సంబంధించిన పనులు జన్మభూమిలో చేపట్టేందుకు ఒక్కో జిల్లాకు కోటి రూపాయల చొప్పున 13 జిల్లాలకు రూ.13 కోట్లు కేటాయించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరే విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజా సమస్యలు తీర్చే విధంగా నిబద్ధతతో కొనసాగించి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీర్చడమే ఎజెండాగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ముఖ్యమంత్రి.

❖

ఆధునిక సేద్యం ద్వారా అధిక లాభం

సాంకేతిక సాగుబడితో సతత హరితాంధ్ర!



రాష్ట్ర విభజన తర్వాత నెత్తురు పిండంలా మిగిలిన శేషాంధ్రప్రదేశ్ 13 జిల్లాల్లోని వ్యవసాయ రంగాన 'పంట విరామం' (క్రాప్ హాలిడే) వంటి దుస్థితి తాండవించింది. ఆర్థిక వ్యవస్థకి వెన్నెముక కావల్సిన వ్యవసాయ రంగం వెన్ను విరిగి కుదేలయ్యింది. సేద్యానికి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఊపిరిలూది, ఆంధ్ర రాష్ట్రాన్ని మళ్లీ అన్నపూర్ణను చేసే ఆకుపచ్చని కార్యాచరణే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదర్శ వ్యవసాయిక విధానం

"కరువును చూసి మనం భయపడకూడదు.. కరువుకే మనమంటే భయం పుట్టేలా చేయాలి. ఇటు రైతులు, విస్తరణ అధికారుల నుంచి, అటు వ్యవసాయ శాస్త్రవేత్త వరకు అందరినీ ఏకకాలంలో అనుసంధానం చేస్తూ సాగుపై సలహా సంప్రదింపులు అందేలా చేయడంలో ఫైబర్ గ్రిడ్ దోహదపడుతుంది. పంట ఇటు పొలంలో ఉండగానే రైతులు మార్కెట్లో తమ సరకుకు తామే ధర నిర్ణయించుకునేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ కృషి చేస్తాయి. వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా మార్చుతా"

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

సమస్యల వలయంలో చిక్కి సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడం కోసం అధికారంలోకి వచ్చి రాగానే సాగుపై ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టి చేతలు తలపెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు మాత్రమే చేయాలని ఆలోచించే నేటి యువత వ్యవసాయం గురించి కూడా ఆలోచన చేసే విధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ఆయన నడుం కట్టారు. రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం పచ్చగా ఉంటుందని గ్రహించి సాగును బాగుచేయటానికి ఈ రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు చంద్రబాబు.

ప్రతికూల పరిస్థితుల్లోనూ సేద్యం

ప్రతికూల పరిస్థితుల్లోను సేద్యం నిలదొక్కుకునేలా ఆ దిశగా ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ రూపొందిస్తోంది. రెండంకెల అభివృద్ధి సాధించేందుకు రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రైతు సాధికారిక సంస్థ (ఫార్మర్ ఎంపవర్మెంట్ కార్పొరేషన్)ను ఏర్పాటు చేశారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల సమగ్రాభివృద్ధికి ప్రాథమిక రంగం ప్రైమరీ సెక్టార్‌గా గుర్తించారు. రైతుకి వ్యవసాయం మీద ఏడాదికి ఒకసారి కాకుండా ఏడాదికి నాలుగు సార్లు లాభం వచ్చే విధంగా సహాయపడటం ప్రైమరీ సెక్టార్ మిషన్ లక్ష్యం. అవగాహన లేని వారి స్థానే 6500 మంది పట్టభద్రులైన విస్తరణాధికారులను నియమించారు.

వ్యవసాయ బడ్జెట్ లలో సేద్యం, దాని అనుబంధ రంగాలకు గడిచిన ఏడాది బడ్జెట్‌లో రూ.14,184.03 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది వ్యవసాయ బడ్జెట్ లో రూ.16,250.58 కోట్లు కేటాయించి వ్యవసాయరంగంపై ప్రభుత్వానికి వున్న నిబద్ధత నిరూపించారు. రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించారు. 18 లక్షల మంది రైతులకు భూసార కార్డులు పంపిణీ చేయటం ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంటల ఉత్పాదకత పెంచేందుకు మేలైన సేద్య విధానాలను ప్రోత్సహించడంలో భాగంగా 2014–15 రబీ సీజన్ నుంచి చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటుచేసి 10 హెక్టార్ల విస్తీర్ణంలో వుండే ఒక్కో క్షేత్రానికి రూ. 5 వేల విలువైన ఇన్ పుట్స్ ను సబ్సిడీగా అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 16.080 హెక్టార్ల విస్తీర్ణంలో 1608 చంద్రన్న రైతు క్షేత్రాలను నెలకొల్పారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు గత ఏడాది రూ.3,188 కోట్ల రాయితిని ప్రభుత్వం అందించింది.

అనావృష్టిని సైతం జయించి...

గడిచిన రెండేళ్ళుగా అనావృష్టి, ఏదో ఒక సీజన్ లో వ్యవసాయాన్ని కుంగదీసినా, ప్రతికూల పరిస్థితుల్లోను ఆహార ఉత్పత్తులు కొంతమేర తగ్గినా, పప్పు ధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి, పశుపోషణ, మత్స ఉత్పత్తుల్లో పురోగతి ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఆర్థిక వనరులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికి స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో 10.99 శాతం నికర వృద్ధి రేటు సాధించించింది. జాతీయ సగటు వృద్ధి రేటు 7.6 శాతం మాత్రమే వున్నప్పటికి రాష్ట్ర ప్రగతి మాత్రం అందనంత పరుగుతో ముందుకు దూసుకుపోతుంది. జాతీయ స్థాయిలో వ్యవసాయ అభివృద్ధిరేటు 1.12 శాతం కాగా రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి రేటు 8.4 శాతం వృద్ధితో పురోగమించడం అసాధారణం. ఈ ఏడాది రాష్ట్రంలో 41.30 లక్షల హెక్టార్లలో ఆహార పంటలు సాగు అయ్యాయి. ఇది గత ఏడాది కంటే 4.21 శాతం అధికం.

ఆధునిక సేద్యం

ఆధునిక సేద్యం ద్వారా అధిక లాభాలు, కూలీల కొరత, అధిక కూలీల వ్యయం వంటి సమస్యల పరిష్కారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ, ఫార్మ్ మెకనైజేషన్ పథకాన్ని చేపట్టింది. 2014–15లో 5,500 సేద్య ఉపకరణాలను రైతులకు అందించింది. యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా రెండంకెల అభివృద్ధి సాధ్యమని వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులను అవలంబించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విత్తనాభివృద్ధికి, కొత్త వంగడాలు, పరిశీలన, సమగ్ర సస్య రక్షణ విధానాలు, సరికొత్త పరిశోధనలు, రైతులకు చేరువలో వుండే విధంగా ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, గుంటూరు జిల్లా లాం వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటు చేయడం శుభసూచకం.

పాడి పరిశ్రమ

పాల ఉత్పత్తిలో రాష్ట్రానిది 6వ స్థానం. 96 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి స్థూల రాష్ట్రోత్పత్తికి 9 శాతం ఆదాయం అందిస్తుంది ఈ రంగం. వ్యవసాయం కుంటుబడుతున్నా పాడి పరిశ్రమ అన్నదాతను ఆదుకుంటుంది. రాష్ట్రంలో 49.38 శాతం కుటుంబాలకు పశు పోషణ అదనపు ఆదాయ వనరుగా వుండటం ఆంధ్రప్రదేశ్ కి కలిసి వచ్చిన అంశం. కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశంలో రెండవ స్థానంలో వుంది రాష్ట్రం. ఏడాదికి 1309 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. మాంసం ఉత్పత్తిలో రాష్ట్రం 4వ స్థానం. 5 లక్షల టన్నుల మాంసం ఉత్పత్తి అవుతుంది.

ఫార్మర్ ప్రొడ్యూసర్స్ సంస్థలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, తన కలను సాకారం చేసేందుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. 25 నుండి30 వ్యవసాయ ఉత్పత్తులను ఏంపిక చేసి సమర్థ సాగు నిర్వాహణ, యాంత్రికరణ, ఉత్పాదకత పెంపు, అంతర్జాతీయ మార్కెటింగ్ వంటి అంశాల్లో రైతులకు అడుగడుగున సహాయ సహకారాలు అందించేలా చూడటం ఈ సంస్థ లక్ష్యం. ❖

నదుల అనుసంధానంలో తొలి అడుగు

పచ్చని పంటలా నవ్విన పట్టిసీమ



రాష్ట్రంలో సాగు, తాగునీరందక కరవు, కాటకాలతో అలమటిస్తున్న ప్రాంతాలను ఎలా ఆదుకోవాలని రాత్రింబవళ్లు గంటలు గంటలు ఆలోచించాను. గోదావరి నదీజలాలు వృథాగా సముద్రంలో కలిసిపోవడం, కృష్ణాడెల్టా, రాయలసీమలో కరవు పరిస్థితులు నన్ను ఎంతగానో ఆలోచింపజేశాయి. ఆ ఆలోచనల నుంచి పుట్టిందే పట్టిసీమ ప్రాజెక్టు అన్న ముఖ్యమంత్రి, ఆ మాటలను నిజం చేసి చూపారు, దేశానికే మార్గదర్శనం చేశారు.

సముద్రంలో కలిసే వృథా నీటిని ఆదాచేసి, కరవు ప్రాంతాలను ఆదుకోడానికే పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశాం. రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే నా ప్రధాన ధ్యేయం. బీడుభూములు, వర్షాధార భూములన్నీ సస్యశ్యామలం చేసి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతన్నల్లో ఆనందం చూడాలన్నదే నా లక్ష్యం, అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గల గలా గోదారి కదలి పోతుంటేను.... బిర బిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను.... బంగారు పంటలే పండుతాయి..... ప్రతి తెలుగువాడి మనసులో మార్మోగే మా తెలుగు తల్లికి మల్లె పూదండ– గీతంలోని మూడు పంక్తులూ ఒక్కటై నిలిచిన చారిత్రక, సృజనాత్మక, బహుళ ప్రయోజనాత్మక సన్నివేశాన్ని ఆవిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి, కేఎల్‌రావు వరకూ ఎందరో గొప్ప ఇంజనీర్లు కన్న వందేళ్ల కల– నదుల అనుసంధానం– నెరవేరింది. కాల్వలు తవ్వి, పూలహారం తరహాలో నదులను కలపాలని నలభై ఏళ్ల క్రితం కెప్టెన్ దిన్‌షా దస్తూర్ ప్రతిపాదన మన ముఖ్యమంత్రి నిజంచేశారు. కృష్ణ– గోదావరి నదులను కలిపి జలహారం చేసి తెలుగుతల్లికి వేశారాయన.

పవిత్రమైన గోదావరి, కృష్ణా నదులు సంగమించాయి. దక్షిణ భారత దేశంలో ఇది తొలివిజయం. ఇన్నాళ్లూ సముద్రంలోకి పరుగులిడిన గోదావరి జలాల ప్రవాహ దిశ ఇక నుంచి కృష్ణమ్మవైపు తిరిగే శుభగడియకు అంకురార్పణ జరిగిన ఏడాదిలోనే పూర్తి చేసి, ఒక కొత్త ఒరవడికి నాంది పలికారు.

నవ్యాంధ్రప్రదేశ్‌లోని కృష్ణాడెల్టా, రాయలసీమ ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించాలన్న పవిత్రమైన సంకల్పంతో ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గోదావరి, కృష్ణానదుల అనుసంధానం ప్రక్రియ విజయవంతమై, దేశవిదేశాల్లో మన రాష్ట్రానికి పేరు తెచ్చిపెట్టింది.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పవిత్రమైన ఈ నదుల సంగమానికి చంద్రబాబు అంకురార్పణ జరగ్గా, ఖచ్చితంగా ఏడాదిలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని పూర్తి చేయడం చరిత్రలో ఒక మధురఘట్టంగా మిగిలిపోనున్నది.

పట్టిసీమ విశిష్టత

పోలవరం తొలి ప్రయోజనంగా పట్టిసీమను చెప్పుకోవచ్చు, పోలవరం భారీ ప్రాజెక్టు కావడం వల్ల, నిధుల లేమి వల్ల, పూర్తికావడానికి మరికొంత సమయం పడుతుంది. ఈలోగా డెల్టా రైతులు నష్టపోకుండా, పట్టిసీమను ప్రభుత్వం ప్రతిపాదించింది. అంతే కాదు. మిగిలిన జలాలను రాయలసీమకు తరలించి, అక్కడి కరవును పారదోలాలనేది ఈ ప్రాజెక్టు మరో ధ్యేయం.

నదుల అనుసంధానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనితర సాధ్యమైన రాజకీయ దక్షత కనబరిచారు. గోదావరి– కృష్ణ అనుసంధానంలో తక్కువ వ్యయంతో జల పర్యావరణం మీద అత్యల్పమైన ప్రభావం చూపే పరిష్కారాన్ని సాధించగలిగారు. ఈ ప్రాజెక్టు సాంకేతికంగా కూడా విశిష్టమైనదని ఇంజనీర్లు చెబుతున్నారు.

వాస్తవానికి ఆ రెండునదులని కలపడానికి ఉద్దేశించిన అతి పెద్ద ప్రాజెక్టు– పోలవరం ప్రాజెక్ట్. కానీ, అది బాగా ఆలస్యం కావడమే కాకుండా, దాని నిర్మాణం మీద అనిశ్చిత స్థితి నెలకొంది. అటువంటి పరిస్థితుల్లో, 174 కిలోమీటర్ల పోలవరం కుడి కాల్వని వినియోగంలోకి తెస్తూ, పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తిచేశారు.

గోదావరీ మిగులుజలాల విషయంలో నదీ పరీవాహక రాష్ట్రాల హక్కుల మీద జరిగిన ఒప్పందాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ 80 శతకోటి ఘనపుటడుగుల (టిఎంసి) నీరు హక్కుగా దక్కించుకుంది. దాన్ని ఈ సందర్భంలో ఉపయోగించుకోవడంలో చంద్రబాబు గొప్ప నేర్పు చూపారు. దీని ఫలితంగా, గోదావరి జలాలు కృష్ణానదిలో విజయవంతంగా సంగమించాయి.

ఈ సారి కృష్ణా డెల్టాలో చేతికొచ్చిన పంట పక్కున నవ్వింది– పట్టిసీమ పథకం మీద కువిమర్శకుల్ని చూసి. అపర భగీరథుడు చంద్రబాబు నాయుడి దక్షతకి దాఖలాగా విరగ్గాసిన చేలు వరికంకులై ఊగాయి.

ఈ ఏడాది కృష్ణా డెల్టా ఆయకట్టును గోదావరి జలాలే ఆదుకున్నాయి. డెల్టా రైతాంగం అడగక ముందే ప్రకాశం బ్యారేజి నుంచి జల వనరుల శాఖ నీటిని విడుదల చేసినా ఆ తరువాత కృష్ణా నది పరివాహక ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక, నాగార్జునసాగర్ జలాశయంలోకి నీరు రాక సాగర్ నుంచి చుక్కనీరు విడుదల కాలేదు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి కేవలం ఏపీ, తెలంగాణలో త్రాగునీటి అవసరాలకే నీరు విడుదలయింది.

సాధారణంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు కృష్ణా డెల్టాలో ప్రకాశం బ్యారేజి ద్వారానే అందుతుంది. ఈ ఏడాది నాగార్జునసాగర్‌లో నీటిమట్టం కనీస స్థాయికి పడిపోయింది. ఎగువ నుంచి వచ్చిన కొద్దీ నీరు కర్నాటక ఆల్మట్టికే పరిమితమయింది.

అయినా కృష్ణా డెల్టాలో 8 లక్షల 50 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను విరగ పండించారు. ఇంతకూ ఇది ఎలా సాధ్యమైంది?

వర్షాలు లేవు ఎక్కడా. నీటి ప్రవాహం లేదు, కృష్ణా డెల్టాలో వరి పంట పొట్ట దశలో వున్నది. ఈ పరిస్థితులో నీరు చాలా అవసరం. ఈ సమయంలోనే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రికార్డు స్థాయిలో పూర్తిచేసి కృష్ణా డెల్టాను ఆదుకున్నది ప్రభుత్వం. పట్టిసీమ పూర్తిచేసి పోలవరం కుడి కలువ ద్వారా రోజుకు 1500 క్యూసెక్కుల గోదావరి నీరు బుడమేరు డైవర్షన్ చానెల్ ద్వారా కృష్ణా నదిలో కలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి రూ.1200 కోట్లు ఖర్చుచేసి ఆ నీటితో కృష్ణా డెల్టాలో 2400 కోట్ల విలువైన పంటను కాపాడింది ప్రభుత్వం.

పట్టిసీమ ఈ ప్రభుత్వ ఘనవిజయం. రైతన్న కలకాలం చెప్పుకునే ఘనకార్యం.

❖

ఉందిలే మంచీ కాలం ముందు ముందునా....

సత్వర బాట పట్టిన సాగునీటి ప్రాజెక్టులు



పదాలు అర్థం మార్చుకుంటాయి. సాగునీటి సాకుగా 85 వేల కోట్ల రూపాయిలు కరిగిపోయినా, ఎకరానికి 3,80,000 రూపాయల చొప్పున ఖర్చై పోయినా నీళ్లు కాలువల్లో కాదు, రైతుల కంట్లోంచి కారాయి. ఆగని ఆ రైతన్నల కన్నీటిధారే అప్పటి జలయజ్ఞం! ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి దశాబ్దాల తరబడి జాప్యం అక్కర్లేదని ఏడాది లోపే పూర్తయిన పట్టిసీమ పథకమే చెప్పింది, ఆ దారిలో ఉన్న మరి కొన్ని ప్రాజెక్టులూ చెబుతున్నాయి- ఇది ఇప్పటి జలయజ్ఞం. అవును, పదాలు అర్థం మార్చుకున్నాయి!

సస్యశ్యామలం, సతత హరితమూ అయిన కలలు నిజం కావడానికి నిద్రపోవడం గురించి తెలుసా? కొన్నేళ్లుగా నిద్రబోతున్న ఒక యంత్రాంగాన్నీ, వ్యవస్థనీ మేల్కొలపడం కోసం నిద్రపోవడం గురించి విన్నారా? అదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన జలదీక్ష- గట్టు నిద్ర కార్యక్రమం.

ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా సాగునీరు రంగానికి ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి నిర్ణీత గడువులోగా వాటిని పూర్తిచేసే దిశగా నిధులు కేటాయింపులు చేసి యుద్ధ ప్రాతిపదికన ముందుకు సాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం. 2019 డిసెంబర్ నాటికి పోలవరం కుడి, ఎడమ కాలువలు, హంద్రీనీవా, గాలేరు-నగరి తొలిదశ, వంశధార రెండవ దశ, వెలుగొండ, తోటపల్లి, పట్టిసీమ వంటి ఏడు ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేయాలని నిర్ణయించింది. అందుకోసం అహర్నిశలు శ్రమిస్తూ, రాత్రిళ్లు కాల్వగట్లపై నిద్రిస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఈ ఏడాది బడ్జెట్‌లో మొత్తం సాగునీటి రంగానికి 7,325 కోట్లు కేటాయించారు. ఇప్పటికే ప్రభుత్వం రికార్డు స్థాయిలో రెండు ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగింది. ఒకటి తోటపల్లి, రెండు పట్టిసీమ. మిగిలిన ప్రాజెక్టులు 2018-19 డిసెంబరు నాటికి పూర్తి కాబోతున్నాయి.

తోటపల్లి ప్రాజెక్టు

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబునాయుడు తోటపల్లి ప్రాజెక్టుపై దృష్టి పెట్టారు. ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన ఈ ప్రాజెక్టును కాలపరిమితి కంటే ముందే పూర్తిచేసి అన్నదాతలకు అంకితం చేశారు.

పోలవరం

అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుకు ఆటంకంగా వున్న ముంపు గ్రామాలను ఏపీలో విలీనం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆర్డినెన్స్ తీసుకురావడం వల్లనే నేడు పోలవరం నిర్మాణానికి ఆటంకాలు తొలిగిపోయాయి. దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన ఈ ప్రాజెక్టును 2018 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. తాను ప్రతి నెల ప్రాజెక్టు పరిశీలనకు వెళుతున్నారు. పోలవరం పూర్తి అయితే రాష్ట్ర సాగునీటి రంగం ముఖచిత్రమే మారిపోనుంది. కేంద్రం నిధులు కేటాయించకపోయినా ప్రాజెక్టును శీఘ్రగతిలో పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ 3,500 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. త్వరగా ఈ ప్రాజెక్టు పూర్తిచేసి కొత్తగా 7.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, 23 లక్షల ఎకరాలు స్థిరీకరణ చెయ్యాలని కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీటిని తరలించాలని సిఎం చంద్రబాబు ఆశయం.

హంద్రీ-నీవా

కర్నూలు, అనంతపురం జిల్లా రైతాంగం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేయాలని ప్రభుత్వం శ్రమిస్తుంది. కర్నూలు జిల్లా నందికొట్కూరు మాల్యాల వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి శ్రీశైలం రిజర్వాయర్ వెనుకభాగం నుండి 40 టీఎంసీల నీటిని ఎత్తిపోసి కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో 6.025 లక్షల ఎకరాలకు సాగు, ఆయా గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటికే కర్నూలు జిల్లా డోన్ పరిధిలోని కృష్ణగిరి జలాశయం నుంచి హంద్రీనీవా నీటిని పంటపొలాలకు 16 టీఎంసీల నీటిని గత ఏడాది విడుదల చేయడంతో అనంతపురం, కర్నూలు జిల్లాలలో చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉద్యానవన పంటలకు దిగుబడులు పెరిగాయి.

గాలేరు-నగరి సుజల స్రవంతి

గాలేరు-నగరి సుజల స్రవంతి అంతిమగమ్యం 390 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరి. పోతిరెడ్డిపాడు నుంచి గాలేరు నదికి నీటిని మళ్లించి అక్కడి నుంచి అలగనూరు, గోరకల్లు, అవుకు రిజర్వాయర్ల ద్వారా పెన్నా నదిపై నిర్మించిన మైలవరం, గండికోట రిజర్వాయర్లకు తరలించి, అక్కడ నుంచి కడప మీదుగా కాళహస్తి, నగరిల వరకు నీటిని తీసుకెళ్లాలన్నది ఈ కాలువ లక్ష్యం. శ్రీశైలం నుంచి 38 టీఎంసీల నీటిని తరలించి చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో 2.6 లక్షల ఎకరాలకు నీరివ్వాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. గాలేరు-నగరి ప్రాజెక్టును కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుంది.

వెలిగొండ

వెలిగొండ ప్రాజెక్టు కాలువ అంతిమ లక్ష్యం శ్రీశైలం రిజర్వాయరుకు 290 కిలో మీటర్ల దూరంలోని నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 43.5 టీఎంసీల వరద నీటిని తరలించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 4,473 లక్షల ఎకరాల భూమికి సాగునీటిని అందించడం. దానితో పాటు కరువు, మరియు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లోని 15.25 లక్షల జనాభాకు తాగునీరు అందించే ఉద్దేశంతో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. 2016 చివరి నాటికి వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

గుండ్లకమ్మ

ప్రకాశం జిల్లా చిన్న మల్లవరం గ్రామం వద్ద గుండ్లకమ్మ నదిపై 3.859 టీఎంసీల సామర్థ్యంతో జలాశయం నిర్మించి, 12.845 టీఎంసీల వినియోగంతో ఖరీఫ్ లో 62,368 ఎకరాలకు, రబీలో 80,060 ఎకరాలకు సాగునీరు, 2.56 లక్షల ఎకరాలకు తాగునీరు, ఒంగోలు పట్టణ వాసులకు తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. దీనిని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి 2017 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వంశధార

కొన్నేళ్లుగా నత్తనడకన సాగుతున్న శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టు రెండోదశను ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని సిఎం చంద్రబాబునాయుడు పట్టుదలగా వున్నారు. ❖

పాతాళ గంగని పైకి తోడే భగీరథ యత్నం!

జలసిరిని ఒడిసి పట్టి



రేపు ముంచుకొచ్చే ముప్పుని నిన్ననే పసిగట్టి నేడు నివారణోపాయాలు అమలు చేయడమే అసలైన నాయకత్వమైతే- ఆ బాధ్యతాయుత నాయకత్వం పేరు నారా చంద్రబాబు నాయుడు. నానాటికీ తీవ్రమౌతున్న క్షామాన్ని గుర్తించి, నీరు-చెట్టు వంటి పచ్చని ప్రత్యామ్నాయ వ్యూహాలతో సిద్ధమైపోయారు.

ఆకాశగంగని నేల మీదకి దించడం ఎంతటి ప్రయాసో, పాతాళ గంగని భూమి పైకి తేవడం కూడా అంతే భగీరథ ప్రయత్నం. అపర భగీరథుడిగా పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిపెట్టిన ప్రధానాంశాలలో భూగర్భ జలాలు పెంపు ఒకటి. తద్వారా కరవు ఛాయలు రాష్ట్రంపై పడకుండా చూడాలన్నది సిఎం తపన. దాని ఫలితమే, నీరు-చెట్టు కార్యక్రమం.

రాష్ట్రంలో ఏటా కమ్ముకొస్తున్న భయానక కరువును తరిమి కొట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారు. సాగుకు, తాగుకు నీరు ప్రధానం కాబట్టి జల సిరులను కాపాడుకోవడం కోసం జల సంరక్షణ ప్రగతికి ప్రథమ సోపానం అన్న స్పృహతో ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని భూగర్భ జలశోకం నుంచి బయట పడేయాలన్నది ఆయన పట్టుదల. వాటర్ షెడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు, పంటకుంటల తవ్వకం, చెక్ డ్యాముల నిర్మాణం, చెరువులలో పూడికతీత ద్వారా నీటిని నిల్వ చేసి వాటి కింద వున్న ఆయకట్టుకు ఆయువు పోయాలని ప్రభుత్వం పరుగులు తీస్తుంది.

రాష్ట్రంలో ఏటా వర్షం రూపేణా అందుబాటులోకి వచ్చే ఐదువేలు శతకోటి ఘనపుటడుగుల జలరాశిలో సాధ్యమైనంత వరకు భూమిలోకి ఇంకేలా చేయడం కోసం భూగర్భ జలమట్టాలను 3 నుంచి 8 మీటర్ల మధ్య ఉండేలా చూడాలనీ, తరువాత 3 మీటర్లకి చేరాలని సిఎం లక్ష్యంగా పెట్టుకున్నారు. జల సంరక్షణ చేపట్టి కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు నీరు-చెట్టు పథకాన్ని అమల్లోకి తెచ్చారు. వృక్ష సంపద పెరగనిదే వాతావరణ పరిస్థితులు చక్కబడవని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కల పెంపకం ఆరంభించింది. నీరు-చెట్టు కార్యక్రమానికి గత ఏడాది రూ. 670 కోట్లు ఖర్చు చేయగా ఈ ఏడాది రూ. 1000 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పంట సంజీవని

ఇంటింటా ఇంకుడుగుంత... పొలానికో పంటకుంట, వెరసి రైతుల ఇంత సిరుల పంట- ఇదీ నినాదం. ప్రతికూల పరిస్థితుల్లోనూ, వర్షాలు పడని సమయంలోనూ పంటను కాపాడేందుకు పంట సంజీవని పథకానికి శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి. రైతులు పంటకుంట తవ్వేందుకు ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒక తెల్ల కాగితం మీద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వమే ఉపాధిహామీ పథకం ద్వారా పంటకుంటలు తవ్విస్తుంది. ఐదు ఏకరాలలోపు వున్న రైతులకు ఉపాధిహామీ కింద పంటకుంట తవ్వనున్నారు. విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో పంటకుంటకు రూ.40వేల నుండి రూ.1 లక్ష పదివేల వరకు ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది గ్రామానికి 100 పంటకుంటల చొప్పున 10 లక్షల పంటకుంటలు తవ్వాలని నిర్ణయించారు. ఈ కుంటలలో నిలువ చేసిన నీటిని రెయిన్ గన్స్ సాయంతో ఎండిపోతున్న పంట పొలాలను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడి తపన. రూ.150 కోట్లతో రైతులకు 15 వేల రెయిన్ గన్స్ ఇవ్వనున్నారు.

అలాగే వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో 15 లక్షల పంపుసెట్ల స్థానంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ పంపుసెట్లను రైతులకు అందజేస్తామన్నారు. వాటి మరమ్మత్తుల బాధ్యత కూడా ఐదేళ్ల పాటు ప్రభుత్వమే తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఇకపై రైతులు మోటార్లు వేయడానికి పొలాలకు వెళ్ళే అవసరం లేకుండా మోటార్ ఆన్,ఆఫ్ సౌకర్యాన్ని సెల్ ఫోన్ లోనే కల్పిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఇంటింటికి ఇంకుడు గుంత

తాగు, సాగు నీటి అవసరాలు తీరాలంటే ప్రతి నీటి బొట్టును ప్రతి ఒక్కరు ఒడిసి పట్టుకోవాల్సిందే. ఇందుకోసం ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని రాష్ట్రంలో మహోద్యమంలా చేపట్టారు. 15 సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని చేపట్టి భూగర్భజలాలు పెంచడానికి తీవ్రంగా కృషి చేశారు.

కానీ తరువాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని ఎగతాళి చేసి రద్దు చేశారు. ఇప్పుడు ఇంకుడు గుంతలు ఎంత కీలకమో దేశమంతా గుర్తించి మహోద్యమంలా కొనసాగిస్తున్నారు. నేడు మళ్ళీ నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా 42వేల చెరువుల్లో పూడిక కార్యక్రమాన్ని,నీరు-ప్రగతిని మహోద్యమంలా కొనసాగిస్తున్నారు. అందుకే 44 డిగ్రీల మండుటెండని సైతం లెక్కచేయకుండా జిల్లాలలో పర్యటిస్తూ నవ్యాంధ్రలో ప్రతి పొలానికి సాగు నీరు అందించాలని ప్రతి రైతు జీవితంలో వెలుగులు నింపాలని చూస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

ప్రధాని మెచ్చిన ప్రత్యామ్నాయ నీటి పథకాలు

ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రత్యామ్నాయ వ్యావసాయిక విధానానికి ఇటీవల ఒక అరుదైన ప్రశంస లభించింది. అలా మెచ్చుకుంది మరెవరో కాదు, ప్రధాని నరేంద్ర మోడి. ఆయన తన రెగ్యులర్ రేడియో ప్రసంగ కార్యక్రమం మన్ కి బాత్ లో మాట్లాడిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నీటి ఆదా చర్యలను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు.

రెయిన్‌గన్ టెక్నాలజీ, మైక్రో ఇరిగేషన్, భూగర్భ జలాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందుండి ఒక నమూనాగా మారిందని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రశంసించడాన్ని ప్రభుత్వ యంత్రాంగం స్ఫూర్తిగా తీసుకుని జలసంరక్షణ కార్యక్రమాలలో మరింత చురుకుగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

2022 కల్లా 20 లక్షల హెక్టార్లను సూక్ష్మ సేద్య పద్ధతి పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్రం లక్ష్యంగా నిర్దేశించుకొంది.

సూక్ష్మ సేద్యంలో రాష్ట్రం పెడుతున్న ప్రయాసను ప్రధాన మంత్రి అభినందిస్తూ మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లలో బిందు సేద్యం కారణంగా నీటి ఆదా, ఉత్పాదకత పెంపుదల ఉన్నాయన్నారు.

❖

ఉద్యానపంటల్లో విరబూసిన ఉపాధి

పంటచేలో పాలకంకి నవ్వింది



వ్యవసాయం జీవనాధారం అన్నది ఎంత నిజమో, అదే వ్యవసాయం ఒట్టి భుక్తి మాత్రమే కాదని, ఈ జాతిజనుల జీవనవిధానం అనేది కూడా అంతే నిజం. అయితే, సంప్రదాయ వ్యవసాయానికి కొన్నిచోట్ల రోజులు చెల్లిపోతున్నాయి; సంస్కృతిని లాభనష్టాల తోనే కొలిచే వర్తమాన ప్రపంచంలో సాగు ఖర్చు పెరగడం, నీటి అవసరాలు ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయ పంటల దిశగా దృష్టి సారిస్తున్నాడు రైతన్న. అందుకు తోడవుతున్నాడు రైతుజనబాంధవుడు చంద్రన్న.

40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వున్న ప్రస్తుత పండ్ల తోటల సాగుని రానున్న కాలంలో కోటీ 20 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యానసాగులో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రం ఏపీ అనిపించుకోవాలన్నదే ధ్యేయమని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, రైతును అన్ని విధాలా ప్రోత్సహిస్తోంది. పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన పెంచడంతో పాటు విత్తనాలను సబ్సిడీపై అందించడం, మట్టి నమూనా పరీక్షలు నిర్వహించడం, డ్రిప్‌లను సబ్సిడీలపై అందజేయడం, పంటకు గిట్టుబాటు ధరతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే బాధ్యతలను ప్రభుత్వమే తీసుకొని రైతుకు చేయూత నిస్తోంది. తక్కువ నీటితో, అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాల నార్జించే ఉద్యాన పంటల వైపు రైతులు నెమ్మది నెమ్మదిగా దృష్టి సారిస్తున్నారు. ఫలితంగా సంప్రదాయ వ్యవసాయం స్థానంలో ఉద్యాన పంటలైన పూల సాగు, కూరగాయల సాగు చేసి అద్భుతమైన ఫలితాలను అందుకుంటున్నారు. అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సంప్రదాయ వ్యవసాయ పంటలనే అనుసరించే రైతుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని, వరి, వేరుశెనగ తదితర పంటలలో వచ్చే వార్షిక ఆదాయంతో పోల్చితే, ఉద్యాన పంటల మీద వచ్చే ఆదాయం ఎక్కువని, డెయిరీ, ఫిషరీస్ వంటి రంగాలలో కూడా మంచి ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యాన పంటల సాగును పెంచి రాష్ట్రాన్ని ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని చెప్పారు.

40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వున్న ప్రస్తుత పండ్ల తోటల సాగుని రానున్న కాలంలో కోటీ 20 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యానసాగులో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రం ఏపీ అనిపించుకోవాలన్నదే ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ప్రపంచంలో వున్న బెస్టు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలన్నింటినీ ఏపీకి తీసుకువస్తున్నామని చెప్పారు. 'మనం పండించే పండ్లు ప్రపంచంలో అందరూ తినాలి, మనం సాగు చేసే పూలు ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వాడాలి" అని సీయం అన్నారు. కేవలం 13 సెంట్లలో పూలు సాగు చేసి ఒక రైతు 3,4 లక్షల ఆదాయాన్ని సంపాదించాడని తెలిసి ఈ ఉద్యాన ప్రదర్శనలో అతన్ని అభినందించానని, ఇలాంటి విజయగాధలతో ప్రతి రైతు స్ఫూర్తిపొందాలని చెప్పారు.

2015-16 సంవత్సరంలో ఉద్యాన రంగంలో రెండంకెల సంఘటిత వృద్ధి సాధించడం కోసం రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల కోసం రూ 801.16 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఏడాది ఉద్యాన పంటల సాగు 14.74 హెక్టార్లలో జరిగింది. 188.22 లక్షల టన్నుల ఉత్పత్తి అవుతుంది. 2018-19 నాటికి ఉద్యానవనం,పంటల విస్తీర్ణం 16 లక్షల హెక్టార్ల నుంచి 21 లక్షల హెక్టార్లకు పెంచాలని ఉత్పాదకతను 256లక్షల టన్నుల నుంచి 330 టన్నులకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2015-16 సంవత్సరంలో 32,264 హెక్టార్ల విస్తీర్ణంలో కొత్తగా మామిడి, అరటి, బొప్పాయి,జీడిమామిడి, కోకోవా, ఆయిల్ పామ్ మొదలగు పంటలను ప్రోత్సహించుటకు గాను రూ. 81.76 కోట్లు ఖర్చు చేయడమైనది. అదే విధంగా రూ. 12.09 కోట్ల వ్యయంతో 7,106 హెక్టార్లలో దిగుబడి ఎక్కువ నిచ్చే మామిడి, జీడిమామిడి తోటలను పునరుద్ధరణ చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచడం జరిగింది. రక్షిత సేద్య పథకం ద్వారా 6,81,040 చ. మీ లలో రూ. 27.12 కోట్ల ఖర్చుతో పాలీ హౌస్‌లు మరియు షేడ్ నెట్ హౌస్‌లు నిర్మించి అధిక విలువ కలిగిన పూలు మరియు కూరగాయల ఉత్పత్తిని ప్రోత్సహించింది ప్రభుత్వం.

రూ. 10.41 కోట్ల వ్యయంతో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా 7589 యంత్ర పరికరాలు రైతులకు అందించి సకాలంలో అంతర సేద్యము, సస్య రక్షణ, పంటను ఆరబెట్టుట మొదలగు రైతువారీ పనులను అవకాశం కల్పించింది. 5984 హెక్టార్లకు సరిపడ సంకర జాతి కూరగాయ విత్తనాలను 50 శాతం రాయితీతో రూ. 1.80 కోట్ల వ్యయంతో పంపిణీ చేసింది. తద్వారా సంవత్సరం పొడుగునా సరసమైన ధరలతో కూరగాయలను అందుబాటులో తేవడమైనది. 4500 హెక్టార్లలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులను చేపట్టి మిరప మరియు కూరగాయల నాణ్యతను పెంచుటకు రూ. 0.47 కోట్లు ఖర్చు చేసింది ప్రభుత్వం. టమోటా ట్రెల్లీలను 739 హెక్టార్లలోను మరియు సొర, పొట్ల, బీర, కాకర వంటి కూరగాయల కొరకు 545 హెక్టార్లలో శాశ్వత పందిర్లను నిర్మించి ఉత్పత్తిని పెంచుటే కాక నాణ్యతను కూడా పరిరక్షించింది. దీనికొరకు రూ. 12.93 కోట్లు ఖర్చయ్యాయి.

పామాయిల్ తోటలు


కరువు నివారణా చర్యలలో భాగంగా నీటివనరుల అభివృద్ధి కొరకు రూ. 73.00 కోట్ల వ్యయంతో 742 నీటికుంటలను ఏర్పాటు చేయటమే కాకుండా అవసరమైన సమయములో పండ్లతోటలరక్షణకు నీటితడులను ఇచ్చి తోటలను కాపాడటం జరిగింది. జాతీయ నూనె గింజలు మరియు ఆయిల్ పామ్ అభివృద్ధి మిషన్ సహకారంతో పామాయిల్ తోటల సాగుకు రైతులకు రూ. 30.62 కోట్లు ప్రోత్సాహకం అందించింది ప్రభుత్వం. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 13 పామాయిల్ పరిశ్రమలు రోజుకు 240 మెట్రిక్ టన్నుల ముడి పామాయిల్ ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉన్నవి. ఆ పరిశ్రమలు పామాయిల్ పండ్ల గుత్తులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలు చేస్తుంది.

బిందు సేద్యం

2015-16 లో 1,00,000 హెక్టార్లను లక్ష్యంగా బిందు సేద్యాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా 94,103 హెక్టార్లలో బిందు సేద్యాన్ని అమలు చేసి, దానికి గాను రూ. 567.70 కోట్లు ఖర్చు చేసింది ప్రభుత్వం. 2016-17 సంవత్సరానికి 1.50 లక్ష హెక్టార్లలో సూక్ష్మ సేద్య పథకాన్ని అమలు చేయుటకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి మరియు క్షేత్ర స్థాయిలో సమస్యలను వివరించడానికి 18004252960 అనే టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి వచ్చింది. ❖

ఆచరణ బాటలో డిజిటలాంధ్ర ఆదర్శం

సాంకేతిక జ్ఞానఫలం సామాన్యుల పరం



సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఓ కుగ్రామం. అందులో అధునాతన ఆంధ్రప్రదేశ్ ఓ కుటుంబం! సాంకేతిక జ్ఞానఫలాలతో సమృద్ధమైన ఆ కుటుంబాన్ని సామాన్యుల పరంచేసిన అసామాన్య నేత, కుటుంబ పెద్ద– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. శాస్త్ర సాంకేతిక జ్ఞానాలు అందరాని చందమామలు కావనీ, అవి పేదవాడి ఇంటి ముంగిట్లో దీపాలు కావాలని ముఖ్యమంత్రి కన్న కలలకు సాకారం– నేటి డిజిటలాంధ్ర!

పాలనలో ఐటీ పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడంలో చంద్రబాబు నాయుడిది అందెవేసిన చేయి. దేశంలో హైటెక్ సీఎంగా ఆయన దశాబ్దం క్రితమే ప్రసిద్ధులు. గతంలో తొమ్మిదేళ్ల కాలంపాటు సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ కి ఐటీ రంగాన్ని తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబుది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవల్లో ఈ-సేవను ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులతో అవినీతిని అరికట్టడంతో పాటు ఎన్నో సౌలభ్యాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చారు.

ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో డిజిటల్ యుగం ప్రారంభమయింది. మీ సేవ, ఇ-ప్రగతి, ఇ-పోస్, సీయం డ్యాష్ బోర్డు, మీ భూమి తదితర కామన్ అప్లికేషన్లతో పాటు వివిధ శాఖలలో ఆధునిక ఐటీ సాంకేతికతను వినియోగించుకుంటున్నారు.

సేవల స్వరూపం మార్చనున్న 'ఇ-ప్రగతి'

డిజిటల్ ఇండియా కార్యక్రమం స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను శాస్త్ర సాంకేతికంగా దేశంలోనే అత్యున్నతంగా నిలిపేందుకు ఇ-ప్రగతి ప్రాజెక్టును 2016 జులై మొదటివారంలో ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కొత్త రాజధాని అమరావతిలో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుడతారు. దీంతో రాష్ట్ర ప్రజలకు లభించే సేవల స్వరూపం పూర్తిగా మారిపోతుంది. ఇప్పటికే ఈ-ట్రాన్జాక్షన్లలో ఇండియాలోనే ఆంధ్రప్రదేశ్ నెం.1 గా ఉంది. 4.86 కోట్ల మందికి ఆధార్, 1.29 కోట్ల రేషన్ కార్డులు, 89 లక్షల మంది రైతులకు రుణమాఫీ, 70 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రుణ ఉపశమనం వివరాలు ఆన్ లైన్ చేసిన ఖ్యాతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుంది.

సన్ రైజ్ ఏపీ లక్ష్య సాధనలో భాగంగా సర్కారు ప్రతిపాదించిన ఏడు మిషన్లను ఈ-పరిపాలనతో సమర్థంగా అమలు చేసేందుకు 'ఈ-ప్రగతి' ప్రాజెక్టు చేపట్టింది. దాదాపు రూ.2,398 కోట్ల ఖర్చుతో కూడిన ప్రాజెక్టును అమలు చేయడానికి రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. పౌర సేవలన్నీ తక్షణమే పొందడం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఈ ప్రాజెక్టు కీలకం కానుంది. ఈ-ప్రగతితో ధృవీకరణ పత్రాలు లేని సమాజాన్ని సృష్టించాలన్నది ప్రభుత్వ ఆశయంగా ఉంది. పారదర్శకత, సమర్థత, మెరుగైన పౌర సేవల కోసం పరిపాలనలో ఐటీని విస్తృతంగా వినియోగించనున్నారు. సమీకృత డెటాబేస్ తో అక్రమాలకు తావులేకుండా అర్హులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని సర్కారు భావిస్తోంది.

వేగమందుకోనున్న పరిపాలన

సాంకేతికరంగ దిగ్గజం విప్రో సహకారంతో ఎనిమిది నెలల్లో ఈ-ప్రగతి ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పించారు. ఈ-పాలన, ఈ-సేవలందించడంలో దేశానికి రాష్ట్రం తలమానికం కానుంది. ఈ-ప్రాజెక్టు మూలంగా 33 సచివాలయ శాఖల్లో 300 ప్రభుత్వ ఏజెన్సీల్లోని నాలుగు విధాలైన 745 సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రథమంగా ఈ-ప్రగతి ప్రాజెక్టును రెవిన్యూ,ఆరోగ్యం, విద్య, పౌరసరఫరాలు, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, పోలీసు శాఖల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ విభాగాల పరిధిలో దాదాపు 72 ప్రాజెక్టులు అమలు చేయనుంది. 2016 ఆఖరు నాటికి తొలిదశ పూర్తవుతుంది. రెండో దశలో నీటి పారుదల, రవాణా, మౌలిక సదుపాయాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్మిక, మహిళా శిశుసంక్షేమ, గృహనిర్మాణం, ఇంధనం, పర్యాటక శాఖల్లో అమలు చేస్తుంది. మిగతా ప్రభుత్వ విభాగాల్లో మూడో దశలో ప్రాజెక్టును 2017 డిసెంబరు నాటికి పూర్తి చేయనుంది.

దేశంలో తొలి ఈ-క్యాబినెట్

తొలిగా రాష్ట్రంలో ఈ-క్యాబినెట్ నిర్వహించడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మంత్రులెవరూ పేపర్ వినియోగించకుండా ఐప్యాడ్ లతో క్యాబినెట్ నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డులో రాష్ట్రంలోని అన్ని విభాగాల్లో చోటుచేసుకుంటున్న ప్రగతిని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయనున్నారు. ఈ-ఆఫీసు వ్యవస్థ అమలు చేయడం వల్ల ఫైళ్లను అపరిష్కృతంగా ఉంచడానికి ఆస్కారం లేదు. కుటుంబంలో ఎవరెవరు పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఉపకార వేతనాలు, రైతు రుణాలు, రేషన్ సరుకులు తీసుకుంటున్నారో మొత్తం వివరాలు ఆన్ లైన్ లోనే లభ్యమయ్యే విధంగా చూడాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను పలు ప్రభుత్వ విభాగాలు అనుసరిస్తున్నాయి.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో సరికొత్త ప్రమాణాలు

ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు ఇచ్చినట్టే పారిశ్రామికవేత్తలకు కూడా ప్రతి నెలా మొదటివారంలోనే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ఆన్‌లైన్ చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నారు. విద్యుత్ బిల్లుల్లో రాయితీలు, ప్రభుత్వం కల్పించే ఇతర సబ్సిడీలన్నీ ఇక నుంచి నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ అయ్యే కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా ముఖ్యంగా పారిశ్రామిక అనుమతులు 21 రోజుల్లో అనుమతుల విధానంలో వ్యవధి మరింత తగ్గించి దాన్ని 15 రోజులకు మార్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లో మనకంటే ఒక స్థానంలో పైనున్న గుజరాత్‌ను ఈ పర్యాయం అధిగమించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

పౌరసరఫరాలో ఈ-పోస్ అమలు

ప్రజాపంపిణీలో అవినీతిని తొలగించి, నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు లేకుండా చేయడం కోసం పౌరసరఫరాలశాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి సత్ఫలితాలు సాధిస్తోంది. ఈ-పోస్, ఈ-తూకం యంత్రాలను, జియోగ్రాఫికల్ పొజిషనింగ్ సిస్టమ్ వెహికిల్ ట్రాకింగ్ పద్ధతులను ప్రవేశపెట్టడంతోపాటు అన్ని ఎం.ఎల్.ఎస్. పాయింట్లను కంప్యూటరీకరణ చేపట్టి పౌరసరఫరాలశాఖ ఆధునికత వైపు అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 29,000 చౌకదుకాణాల్లో దశల వారీగా ఈ-పోస్ పరిజ్ఞానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా ఏడాదికి 1300 కోట్ల రూపాయల పైగా ఆదా అవుతుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేస్తున్నది.

❖

ప్రపంచస్థాయి విద్యావిధానానికి శుభారంభం

ఉన్నత విద్యా సంస్థలకు నెలవు



రాష్ట్రం అత్యుత్తమ, అంతర్జాతీయ విద్యాసంస్థలకు వేదికగా ఉండబోతోంది. ముఖ్యమంత్రి కృషి ఫలితంగా, విభజన చట్టంలో పేర్కొన్న అనేక ఉన్నత విద్యాసంస్థలను కేంద్రం నెలకొల్పింది. వీటితో పాటు, విద్యారంగంలో పెనుమార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పోటీ తత్వం, విద్యారంగంలో ప్రమాణాలు పెంచేందుకు ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు తెరతీసింది.

ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థలు రాష్ట్రంలో విద్యార్థులకు కొత్త అవకాశాలకు తెరతీస్తాయి. పెద్ద ఎత్తున ప్రొఫెషనల్ కోర్సుల్లో మన రాష్ట్ర విద్యార్థులు ప్రావీణ్యం సాధిస్తారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ వల్ల ఎంప్లాయిబిలిటీ (ఉద్యోగార్హత) పెరుగుతుంది.

రాష్ట్ర విభజన తర్వాత ఏర్పాటైన నవ్యాంధ్ర... విద్యా, వైజ్ఞానిక రంగాలలో తలమానికంగా ఉండాలన్న లక్ష్య సాధనతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చి దిద్దాలని కంకణం కట్టుకున్నారు. మన విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ముఖ్యమంత్రి నిర్ణయించి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. విద్యా రంగంలో మన రాష్ట్రంఒక నమూనాగా పేరొందాలన్న సత్సంకల్పంతో విద్యాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారు.

పునర్విభజన చట్టం ప్రకారం మనకు కేంద్రం నుంచి రావలసిన ఉన్నత విద్యా సంస్థలన్నీ వచ్చేలా కేంద్రంపై గట్టిగా ఒత్తిడి తెచ్చి, విజయం సాధిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఐటి రంగాలలో ఐదు లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 21విశ్వవిద్యాలయాలు ఉండగా, ఇందులో ప్రభుత్వ వర్శిటీల్లో ఆర్థిక వనరులు, బోధన, బోధనేతర సిబ్బంది, సరైన మౌలిక వసతులు కొన్నింటిలో పూర్తి స్థాయిలో ఉన్నా మరికొన్నింటిలో లేవు. వీటికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతోంది. విశ్వవిద్యాలయాలు నాలెడ్జి సెంటర్లు, ఎడ్యుకేషన్ హబ్‌లుగా అవతరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో కృషి చేస్తున్నారు. అందుకే విశ్వవిద్యాలయాలకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 1,050.64 కోట్లు కేటాయించారు. ఇందులో పది సంప్రదాయ విశ్వవిద్యాలయాలకు రూ. 712.14 కోట్లు కేటాయించి ప్రభుత్వం విద్యపై తనకున్న ప్రాధాన్యాన్ని చాటుకొంది.

విద్యారంగంలో నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగంగా ఖాళీగా ఉన్న వైస్ చాన్సలర్ పోస్టులను ప్రభుత్వం దశలవారీగా భర్తీ చేస్తోంది. ఈ క్రమంలోనే రాయలసీమ, విక్రమసింహపురి, జెఎన్‌టియూ కాకినాడ వర్శిటీలకు వైస్ చాన్సలర్ నియామకం చేపట్టారు. మిగతా వర్శిటీలకు కూడా వైస్ చాన్సలర్ లను నియమించేందుకు ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసింది.

విద్యార్థులను సమర్థ మానవ వనరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా భారీస్థాయిలో ఉన్నత విద్యపై నిధులు ఖర్చు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భవిష్యత్తులో దేశంలోని విద్యార్థులంతా విద్య కోసం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేలా విద్యావ్యవస్థను రూపుదిద్దాలన్నదే ప్రభుత్వం తన ధ్యేయంగా పెట్టుకున్నది. ఈ ఏడు ఎంసెట్, ఐసెట్, పీజీసెట్, ఇసెట్, ఎడ్సెట్, లాసెట్, పీసెట్ తదితర ప్రవేశపరీక్షలను ఆరోపణలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించగలిగారు. విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన 2374 మంది విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో నైపుణ్యం పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లాంఛనంగా ఏర్పడింది. 2014-15 సంవత్సరానికి గాను 41 కేంద్రాల్లో 5,520 మంది విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చారు. 120 జవహార్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా 19,256 మందికి కార్పోరేట్ ఉద్యోగాలు పొందే ప్రామాణిక స్కిల్స్‌ను నేర్పించారు. ఈ కేంద్రాల పరిధిలో జాబ్ డ్రైవ్స్‌ను నిర్వహించి 4437 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగవకాశాలు కల్పించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంగ్లీషు ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

ఉన్నత విద్యారంగంలో నవ్యాంధ్ర మన దేశంలోనే ప్రధాన భూమిక వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ మిషన్‌కు ప్రభుత్వం అంకురార్పణ చేసింది. ఇందులో భాగంగా కేంద్ర విద్యాసంస్థలతో పాటు ఎడ్యుకేషన్ సిటిని పభుత్వం ఏర్పాటు చేయనుంది. సుమారు 500 ఎకరాలు విస్తీర్ణంలో ఇది ఏర్పాటు కానున్నది.

మంచి పేరున్న ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చేందుకు ప్రభుత్వం చట్టం చేసింది. ఈ చట్టాన్ని అనుసరించి, ఇప్పటికే ఎమిటి, ఎస్ ఆర్ ఎం వంటి ప్రైవేటు విశ్వవిద్యాలయాలు మన రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

ఈ రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో కొత్తగా వివిధ ఉన్నత స్థాయి విద్యాసంస్థలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కొన్నింటిలో ఇప్పటికే తరగతులు కూడా తాత్కాలిక భవనాల్లో మొదలయ్యాయి.

- ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్, విశాఖపట్నం
- ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతి,
- ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చి, తిరుపతి
- జిల్లా గిరిజన విశ్వవిద్యాలయ, విజయనగరం,
- కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతరపురం.
- నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఏలూరు
- ఇండియన్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కర్నూలు
- ఉర్దూ విశ్వవిద్యాలయం, కర్నూలు
- అఖిలభారత వైద్య విద్యా సంస్థ (ఏయిమ్స్), మంగళగిరి
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజి, నెల్లూరు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, నెల్లూరు
- నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ , ఎక్సైజ్ అండ్ నార్కోటిక్స్, అనంతపురము
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్,విజయవాడ
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, గన్నవరం
- పెట్రోలియం యూనివర్సిటి, విశాఖపట్నం
- ఎనర్జీ యూనివర్సిటి,, పెనుగొండ
- లాజిస్టిక్ యూనివర్సిటి, కాకినాడ
- సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, విజయవాడ.

సుదీర్ఘ తీరాంధ్రకి వరమాల - సాగరమాల

జనహిత జలమార్గంతో నవ్యాంధ్రకి జయం



సమీకృత జలమార్గ వ్యవస్థ ఉన్న చోట అభివృద్ధి కొన్ని అడుగుల ముందుంటుంది. కాలుష్యం... కార్బన్ డయాక్సైడ్ తగ్గి, పచ్చదనం పదికాలాల పాటు నిలుస్తుంది. వ్యయం తగ్గి వ్యవస్థ బాగుంటుంది. తీరప్రాంతంలో నాగరికత మరింత నాజూకు పోతుంది. అందుకే జనహితమైన జల రవాణా మీద జగజెట్టి చంద్రబాబు నాయుడు అంత అక్కర చూపించింది!

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకం సాగరమాల – సుమారు వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కచ్చితంగా ఓ వరమాల. నవ్యాంధ్ర తీర ప్రాంత ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేయాలని దీక్షబూనిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి స్వప్నాన్ని సాకారం చేసే ఉజ్వల జల సంకల్పం – సాగరమాల.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇపుడు రాష్ట్రంలో జలమార్గ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సుదీర్ఘ తీర ప్రాంతం గల నవ్యాంధ్రప్రదేశ్‌లో జల మార్గ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో 'సాగరమాల కమిటీ' ని ఏర్పాటు చేశారు. జలాధారంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశారు.

రాష్ట్రంలో గల ఓడరేవుల ఆధునీకరణ, తీరంలో పటిష్టమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఈ ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు దాదాపు 974కి.మీ పొడవున తొమ్మిది జిల్లాల పరిధిలో ఉన్న సముద్రతీరం, గోదావరి, కృష్ణా తదితర నదుల వెంబడి పెద్ద ఎత్తున జలమార్గ రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సంకల్పించడం రాష్ట్ర భవిష్యత్‌కు ఒక శుభపరిణామం.

నవ్యాంధ్రలో దాదాపు 1078 కి.మీ. పొడవున అంతర్గత జల రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు సన్నాహాలు ప్రారంభించారు. ఇందుకోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రతిపాదనలపై న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన 'జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ' తొలి ఉన్నతస్థాయి సమావేశంలో చంద్రబాబు ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. భారత అంతర్గత జలమార్గ రవాణా అథారిటీ (ఐడబ్ల్యుఏఐ) ఛైర్మన్ అమితాబ్ వర్మ ఈ భేటీలో దాదాపు మూడు గంటలపాటు ప్రజెంటేషన్ ఇచ్చారు. నవ్యాంధ్రలో జలమార్గ రవాణా ప్రాజెక్టును (ఎన్‌డబ్ల్యూ–4) రెండు దశల్లో అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

తొలిదశలో... ఎన్నూరు సముద్ర ముఖప్రాంతం నుంచి పెదగంజాం వరకు 300 కి.మీ వరకు ఉత్తర బకింగ్‌హాం కాలువను పునరుద్ధరించనున్నారు. కొమ్మమూరు, ఏలూరు, కాకినాడ కాలువల్లో తగినంత నీరు ఉన్నట్టయితే, పెదగంజాం నుంచి కాకినాడ వరకు సుమారు 302కి.మీ వరకు జలమార్గ రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు.

రెండవ దశలో...ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆనకట్ట ప్రాజెక్టులన్నీ పూర్తయిన అనంతరం కృష్ణా, గోదావరి నదుల్లో దాదాపు 328 కి.మీ వరకు ఎన్‌డబ్ల్యూ 4 కింద జలమార్గాలను అభివృద్ధి చేయాలని యోచిస్తున్నారు. 500 టన్నులకు పైచిలుకు సరకు రవాణాచేసే నౌకలు నడిచేందుకు వలుగా క్లాస్–3 జలమార్గాలను అభివృద్ధి చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

కాలువల అడుగు వెడల్పు 40మీటర్లు, లోతు 2.5 మీటర్లు ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. జలమార్గ టెర్మినల్స్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. సరుకు రవాణాకు వీలుగా సమీపంలోని జాతీయ, రాష్ట్ర రహదారి, రైల్వేలైను ఉండేలా టెర్మినల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రతిపాదించిన ఈ టెర్మినల్స్‌లో కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, కృష్ణపట్నం, ఎన్నూరు ప్రాంతాలున్నాయి.

రూ.3 వేల కోట్లతో జాతీయ జల రవాణా

రూ.1800 నుంచి రూ.3,000 వేల కోట్ల అంచనా వ్యయంతో నవ్యాంధ్రలోని కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకు జాతీయ జల మార్గ రవాణా వ్యవస్థ (ఎన్‌డబ్ల్యూ)ను ఏర్పాటు చేయడానికి మరో కార్యాచరణ ప్రణాళిక అమలుకోసం కసరత్తు కేంద్రప్రభుత్వ పర్యవేక్షణలో ఈ కమిటీ కసరత్తు చేస్తున్నది. ఈ ప్రణాళిక ప్రకారం భూసేకరణ, నిర్వాశితులకు పునరావాస, మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించారు.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సర్వే, సిఫారసులతో పాటు, క్రాస్ స్ట్రక్చర్ల నమూనా, అంచనాలు, ప్రాజెక్టు ప్రతిపాదనల తయారీ, ఆమోదం వంటి ప్రక్రియలు దాదాపు పూర్తికావలసి వస్తున్నది. ఈ ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులనూ 2016 ఆగస్టు నెలాఖరులోపుగా తీసుకోవలసి వుంటుంది.

'సాగరమాల'లో రూ.400కోట్లతో 4 ప్రాజెక్టులు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగరమాల ప్రాజెక్టులో భాగంగా ఓడరేవుల అభివృద్ధికోసం రూ.400 కోట్ల అంచనా వ్యయంతో మరో నాలుగు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసింది. చిన్న, మధ్య తరహా రేవుల అభివృద్ధికి సంబంధించి కాకినాడ ఓడరేవు డైరెక్టరు కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనల్లో నాలుగింటిని కేంద్రం ఆమోదించింది. కాకినాడ లంగరు రేవుకు దగ్గరలోని కస్టమ్స్ కార్యాలయం ఎదురుగా ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. కృష్ణపట్నం ఓడరేవు నుంచి జాతీయ రహదారిని కలుపుతూ రెండు నాలుగులేన్ల రహదారులు నిర్మించేందుకు కేంద్రం అనుమతించింది.

అలాగే విశాఖపట్నం జిల్లా గంగవరం ఓడరేవు నుంచి జాతీయ రహదారిని కలుపుతూ మరో రోడ్డును నిర్మించేందుకు కూడ కేంద్రం ఆమోదం తెలిపింది. తూర్పుగోదావరిజిల్లా అంతర్వేది వద్ద దాదాపు రూ.1800 కోట్ల అంచనా వ్యయంతో డ్రెడ్జింగ్ యంత్రాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టును వశిష్ట గోదావరిపై వంతెన నిర్మిస్తూ సఖినేటిపల్లి నుంచి నర్సాపురాన్ని అనుసంధానం చేయాలని నిర్ణయించారు. దీనితోపాటు 30 కి.మీ వరకు నాలుగు లేన్ల రహదారిని నిర్మించేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది.

దీనితోపాటు అంతర్వేది నుంచి 216 జాతీయ రహదారి వరకు 60 కిలోమీటర్ల రహదారిని విస్తరించేందుకు కూడ కేంద్రం అనుమతించింది.

❖

రాష్ట్రంలో రాదారి ప్రాజెక్టులు

నేటి నవ్యాంధ్ర మీదుగా రేపటి స్వర్ణాంధ్ర వరకూ...



నిన్నటి అవశేషాంధ్రని నేటి నవ్యాంధ్రకీ... రేపటి స్వర్ణాంధ్రకీ నడిపించేవి రాదారులే. భవిష్యత్తుకి బాటలు పరిచేవీ.... ప్రగతికి వాహికలయ్యేవీ కూడా రోడ్లే. చలనం లేనట్టు పడి ఉండే ఈ తారు రోడ్ల గతిశీలమెంతో తెలుసు కాబట్టే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రహదారి ప్రాజెక్టుల మీద శ్రద్ధ పెట్టారు... రాష్ట్ర పురోగతికి దారులు తీశారు

రాష్ట్ర విభజన జరిగిన తర్వాత నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వంతెన విషయంలో పట్టు వదలకుండా తన భాగస్వామ్యంతో నడుస్తున్న కేంద్రప్రభుత్వంపై తనదైన శైలిలో ఒత్తిడి తెచ్చి, ఎట్టకేలకు అనుకున్నది సాధించగలిగారు. 2.5 కి.మీ పొడవులో రూ.447 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

విజయవాడ, అమరావతి రాజధాని చుట్టూ అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాలుగు, ఆరులైన్ల రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు అమలు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుండగా, ఇపుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా మరికొన్ని భారీ రహదారి ప్రాజెక్టులు మంజూరు చేయడానికి అంగీకరించింది. ఈ పనులకు సంబంధించిన నివేదికలన్నీ అందితే, 2016 డిసెంబర్ నాటికే పనులు ప్రారంభించనున్నట్లు కేంద్రం ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వరాలతో రాష్ట్రంలో రోడ్డు రవాణాకు మహర్ధశ పట్టబోతోంది. దాదాపు రూ.65 వేల కోట్ల అంచనా వ్యయంతో పెద్దఎత్తున రహదారి ప్రాజెక్టులు చేపట్టేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

ఒకపక్క అంతర్జాతీయ ప్రమాణాలతో 'అమరావతి' రాజధాని నిర్మాణానికి, పనులు ఆరంభం కాగా, మరోపక్క ప్రధాన రహదారుల విస్తరణ, బాహ్యవలయ (అవుటర్ రింగ్‌రోడ్లు) రహదారులు, ఫ్లైఓవర్ వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టేందుకు కూడ కసరత్తు వేగవంతమవుతోంది. ఈ నూతన రహదారి ప్రాజెక్టులకు సంబంధించి అలైన్‌మెంట్ ప్రణాళిక, భూసేకరణ సమాచారంతో కూడిన సమగ్రమైన నివేదికలు అందిన వెంటనే నిధులు ఇవ్వడానికి మంత్రి గడ్కరీ అంగీకరించడం ఒక శుభపరిణామం.

అలాగే ఏడు రాష్ట్రస్థాయి రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించేందుకు కేంద్రమంత్రి గడ్కరీ అనుమతించారు.

విజయవాడ అవుటర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టును రూ.20 వేల కోట్ల అంచనా వ్యయంతో 180 కి.మీ పొడవులో నిర్మాణం. ఈ రహదారిని 7వ దశ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులో చేపడతారు

రూ.6 వేల కోట్ల అంచనా వ్యయంతో 788 కి.మీ పొడవున కొత్తగా జాతీయ రహదారి నిర్మాణం చేపడతారు. రూ.6211 కోట్ల వ్యయంతో 627 కి.మీ పొడవున రాష్ట్రంలోని వివిధ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు చేపడతారు.

రూ.2 వేల కోట్ల వ్యయంతో సువర్ణ చతుర్భుజి ప్రాజెక్టులో భాగంగా ఆనందపురం, రాజమండ్రి మధ్య రీఅలైన్‌మెంట్ చేపడతారు. దీనికి సంబంధించి ఆనందపురం, రాజమండ్రి రహదారుల మధ్య రీఅలైన్‌మెంట్ పనుల కోసం రూ.2వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. 37,101 నంబరుగల రాష్ట్ర రహదారులకు సంబంధించి సమగ్ర నివేదికలు (డిపిఆర్) రూపొందించిన అనంతరం ఆరు లైన్ల రహదారులుగా అభివృద్ధి చేస్తారు.

రాష్ట్రానికి రాబోతున్న నూతన జాతీయ రహదారులు

- భీమవరం నుంచి రాజమండ్రి మీదుగా రంపచోడవరం, చింతపల్లి, అరకు, విజయనగరం వరకు 514 కి.మీ పొడవున రహదారుల నిర్మాణం. ఈ రహదారి విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరిజిల్లాల పరిధిలోకి వస్తుంది.
- అనంతపురంజిల్లాలోని కోడికొండ చెరక్‌పోస్ట్ నుంచి లేపాక్షి, హిందూపురం రోళ్ల నుంచి ఏపి,కర్ణాటక సరిహద్దు వరకు 102 కి.మీ.పొడవున రహదారి నిర్మాణం.
- ప్రకాశంజిల్లాలోని బెస్తవారిపేట నుంచి పొందిలి, చీమకుర్తి మీదుగా ఒంగోలు వరకు 110 కి.మీ పొండవున రహదారి నిర్మాణం
- కడప,చిత్తూరు జిల్లాల పరిధిలో ముద్దనూరు నుంచి కడప మీదుగా రేణిగుంట వరకు 187 కి.మీ పొడవున రహదారి నిర్మాణం. కడప,నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని మైదుకూరు -పామూరు-సింగరాయకొండ వరకు 242 కి.మీ పొడవున రహదారి నిర్మాణం.
- గుంటూరు, ప్రకాశంజిల్లాల పరిధిలో తెలంగాణ సరిహద్దు నుంచి పిడుగురాళ్ళ మీదుగా నరసరావుపేట, వాడరేవు వరకు 135కి.మీ పొడవున రహదారి నిర్మాణం
- పశ్చిమగోదావరిజిల్లాలోని తెలంగాణ సరిహద్దు నుంచి జీలుగుమిల్లి నుంచి జంగారెడ్డి గూడెం, దేవరపల్లి వరకు 60 కి.మీ పొడవున రహదారి నిర్మాణం.

2015-16లో కేటాయించిన కొత్త రహదారులివే...

- 2015-16లో రూ.8 వేల కోట్ల వ్యయంతో 788 కి.మీ పొడవున నాలుగు జాతీయ రహదారులు చేపడతారు. ఇందుకు అవసరమైన నివేదిక లు అందినవెంటనే పనులు మొదలు పెడతారు. వీటిలో అనంతపురంజిల్లాలోని ఎన్‌హెచ్ 544డి లో తాడిపత్రి, తోకపల్లి మీదుగా నరసరావుపేట,గుంటూరు ప్రాంతాలకు 413 కి.మీ పొడవున చేపట్టనుండగా, ఎన్‌హెచ్340 (సి)లోని కర్నూలు జిల్లా, నందికొట్కూరు, ఆత్మకూరు మీదుగా దోర్నాలకు 125 కి.మీ పొడవున రహదారి నిర్మాణం, అలాగే ఎన్‌హెచ్ 16 లో రీఅలైన్‌మెంట్ భాగమైన ఆనందపురం, రాజమండ్రి మీదుగా విజయవాడ వరకు 130 కి.మీ పొడవున రహదారి నిర్మాణం, ఎన్‌హెచ్-216 (ఎ)లో గుండుగొలను నుంచి రాజమండ్ర వరకు 120 కి.మీ పొడవున రహదారిని చేపట్టనున్నారు. రూ.6211కోట్ల వ్యయంతో 5 జాతీయ రహదారులను 627 కి.మీ పొడవున అభివృద్ధి చేస్తారు. వీటిలో ఎన్‌హెచ్ 216 లో కత్తిపూడి నుంచి కాకినాడ మీదుగా ఒంగోలు వరకు మొత్తం 390 కి.మీ పొడవున రహదారి నిర్మించేందుకు రూ.5వేల కోట్లు వెచ్చించనున్నారు. ఎన్‌హెచ్ 221లో విజయవాడ నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు రూ.516 కోట్ల వ్యయంతో 71కి.మీ పొడవులో రహదారిని నిర్మిస్తారు. ఎన్‌హెచ్ 167లో బళ్లారి నుంచి ఆదోని వరకు రూ.200 కోట్ల ఖర్చుతో 56 కి.మీ పొడవున రోడ్డు నిర్మిస్తారు.

❖

అద్భుతాల ఆంధ్రాకే అన్ని దారులూ

నిత్య పర్యాటక గుబాళింపుల గుల్దస్తా!



తెల్ల నురగల పరికిణీ అంచులా వేయి కిలోమీటర్ల కోస్తా తీరం, కొండలు కోనలూ గుట్టలూ పుట్టలూ – ఆంధ్రప్రదేశ్ అంటే విలాస విహారస్థలం!

ప్రాచీన ఆలయాలూ అర్వాచీన గుహాలయాలూ పుణ్యతీర్థాలూ దివ్యక్షేత్రాలూ– ఆంధ్రప్రదేశ్ అంటే ఆధ్యాత్మిక క్షేత్రం!

శిల్పాలు చిత్రాలు గానాలూ గమకాలూ వాస్తూ వైవిధ్యం సృజనాత్మక వైశిష్ట్యం– ఆంధ్రప్రదేశ్ అంటే కళల కాణాచి!

కోటలు శిథిలాలు స్థూపాలూ చైత్యాలూ శాసనాలూ –ఆంధ్రప్రదేశ్ అంటే ఘన సాంస్కృతిక నిలయం! యాత్రికులకి స్వర్గధామం!

పదమూడు జిల్లాల నవ్యాంధ్ర నిత్య పర్యాటక గుబాళింపుల గుల్దస్తా!

"చంద్రబాబు పనితీరు నాకు చాలా ఇష్టం. అందుకే కలిసేందుకు వచ్చా. గత 25ఏళ్లుగా హైదరాబాద్‌ను చూస్తున్నా. చంద్రబాబు హయాంలో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. ఆయన నిబద్ధతను చూస్తే.. విజయవాడతో సహా ఈ ప్రాంతమంతా కచ్చితంగా అభివృద్ధి చెందడం ఖాయం"

– ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రచార కర్త, ప్రముఖ బాలీవుడ్ నటులు అజయ్‌దేవగణ్

భవిష్యత్ పర్యాటక చిత్ర పటంలో నవ్యాంధ్ర కొత్త రంగులతో మెరవనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కొత్త శోభలు సంతరించుకోనుంది. బౌద్ధం పల్లవించిన ఈ చోట, బుద్ధుడు కాలచక్రాన్నిప్రబోధించిన సీమ 'అమరావతి' చేరువలో అదే పేరిట రూపుదిద్దుకుంటున్న ప్రజారాజధాని విశ్వనగరంగా అభివృద్ధి చెందబోతోంది. అందుకే బౌద్ధ పర్యాటకం నవ్యాంధ్ర ప్రగతిపై అనేక ఆశలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అనేక బృహత్తర కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తూ, పర్యాటక రంగాన్ని శరవేగంతో అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులయ్యారు.

దేశ, విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు, భారీ ఎత్తున పెట్టుబడులు సమీకరించేందుకు రెండేళ్లుగా అవిశ్రాంత కృషి చేస్తున్నారు. వృద్ధి రేటులో పర్యాటకాన్ని ముఖ్యమైన వనరుగా మార్చి, రెండంకెల వృద్ధి రేటును సాధించేందుకు, అందివచ్చే అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవడానికి పాటుపడుతున్నారు. నాగార్జున సాగర్ (విజయపురి సౌత్) నుంచి శ్రీకాకుళం వరకు బౌద్ధ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి, ఆ దిశగా ముందడుగు వేస్తున్నారు.

పకడ్బందీ కార్యాచరణ

కొత్త టూరిజం పాలసీ ప్రకారం, మూడేళ్లలో 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంటే, ఏడాదిలోనే అంతకుమించి 11 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు రావడం విశేషం.

ముఖ్యమంత్రి నేతృత్వంలో మన పర్యాటక రంగం పరుగులు పెడుతోంది. రాష్ట్రంలోని పర్యాటక ఆకర్షణీయ ప్రాంతాలను ఐదు హబ్‌లుగా విభజించి సమర్థులైన ఐదుగురు అధికారులను బాధ్యులుగా నియమించారు. పర్యాటకానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని స్టార్ హోటళ్లు వస్తున్నాయి. పర్యాటక అవసరాలకు తగినట్లుగా హోటల్ గదులు పెద్దసంఖ్యలో పెరగబోతున్నాయి. హాస్పిటాలిటీ ఒక ముఖ్య ఆదాయ వనరుగా మార్చుకోవాలని, శ్రీలంక తరహా ఆతిథ్య సేవలు రాష్ట్రానికి పరిచయం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

యాత్రీకుల భద్రత కోసం ప్రత్యేకంగా ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఈ సందర్భంగా తమకు సరైన భద్రతా ఉందన్న భరోసా... యాత్రీకుల్లో కలిగించేందుకు పకడ్బ0దీ చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. 24/7 కాల్ సెంటర్లు కూడా నెలకొల్పబోతున్నారు.

తొలిదశలో 160 ప్రాజెక్టులు

ఇప్పటి వరకు వివిధ రకాలైన 160 పర్యాటక ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు రాగా, వీటిలో రూ.2,933కోట్ల మేరకు ప్రాజెక్టుల పనులు మొదలయ్యాయి. వీటిలో కొన్ని పూర్తి కావడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి పురోగతిపై ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కాగా ప్రభుత్వ రంగానికి సంబంధించి 92 ప్రాజెక్టులు దాదాపు పూర్తి కావడానికి సిద్ధంగా ఉన్నాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల స్వదేశీ పర్యాటకుల సంఖ్య ఈ ఏడు 3. 67 కోట్లకి పెరిగింది. అంటే 45 శాతం వృద్ధిని సాధించగలిగారు. అదే విదేశీ పర్యాటకుల సంఖ్య ఈ ఏడాదికి 26 వేల నుంచి 47 వేలకు పెరిగింది. అంటే 81 శాతం పురోగతి సాధించారు. పెరుగుతున్న యాత్రీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇంకా అనేక రకాల నక్షత్ర హోటళ్లు, రిసార్టులు, ఇతర పర్యాటక కేంద్రాలు రాబోతున్నాయి. మొత్తం మీద ఈ రంగంలో జీఎస్ డిపి రూ.7 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లకు వృద్ధి చెందే దిశగా మన రాష్ట్రం ముందడుగు వేస్తోంది.

విశాఖలో మరో ఆరు బీచ్‌లు

విశాఖపట్నంలో ప్రస్తుతం ఉండే బీచ్‌లతో పాటు కొత్తగా మరో ఆరు బీచ్‌లను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విశాఖపట్నంలో రెండు అతిపెద్ద టూరిజం ప్రాజెక్టులు నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. ట్రైబల్ మ్యూజియం అన్నిహంగులతో సిద్ధంగా వుండగా, ఐఎన్ఎస్ విరాట్ త్వరలో రాష్ట్రానికి రానుంది. విశాఖపట్నంలోని కంభాలకొండ, కైలాసగిరి ప్రాంతాలను హిల్ స్టేషన్లుగా, సాహసక్రీడలకు అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీయం నిర్దేశించారు. శ్రీశైలంలో టైగర్ సఫారీ, కుప్పంలో ఎలిఫెంట్ సఫారీ, నేలపట్టు, కొల్లేరు, పులికాట్ వంటి ప్రాంతాలలో బర్డ్స్ శాంక్చురీలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జల పర్యాటకంపై ప్రత్యేక దృష్టి


జల పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. దిండి, పాపికొండలు, భవానీద్వీపం తదితర నదీ ప్రాంతాలలో ఇప్పటికే హౌస్ బోట్ల సర్వీసులు నడుపుతున్న విషయం తెలిసిందే. భవిష్యత్తులో వీటి సంఖ్య మరింత పెంచదానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. గోదావరి తీరంలో నిత్యహారతి కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా, పవిత్రంగా నిర్వహించాలని, అలాగే, నెల్లూరులో రొట్టెల పండగను పర్యాటకశాఖ తరుపున ఘనంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించి, ఆ మేరకు ముందడుగు వేస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలో రోడ్ కమ్ రైల్ వంతెనకు అత్యాధునిక ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్‌ను అమర్చి పర్యాటక ఆకర్షణీయంగా మలచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాజమండ్రిలో నిరుపయోగం వున్న హేవలాక్ బ్రిడ్జిని రైల్వే శాఖ నుంచి స్వాధీనం చేసుకునేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారు.

❖

సంక్షోభాలపై సంధించిన సామర్థ్యం

విపత్తులపై ఎక్కుపెట్టిన విల్లు



విపత్తు అంటే పొంచి ఉన్న విధ్వంసం– దానికి అప్రమత్తమవ్వాలి. విపత్తు అంటే ముంచుకొొచ్చిన ముప్పు– దానికి జాగ్రత్తపడాలి. విపత్తు అంటే కమ్మేసిన యుద్ధం– దానికి ఆయత్తం కావాలి. విపత్తు అంటే అదాటున దూసుకొొచ్చిన సవాలు– దానికి సంసిద్ధంగా ఉండాలి. అటువంటి నిలువెత్తు సన్నద్ధతే– నారా చంద్రబాబు నాయుడు! పుల్లా పుడకా తెచ్చుకొని, ఒద్దికగా పేర్చుకున్న గిజిగాడి గూడు లాంటి వ్యవస్థని అస్తవ్యస్తం చేసే ఎటువంటి విపత్తులైనా ఎదుర్కోడానికి కావల్సిన సాహసం, సహనం కూడా ఉన్న వ్యూహకర్త మన ముఖ్యమంత్రి.

"విపత్తులను ఎదుర్కొనడానికి దేశాలు, రాష్ట్రాల మధ్య సమాచార, సహకార సంబంధాలు ఎంతో కీలకం. తుపానులు, హరికేన్లు, భూకంపాలూ... మరి ఇంకెటువంటి విపత్తులునైనా దేశాలు సమైక్యంగా ఎదుర్కోవల్సి ఉంటుంది. విశాఖలో పెను విలయం సృష్టించిన హుద్ హుద్ తుపాను సమయంలో అన్ని శాఖల సమన్వయంతో ఆ ప్రళయాన్ని ఎదుర్కొన్నాం. వారం రోజుల్లో సాధారణ స్థితులను ఏర్పాటు చేయగలిగాం".

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంతటి విపత్తులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొని ఫలితాలు సాధిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గత తొమ్మిదేళ్ల కాలంలోనే కాదు, నవ్యాంధ్ర సారథిగా ఈ రెండేళ్ళ కాలంలోనూ అనేక విపత్తుల సమయాల్లో కార్యక్షేత్రంలో తాను ముందుంటూ ప్రభుత్వ యంత్రాంగాన్ని కార్యోన్ముఖులను చేయడంలో చంద్రబాబు సమర్థత నిరూపితమైంది. విశాఖలో హుద్ హుద్, మొన్నటి దక్షిణాంధ్రలో భారీవర్షాల ప్రభావాన్ని వాతావరణశాఖ నుంచి తెప్పించుకుని ముందుగానే ప్రభుత్వయంత్రాంగాన్ని అప్రమత్తం చేయడమే కాదు నిరంతర పర్యవేక్షణతో సమస్యల్ని పరిష్కరించడం ద్వారా ఆయన ప్రజా ముఖ్యమంత్రిగా పేరొందారు.

మొక్కవోని సంకల్పం ముందు చిన్నబోయిన హుద్ హుద్

ప్రళయ భీకరంగా విరుచుకుపడి హుద్ హుద్ తుపాన్ ఉక్కు నగరం సహా ఉత్తరాంధ్రను చిన్నాభిన్నం చేసింది. ప్రచండ వేగంతో విరుచుకుపడిన ఆ విపత్తు మూడుజిల్లాల ప్రజానీకానికి పీడకలగా మిగిలిపోయింది. హుద్ హుద్ తుపాను సృష్టించిన విలయం నుంచి విశాఖ నగరం కోలుకోవడానికి, అక్కడి ప్రజలు తేరుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే నడుంబిగించారు. ఆపదలో ఉన్న ప్రజలకు సాయం అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవతో ప్రభుత్వయంత్రాంగం నిద్రాహారాలు మాని పని చేసింది. సీఎంతోపాటు ప్రభుత్వ యాంత్రాంగమంతా అక్కడే ఉండి సహాయక చర్యలు చేపట్టి వారంరోజుల్లోనే అంతటి విపత్కర పరిస్థితిని సైతం యధాస్థితికి తీసుకొచ్చారు.

తుఫాను తీరం దాటిన మరుసటి రోజే ముఖ్యమంత్రి విశాఖకు చేరుకొన్నారు. ఎనిమిది రోజుల పాటు కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి రాత్రింబవళ్లు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. దీంతో విద్యుత్తు, తాగునీరు, సమాచార వ్యవస్థ వంటి అత్యవసర సేవలను నాలుగు రోజుల్లోనే పునరుద్ధరించగలిగారు. మూడు రోజుల్లోనే ఆర్టీసీ బస్సులు మళ్లీ రోడ్డెక్కాయి.

అన్ని శాఖలూ భాగస్వాములై సాధ్యమైనంత వేగంగా విశాఖ నగరం కోలుకునేలా చేయడంలో సర్కారు సఫలమైంది. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లోని 59 మండలాల్లో 356 గ్రామాలు తుఫాను ముంపునకు గురయ్యాయి. 200 మంది ఇంజినీర్లు, వేల మంది విద్యుత్తు సిబ్బంది గడియారం ముల్లుతో సమానంగా రాత్రింబవళ్లు తేడా లేకుండా శ్రమించారు. వారం రోజులపాటు కంటిమీద కునుకులేకుండా పని చేసి విశాఖలో దశల వారీగా విద్యుత్తు సరఫరా పునరుద్ధరించగలిగారు. 2,250 కిలోమీటర్ల పొడవునా చెట్లు కూలిపోవడం, రహదారులు దెబ్బతినడంతో ప్రజా రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వీటిని యుద్ధప్రాతిపదికన తొలగించడంతో మూడు రోజుల్లోనే ఆర్టీసీ బస్సులు నగర రోడ్లపైకి వచ్చాయి.

నిరాశ్రయులైన ప్రజల కోసం 270 ప్రత్యేక శిబిరాల్లో ప్రభుత్వం భోజన, వసతి సౌకర్యాలు కల్పించడమే కాకుండా ప్రజలకు దాదాపు నెల రోజులపాటు బియ్యం, పప్పులు సహా అన్ని రకాల నిత్యావసరాలను 3,464 మెట్రిక్ టన్నుల మేర ఉచితంగా పంపిణీ చేసింది ప్రభుత్వం. తుపానుతో బీఎస్ఎన్ఎల్ మినహా దాదాపు ప్రైవేటు టెలికాం సేవలన్నీ నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి ఆదేశాలతో కొన్ని సంస్థలు ప్రత్యేక సిగ్నల్ టవర్లు ఏర్పాటు చేసి వారం తర్వాత పాక్షికంగా సేవలు అందుబాటులోకి తెచ్చాయి.

రాష్ట్ర ప్రభుత్వం చొరవ, కేంద్ర సాయం, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, విపత్తుకు వెరవని ప్రజల మనోధైర్యం కలిసి ఏడాదిలోనే విశాఖ నగరాన్ని పునర్వైభవం దిశగానే కాకుండా అంతకుమించి విశాఖ నగరానికి హరితవర్ణ సొబగులద్దారు.

భారీ వర్షాలలో బాధితులకు అండగా...

బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా నవంబరులో ఆంధ్రప్రదేశ్‌లో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలలో తీవ్రనష్టం జరిగింది. మిగిలిన జిల్లాలలో కూడా భారీవర్షాల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అతివృష్టి అటు రైతులకు, ఇటు ప్రజలకు కన్నీటినే మిగిల్చింది. నవంబరు 9వ తేదీ నుంచి 12 వరకు, 15 నుంచి 19 వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలతో పంటలకు, మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 188 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి, 26,206 మందికి అక్కడిక్కడ తాత్కాలిక వసతి కల్పించింది ప్రభుత్వం. 10 జాతీయ విపత్తు సహాయ నిధి (ఎన్ డి ఆర్ ఎఫ్) బృందాలు సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. మృతుల కుటుంబాలకు ఎన్డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే ఎక్కువగా రూ.5 లక్షలు చొప్పున ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిణీ చేయించారు..

ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణం స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించడం, బాధితులను పునావాసానికి తరలించడం, సహాయ చర్యలలో అన్ని స్థాయిల అధికారులను విధుల్లో నియమించడం వంటి చర్యలో అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాటి భారీ వర్షాలు, వరద పీడిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడంలో సత్వర చర్యలు తీసుకొన్నారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు సహాయ పునరావాస కార్యక్రమాల పర్యవేక్షణకు ఆరుగురు మంత్రులను నియమించారు. ఎన్డీఆర్ ఎఫ్, రెవిన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు.

భారీ వర్షాల వల్ల వచ్చిన నీటితో అన్ని చెరువులు నింపడానికి, తద్వారా భూగర్భజలాలు ఇనుమడించేలా చర్యలు చేపట్టారు. భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో తక్షణం పంట వేసే అవకాశాన్ని కల్పించేలా అధికారులకు అప్రమత్తం చేసి సీఎం రైతుల పక్షపాతి అని రుజువు చేసుకున్నారు.

❖

రొయ్యల ఎగుమతిలో అగ్రగామి ఆంధ్ర

మత్స్య వాణిజ్యానికి మహర్దశ



ప్రపంచంలో చేపలు అధికంగా ఉత్పత్తి చేస్తున్న నాలుగో దేశం ఇండియా. ఆ ఉత్పత్తి, ఎగుమతుల్లో 42 శాతం వాటా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిదే. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మత్స పరిశ్రమ ప్రధాన గ్రోత్ ఇంజన్లలో ఒకటిగా గుర్తింపు పొందింది అందుకే. ఫిషరీస్ అంటే చేపల పెంపకం ఒక్కటే కాదు. బ్రీడింగ్, ప్రాసెసింగ్, జెనెటిక్స్ వంటి అంశాలు ఉన్నట్టే, అక్వాకల్చర్, ఓషియనోగ్రఫీ, అక్వేరియం మేనేజ్‌మెంట్ కూడా తెలిసుండాలి. ఆ విస్తృతి తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన దృష్టితో ఏపీ ఫిషరీస్ పాలసీ తెచ్చింది

నూతన మత్స్య వాణిజ్య విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో 42 లక్షల టన్నుల వరకు మత్స్య సంపదను ఉత్పత్తి చేయవచ్చు. ఇప్పటివరకు 19.64 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. మత్స్య పరిశ్రమ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.6,517 కోట్ల మేరకు రాబడి రావాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. గత ఏడాది మత్స్య సంపద ఎగుమతుల వల్ల ప్రభుత్వానికి కేవలం రూ.1600 కోట్లే సమకూరింది.

రాష్ట్రంలో రెండంకెల సమ్మిళిత వృద్ధిని సాధించడానికి మత్స్య పరిశ్రమను ఒక ముఖ్యమైన వృద్ధి కారకంగా ప్రభుత్వం గుర్తించింది. మత్స్య పరిశ్రమ రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 4.74% వాటాను కలిగి ఉంది. 2015-16 సంవత్సరంలో మత్స్య ఉత్పత్తి 23. 52 లక్షల శాతం టన్నులు జరిగింది, వాటి విలువ రూ.30,099 కోట్ల రూపాయలు. 2016-17 సంవత్సరానికి మత్స్య ఉత్పత్తి లక్ష్యం 26.40 లక్షల టన్నులు గాను, వాటి విలువ రూ. 40,200 కోట్ల రూపాయలు ఆదాయంగా లక్ష్యం నిర్దేశించబడినది. 2015-16 సంవత్సరాల్లో మత్స్యశాఖ సాధించిన విజయాలు చాలా ఉన్నాయి.

మెరైన్ ఫిషరీస్

మొట్ట మొదటిసారిగా సముద్ర మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో వారికి 2015-16 సంవత్సరంలో అందించిన భృతిని రూ. 2000 నుండి 2016-17 సంవత్సరానికి రూ.4000 లకు పెంచారు. దీని ద్వారా 60,500 మంది మత్స్య కారులకు లబ్ధి చేకూరింది. పడవలకు వాడే హెచ్ ఎస్ డి ఆయిల్‌పై అమ్మకపు పన్ను మినహాయింపు పథకం క్రింద ఒక నెలకు మర పడవలకు లీటరుకు రూ. 6.03 సబ్సిడితో 3000 లీటర్లు మరియు 300 లీటర్లు యాంత్రిక పడవలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం క్రింద 2015-16 సంవత్సరానికి రూ.7.85 కోట్లు ఖర్చు చేసింది ప్రభుత్వం. 2015-16 సంవత్సరంలో సముద్ర భద్రత మరియు నేవిగేషన్ పథకం క్రింద సముద్ర వేటకు వెళ్ళే 2000 మంది మత్స్యకారులకు రూ.3.00 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. 2016-17 సంవత్సరంలో 4000 మత్స్యకారులకు లబ్ధి చేకూర్చడం కొరకు రూ.6.00 కోట్లు కేటాయించారు. 700 మంది మత్స్యకారులకు వలలు సరఫరా కొరకు రూ.1.35 కోట్లు ఖర్చు చేయడం జరిగింది మరియు 2016-17 సంవత్సరంలో 2000 మంది మత్స్యకారుల ప్రయోజనం కోసం రూ.3.50 కోట్లు కేటాయించడం జరిగింది. 2015-16 సంవత్సరంలో 150 మంది సాంప్రదాయ సముద్ర పడవలకు మోటర్ల సరఫరా కోసం రూ.4.31 కోట్లు ఖర్చు చేయడం జరిగినది. 2016-17 సంవత్సరంలో 200 సముద్ర పడవలకు మోటర్ల సరఫరా కొరకు రూ.6 కోట్లు కేటాయించడం జరిగింది.

మత్స్యకారుల కోసం నాలుగు బి.సి. గురుకుల స్కూళ్ళు నడుస్తున్నాయి. 6 స్కూల్స్ కొత్తగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు జిల్లాలలో (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) హుద్ హుద్ తుఫాను వలన నష్టపోయిన 8338 మంది మత్స్యకారుల సహాయం కోసం రూ.17.06 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది.

మంచినీటి మత్స్యపరిశ్రమ

2015-16 సంవత్సరంలో అన్ని చిన్న నీటి పారుదల మరియు జలాశయాల్లో చేప పిల్లలను విడిచి పెట్టేందుకు రూ. 11.09 కోట్లు ఖర్చు చేయడమైనది. దీని ద్వారా 1.35 లక్షల మత్స్యకారులు లబ్ధి పొందారు. 2015- 16 సంవత్సరంలో 4720 మంది మంచినీటి మత్స్యకారులకు రూ.2.39 కోట్లతో వలలను సరఫరా చేయడం జరిగింది. 2015-16 సంవత్సరంలో 2000 మంది మత్స్యకారులకు రూ.6.00 కోట్లతో ద్విచక్ర మరియు నాలుగు చక్రాల వాహనాలను సరఫరాకు ఖర్చు చేయడమైనది. రాష్ట్రంలో మొదటిసారిగా 2015-16 సంవత్సరంలో 9 జలాశయాల్లో రూ.7.40 కోట్లతో కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా 1800 మంది మత్స్యకార కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. చేపల వ్యాపార నిమిత్తం 50 స్వయం సహాయక బృందాలకు ఒక్కొక్క గ్రూపుకు లక్ష రూపాయల చొప్పున 50 గ్రూపులు అనగా 500 మంది మహిళా మత్స్యకారులకు అందివ్వడం జరిగింది.

ఆక్వాకల్చర్

క్రీక్స్ మరియు డ్రైన్స్‌లో లోతవ్వుటకు, పూడికలు తీసివేయుటకు కార్యక్రమంలో భాగంగా 1.60 లక్షల హెక్టార్ల ఏరియాను నీటి పారుదల శాఖ చేపడుతుంది. 66 మత్స్య ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేయుటకు కృషి జరుగుతుంది. దీని ద్వారా 90,000 మంది లబ్ధి పొందుతారు.

విద్యుత్ చార్జీలుపై రాయితి మరియు నిరంతరాయంగా విద్యుత్ ఆక్వా రైతులకు సరఫరా చేస్తున్నారు.. ప్రాసెసింగ్ ప్లాంట్స్, కోల్డు స్టోరేజ్లు, ఫీడ్ ప్లాంట్ల స్థాపనకు అనేక ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీతో మత్స్య విధానం ప్రకటించడమైనది.

కోల్డు స్టోరేజీలకు 50 శాతం సబ్సిడీ

ఈ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అయ్యే పెట్టుబడి మొత్తంలో భూమి కొనుగోలుకు 15శాతానికి మించి వ్యయం ఉండదు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నాటికి ఈ యూనిట్ నిర్మాణ దశలో ఉండి, వాణిజ్య ప్రక్రియ ఆరంభించకుండా ఉండే యూనిట్లకు కూడ కొత్త విధానం ద్వారా అన్ని రకాల ప్రోత్సాసకాలు అందుతాయి. మత్స్య వాణిజ్యానికి వినియోగించే రీఫర్ వ్యాన్ల కొనుగోలుకు గరిష్ఠంగా 50శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంది. ఒక్కో వాహనానికి పదిలక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఫిషింగ్ హార్బర్లు, కోల్డు స్టోరేజీలకు 50శాతం సబ్సిడీతో గరిష్ఠంగా రూ.2.25 కోట్లకు అనుమితిస్తారు.

ఆరు శాతం వడ్డీ రాయితీ

ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, ఐస్ ప్లాంట్లు, కోల్డు స్టోరేజీలకు మంజూరయ్యే బ్యాంకు రుణాల వడ్డీ రేట్లలో ఆరుశాతం వడ్డీని రాయితీగా ఇస్తారు. గరిష్ఠంగా రూ.2.5 కోట్ల మేరకు ఐదేళ్ల కాలపరిమితితో ఇస్తారు. ఆక్వాకల్చర్ పాండ్ల విస్తరణకు యాంత్రిక సహాయం అందించేందుకు సౌరవిద్యుత్ ఆధారిత ఏరోటర్స్ కొనుగోలు సందర్భంలో 50శాతం రాయితీ ఇస్తారు. సోలార్ పంపులు, సోలార్ లైట్లు . సోలార్ ఆధారిత ఏరోటర్స్‌కు 60శాతం సబ్సిడీ ఇస్తారు.

❖

నవ నిర్మాణ దీక్ష

గాయం నేర్పిన పాఠం



జూన్ 2- ఒకానొక తేదీ కాదు; మన ఆంధ్రప్రదేశ్ ను లోలకం చేసిన రోజు. విభజన గాయాన్ని తలుచుకొని, తడుముకొని అవశేషాంధ్రలా రగిలిపోవడమా? అనాథలా మిగిలిన రాష్ట్రాన్ని అక్కున చేర్చుకొని, పునాదులు సైతం మట్టమైపోయిన నేల మీద మహాసౌధ నిర్మాణానికి నడుంకట్టిన నారా చంద్రబాబు నాయుడు నాయకుడైనందుకు నవ్యాంధ్రలా వెలిగిపోవడమా....?

పేదరిక, నిరక్షరాస్యత, అనారోగ్యం, అపరిశుభ్రతలపై రాజీలేని పోరాటం చేసి వాటిపై గెలుపు సాధించి నా రాష్ట్రాన్ని ఆర్థిక అసమానతలు లేని ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, ఆనందదాయకమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకునేందుకు మనకు సమృద్ధిగా ఉన్న సహజ వనరులను, మానవ వనరులను వినియోగించుకుని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను సాధించుకునేందుకు మహా సంకల్పాన్ని నేను చేస్తున్నాను.

జూన్ 2- ఒకానొక తేదీ కాదు; మన ఆంధ్రప్రదేశ్ ను లోలకం చేసిన రోజు. విభజన గాయాన్ని తలుచుకొని, తడుముకొని అవశేషాంధ్రలా రగిలిపోవడమా?

అనాథలా మిగిలిన రాష్ట్రాన్ని అక్కున చేర్చుకొని, పునాదులు సైతం మట్టమైపోయిన నేల మీద మహాసౌధ నిర్మాణానికి నడుంకట్టిన నారా చంద్రబాబు నాయుడు నాయకుడైనందుకు నవ్యాంధ్రలా వెలిగిపోవడమా....?

ఊగిసలాటకి తావు లేదన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రజాస్వామ్యంలో ప్రతీకారానికి చోటు లేదన్నారు. 'రెండవ ప్రపంచ యుద్ధంలో భయంకరమైన విధ్వంసం తర్వాత తిరిగి కోలుకోవటానికి జపాన్ కృషిని మనం గుర్తుచేసుకుందాం, దాన్నుండి ఉత్తేజం పొందుదాం'- అని తీర్మానించింది, ఆయన నేతృత్వంలోని నాటి విభజనాంధ్ర శాసనసభ తొలి సంయుక్త సమావేశం. విభజన విధ్వంసాన్ని నాటి హిరోషిమా- నాగసాకి విలయంతో పోల్చడమా అని కొందరు కోపగించారు, నిష్ఠూరపడ్డారు. అతి సంకుచిత ప్రయోజనాలే లక్ష్యంగా అప్పటి కేంద్రప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసిన తీరు తెలుగు జాతి అంతరంగాన్ని ఎంతలా అతలాకుతలం చేసిందో, తెలుగువాడి అంతఃకరణని ఎంత గాఢంగా గాయపరిచిందో చెప్పుకోవడమే ఆ పోలిక ఆంతర్యం.

ఆ విధంగా చూస్తే, జూన్ 2 - చిరిగిపోయే కేలండర్ కాగితాల్లో ఒకానొక తేదీ కాదు; అది ఒక గాయానికి గుర్తు, ద్రోహానికి సాక్ష్యం, చరిత్రకి దాఖలా. అటువంటి దుర్దినాన్ని తలుచుకునేది పద్ధతేమిటి? దాన్ని విద్రోహదినంగా గుర్తించడమా, బ్లాక్ డే గా నిరసించడమా?

అదేమీ కాదన్నారు మన మహానాయకుడు- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం మొత్తానికే కాదు, రాష్ట్ర విభజన తెలుగు వాడికి అన్యాయం జరిగిందన్న సత్యాన్ని నమ్మిన వారందరికీ జూన్ 2- నవ నిర్మాణ దీక్షాదినోత్సవం కావాలి అని పిలుపునిచ్చారు. జూన్ 2 ని ఒక వేడుకగా సాటి తెలుగు వాడు సంబరాలు చేసుకుంటున్న వేళ, నిరసనలతో వాతావరణాన్ని కలుషితం చేయవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు.

నవ నిర్మాణ దీక్ష ఇలా...

చరిత్రని కూడా కాలానికి లానే వెనక్కు మరల్చలేం అన్నారు చంద్రబాబు. కాబట్టి, కాలం చేసిన గాయాల్నీ, చరిత్ర వదిలిన ఫలితాలను నెగిటివ్ దృష్టితో కాకుండా పాజిటివ్ చూసి, దాన్ని మనకు సానుకూలంగా మార్చుకోవాలన్నదే ఆయన ఆలోచన. ఆ ఆలోచన ఫలితంగానే- గత ఏడాది జూన్ 2 నుంచి 8 వరకూ రాష్ట్రమంతా నవ నిర్మాణ దీక్ష జరిగింది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ, నీరు-చెట్టు, స్వచ్ఛ-భారత్, పొలం పిలుస్తోంది, బడి పిలుస్తోంది, పేదరికంపై గెలుపు, పారిశుధ్యం ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభల్లో చర్చించుకున్నారు.

నవ్యాంధ్ర నిర్మాణానికి ప్రజలు పునరంకితం అయ్యేందుకు, మరింతగా స్ఫూర్తినిచ్చేందుకు ఇది చైతన్య దీక్షగా ఉపయోగపడాలన్న చంద్రబాబు ఆకాంక్ష నెరవేరింది. కుట్రపూరితంగా విభజించి, విర్రవీగిన వారే అసూయపడేలా దీక్షను చేపట్టాలన్నది ఆయన ఉద్దేశ్యం గెలిచింది.

విభజన కారణంగా ఏపీకి జరిగిన నష్టం వివరిస్తూ ఆ సమయంలో అయిన గాయాలు, పోరాటాలు, ఆందోళనలతో చిత్రించిన వీడియోలను ప్రజల్లో విస్తృతంగా ప్రదర్శించాలని నిర్ణయించారు

"జూన్ 2న నవ నిర్మాణ దీక్షలో పాఠశాల విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలి. ఈ దీక్షల్లో పాల్గొంటేనే వారికి చరిత్ర తెలుస్తుంది. ఏపీకి జరిగిన అన్యాయం ఏమిటో వారికి అర్థమవుతుంది. నవ్యాంధ్ర నిర్మాణానికి ప్రజలు పునరంకితం అయ్యేందుకు, మరింతగా స్ఫూర్తినిచ్చేందుకు ఇది చైతన్య దీక్షగా ఉపయోగపడుతుంది," అన్నారు ముఖ్యమంత్రి.

ఈ పునశ్చరణ సందర్భంలో పాత గాయాల్ని తడుముకొని, అన్యాయాన్ని తలుచుకొని, మరింత దీక్షగా నవ నిర్మాణానికి ప్రజలంతా ముందుకు కదలాలి. అదే నవ నిర్మాణ దీక్ష ఆశయం - ఇదే మహానాయకుడు చంద్రబాబు సందేశం.

మహా సంకల్ప ప్రతిజ్ఞ

పాలనా పగ్గాలు చేపట్టి ఏడాది అయిన సందర్భంగా జరిగిన సభని మహా సంకల్ప సభగా నిర్వహించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రం సాధించిన ప్రగతిని సమీక్షించుకోవడం, ప్రజలకు వివరించడమే ప్రధానోద్దేశంగా సాగిన నాటి సభలో అన్ని వర్గాల ప్రజలతో మహా సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు ముఖ్యమంత్రి. రెండో ఏడాదీ ఇదే పంథాలో, సంకల్ప దీక్ష పూని, రాష్ట్రాభివృద్ధి పట్ల అంకితభావాన్ని కలిగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

ఆ సంకల్పం ఇలా ఉంది

- మన రాష్ట్ర సర్వతోముఖ వికాస సాధనకు ఈ రోజు మహాసంకల్పాన్ని చేస్తున్నాను.
- ఈ భూ మండలంలో అత్యుత్తమ నగరంగా మన రాజధాని నగరం అమరావతిని నిర్మించుకోవాలని మహా సంకల్పాన్ని నేను చేస్తున్నాను.
- నా రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా మలచుకుంటానని, పోలవరం ప్రాజెక్టును నిర్మించుకుని వృధాగా సముద్రంలోకి పారే గోదావరి నీటిని బీడు భూముల్లోకి మళ్లించుకుంటాననే మహా సంకల్పాన్ని నేను చేస్తున్నాను.
- మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడానికి, పెద్ద ఎత్తున పరిశ్రమలను స్థాపించి పర్యాటక, ఐటి మొదలైన సేవా రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించి యువతీ యువకుల నైపుణ్యాలు పెంచి అపార సంపద సృష్టికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తానని మహా సంకల్పాన్ని నేను చేస్తున్నాను.
- మన దైనందిన జీవితంలో ఆధునిక శాస్త్ర, సాంకేతిక, పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి పారదర్శక, సమర్థ, అవినీతి రహిత సమాజాన్ని సాధించుకునేందుకు త్రికరణ శుద్ధిగా శ్రమిస్తానని మహా సంకల్పాన్ని నేను చేస్తున్నాను.

మన సంస్కృతికి ఎత్తిన మహా పుష్కర హారతి

నిర్వహణ ప్రాభవానికి మచ్చు తునక



జీవన రేఖ గోదావరి. ఆ జలాలు పొంగితేనే కదా పొలాల్లో హలాలు కదిలేది. ఆ జల స్పర్శతోనే కదా ఈ నేల ధన్యగోదారి అయ్యింది. ఆంధ్రావని తలుపు తట్టి భూదేవికి ఆకుపచ్చ బొట్టు పెట్టింది. కర్షకుల ఆశలు పండించే తూర్పు, పశ్చిమ ఒడ్లు. పుట్లకు పుట్లు వడ్లు. కాటనాయనమః. ఎన్ని తర్పణలు, ఎన్ని సమర్పణలో చూసిన గోదారమ్మకి మహా పుష్కరాలు... జరిపించిన జన్మలెంత ధన్యం!

144 ఏళ్లకు ఒకసారి అరుదుగా వచ్చే గోదావరి మహా పుష్కరాలను నా హయాంలో నిర్వహించడం నా పూర్వ జన్మ సుకృతం. పవిత్రమైన గోదావరి నది తెలుగు వారందరికీ జీవనాడి. ఈ పుష్కరాలు సందర్భంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కావలసిన సంపద సృష్టించాలని ఆ గోదావరి మాతను వేడుకున్నాను.

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

గోదావరి మహా పుష్కరాలను నా హయాంలో నిర్వహించడం నా పూర్వ జన్మ సుకృతం– అన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఎన్నడూ కనీ వినీ ఎరగని రీతిలో గత జూలై 14–25 మధ్య జరిగిన ఆ గోదావరి పుష్కరాల్ని ఒక లోకకళ్యాణంగా సీఎం దగ్గరుండి జరిపించిన తీరును చూసిన ప్రజలది కూడా పురాజన్మల పుణ్యమే. పరవళ్ల గోదారికి దీటుగా కోట్లాది మంది భక్తులతో భక్త జనసందోహం పోటెత్తింది. ఉభయగోదావరి జిల్లాల్లో అన్ని ఘాట్లూ ఒకెత్తు, రాజమహేంద్రి గోదారి తీరం ఒకెత్తుగా జరిగిందా సంబరం.

మహాగోదావరి పుష్కరాలు పర్వదినాలు 12 రోజులుగా కోట్లాది మంది భక్తులతో భక్త జనసందోహం మధ్య గోదావరి తీరం కిక్కిరిసిపోయింది. పుష్కరాల పర్వదినాలు పరమ పవిత్రంగా ముగిసాయి. మొదటి రోజు ఘటనను పక్కన పెడితే మిగిలిన 11 రోజులు అత్యధిక కన్నుల పండువగా గోదావరి తీరం విరాజిల్లిపోయింది. 5కోట్ల మందికి పైగా భక్తుల స్నానాలూ.. పుణ్యాహవచనాలు... పిండప్రదానాలతో మార్మోగిపోయాయి పుష్కర ఘాట్లు. వేద ఘోషే కాదు. కోట్లాది జన ఘోష, జలభాష. ఆ పావన గౌతమీ తీరం పన్నెండు రోజుల పాటు పుష్కర సంబరాలతో భక్త జనకోటికి ఒక వేదికగా మారింది. వేదఘోషతో శ్రీకారం చుట్టిన పుష్కరాల వేడుకల్లో కోట్లాది మంది యాత్రికులు పాల్గొని పుణ్యస్నానాలతో పునీతులయ్యారు.

గోదావరి మహా పుష్కరం 2015 దానికదే ప్రత్యేకం? దానికదే మహా సంబరం. శోభాయాత్ర నుంచి, గోదావరి అఖండ హారతి దాకా, సైకత శిల్పాల నుంచి కడియం పుష్ప విలాసాల వరకూ అన్నీ విశేషాలే. గోదారి తీరంలో రంగుల గగనం– యాభై వేల ఆకాశ దీపాలతో రాజమహేంద్రికి కొత్త తారాతోరణం. గోదావరి లేజర్ షో సృష్టించిందొక రంగుల లోకం.

వరద ఉధృతిలా ఎడతెగని యాత్రికుల ప్రవాహం. అడుగడుగునా మరుగు దొడ్లు, మంచి నీళ్లు, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత బస్సు సౌకర్యం, ఎక్కడికక్కడ సమాచార కేంద్రాలు రైల్వే స్టేషన్, బస్టాండ్లలో ఉచితంగా 3జి సర్వీసులు! ప్రజల కష్టనష్టాలతో.... రాగద్వేషాలతో ఎంతమాత్రం సంబంధం లేని జడభరత ప్రభుత్వాలతో వేగిన, వేసారిన ప్రజలు, పుష్కర ఏర్పాట్లూ, యాత్రికుల వసతి ఏర్పాట్లూ చూసి సంభ్రమాశ్చర్యాలకి గురవ్వడమే కాదు, తమ ఆశ్చర్యాన్ని దాచుకోలేదు కూడా. ఆ ఏర్పాట్లు చేసింది నిజంగా ప్రభుత్వమేనా? ఒక పూట, ఒక రోజు కాదు; ఏకంగా 12 రోజుల మహా సంబరం, కుంభమేళాను తలపించేలా జరిగిన ఆ పుష్కరాలు నిర్వాహకుల పాలిట మహా యజ్ఞం, కత్తి మీద సాము.

అంకురార్పణ జరిగిందలా

బృహస్పతి సింహరాశిలో ప్రవేశించిన సుమూహూర్తంలో, 144 వసంతాల తర్వాత అరుదుగా వచ్చే గోదావరి మహా పుష్కరాలు మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య వేదపండితుల మంత్రోచ్ఛరణలతో 2015 జూలై 14న గోదావరి నదీ తీరంలో ప్రారంభమయ్యాయి. రాజమండ్రిలో ఆ రోజు ఉదయం సరిగ్గా 6.26 గంటలకు పుష్కర ఘాట్ వద్ద గోదావరి మహా పుష్కరాలు శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి ఈ పుష్కరాలకు తొలుత అంకురార్పణ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన కుటుంబసభ్యులతో పుష్కర ఘాట్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి, మహాపుష్కరాలకు శ్రీకారం చుట్టారు.

అడుగడుగునా చంద్రబాబు ముద్ర

విభజన గాయాలతో అంత కష్టంలో ఉన్న రాష్ట్ర సారథ్య బాధ్యతలు తీసుకున్న తెగువే, గోదావరి మహాపుష్కరాల నిర్వహణ ఇంతటి మహా కార్యక్రమాన్ని కూడా తలకెత్తుకుంది. అవశేషాంధ్రని నవ్యాంధ్రగా.... స్వర్ణాంధ్రగా నిలబెడుతున్న ఆ సామర్థ్యమే, పుష్కర మహోత్సవాన్ని అంతర్జాతీయ వేడుకగా నిర్వహించగలిగింది. పన్నెండు రోజులూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, తరచూ అధికారులతో పరిస్థితులు సమీక్షిస్తూ, భక్తులతో మమేకమవుతూ తానొక సాధారణ 'పుష్కరసేవకుని'లా వ్యవహరించి, భక్తుల మనసులు గెలుచుకున్నారాయన. అర్ధరాత్రి అపరాత్రి అనక, రాత్రి రెండింటిదాకా ఆకస్మికంగా పర్యటనలు జరిపి ఏర్పాట్లను, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, లోపాలను సరిదిద్దుతూ పలు జాగ్రత్తలపై అధికారులకు తగు సూచనలిస్తూ అప్రమత్తం చేయగలిగారు. పుష్కరాల నిర్వహణలో ఆద్యంతం దగ్గర ఉండి పరిస్థితులన్నీ చక్కదిద్దగలిగారు. పుణ్య స్నానాలకు తరలి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా వారికి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించగలిగారు.

ఎంతో శోభాయమానంగా సాగిన ఈ పుష్కరాలలో తొలి రోజు ఊహించని విధంగా చోటు చేసుకున్న అపశ్రుతి అందర్నీ కలచి వేసింది. పుణ్యస్నానాలకోసం ఆతృత పడిన భక్తుల మధ్య తొక్కిసలాట జరిగి 27మంది మృత్యువాత పడ్డారు. మానవ తప్పిదంగా దొర్లిపోయిన ఆ విషాదంలో తన ప్రమేయం లేకపోయినా 'నా తప్పు ఉంటే మన్నించండి' అని వేడుకున్న సంస్కారం చంద్రబాబుది. నరంలేని నాలుకతో కొందరు రాజకీయ బేహారులు శవరాజకీయాలు చేస్తుంటే, తనకి సంబంధం లేని జవాబుదారితనాన్ని మోసిన ఒక మేరునగధీరత్వం ఆయనది. తనవారిని కోల్పోయిన శోకం కంటే పెద్దవా ఆ నిందలు అనుకున్నాడా అందరి బంధువు. అందుకే, ఆయనకి బాసటగా నిలిచింది భక్తకోటి. భక్తులు నింపిన నైతికస్థైర్యంతో, మిగతా 11 రోజులూ ప్రశాంతంగా జరిపించగలిగారు చంద్రబాబు.

పుష్కరకాలం ఏ నదికైనా ఒక ఏడాది పాటు ఉంటుందని చెబుతారు. ఏడాదిలో మొదటి పన్నెండు రోజులను ఆది పుష్కరమని, చివరి పన్నెండు రోజులను అంత్య పుష్కరమని అంటారు. ఆది పుష్కరాల మీద చంద్రబాబు ముద్ర కూడా అటువంటి విశ్వాసంలా, ఆ నమ్మకాన్ని మించిన అనుభవంలా అంత్య పుష్కరాల వరకూ విస్తరించింది. ❖

‘చంద్రబాబు బ్రాండ్’పై పెట్టుబడిదారుల మోజు

సూర్యోదయ రాష్ట్రానికి పారిశ్రామిక వెలుగులు



ఉదయించే సూర్యుడి ప్రభాత స్ఫూర్తి ప్రతీకగా నవ్యాంధ్రప్రదేశ్ ను సన్ రైజ్ స్టేట్ గా బ్రాండ్ చేశారు చంద్రబాబు. ఆ ముద్రకు తగ్గట్టుగా ప్రతి రంగాన్నీ ఆ స్థాయిలో తీర్చి దిద్దాలన్నదే ఆయన ప్రయత్నం. యజ్ఞం వంటి ఆ ప్రయత్నానికి ఆయన రూపకల్పన చేసిన నూతన పారిశ్రామిక విధానం ఒక ఉదాహరణ మాత్రమే. ఈ పారిశ్రామిక విధానాన్ని తరచి చూసి ఇది దేశంలోనే అత్యుత్తమమైనదని పారిశ్రామిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానం పెట్టుబడులను కచ్చితంగా ఆకర్షిస్తుంది. అవాంతరాలు లేని వ్యాపారానికి ఈ కొత్త విధానం దారులు వేసింది. రాష్ట్రంలో కార్మిక విధానాలను సరళీకరించాలని ప్రభుత్వాన్ని కోరాం. ఆంధ్రప్రదేశ్ నిర్దేశించుకున్న విజన్ 2029 లక్ష్యాలను సాధించే దిశలో ప్రభుత్వానికి ఫ్యాప్సీ పూర్తి మద్దతు ఇస్తుంది."

– తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమ సమాఖ్య (ఫ్యాప్సీ) అధ్యక్షుడు శివ్‌కుమార్ రుంగ్టా

అడ్డగోలుగా, అప్రజాస్వామికంగా జరిగిన రాష్ట్ర విభజన వల్ల కుదేలయ్యి, రాజధాని నగరమంటూ ఏదీ లేక, రూ.16 వేల కోట్ల ఆర్థిక లోటుతో ఉన్న అవశేషాంధ్ర ప్రదేశ్ ను నమ్మి ఇంత మంది బడా పారిశ్రామికవేత్తలు తరలి వచ్చారంటే, ఆ వశీకరణ మంత్రం పేరు నారా చంద్రబాబు నాయుడు. తానే నిలువెత్తు బ్రాండ్ గా నిలిచి రాష్ట్రంలో పారిశ్రామిక నవశకానికి అంకురార్పణ చేశారు. తన పరిపాలనా సామర్థ్యంతో ఆంధ్రప్రదేశ్ ను పలు అంశాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారు.

పెట్టుబడులకు అనుకూల రాష్ట్రాలలో నెంబర్-2

దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపారానికి అనుకూల) రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచ బ్యాంక్ నెంబర్-2 ర్యాంకింగ్ ఇచ్చింది. గుజరాత్ 71.14% తో ప్రథమ స్థానంలో నిలవగా, ఏపీ 70.12%తో ద్వితీయస్థానం సాధించింది. రాష్ట్ర విభజన జరిగిన ఏడాది వ్యవధిలోనే ఏపీ దేశంలో రెండవస్థానంలో నిలవడం విశేషం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, విదేశీ పర్యటనలతో పెట్టుబడులను ఆకర్షించటానికి నిరంతర కృషితో ఇది సాధ్యమైంది. సింగపూర్, జపాన్, చైనా, దావోస్ లలో పర్యటించి ...ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానమని ఇన్వెస్టర్లను ఒప్పించటంలో ఆయన సఫలీకృతులయ్యారు.

విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో మూడోస్థానం

ప్రధానంగా దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం మూడోస్థానంలో నిలబడటం విశేషం. అదీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన రెండేళ్ళకాలంలోనే గుజరాత్, మహారాష్ట్ర ల తర్వాత ఆంధ్రప్రదేశ్ కు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి విదేశీ పరిశ్రమలదారులకు చంద్రబాబునాయుడిపై నమ్మకం, విశ్వాసం కలగడమే కారణం. 2015-16 లో దేశంలోకి మొత్తం వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో అత్యధికంగా 12.36 బిలియన్ డాలర్లతో గుజరాత్ ప్రథమ స్థానం ఆక్రమించింది. తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకర్షణలో 8.28 బిలియన్ డాలర్లతో మహారాష్ట్ర రెండో స్థానంలో నిలబడగా, 6.1 బిలియన్ డాలర్లతో ఆంధ్రప్రదేశ్ మూడోస్థానం దక్కించుకోవడం గమనార్హం.

నిమ్జ్ ప్రాజెక్టులో రూ.43,700 కోట్ల పెట్టుబడులు

ప్రకాశం జిల్లాలో ప్రారంభం కానున్న నిమ్జ్ ప్రాజెక్టు పరిధిలో దాదాపు రూ.43,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని, , నిమ్జ్ లోని పరిశ్రమలు రూ.24 వేల కోట్ల ఎగుమతులు సాధిస్తాయని అంచనా. అనంతపురం జిల్లాలో లేపాక్షి బయోటెక్నాలజీ పార్కు, ఎలక్ట్రానిక్ పార్కు, చిలమత్తూరు మండలం కొడికొండలో రాగ మయూరి ఎలక్ట్రానిక్ హబ్ త్వరలో మరిన్ని పారిశ్రామిక వెలుగులు విరజిమ్మనున్నాయి.

ఇవీ ప్రధాన పెట్టుబడులు...


- పరిశ్రమలు: ఎస్సెల్ గ్రూపు, రిలయన్స్ అడాగ్, భారత్ ఫోర్జ్, అశోక్ లేలాండ్, అమరరాజా, రైజింగ్‌స్టార్ (ఫాక్స్ కాన్), దివీస్, అరబిందో ఫార్మా, ట్రినా సోలార్, లాంగి సిలికాన్, ఇండియన్ ఆయిల్, స్టీల్‌ఎక్ఛేంజి ఆఫ్ ఇండియా.
- ఇంధనం: సుజ్లాన్ ఎనర్జీ, యాక్సిస్ విండ్ ఎనర్జీ, సానీ గ్రూపు, గమేసా విండ్‌టర్బైన్స్, సన్ ఎడిసన్ ఎనర్జీ.
- రిటైల్: వాల్‌మార్ట్, ఫ్యూచర్‌గ్రూపు, అర్వింద్‌బ్రాండ్స్, స్పెన్సర్‌రిటైల్స్.
- ఇన్‌ఫ్రా: నేషనల్ హైవే ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, కంటైనర్ కార్పొరేషన్
- మైనింగ్: ఎన్ఎస్ఎల్ మైనింగ్ రీసోర్సెస్, సంఘి సిమెంట్స్, మైహోం గ్రూపు.
- ఆహారశుద్ధి: సీఎస్‌బీ ఇన్‌ఫ్రా, లిండే గ్రూపు, జైన్‌అల్ట్రా మెగా ఫుడ్‌పార్కు.
- ఐటీ: డాలస్ టెక్నాలజీస్, స్పైస్ మొబైల్స్.
- గృహనిర్మాణం: కన్సార్టియం ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీస్ ఆఫ్ చైనా
- పర్యాటకం: ఐవరీ శాండ్స్, ఇంటర్ గ్లోబ్ హోటల్స్, స్టార్ వుడ్.
- సీఆర్‌డీఏ: హడ్కో, ఆంధ్రా బ్యాంకు.
- పురపాలన: ఏస్ అర్బన్ డెవలపర్స్.
- నైపుణ్యాభివృద్ధి: ఈ-కౌషల్, టీమ్ లీజ్ సర్వీసెస్
- రెండేళ్ళలో పారిశ్రామికరంగం పరిస్థితి...
- ఉత్పత్తులు ప్రారంభించిన పరిశ్రమలు: 105
- పెట్టుబడుల విలువ: రూ.16,252కోట్లు
- కల్పించిన ఉద్యోగాలు: 54,718
- ఉత్పత్తుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పరిశ్రమలు: 12
- పెట్టుబడుల విలువ: రూ.1174కోట్లు
- కల్పించే ఉద్యోగాలు: 7160
- నిర్మాణం పూర్తయి మిషన్లు బిగిస్తున్న పరిశ్రమలు: 15
- పెట్టుబడుల విలువ: రూ.4743కోట్లు
- కల్పించే ఉద్యోగాలు: 16931
- అనుమతులు పొంది నిర్మాణ పనులు మొదలైనవి: 43
- పెట్టుబడుల విలువ: రూ.6187కోట్లు
- లభించే ఉద్యోగాలు: 16153

ఆంధ్రప్రదేశ్‌లో 5 ప్రపంచస్థాయి ఇంక్యుబేటర్లు

అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్లు (టీ.బీ.ఐ) ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్‌లో ప్రోత్సహించేందుకు ఇంటిగ్రేటెడ్ రిస్క్ గ్యారంటీ స్కీమ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ పథకం కింద రూ.750 కోట్ల వ్యయంతో 5 అంతర్జాతీయ స్థాయి ఇంక్యుబేటర్లను నెలకొల్పేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది.

చరిత్ర పులకరించే, భవిష్యత్తు పలవరించే పేరు

అజరామరం అమరావతి



కొత్త రాజధానికొక కొత్తపేరు కావాలి. ప్రజల ఆశలకూ ఆశయాలకూ ఊపిరి పోయగల పేరు. రాష్ట్రం మూలమూలల్లోని ప్రతి పౌరుడూ తనదేనని భావించే పేరు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే పేరు, ఒక గొప్ప పేరు. అనుకోడానికి బాగుందిగానీ ఆచరణలో అటువంటి పేరు దొరకడం సాధ్యమా? అదృష్టవశాత్తూ మనవద్ద అలాంటి పేరొకటి ఉంది. చరిత్రలో పేరెన్నిక గాంచిన పేరు. మానవజాతి మూలాలనుండీ నేటివరకూ మన సంస్కృతితో పెనవేసుకుపోయిన పేరు. మన చారిత్రక వైభవాన్ని స్ఫురణకు తెచ్చే పేరు. సగానికి పైగా ప్రపంచానికి నాగరికతను నేర్పిన పేరు. ఆ పేరే అమరావతి.

నారా చంద్రబాబు నాయుడి మస్తిష్కంలో మెరిసిన ఆలోచనా తరంగం మూలంగా ఆంధ్రుల చారిత్రిక నగరం అమరావతి పేరు మరోసారి మార్మోగనుంది. ప్రపంచ స్థాయి ఆధునిక ప్రజారాజధానిగా కీర్తి శిఖరాలను అందుకోడానికి సర్వసన్నద్ధమవుతోంది. చారిత్రక వారసత్వానికి ఆధునికతను జోడిస్తూ, కొత్త రాజధానికి అమరావతి పేరు పెట్టడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారు.

చారిత్రక తీర్మానం

"నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నగర నిర్మాణ బాధ్యతలను చరిత్ర ఈ మంత్రిమండలి భుజస్కంధాలపై ఉంచింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో వచ్చే శతకోటి వత్సరాల పాటు ఈ భూ మండలంలోనే తలమానికంగా పరిఢవిల్లే రాజధాని నగరాన్ని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించింది. రాష్ట్రం నడిబొడ్డులో, విజయవాడ-గుంటూరు పట్టణాల మధ్య, కృష్ణవేణి నదికి ఇరువైపులా మన రాజధాని నగర నిర్మాణం జరగాలని ఇదివరకే మంత్రిమండలి నిర్ణయించింది.

రాజధాని నగర నిర్మాణానికి వేలాదిమంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూసమీకరణ పద్ధతిలో సుమారు 33 వేల ఎకరాల భూములను ప్రభుత్వానికి ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోని ప్రభుత్వంపై రైతులు, భూ యజమానులు వెల్లడించిన నమ్మకానికి రాష్ట్ర మంత్రిమండలి వారికి కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తోంది. మన ప్రజా రాజధాని ఆధునిక పరిపాలనా, ఆర్థిక, సామాజిక, సాంఘీక, సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా ఉండాలి. 21వ శతాబ్దంలో ప్రపంచంలో అత్యుత్తమ ప్రమాణాలను అనుసరించడమే కాకుండా రాబోయే శత సహస్ర శతాబ్దాలలో కూడా నిత్య నూతనంగా వెలుగొందే విధంగా రూపుదిద్దుకోవాలి. దానికి తోడు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఘన చరిత్రను, విజయ గాధను శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన కీర్తిని, తాత్విక చింతనలో కనబరచిన గాఢతను ప్రతిబింబింపజేయాలన్నదే మా మంత్రివర్గ ఆకాంక్ష. ఈ విశాలమైన ఆకాంక్ష దృష్ట్యా మన రాజధానికి అమరావతి అని పేరు అన్నివిధాల సరైనదని మంత్రివర్గం అభిప్రాయపడింది.

అమరావతి అంటే అజరామరమైన నగరం. మన పురాణేతిహాసాలలో దేవేంద్రుడి రాజధానిగా అభివర్ణింపబడ్డ నగరం. క్రీస్తు పూర్వమే భరతఖండంలో సువిశాల సామ్రాజ్యానికి రాజధానిగా వెలుగొందిన నగరం. శ్రీముఖ శాతకర్ణి నుంచి యజ్ఞశ్రీ శాతకర్ణి వరకు నాలుగు శతాబ్దాలు అప్రతిహతంగా గాంధారం నుంచి కృష్ణా తీరం వరకు విస్తరించిన సామ్రాజ్యానికి రాజధాని నగరం. గౌతమ బుద్ధుని పాదస్పర్శతో పునీతమైన నగరం. ఆచార్య నాగార్జునుని వంటి అనేకమంది పండితుల తాత్విక శాస్త్ర చర్చోపచర్చలతో మార్మోగిన నగరం. సనాతన, బౌద్ధ ధర్మాలు రెండింటికీ సమానంగా ఆలవాలమై విలసిల్లిన నగరం. మన ప్రజల గత వైభవాన్ని చాటిచెప్పే అమరావతి నామాన్ని మన నూతన రాజధానికి పెట్టుకుని చరిత్ర నుంచి స్ఫూర్తి పొందుతూ అత్యంత అధునాతన ప్రజారాజధాని నగరంగా తీర్చిదిద్దుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఏకగ్రీవంగా తీర్మానించడమైనది."

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం 2015, ఏప్రిల్ 1వ తేదీన చేసిన తీర్మానం

సా'మాన్యుల' స్వప్న ఫలశ్రుతి

సాటిలేని అమరావతి!



అలనాటి అమరావతి తొలి అడుగై నడిచివస్తున్న చరిత్ర, వర్తమానంలో అదే అమరావతి పేరిట ఆంధ్రుల ఆధునిక రాజధాని నగరంగా గొప్ప మలుపు తీసుకుంది. ఆ మలుపుకు కారణం, కార్యమూ కూడా తానే అయ్యి నిలిచిన క్రాంతదర్శి, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆ కర్మవీరుడు మరో వెయ్యేళ్ల దీర్ఘకాలిక భవితవ్యాన్ని స్వప్నించి, వేనవేల కళ్లు రెప్ప వేయకుండా ఎదురుచూసిన అభ్యుదయాన్ని సాధించి, సాకారం చేయబోతున్న మహానగరం, ఆంధ్రనగరి, మన అమరావతి!

"తెలుగు సంస్కృతి, చరిత్రలను ప్రతిబింబించే విధంగా రాజధానికి నిర్ణయించిన అమరావతి పేరు ఉత్కృష్టమైనది. నూతన రాజధానికి అనేక మంది సూచనల మేరకు అమరావతి పేరు నిర్ణయించడం అద్భుతం, చారిత్రక నిర్ణయం. గౌతమీపుత్ర శాతకర్ణి ఈ ప్రాంతం నుంచే వచ్చారు. రెండు శతాబ్దాల తర్వాత కూడా వాసిరెడ్డి వెంకటాద్రినాయణ్ణి ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారంటే ఆయన ప్రజారంజకంగా పరిపాలించారని అర్థంచేసుకోవచ్చు. మన ఆచార సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిఫలించేలా రాజధానికి అమరావతికి రూపకల్పన చేస్తాం. అమరావతి లో దేశం గర్వించే స్థాయిలో మ్యూజియం నెలకొల్పుతాం"

– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ఆంధ్రుల రాజధాని అమరావతి నగరం దేశంలోనే తొలి అత్యాధునిక, సాంకేతిక నగరం కావడం ఖాయమని దశదిశలా మార్మోగిపోతుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అలరారే అరుదైన రాజధానులు– టోక్యో, ఇస్లామాబాద్ (ఆసియా), రోమ్, ఫ్రాన్స్, లండన్, బెర్లిన్ (యూరప్), మాస్కో(యూరప్–ఆసియా), వాషింగ్టన్, ఒట్టవా (అమెరికా) లకు అమరావతి దీటుగా నిలవనుందని అంచనాలు కడుతున్నారు. కానీ, ఆ రాజధానులు వేటికీ లేని విశిష్టత ఉన్న మహోజ్వల నగరం, మన కలల ఫలశ్రుతి– అమరావతి!

వేలమంది అన్నదాతలు స్వచ్ఛందంగా చేసిన త్యాగాలే దన్నుగా లేస్తున్న మహానగరం అమరావతి ఒక్కటే. ఒక మహానిర్మాణానికి పునాది రాళ్లై, రేపటి మహోదయానికి కాంతిబీజాలై, 'మేము సైతం' అంటూ జనసామాన్యం భుజం భుజం కలిపిన చరిత మరే నగరానికీ లేదు. మట్టి పరిమళాల పల్లెలు అంతర్భాగమైన, భిన్నత్వంలోని ఏకత్వాన్ని సొంతం చేసుకున్న అచ్చమైన భారతీయ, ఆదర్శ నగరం– అమరావతి!

మహా నాగరికతల్లో సామాన్యులు..... మహా మహా నిర్మాణాలకు రాళ్లెత్తిన కూలీలు.... వీరిని ఖాతరు చేయకపోడమే ఇంతవరకూ చరిత్ర అయ్యుండవచ్చు. కానీ, 'ప్రభువెక్కిన పల్లకి కాదోయ్, అది మోసిన బోయిలెవరు.... ' అన్న ప్రశ్నకి మన వర్తమాన చరిత్రలో అమరావతి సాక్షిగా కాలం చెల్లిపోయింది. పల్లకిలో చంద్రబాబు ప్రభువు కాదు; నవ్యాంధ్రప్రదేశ్ ని అభ్యుదయాల పల్లకి ఎక్కించి ప్రగతి బాటలో మోసుకుపోతున్న మొదటి బోయి ఆయనే!

అనివార్యమైన రాజధాని నిర్మాణం

అశాస్త్రీయంగా చేసిన రాష్ట్ర విభజనతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం అనివార్యమైంది. ముఖ్యమంత్రి కూర్చునేందుకు కూడా కుర్చీ లేదు. అటువంటి దుస్థితిలో రాష్ట్ర పగ్గాలు స్వీకరించిన చంద్రబాబు, ప్రజలందరి ఆకాంక్షలు ప్రతిబింబించే ప్రజా రాజధాని నిర్మాణానికి నడుం బిగించారు. ఏపీ కొత్త రాజధాని అమరావతిని గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో నిర్మించనున్నారు.

భూసమీకరణ దేశానికే ఆదర్శం

అద్భుత నగరి అమరావతి సాకారమయ్యేలా చేసే బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్‌డీఏ)'ను నెలకొల్పారు. ప్రపంచంలోనే తొలిసారిగా 33 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ల్యాండ్‌పూలింగ్‌ప్రాతిపదికన ఇచ్చిన ఘనత అమరావతికే దక్కింది. నిజానికి భూసమీకరణ ప్రక్రియ ఇంతకుముందు కూడా కొన్ని చోట్ల అమలైనప్పటికీ అమరావతి కోసం చేసినంత భారీ స్థాయిలో ఎక్కడా జరగలేదు. ఈ భూసమీకరణ విధానాన్ని అనుసరించేందుకు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు అధ్యయనం చేయడం, దేశ, విదేశీ ఆర్థిక నిపుణులు ప్రశంసించడం చంద్రబాబు విజన్‌కు గర్వకారణం.

జూన్ 15 నుంచి ప్లాట్ల కేటాయింపు

భూసమీకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి జూన్ 15న నేలపాడు నుంచి ప్లాట్ల కేటాయింపు చేపడుతున్నారు. అయితే ప్లాట్ల కేటాయింపులో ఎక్కడా రాజధాని సుందరరూపం చెదరిపోకుండా, ఒక క్రమపద్ధతిలో వుండేలా చూస్తున్నారు. గ్రీన్ బెల్ట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి గ్రామాలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని నిర్ణయించిన సీఆర్డీఏ అధికారులు, ఇందుకు ముందుగా జూన్ 10న నోటిఫికేషన్ జారీ చేస్తారు. మొత్తం ప్లాట్ల కేటాయింపు నవంబర్ 23 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఏపీ సీడ్ క్యాపిటల్‌లో జీఐఎస్ సర్వే

రాజధాని నిర్మాణంలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) కీలకపాత్ర పోషించనుంది. రాజధాని నిర్మాణానికి మాస్టర్‌ప్లాన్లు కార్యరూపం దాల్చేలా చేయాలంటే సమగ్ర, అత్యాధునిక సర్వే అవసరం. సర్వేలో ఎక్కడన్నా కాస్తంత లోటుపాట్లు, పొరపాట్లు చోటు చేసుకున్నా పర్యవసానాలు భారీగా ఉండే అవకాశం ఉంటుంది. దీనిని గుర్తించిన సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేశారు. 'అక్షాంశాలు, రేఖాంశాల' ప్రకారం కో ఆర్డినేటర్లను నిర్ధారించి, జరిపే ఈ సర్వే వల్ల ఆయా ప్రాంతాల్లోని నివాసప్రాంతాలు, రహదారులు, కాలువలు, జలాశయాలు, భవనాలు, కొండలు, వాగులు ఇలా అన్నీ పక్కాగా గమనంలోకి వస్తాయి. వీటిని కంప్యూటర్ల ఆధారంగా నిర్ధారించడంతో ఇంటర్‌నెట్‌కు అనుసంధానించడం ద్వారా ఎక్కడి నుంచైనా సుస్పష్టంగా గూగుల్‌ఎర్త్, గూగుల్‌మ్యాప్‌లలో వీక్షించే అవకాశం దక్కింది. ఇది రాజధాని నిర్మాణంలో చాలా ఉపయోగపడుతుంది.

వేగవంతంగా తాత్కాలిక రాజధానికి నిర్మాణం

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం, వెలగపూడిలో ఏపీ తాత్కాలిక సచివాలయం నిర్మాణాన్ని సచివాలయ నిర్మాణాన్ని 45.129 ఎకరాల విస్తీర్ణంలో 6 లక్షల చదరపు అడుగుల మేర తొలిగా చేపట్టారు. రూ.300 కోట్లతో తాత్కాలిక భవనాలను నిర్మిస్తున్నారు. ప్రజావసరాల్లో భాగంగా ఉద్యానవనంతో పాటు క్యాంటీన్ వంటివి నిర్మిస్తున్నారు. కార్యాలయంలో సువిశాలమైన కారు, టూవీలర్ పార్కింగ్, ముఖ్యమంత్రి రాకపోకలకు వీలుగా శాశ్వత హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ లో ఉండి పనిచేస్తే అధికారులకు పట్టు, ప్రజలలోనూ సంతృప్తి ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించి తాత్కాలిక సచివాలయం రాజధాని పరిధిలో ఉండేలా నిర్మాణం చేపట్టడమే కాకుండా యుద్ధప్రాతిపదికన జూన్ నాటికల్లా స్థానికంగానే సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించేలా ప్రణాళిక అమలు చేస్తున్నారు.

ఉద్యోగాంధ్రలో యువ నామ శకం

నిన్న మాదే? నేడు మాదే? రేపు మాదేలే!



మానవ వనరుల్లో బహు సంపద్వంతమైన ఆంధ్రప్రదేశ్ కు మరింత బలం- జనాభాలో మూడో వంతు పైగా ఉన్న యువశక్తి. నెత్తురు మండే శక్తులు నిండే ఆ సైనిక పటాలంతో రేపటి ప్రపంచాన్నీ, నవ్యాంధ్రనీ నిర్మించే ధీమా ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉంటే, చంద్రబాబు అనే యూత్ ఐకాన్ మట్టిలో మాణిక్యాలుగా ఉన్న తమని సానపెట్టి తీర్చిదిద్దుతారనే భరోసా యువతకి ఉంది. ఇరు విశ్వాసాలకీ గీటురాయి రాష్ట్రంలో రెండేళ్ల పాలన!

ఉద్యోగరథం, జాబ్స్ డైలాగ్ వంటి వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టాం. విశాఖపట్నం, తిరుపతితో పాటు, ప్రతి జిల్లాకో ఉద్యోగరథం ఉండాలి. మన దగ్గర డబ్బు లేకపోవచ్చు. కానీ కొత్తకొత్త ఆలోచనలు ఉన్నాయి. వాటిని ఆచరించి మంచి ఫలితాలు సాధిస్తున్నాం. సృజనాత్మక ఆలోచనలతో ముందుకువచ్చి రాష్ట్రాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి. చైనా కంటే యువజనాభా సానుకూలత మనకే ఎక్కువ.భారతదేశానికి యువశక్తి వరం."

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

మనం మన యువత కోసం భవిష్యత్తును నిర్మించలేం. కానీ భవిష్యత్తుకు తగ్గట్టుగా యువతను తీర్చిదిద్దుకోగలం', అని ఎవరో పెద్దాయన అన్న సూక్తిని చంద్రబాబు నాయుడి రెండేళ్ల పాలన పూర్వపక్షం చేస్తోంది. భవిష్యత్తుకు తగ్గట్టుగా మన యువతను తీర్చిదిద్దడమే కాదు, మన యువతకు తగ్గట్టుగా ఉన్నతమైన భవిష్యత్తును వారి కోసం నిర్మించాలి అనే లక్ష్యంతో సాధన దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. ఉరకలు వేస్తున్న యువశక్తికి ప్రభుత్వ ప్రయత్నాల్ని చోదకశక్తిగా చేస్తున్నారాయన. ఆ కారణంగానే, గత ఏడాది కంటే, ఈ సంవత్సరం 20 రెట్లు అధికంగా రూ. 252.38 కోట్లు బడ్జెట్ కేటాయింపులు జరిపించారు. దానికి తోడు, వివిధ సామాజికవర్గాల కోసం కేటాయించిన నిధుల్లో 5 శాతం కచ్చితంగా యువతకే వినియోగించాల్సి వుంటుందని నిబంధన పెట్టడం మరింత కలిసివస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు ఓవైపు భర్తీ చేస్తూనే, మరోవైపు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి మార్గాలను యువతకు చూపిస్తోంది చంద్రన్న ప్రభుత్వం.

సర్కారీ కొలువుల జాతర

ఈ ఏడాది బడ్జెట్ సమావేశాల్లో 20 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించినట్టుగానే మాట నిలబెట్టుకుంది. పెద్దఎత్తున సర్కారీ కొలువులకు తెరతీసి ఇప్పటికే 10,313 డీఎస్సీ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం వివిధ బ్యాక్‌లాగ్ ఖాళీల్లో అర్హులను పోటీపరీక్షల ద్వారా నియమించింది. తాజాగా 20,250 పోస్టుల భర్తీకి ప్రక్రియ మొదలు పెట్టింది. వీటిలో అత్యధికంగా 9 వేల ఖాళీలు హోంశాఖలో వున్నాయి.

సీఐఐ సదస్సు అనూహ్య విజయం

రెండేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘన విజయం విశాఖలో నిర్వహించిన సీఐఐ సదస్సు. ఈ ఏడాది జనవరి 10 నుంచి 12 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) భాగస్వామ్య సదస్సు 4,67,577 కోట్ల పెట్టుబడులకు, 9,58,896 ఉద్యోగాల కల్పనకు బాటలు వేసింది. అటు సీఐఐ సదస్సులోనే కొత్త రిటైల్ పాలసీని ముఖ్యమంత్రి ప్రకటించి, పలు ప్రోత్సాహకాలను వెల్లడించారు. చిల్లర వర్తక రంగంలో రూ. 5 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించింది. 2020 నాటికి రిటైల్ రంగంలో కొత్తగా 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తోంది.

రేపటి దారుల్లోకి 'ఉద్యోగరథం' ఉరకలు

నిరుద్యోగుల కోసం తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన 'ఉద్యోగరథం' రాష్ట్రంలోనూ, దేశంలోనూ విస్తృతంగా వున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత ముంగిటకు తీసుకువస్తోంది. కేశినేని ట్రస్ట్, టీఎంఐ గ్రూప్, ఏపీఎస్ఎస్‌డీసీ ఉద్యోగరథాన్ని యువతకు అందించాయి. అటు ఎంఎస్ఎంఈలు ఇటు ప్రతిభావంతులైన అభ్యర్థులకు 'ఉద్యోగరథం' రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలా వ్యవహరించనుంది. 'ఉద్యోగరథం' సేవలు పూర్తిగా ఉచితం.

పర్యాటక రంగంలో అవకాశాలపై ఆశ

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వంద ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) కంపెనీలు రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పనున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం గల ఐఓటీ కంపెనీలను స్థాపించడం దేశంలోనే ప్రప్రథమం. ఈ కంపెనీల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడులను ఆకర్షించేలా నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఐఓటీ కంపెనీల రాకతో రాష్ట్రంలో 50 వేల మంది యువతకు ఉపాధి కలగనుంది. అటు రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా ఐదు లక్షల ఉద్యోగాలను కల్పించాలని భావిస్తున్న ప్రభుత్వం నూతన పర్యాటక రంగ విధానాన్ని ఆవిష్కరించింది.

అమరావతిలో ఇండో యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కింగ్స్ కాలేజీ ప్రపంచ స్థాయి ఆస్పత్రిని నిర్మించనుంది. వేయి కోట్ల పెట్టుబడితో, 1,100 పడకలతో అధునాతన ఆస్పత్రి ఏర్పాటుకానుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో మరో 10 ఆసుపత్రులు, కాలేజీలు నిర్మితం కానుండగా, వీటన్నింటి కార్యకలాపాలు అమరావతి కేంద్రంగానే సాగనున్నాయి.

నైపుణ్యాభివృద్ధి నాణ్యమైన శిక్షణ

నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా యువతను సుశిక్షితులను చేసి అత్యుత్తమ మానవ వనరులు లభించే కేంద్రంగా రాష్ట్రాన్ని మలుస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రంలో గత ఆర్థిక సంవత్సరంలో 90 వేలకు పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వగా, ఈ ఆర్థిక సంవత్సరంలో రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. త్వరలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ యూనివర్సిటీ ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టింది.

'డ్వాక్రా' తరహాలో యువజన సంఘాలు

'డ్వాక్రా' తరహాలో యువజన సంఘాలు ఏర్పాటు చేస్తోంది. స్వయం ఉపాధి కల్పించడమే ఈ యువజన సంఘాల ప్రధాన ఉద్దేశం. జిల్లాకు కనీసం వెయ్యి యూనిట్లను మంజూరు చేసి, ఒక్కో యూనిట్‌కు లక్ష రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుంది. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కొత్తగా యూత్ పాలసీని తీసుకురావాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం వుంది. యూత్ పాలసీలో భాగంగా ప్రతీ జిల్లాలోనూ 'యువజన భవన్' నిర్మిస్తోంది. 22 ఉపాధి కల్పన కేంద్రాల్లో 9 లక్షల మంది ఉద్యోగార్థుల రాష్ట్రంలో మరింతగా పరిశ్రమలను ప్రోత్సహించి ప్రతీ కుటుంబంలో ఒక్కరికైనా ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయం. జాబు కావాలంటే చంద్రబాబు రావాలన్న ఎన్నికల నినాదం అక్షరసత్యమవుతోంది. ఉద్యోగాలు ఇవ్వడమే కాదు ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు చంద్రబాబు. వజ్రసంకల్పం, ఉక్కు నరాలున్న యువతా ఇందుకు సన్నద్ధం కావాలి.

❖

సత్యవేడుకి నిత్య పారిశ్రామిక వెలుగులు

దేశవిదేశీ పరిశ్రమల స్వర్గధామం .. శ్రీసిటీ!



సత్యవేడులో నేటి నిత్య వెలుగుల – శ్రీసిటీ నిన్న ఓ అద్దంపెంకు, ఎండ సోకి కూడా మెరవని గాజుముక్క. కానీ, పారిశ్రామికాంధ్రకి ఇప్పుడది తురుపు ముక్క. దేశీయ సెజ్ ల కీర్తి కిరీటంలో మెరిసే వజ్రపు తునక. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రకి అందించిన అపురూప కానుక.

తీయని వేడుక నిజంగానే చేసుకోవాల్సిన తరుణం. లేదా శుభారంభం మిఠాయితో! చవులూరించే కేడ్బరీస్ చాక్లెట్ మేడిన్ శ్రీసిటీ. మోండలెజ్ ఇండియా పేరిట వెయ్యి కోట్ల రూపాయల తీయని పెట్టుబడికి సిద్ధమైపోయిన కేడ్బరీస్ ఇప్పటికే తొలి ఫేజ్ మొదలెట్టేసింది. రానున్న ఐదేళ్లలో మిగతా దశలు అంచెలంచెలుగా పూర్తవుతాయి. స్థానికులకి ఉద్యోగాలంటున్న క్యాడ్బరీస్ ఆడవారికి 50 శాతం ఉద్యోగాలు ఖాయమంతోంది. ఇంతకంటే తీపి కబురు ఉందా?

ఎన్నో ప్రత్యేక ఆర్థిక మండళ్ల (సెజ్) చిట్టాలో అదొకటి. చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర సారథిగా పగ్గాలు చేపట్టక మునుపు 7500 ఎకరాల మేరకు పరుచుకున్న ఒకానొక స్తబ్దత ఆ సెజ్. కానీ, ఈ రెండేళ్లుగా చలనం, చైతన్యం లేని రోజు ఒక్కటుంటే ఒక్కటి కూడా లేదనడం అతిశయోక్తి కాదు. చంద్రబాబు ప్రోత్సాహంతో ఉత్సాహవంతమైన ఆ సెజ్–శ్రీసిటీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్షిణాన చిత్తూరు జిల్లాలో సత్యవేడు, వరదాయపాళెం గ్రామాల పరిధిలో ఈ శ్రీసిటీ పారిశ్రామికవాడ ఉంది. మొత్తం 400 కంపెనీల సామర్థ్యం ఉన్న శ్రీసిటీలో ఈ రెండేళ్ల వ్యవధిలో ఏర్పాటైన పరిశ్రమలు 120 అయితే, అందులో ఉత్పత్తి మొదలెట్టిన సంస్థలు 80. ప్రస్తుతం ఉపాధి పొందుతున్న ఉద్యోగులు 35,000. రూ. లక్ష కోట్ల పెట్టుబడి సామర్థ్యంతో కనీసం 2 లక్షల మందికి ఉపాధి కల్పించగలిగిన శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన పరిశ్రమలు బారులు తీరుతున్నాయి.

ఈ రెండేళ్ళకాలంలో ప్రముఖ చాక్లెట్ల తయారీ సంస్థ క్యాడ్బరీ, జపాన్ వాహన తయారీ సంస్థ ఇసుజి, హీరో మోటోకార్ప్ వంటి అగ్ర సంస్థలు శ్రీసిటీలో నెలకొల్పడానికి రావడం అందుకు సాక్ష్యం.

చెన్నయ్ పోర్టుకంటే కృష్ణపట్నం పోర్టు ఎగుమతులు, దిగుమతులకు అనువుగా ఉండటంతో శ్రీసిటీలో ఎగుమతుల సంస్థలు ప్రారంభం అవుతున్నాయి. జపాన్‌తో పాటు ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఐరోపా దేశాల నుంచి వర్తక బృందాలు శ్రీసిటీని సందర్శించిన తర్వాత ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ప్రయత్నాలు చేస్తున్నాయి. శ్రీసిటీ చెన్నైకి దగ్గరగా ఉండటం దీని ప్రత్యేకత. అయిదవ నెంబరు జాతీయ రహదారిలో చెన్నైకి 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. చెన్నై, కృష్ణపట్నం, కట్టుపల్లి, ఎన్నోర్ నౌకాశ్రయాలకు, చెన్నై, తిరుపతి విమానాశ్రయాలకు దగ్గరగా ఉంది. విజయవాడ– చెన్నై రైలు మార్గానికి ఎంతో దగ్గర. దీనివల్ల చెన్నై నుంచి పరిశ్రమలను ఆకర్షించటానికి వీలు కలిగింది.

మారిన సామాజిక ముఖచిత్రం

శ్రీసిటీ రాకముందు స్థానికంగా వ్యవసాయమే ఆధారం. సత్యవేడు, వరదాయపాళెం గ్రామాల ప్రజలు వ్యవసాయం, లేదా కూలీ పని చేసుకుని బతికేవారు. ఇప్పుడు శ్రీసిటి పారిశ్రామిక నగరం రూపుదిద్దుకోవడంతో పొలంలో కూలీ పనులకు వెళ్లే ప్రజలకు ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. పదో తరగతి, ఇంటర్ చదివిన వారు సైతం ఉపాధి పొందుతున్నారు. ఒక ఇంట్లో ఇద్దరు ముగ్గురు ఉద్యోగాలు చేసేవారు కూడా ఉన్నారు.

మోండలెజ్ (క్యాడ్‌బరీ) ప్లాంట్ ప్రారంభం

చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీలో ప్రముఖ చాక్లెట్ తయారీ సంస్థ మోండలెజ్(క్యాడ్‌బరీ) సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభమైంది. క్యాబ్‌బరీగా పరిచయమైన ఈ సంస్థను ప్రస్తుతం మోండలెజ్ ఇండియాగా పిలుస్తున్నారు. రూ. 1,250 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ ప్లాంట్ ద్వారా 1600 మందికి ఉపాధి కల్పించనుంది.నాలుగు దశల ప్లాంట్ నిర్మాణంలో ప్రస్తుతం తొలిదశ పూర్తయింది. 2020 నాటికి ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ఏడాదికి 2.5లక్షల టన్నుల చాక్లెట్ ఉత్పత్తి సామర్థ్యంతో ఉన్న ఈ ప్లాంట్‌ను పర్యావరణ పద్ధతుల్లో నిర్మించారు.

శ్రీసిటీలో ఉత్పత్తి ప్రారంభించిన 'ఇసుజు'

శ్రీసిటీ సెజ్‌లో 107 ఎకరాల విస్తీర్ణంలో రూ. 3వేల కోట్లతో ఏర్పాటు చేసిన ఇసుజు వాహన కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది. భారత్‌లో జపాన్ రాయబారి కెన్జీ హీరా మజ్జు, జపాన్ ఇసుజు ప్రెసిడెంట్ మసనోరి కటయామల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ నెలాఖరులో ప్రారంభించారు. ఆటోమొబైల్ యూనిట్ స్థాపనకు భారతదేశంలోని అన్ని ప్రదేశాలు చూసిన జపాన్ సంస్థ ఇసుజు చివరికి శ్రీసిటీని ఎంచుకుంది. ఇసుజుకు అనుబంధంగా విడిభాగాల తయారీ యూనిట్లు సైతం శ్రీసిటీలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక్కడ ప్లాంటు ఏర్పాటుతో కొత్తగా 2,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇప్పటికే 15 జపాన్‌కంపెనీలు రాష్ట్రంలో అనుమతులు పొందాయి.

తైవాన్‌కు చెందిన బహుళజాతి సెల్‌ఫోన్ తయారీ సంస్థ ఫాక్స్ కాన్‌కు చెందిన రైజింగ్ స్టార్ ఇండియా మొబైల్స్ తయారీ సంస్థ నెలకొల్పి 9,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.

కొత్త పరిశ్రమలకు స్వర్గధామం

కొత్త కంపెనీల ఏర్పాటుకు శ్రీసిటీ స్వర్గధామంగా మారింది. ఇంక్యుబేషన్ సెంటర్, పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటయ్యాయి. రాష్ట్రాన్ని ఎగుమతులు, దిగుమతుల కేంద్రంగా రూపొందిస్తున్నారు. నౌకా రవాణాలో (పోర్టు కార్గో)లో ఏపీ ఇప్పుడు 3 వ స్థానంలో వుంది. రానున్న కాలంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడంలో లక్ష్యాన్ని సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేయడానికి ఎగుమతుల కేంద్రంగా శ్రీసిటీ రూపుదిద్దుకోవడమే కారణం. విడిభాగాల కోసం భారతదేశంలోని 120 మంది సరఫరాదార్లతో ఇసుజు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో కొంతమంది శ్రీసిటీలోని ఇసుజు ప్లాంట్ల దగ్గర్లోనే తమ విడిభాగాల తయారీ యూనిట్లు నెలకొల్పనున్నారు.

త్వరలో హీరో సంస్థకు శంకుస్థాపన

దేశంలోని ద్విచక్ర వాహన రంగంలో అగ్రగామి సంస్థ అయిన హీరో మోటో కార్ప్ లిమిటెడ్ కు శ్రీసిటీని ఆనుకునే ఉన్న 600 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం హీరో సంస్థకు కేటాయిస్తోంది. త్వరలో ఇక్కడ హీరో మోటోకార్ప్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది.

❖

రెండేళ్ళలో విద్యుత్ మిగులు సాధించిన ఏపీ

దేశానికే 'వెలుగు' రేఖ



విద్యుత్ పొదుపు, నిర్వహణలో దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. విద్యుత్ రంగంలో అన్ని అవార్డులను అధికారం చేపట్టిన రెండేళ్ళలోనే నవ్యాంధ్ర రాష్ట్రం కైవసం చేసుకోవడం చంద్రబాబు నాయుడి ప్రభుత్వం సాధించిన ఘన విజయం. విద్యుత్ పొదుపులో అన్ని అవార్డులను ఒకే రాష్ట్రం సాధించడం ఇదే మొదటిసారి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఒక మార్గదర్శకం

కేంద్రప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్న దీన దయాళ్‌ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన (డీడీయూజీజెవై) పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో 2016 జూన్ నాటికి గ్రామాలన్నింటిలోనూ విద్యుదీకరణ పూర్తి చేసి దేశంలో 100 % విద్యుదీకరణ సాధించిన రాష్ట్రంగా నవ్యాంధ్రను ప్రకటించనున్నారు.

కరెంట్ కోతలతో సతమతం, లోవోల్టేజి... ఇదీ! రెండేళ్ళ క్రితం వరకూ ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలలో నెలకొన్న పరిస్థితి. విద్యుత్ కోతల వలన ఉత్పత్తి దెబ్బతింటుందనే భయంతో పరిశ్రమలు పెట్టడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చేవారు కారు. అటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి నుంచి, కరెంటు కోతలంటే తెలీని, విద్యుత్ కొరత లేని రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ అవతరించింది. అత్యంత స్వల్పకాలంలోనే అద్భుతాలు సాధించింది.

రాష్ట్రం విడిపోయి, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలోని విద్యుత్ దుస్థితిపై దృష్టి పెట్టారు. 2013–14 సంవత్సరం వేసవిలో రోజుకు 32 మిలియన్ యూనిట్లు కొరత ఉంది. 2014–15 సంవత్సరంలో విద్యుత్ కొరతను మెల్లమెల్లగా తగ్గించుకుంటూ వచ్చి, 2015–16 సంవత్సరం వచ్చేసరికి విద్యుత్ కొరత అనేది లేకుండా చేయగలిగారు. రాష్ట్రంలో 2014 జూన్ నాటికి 150 మిలియన్ యూనిట్ల డిమాండులో 22 మిలియన్ యూనిట్ల లోటు ఉండేది. ఈ పరిస్థితి నుంచి విద్యుత్ రంగాన్ని బయటపడేయడానికి నడుం బిగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలో లోపాలను సరి చేయడానికి చర్యలు తీసుకున్నారు. వంద రోజుల పాలనలోనే 22 మిలియన్ యూనిట్ల లోటును అధిగమించడానికి థర్మల్ విద్యుత్ కేంద్రాల పీ.ఎల్.ఎఫ్. సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. నిర్మాణంలో ఉన్న కృష్ణపట్నం అల్ట్రామెగా పవర్‌ప్లాంటును, హిందూజా థర్మల్ కేంద్రాల పనులు వేగవంతం చేశారు. దాంతో రాష్ట్రానికి దాదాపు మరో 85 మిలియన్ యూనిట్లు అదనంగా అందుబాటులోకి వచ్చింది. కేంద్రం నుంచి నిరంతర విద్యుత్ సరఫరా రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి ఉండేలా మంజూరు సాధించారు. కేంద్రప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి వాటాను పెంచుకోగలిగారు. రాష్ట్రంలో సంప్రదాయేతర ఇంధన వనరుల (సౌర, పవన విద్యుత్)సామర్థ్యాన్ని అధికం చేయడానికి నెడ్ క్యాప్ కు ప్రోత్సాహం అందించారు. విద్యుత్ పొదుపు చర్యలను వేగవంతం చేశారు. ఫలితంగా విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా మార్చడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘనవిజయం సాధించారు. ఏతావతా ఏపీ జెన్‌కో గత రెండేళ్లలో 4,000 మెగావాట్ల అదనపు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేస్తోంది.

ఉత్పత్తి పెంచడమే కాకుండా సరఫరా, పంపిణీ నష్టాలను గణనీయంగా తగ్గించారు. గృహాలకు, పరిశ్రమలకు, వాణిజ్య అవసరాలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ ను 24/7 అందిస్తామన్న వాగ్దానాన్ని చంద్రబాబు ప్రభుత్వం నెరవేర్చింది. వ్యవసాయ వినియోగదారులకు 7 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది.

ఎల్ఈడీ బల్బుల వాడకంతో సత్ఫలితాలు

రాష్ట్రంలో ఎల్ఈడీ బల్బుల వాడకంతో విద్యుత్తు పొదుపులో సత్ఫలితాలు సాధిస్తున్నారు. దేశం మొత్తం మీద ఇప్పటి వరకు 3.15 కోట్ల ఎల్ఈడీ దీపాలను పంపిణీ చేయగా..ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఇప్పటి వరకూ1.92 కోట్లు పంపిణీ చేయడం విశేషం. ఎల్ ఈడీ బల్బులను పంపిణీ చేయడంవల్ల 45% విద్యుత్ ఆదా చేయగలిగారు. 2016 దీపావళి నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటా 5 స్టార్‌రేటింగ్ కలిగిన ఫ్యాన్లు, గీజర్లు, ఏసీలు వంటి గృహోపకరణాల వాడకాన్ని పెంచనున్నారు. వ్యవసాయ రంగంలోనూ సౌర విద్యుత్తు పంపుసెట్ల విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 లక్షల వ్యవసాయ పంపుసెట్ల మార్పిడిని దశలవారీగా చేపట్టగా, ఇప్పటి వరకూ 2 లక్షల పంప్ సెట్ల మార్పిడీ పూర్తయింది. రాష్ట్రంలోని పురపాలక సంఘాలన్నింటిలోనూ ఇప్పటివరకూ 1.92 లక్షల ఎల్.ఈ.డీ. దీపాలను అమర్చారు. ఇక గ్రామపంచాయతీల్లోనూ ఈ సౌకర్యాన్ని విస్తరించడం మూలంగా ఏడాదికి సుమారు 11 వేల మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ పొదుపు సాధించనున్నారు.

విద్యుత్‌లో ఆదా ఏపీకి నెం.1 హోదా

ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన సత్తా చాటింది. విద్యుత్ లోటు తొలగించడానికి ఉత్పత్తి పెంపు, పొదుపు, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సృష్టి వంటి బహుముఖ సేవల విషయంలో ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా విజయవంతంగా అమలు చేయడంలో సఫలీకృలవుతున్నారు. ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించడమే కాకుండా, పారిస్‌లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ ఆన్ క్లైమేట్ ఎక్ఛేంజ్‌లో ప్రతినిధులు సైతం కొనియాడటం విశేషం. కేంద్ర విద్యుత్తు,ఇంధన శాఖ ఎనర్జీ కన్సర్వేషన్–నేషనల్ అవార్డ్స్– 2015లో ప్రకటించిన 5 జాతీయ పురస్కారాలను ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకుంది. జాతీయ స్థాయిలో ఒక రాష్ట్రం ఒకే రంగంలో ఇన్ని అవార్డులను సాధించటం ఇదే మొదటిసారి. కేంద్ర ఇంధన శాఖ డైరెక్టర్ ఆఫ్ బ్యూరో ఎనర్జీ ఎఫీషియన్సీ ప్రకటించిన ఈ అవార్డులను రాష్ట్ర ఇంధన శాఖ అధికారులు ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఇంధన శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా అందుకున్నారు.

ప్రసార, పంపిణీ నష్టాలు కేరళకన్నా తగ్గి దేశంలోనే . ఏపీ విద్యుత్ శాఖ ప్రథమస్థానం పొందింది ప్రస్తుతం ప్రసార, పంపిణీ నష్టాలు 10.37%కు చేరాయి. వచ్చే మూడు సంవత్సరాలలో 5%కు తగ్గించాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు

విద్యుత్ పథకాలను వేగవంతం చేయడంలో, పంపిణీ, సరఫరా నష్టాలను తగ్గించడంలోనూ ఇతర రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ ముందుంది. అత్యంత స్వల్ప వ్యవధిలో విద్యుత్ కొరత లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనాదక్షత, భవిషత్ దృక్కోణానికి ప్రజల మెప్పు పొందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసలు కురిపిస్తోంది.

ఇంట నిలిచి... రచ్చ గెలిచి

ఒకడే ఒక్కడు మొనగాడు



నాయకుడంటే ఎవరు? గాయం నీదైతే బాధ తాను భరించే ఆప్తుడు! తరతమ భేదాల గోడలు కూల్చేసే విప్లవకారుడు! అందరి కోసం ఒక్కడై నిలిచే నిబద్ధుడు! తానొక్కడి కోసం తరలిన అందరినీ ఏకతాటిపై నిలిపే మార్గదర్శి! అసమానతల, అంతరాల మిట్ట పల్లాలు చదును చేసి ఇంటా బయిటా లోగిళ్ల విశాలం చేసే సామ్యవాది! అయితే నాయకుడంటే ఇంకెవరు– నవ్యాంధ్ర సారథి... నారా చంద్రబాబు నాయుడు!!

"ఆధునిక భారతదేశపు క్రాంతదర్శుల్లో ఒకరు, గొప్ప క్రియాశీలిగా, ప్రగతి సాధకునిగా, ప్రేరణశక్తిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, గౌరవం పొందిన కార్యదక్షుడు, ఇరవై ఏళ్లుగా నేను ఎరిగిన మహానాయకుడు- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు"

– అనిల్ అంబాని, చైర్మన్ రిలయన్స్ గ్రూప్

ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నది సామెత. అది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అక్షరాల సరిపోతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొమ్మిదేళ్ళలో నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రభుత్వ పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి, సరికొత్త పథకాలకు నాంది పలికి ప్రజలతో పరిపాలనాదక్షుడని పిలిపించుకున్నారు. ఆయన కాలంలో ఏపీలో కొనసాగిన అభివృద్ధి మూలంగా హైదరాబాద్ ఐటీ రంగానికి కొత్త చిరునామా అయ్యింది. తెలుగు ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని కీర్తిని సముపార్జించి పెట్టారు. అలా ఆనాడు ఇంట గెలిచారు, రచ్చ గెలిచారు.

మళ్ళీ ఇప్పుడు అవశేష ఆంధ్రప్రదేశ్ పగ్గాలు చేపట్టిన తర్వాత రెండేళ్ళ కాలంలో చంద్రబాబు సాగిస్తున్న పరిపాలన కారణంగా దేశ, విదేశీ సంస్థలు, ప్రముఖ వ్యక్తుల ప్రశంసలకు పాత్రమవుతున్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలుతో మళ్లీ ఇంటా బయిటా గెలుపు కెరటమయ్యారు.

రాష్ట్ర విభజన ఆంధ్రప్రదేశ్ ను అతలాకుతలం చేసింది. రూ.16,000 కోట్ల ఆర్థిక లోటుతో అవశేషాంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ కోలుకోలేని స్థితికి చేరింది. పునాదుల నుంచి రాష్ట్ర నిర్మాణ బాధ్యతల్ని భుజానకెత్తుకున్న ముఖ్యమంత్రి సమాజంలోని అన్నివర్గాలకు సమున్నత జీవన ప్రమాణాలు నెలకొల్పడానికి చేస్తున్న అవిశ్రాంత కృషి ఆయనని ఇంట గెలిపిస్తుంటే, 'ఆదర్శ ముఖ్యమంత్రి' గా చంద్రబాబుకు దక్కిన భారతీయ ఛాత్ర సంసద్ వారి పురస్కారం, ప్రపంచ ప్రసిద్ధి పొందిన షికాగో స్టేట్ యూనివర్శిటీ అందించిన గౌరవ డాక్టరేట్ వంటివి కొన్ని గౌరవాలు ఆయనను బైట కూడా విజేత గానే నిలుపుతున్నాయి.

'ఆదర్శ ముఖ్యమంత్రి' చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 'ఆదర్శ ముఖ్యమంత్రి' పురస్కారాన్ని పూణేలోని భారతీయ ఛాత్ర సంసద్ (బీసీఎస్) తమ 6వ మహాసభలో గత జనవరి 30న ప్రదానం చేసింది. "గుడ్ గవర్నెన్స్ కు ప్రతీకగా నిలిచారు. ప్రజా జీవితంలో యువతకు ఆదర్శంగా నిలిచారు. రాష్ట్ర విభజన జరిగిన క్లిష్ట సమయంలో నూతన రాష్ట్ర ఆవిష్కరణ, అభివృద్ధిని సమర్థవంతంగా నిర్వహించారు. మీ రాజకీయ జీవితం భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచింది," అంటూ చంద్రబాబుకు ఈ అవార్డును అందజేయడం గర్వకారణమని భారతీయ ఛాత్ర సంసద్ నిర్వాహకులు ప్రశంసించారు.

షికాగో స్టేట్ యూనివర్శిటీ 'గౌరవ డాక్టరేట్'

ప్రపంచ ప్రసిద్ధి పొందిన షికాగో స్టేట్ యూనివర్శిటీ చంద్రబాబుకు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. 1867లో ఈ యూనివర్శిటీ స్థాపించిన తరువాత ఒక విదేశీ రాజకీయ నాయకుడికి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రకటించడం ఇదే ప్రథమం. 'దార్శనికత, అసాధారణమైన ప్రతిభా సామర్థ్యాలు, సంస్కరణా దృక్పథం వున్న చంద్రబాబుకు డాక్టరేట్ ప్రకటిస్తున్న'ట్టు షికాగో విశ్వవిద్యాలయం పేర్కొంది. చంద్రబాబు నేతృత్వంలో ఏపీ తూర్పుతీరానికి ముఖద్వారంగా మారనుందని జపాన్ మంత్రి యొసుకే టకాగి జోస్యం చెప్పారు. కొత్త తరం అవసరాలను దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రి తనదైన విజన్‌తో రేపటి ప్రపంచాన్ని సృష్టిస్తున్నారని నెదర్లాండ్ రాయబారి ఆల్ఫోన్సస్ స్టౌలింగ్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల స్వర్గథామంగా మలచడం వెనక చంద్రబాబు కృషిని ఆయన ప్రశంసించారు.

సీఎం చంద్రబాబు అంటే సాఫ్ట్‌వేర్ దిగ్గజం బిల్‌గేట్స్‌కు ప్రత్యేక అభిమానం ఉందని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల హైదరాబాద్ వచ్చినప్పుడు గుర్తు చేసుకోవడం గమనార్హం. చంద్రబాబు విజన్, పాలనా తీరు మెచ్చి ఏపీలో ఐటీ అభివృద్ధికి సహకరిస్తామని, విద్య, వైద్య రంగాల్లో మైక్రోసాఫ్ట్‌సహకారం ఉంటుందని భరోసా ఇవ్వడం చంద్రబాబు మీద సత్య నాదెళ్లకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనం.


'విపత్తులు ఎదుర్కోవడంలో సమర్థుడు'

గతంలో కూడా నారా చంద్రబాబు నాయుడు ఐటీ ఇండియన్ ఆఫ్ ద మిలీనియం(ఇండియా టుడే), బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (ఎకనామిక్ టైమ్స్), ఎకనామిక్ ఫోరమ్స్ డ్రీమ్ కేబినెట్ సౌత్ ఏషియన్ ఆఫ్ ద ఇయర్ (టైమ్స్ ఆసియా) అవార్డులు పొందారు. ఆపత్ సమయాలు ఎదురయినప్పుడు సమర్థంగా ఎదుర్కోవడంలో చంద్రబాబును మించినవారు లేరని తమిళనాడు పత్రికలు ప్రశంసలు కురిపించాయి. జూనియర్ వికటన్, నక్కీరన్ పత్రికలు చంద్రబాబును మెచ్చుకుంటూ ఏకంగా పతాకకథనాలు ప్రచురించాయి. విశాఖను హుద్ హుద్ తుఫాన్ సర్వనాశనం చేసినప్పుడు చంద్రబాబు అక్కడే వారం రోజులు మకాం వేసి ఎలా చక్కదిద్దారన్నది జూనియర్ వికటన్‌లో సచిత్ర కథనం ప్రచురించింది.

విద్యుత్ పొదుపులో 5 జాతీయ పురస్కారాలు

విద్యుత్ లోటు తొలగించడానికి ఉత్పత్తి పెంపు, పొదుపు, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సృష్టి వంటి బహుముఖ సేవల విషయంలో ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా విజయవంతంగా అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సఫలీకృతమయింది. ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వ ప్రశంసలే కాకుండా పారిస్‌లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ ఆన్ క్లైమేట్ ఎక్ఛేంజ్‌లో ప్రతినిధులు సైతం కొనియాడటం విశేషం. తత్ఫలితంగా కేంద్ర విద్యుత్తు, ఇంధన శాఖ ఎనర్జీ కన్సర్వేషన్-నేషనల్ అవార్డ్స్- 2015లో ప్రకటించిన 5 జాతీయ పురస్కారాలను ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకుంది. జాతీయ స్థాయిలో ఒక రాష్ట్రం ఒకే రంగంలో ఇన్ని అవార్డులను సాధించటం ఇదే మొదటిసారి. ❖

అమరావతి దిగివచ్చింది



చలం సాహిత్యం మీద తన పరిశోధన, పరామర్శ గ్రంథాలతో వెలుగులు ప్రసరించినఅరుదైన సాహితీవేత్త, చరిత్ర పరిశోధకులు, బౌద్ధ సాంస్కృతిక అనుశీలకులు ఆచార్య వావిలాల సుబ్బారావు రచించిన 'మన అమరావతి కైఫియతు' ఇటీవల విడుదలైన సందర్భంగా, ఆ గ్రంథంలోని ఒక అధ్యాయం నుంచి కొంత భాగం ప్రచురిస్తున్నాం.

రాజుల కాలం అయిపోయి చాలా కాలమైంది. గోల్కొండ నవాబుల కాలంలోకి ధరణికోట వెళ్లిపోయింది. నవాబులపై పెత్తనం సాధించిన ఫ్రెంచివారు, ఆంగ్లేయులు కూడా పాలకులైనారు. రాజులవంటి జమీందార్ల పాలన జరుగుతున్నది. వీళ్లు పూర్వ సామంతరాజులకన్నా తక్కువ. బడా భూస్వాములకన్న ఎక్కువ. ఈ ప్రాంతమంతా 'వాసిరెడ్డి' వారి జమీందారీలో భాగమైంది. వీరి పూర్వ పాలనా కేంద్రం చింతపల్లి. ధరణికోటకు పడమరగా దాదాపు 50 కిలోమీటరుల దూరంలో ఉంది.

వేంకటాద్రినాయడు 1797 లో అమరావతిని నిర్మించే దాకా ఒకప్పటి ధాన్యకటకమే ధరణికోటగా, వ్యవసాయ ప్రధాన గ్రామంగా ఉండేది. "అమరేశ్వరుడు అన్నది ఆలయ శివుని పేరేగానీ ఆయన ధాన్యకటక పురవరాధీశ్వరు"డే. స్థూపం ఎప్పుడో కుప్పకూలిపోయింది.

చింతపల్లిని పరిపాలిస్తున్న వేంకటాద్రినాయడు చాలా స్వతంత్ర వ్యక్తిత్వం కలవాడు. బ్రిటిషు కంపెనీవారికి, ఫ్రెంచివారికి, నవాబుకు–అందరకూ కొరకరాని కొయ్యలా ఉండేవాడు. ఎదుటివారు తనకన్నా అధిక బలవంతులు గనుక పట్టువిడుపుతో ఉంటూ నిర్వహించుకొస్తూ ఉండేవారు. అయినా ఇతనిని లొంగదీయాలనుకున్న బ్రిటిషువారు చింతపల్లి కోటను స్వాధీనం చేసుకున్నారు. ఇక అక్కడ ఉండటం అసౌకర్యంగా భావించి తనకోసం ఒక పట్టణం కట్టించుకున్నాడు. దేవాలయ సమీపంలోనే తన నివాసం కట్టుకున్నాడు.

చింతపల్లిలో ఉండగా చేసిన చెంచుల హత్య, దారిదోపిడీగాళ్ల హత్యలు ప్రజా క్షేమం కోసం అవసరమే అయినా–మనసున్న రాజును పశ్చాత్తాపంలో పడవేసి ఉంటాయి. రాజధాని అమరావతికి తరలినప్పటినుండి దైవభక్తి, ధార్మిక ప్రవృత్తి అధికమైనాయి. పుణ్యచింతనతో అనేక దేవాలయాలు కట్టించాడు. వైకుంఠపురంలో కొండ దిగువన వేంకటేశ్వరస్వామి ఆలయం కట్టించాడు. అసలు వైకుంఠపురమని నామకరణం కూడా వేంకటాద్రినాయుడే చేశాడని, పూర్వపు పేరు 'రావూరు'అని అంటారు. యండ్రాయిలో ఏకామ్రనాథ దేవాలయం, మంగళగిరిలో నరసింహస్వామి దేవాలయం, చేబ్రోలు, పొన్నూరులలో కూడా పెద్ద పెద్ద దేవళాలు కట్టించాడు. చెప్పటం మొదలుపెడితే పెద్ద జాబితాయే ఉంది.

పుణ్య జీవనానికి నెలవైన ఊరు–అమరేశ్వరుడు అధిష్ఠించిన ఊరు.. కనుక దీనికి అమరావతి అన్న పేరు ఉచితం అనుకున్నాడు. 1795లో నగర నిర్మాణం ప్రారంభించి 1797 ఫిబ్రవరిలో నగర ప్రవేశం చేశాడు.

అమరావతి యమరావతి
యమరగ నింద్రుండు
వేంకటాద్రీంద్రుండే
యమరులు గోత్రామరులే
కమనీయము నందనమ్ము ఘన
నందనమే

అని "వాసిరెడ్డీంద్రియం"లో అమ–రవాది రామకవి రాశాడు. అది దేవలోక రాజధాని అమరావతి, ఇదీ అమరావతే. అక్కడ కల్పవృక్షాల నందనం ఉందిట–ఇక్కడ నందనం అనే 15 ఎకరాల పూదోట ఏర్పాటు చేశాడు. దేవేంద్రుని కొలువు పేరు సుధర్మ–తన కొలువుకూటమి పేరూ అదే. దేవేంద్రుని శ్వేతాశ్వం పేరు ఉచ్చైశ్రవం. తాను ఒక మేలిమి తెల్లగుఱ్ఱం తెప్పించాడు. ఇంద్రునికి తెల్ల ఏనుగు ఐరావతం ఉండేది. తాను కూడా ఒక బూడిదరంగు ఏనుగును సయాం నుండి తెప్పించాడు. ఇకనేం కావాలి. తానే దేవేంద్రుడు అందులోని మనమందరం దేవతలమే–అందమైన పేరు... ఘనమైన ఊహ.

నవరత్నాల వంటి పండితమండలి ఉండేదిట. వారిలో ములుగు పాపయారాధ్యుడు ప్రథమ రత్నం. ఆయన వేంకటాద్రినాయనికి ఉపదేశగురువు కూడానట. ఆయన తపశ్శాలి. పుణ్యపురుషుడు, ఈయన మహిమల గురించి అనేక గాథలున్నాయి.

జమీందారుగారికి ఈయనపైగల ప్రత్యేకాభిమానాన్ని ఓర్వలేని పండితుల మాటలు విని–తలుపులు వేసిన గుడినుండి అర్ధరాత్రివేళ బాలచాముండికా అమ్మవారి పూజాపీఠం మీది కుంకుమ తెమ్మని పరీక్ష పెట్టారు. పాపరాధ్యులవారు గుడి తలుపు దగ్గరకు వెళ్లి "ముక్తిద్వారము తల్పు దీయగదె

అమరావతిని ఆంధ్రులకు రాజధానిగా చేసినందుకు ముఖ్యమంత్రిగారిపై అభిమానంతో పాటు, తాను నడచిన నేల గొప్పదనం అందరికీ తెలిసేటట్లు కావు కావుమని అరవాలనిపించిందని, అందుకే మన అమరావతి కైఫీయతు అన్న ఈ పుస్తకాన్ని రాశానని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వావిలాల సుబ్బారావు అంటున్నారు. ఇందులో అమరావతి ఘనకీర్తిని సామాన్యులను దృష్టిలో పెట్టుకొని సుబ్బారావు రాశారు.

చాముండా జగజ్జీవనీ" అనే దుష్కర ప్రాసతో కూడిన మకుటంతో నక్షత్రమాలిక (27 పద్యాలు) ఆశువుగా చెప్పారని తలుపులు తెరుచుకున్నాయని, ఆయన మహిమను గ్రహించి పండితులకు మాత్సర్యం వదిలి గౌరవం కలిగిందని ప్రసిద్ధ ఐతిహ్యం. ఈయన సంస్కృతాంధ్రాలలో అనేక పద్యకావ్యాలు రాశాడు. సంస్కృతంలో "కల్యాణచంపువు" (శివపార్వతుల కల్యాణగాథ) తెలుగులో "దేవీ భాగవతం" (సంస్కృతం నుండి అనువాదం) వీరి విశిష్ఠ గ్రంథాలు. శ్రీమద్భాగతం ఆంధ్రీకర్త బమ్మెరపోతన గారి అంతటి భక్తుడు, అటువంటి రచనాశైలిగల కవి. జమీందారు గారి సభకు ఈయన ఒక రత్నాలంకారం.

అమరావతి నగర నిర్మాణంలో ఆధునిక పద్ధతులు పాటించి, తీరైన వీధులు వేయించాడు. రథోత్సవానికి అనువుగా విశాలమైన రాచవీధిని అమర్చాడు. అనేక గ్రామాల నుండి వివిధ వృత్తులవారిని రావించి వర్గాలవారీగా పేటలు కేటాయించాడు. అర్చక కుటుంబాలకు దేవాలయం పడమట వీధిని ప్రత్యేకించాడు.

ఊహాశాలి-దూరదృష్టిగలవాడు. ఆధునిక శాస్త్రాభిమానం కూడా ఉన్నవాడు. కొత్తగా వచ్చిన టీకాల వైద్యాన్ని ప్రజలకు తెలియజెప్పాలనుకున్నాడు. ప్రజలకుండే అనుమానాలు నివృత్తి చేయటం కోసం ముందుగా తానే టీకాలు వేయించుకొని దారిచూపాడు. పూనుకొని ప్రచారం చేయించాడు. ఇందుకోసం ఇంగ్లీషు దొరలు ఇతన్ని ప్రశంసించి ప్రత్యేక బహుమతులు కూడా ఇచ్చారు. వేంకటాద్రినాయడు కావటానికి జమీందారేగానీ అంతకుమించి రాజోచితమైన కీర్తి గడించాడు.

ఆలయములెన్ని! అన్నసత్రాదులెన్ని!
అగ్రహారములెన్ని! మాన్యంబులెన్ని!
వృత్తులవి యెన్ని! కల్పించి యిచ్చినావు
ఆంధ్రభూమి భవద్దానమందు తడిసె

అమరావతికి సరి యమరావతిని నిల్పి
ఇంద్రపదము వహించినావు
నందనవనము నానందనవనమునా
నందన వనముగ నడపినావు
అలవైజయంతికి తలయైన సభనిల్పి
పాలనం బొనరింప జాలినావు
అవ్వియమృతములు మృతములివ్విగాని
అమృతరసమున వేరూనినట్టి నీదు
యశము లోకాల శాశ్వతమగుచు బ్రాకె
భద్రగుణరూప శ్రీవేంకటాద్రి భూప!

ఇదే కాలంలో వేంకటాద్రినాయనికి అపకీర్తి తెచ్చే సంఘటన ఒకటి జరిగింది. జమీందారు కోట, ఆలయ పునరుద్ధరణ, నిర్మాణం జరుగుతున్నాయి. మెట్లు కడుతున్నారు. రెండో ప్రాకారం కడుతున్నారు.

రాళ్లు-మట్టి-ఇటుక కావాలి. పనివాళ్లకు పెద్ద దిబ్బ కనిపించింది. అక్కడినుంచి మట్టి, ఇటుకలు తెచ్చారు. కొన్ని బొమ్మలు చెక్కిన రాళ్లు కనిపించాయి. అందంచందం తెలియని పనివాళ్లు అవీ తవ్విపోశారు. కట్టుబడికి వాడారు. పెద్దగుంట ఏర్పడింది. దాన్ని కోనేరుగా చేసి 'శివగంగ' చేశాడు జమీందారు. అక్కడ ఉన్నది ఒక స్థూపం. మరొక పెద్ద స్థూపం వద్ద కూడా ఇట్లాంటి వస్తువులే దొరికాయి. కొన్నింటిని చేర్పించాడు. ఈలోగా సర్వేయర్ గా పనిచేస్తున్న కల్నల్ మెకంజీకి ఈ సంగతి తెలిసి వచ్చాడు. వేంకటాద్రినాయనివద్ద అప్పుడప్పుడు అతిథ్యం పుచ్చుకుంటుండేవాడు. ఇప్పుడు జరుగుతున్న తవ్వకాలలోని అద్భుత శిల్పాలు చూసి ఆశ్చర్యపోయాడు. వాటి సౌందర్యం ముగ్ధుణ్ణి చేసింది. జమీందారుకు చెప్పి తవ్వకాలు ఆపించాడు.

గవర్నమెంటు అధికారిగదా! వీలైనన్నింటిని మచిలీపట్నంద్వారా ఓడలమీద తరలించాడు. బహుశా అమరావతి నుండి పడవలమీద చేరి ఉంటాయి. అప్పటికి ఇంకా కాటన్ దొర కృష్ణానదిపై ఆనకట్ట కట్టలేదు (1855లో కట్టారు) మచిలీపట్నంలో కొన్ని, మదరాసులో ఎక్కువ ఉంచి, చాలా వాటిని లండన్ మొదలైన ప్రాంతాలకు తరలించాడు.

శివగంగ వద్ద దొరికినవి కొన్ని నాశనమైనాయి. ఇప్పటికీ కట్టుబడిలో ఇమిడి అక్కడక్కడ కనిపిస్తాయి. పెద్ద గాలిగోపురం పునాదులలో కొన్ని మొన్నమొన్న కూడా దొరికాయి. జమీందారుకుగానీ, ఆనాటి వారెవ్వరికిగానీ, చరిత్రమీద శ్రద్ధలేని మాట నిజం. సౌందర్య దృష్టి కూడా అంతంతమాత్రమే. పరిపాలనా పాటవంలో కూడా మార్పులు వచ్చాయి. జమీందార్లవద్ద సైన్యం తగ్గించివేశారు. మీ రక్షణ భారం మాదేగనుక మీకు అంత సైన్యం అక్కర్లేదు అని సగానికి సగం బలగాన్ని తగ్గించేశాడు. ఈ బలహీన స్థితిలో శిల్పాలను తరలించవద్దని నిరోధించే సాహసం చేయలేరు గదా!

వేంకటాద్రినాయని తర్వాత జమీందార్ల కుటుంబం వారసత్వ తగదాలలో మునిగి రాచరిక ప్రాభవం తగ్గిపోయింది. వేంకటాద్రినాయనివల్ల అందమైన గ్రామ నిర్మాణం జరిగింది. అంతకన్నా మరీ అందమైన పేరు కుదిరింది. శిల్పాలకు, స్థూపానికి కూడా అదేపేరు అమరింది. ఈ ఊరే కట్టించకపోతే! శిల్పాలు ఎప్పటికి బయటపడేనో! వాటికి ఏ పేరు స్థిరపడి ఉండునో కానీ, అన్నీ దక్కి ఉండేవి.

2015లో ఇప్పుడు మరొకసారి రాజధాని అయింది. ఇక ఇది శాశ్వతం. ఇకపై ఏ శిల్పాలు, ఏ సంస్కృతి, ఏ ప్రశస్తి రానున్నదో వచ్చే తరాలవారు సాక్షులవుతారు.

- డా. వావిలాల సుబ్బారావు

మన అమరావతి కైఫీయతు
డా. వావిలాల సుబ్బారావు
వెల : రూ.125/- పేజీలు: 124
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తకకేంద్రాలు

❖


తొలగిపోతున్న తెలుగు పదాలు

కొన్ని చక్కటి తెలుగు పదాలు కాలవశాన క్రమంగా జనం వాడుక నుంచి తొలగిపోతున్నాయి. కొత్త తరానికి మాతృ భాషపై మమకారం తగ్గడం,రోజురోజుకూ ఆంగ్ల భాషపై మోజు, దానితో అవసరం పెరగడం కారణంగా ఈ స్థితి దాపురించింది. ప్రజల వాడుకనుంచి క్రమంగా పక్కకు తప్పుకుంటున్న కొన్ని తెలుగు పదాలను, వాటి ప్రయోగాలనూ నేటి తరానికి పరిచయం చేయడం ద్వారా తల్లి భాష తియ్యదనాన్ని ఈ తరానికి గుర్తు చేసే సదుద్దేశంతో, ఈ అంశం మీద విశేష కృషి చేసిన ప్రముఖ రచయిత, చింతనాశీలి ముత్తేవి రవీంద్రనాథ్ పరిశోధన – పరిశీలనలు ప్రతిమాసం ఇలా అకారాదిగా అందించనున్నాం. ఈ కొత్త శీర్షిక తెలుగు భాష విస్తృతి, భాష పట్ల విస్మృతి ప్రియ పాఠకులకు గుర్తు చేస్తుందని భావిస్తున్నాం.

– సంపాదకులు,
ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక

అంటాకులు – అంట్యాకులు

అరటిని అంటి అని కూడా అంటారు.అరటి ఆకుల్ని అంటాకులు, అంట్యాకులు అని అంటారు.అరటి చెట్టును అనటి చెట్టు, అనంటి చెట్టు అనికూడా వ్యవహరిస్తారు. సంస్కృతంలో అరటి చెట్టును 'రంభా' అనీ, అరటి ఆకుల్ని 'రంభా పలాశములు' అనీ



అంటారు. అరటి ఆకుల్లో భోజనం చేయడం శ్రేష్ఠమైనదిగా మన పూర్వులు భావించేవారు. తెలుగువారిలో 'అంట్యాకుల' అనే ఇంటిపేరు కూడా



ఉంది. ప్రసిద్ధ చిత్రకారుడు అంట్యాకుల పైడిరాజుగారి పేరు మనం విన్నదే.

అంటుకాడు–అంటుకత్తె

అంటుకాడు అంటే ప్రియుడు. అంటుకత్తె అంటే ప్రియురాలు.

అంటురాయి

సూదంటు రాయి. Magnetic Stone.'ఇనుమంటురాతికి నెగసిన భంగి' (ఇనుము సూదంటు రాయికి ఆకర్షితమైనట్లు) అనే ప్రయోగం 'భాగవతం' సప్తమ స్కంధంలో ఉంది.

అండా

పెద్ద లోహపు పాత్ర.హండా,హండీ,హండ ,అండి, అండీ -- అని కూడా దీనిని వ్యవహరిస్తారు.

అండెము

ఒక ఎద్దు మోసే బరువులో సగాన్ని అండెము అంటారు.ప్రాచీన కాలంలో ఎద్దుమీద రెండు ప్రక్కలా మోసే విధంగా సంచులలో చిల్లర సరకులు నింపిన భారం వేసేవారు. ఒక ఎద్దు తన రెండు ప్రక్కలా మోసే మొత్తం భారాన్ని 'కంట్లము' (Pannier) అంటారు.ఆ ఎద్దును కంట్లపు ఎద్దు అంటారు. అది తన రెండు పక్కలా కలిసి మోసే మొత్తం భారంలో సగం 'అండెము' అన్నమాట.

అంతల పొంతలవాడు

దూరపు చుట్టం.పరంపరా సంబంధి.బీరకాయ పీచు చుట్టరికం కలవాడు. అంది పొందిన వాడు అన్నా ఇదే అర్థం.

అందలము

పల్లకీ.అందలము అనే మాట 'ఆందోళిక' అనే సంస్కృత శబ్దాన్నుంచి పుట్టింది. పక్కలలో మరుగులేని పల్లకీ (Open Palanquin) అని దీని అర్థం.'అందరూ అందలాలెక్కితే మోసేవాళ్ళు ఎవరు ?', 'అందరూ అందలాలు ఎక్కితే, సాటికి సరసప్ప చెరువు గట్టు ఎక్కాడట' మొదలగు ప్రయోగాలు మనం విన్నవే.

అందుకము



స్త్రీలు కాళ్ళకు ధరించే అందె.అందుకములనే అందెలు, అందియలు అని కూడా అంటారు. అందుకము అంటే సంకెల–ప్రత్యేకించి ఏనుగు కాలుకు కట్టే సంకెల– అనే అర్థం కూడా ఉంది.దీనినే అందువు అని కూడా అంటారు. ఏనుగును బంధించే స్తంభాన్ని 'ఆలానము' అనీ, దాన్ని కట్టే సంకెల లేక గొలుసును ' అందువు' లేక 'అందుకము' అనీ అంటారు.

అంబలి

పిండి, నూకలు కలిపి అనుకు అనుకుగా వండిన జావను అంబలి అంటారు. దీనినే శ్రీనాథుడు 'కాశీ ఖండం'కావ్యంలో ' అంబకళము' అని ప్రస్తావించాడు . వేసవిలో తాపం తీర్చడానికి పలుచని అంబళ్ళు , చెరకు పాలు (చెరకు రసం), ఎడనీళ్ళు (లేత కొబ్బరి బొండంలోని నీళ్ళు), నీటి మజ్జిగ మొదలైనవి శ్రేష్ఠమైనవని శ్రీకృష్ణ దేవ రాయలు తన 'ఆముక్తమాల్యద'లొ పేర్కొన్నాడు. పల్నాడులో జొన్న కలి, జొన్న అంబలి మొదలైనవి

తప్పితే సన్నన్నం(వరి అన్నం) దొరకదని శ్రీనాథుడు ఒక చాటువులో పేర్కొన్నాడు. అంబలి పేదవాడి ఆహారం. అందుకే 'అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తిపట్టుకునే వాడు మరొకడా ?' అని సామెత ఏర్పడింది. నేటి తరానికి అంబలి అంటే ఏమిటో తెలియకపోవడం చిత్రం.

అంబారు (లేక) అంబారము


ధాన్యరాశి. కృష్ణా జిల్లా నందిగామ తాలూకాలో 'అంబారు పేట' అనే గ్రామం ఉంది. ఒకప్పుడెప్పుడో అక్కడ నూర్చి, కుప్పపోసిన పెద్ద ధాన్యపు రాశినిబట్టి ఆ గ్రామానికి ఆ పేరు వచ్చి ఉంటుంది.

అంబారి

ఏనుగు మీది పీఠము. దీనినే 'చవుడోలు' అనీ, 'హౌదా' (Howda)అనీ కూడా అంటారు.

అంబాళము

'పుల్ల మామిడి' లేక 'కొండ మామిడి'. దీనినే 'ఆమ్రాతకము' అనీ,'ఆమ్లాతకము' అనికూడా పిలుస్తారు. ఇవి పచ్చి కాయలు ఎంత పుల్లగా ఉంటాయో పళ్ళు అంత తీపి. అంబాళపు చెట్టు



(Spondias mangifera) పళ్ళు సాధారణ మామిడి (Mangifera indica) పళ్ళ కంటే కొంచెం చిన్నవిగా ఉంటాయి. 'నోరు అంబాళపు పండు; చెయ్యి బలుసు ముల్లు' అని సామెత. 'ఒట్టొట్టి ఓదార్పు మాటలేగానీ, పెట్టడానికి చెయ్యి రాదు' అని దీని భావం.

అకటా వికటము

తారు మారు. దీనినే 'అకట వికటము' అనికూడా అంటారు. 'ఈరోజు నా మనసంతా అకటా వికటంగా ఉంది' అంటే 'నా మనస్సేమీ బాగుండలేదు. అంతా గందరగోళంగా ఉన్నద'ని అర్థం. 'అకటా వికటపు రాజుకు అయోమయపు మంత్రి' అని సామెత.

అకించనుడు : దరిద్రుడు. ❖

పంచపాతక హారిణీ పరమ మంగళకారిణీ... జననీ కృష్ణవేణీ!

ఆగస్టు 12నుంచి కృష్ణమ్మ పుష్కరాలు

నాగార్జున గిరి కౌగిట ఆగి... బీళ్లను బంగారుచేలుగా మార్చేవు ఆంధ్రావనికే అన్నపూర్ణవై... కరువులు బాపేవు బ్రతుకులు నిలిపేవు... అని తెలుగింటి విరిబోణీగా సినీ కవి వర్ణించిన కృష్ణవేణికి ఇది పుష్కర సమయం. ఆగస్టు 12 నుంచి కృష్ణానదికి మొదలయ్యే పుష్కరాల్ని సంబరంగా... సంప్రదాయబద్ధంగా జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మన తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలు అడుగడుగునా ప్రతిఫలించేలా పన్నెండు రోజులపాటు కృష్ణా పుష్కరాలు నిర్వహించాలని నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కంకణబద్ధులై ఉన్నారు. దేశ, విదేశీ యాత్రీకులు, పర్యాటకులు, భక్తులను ఆకర్షించేలా.... కృష్ణా పుష్కరాలను ఉన్నతమైన నిర్వహణా ప్రమాణాలతో పకడ్బందీగా జరపాలని ఆయన సంకల్పించారు.

గతంలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలను పకడ్బంధీగా, విజయవంతంగా నిర్వహించిన అనుభవం గలిగిన చంద్రబాబుకు ఇపుడు కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహించడం పెద్ద కష్టమేమీకాదు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 2003లో గోదావరి పుష్కరాలు జయప్రదంగా నిర్వహించారు. మళ్లీ ఇపుడు రాష్ట్ర విభజన జరిగాక తొలిసారిగా నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి, మరో సారి గోదావరి పుష్కరాలను 2015జూలై 14 నుంచి పన్నెండు రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించి, అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రశంసలు, నీరాజనాలు అందుకున్నారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ రాబోతున్న కృష్ణా పుష్కరాలను మరింత గొప్పగా నిర్వహించాలని ముఖ్యమంత్రి పట్టుదలతో కృషి చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే అనేక పర్యాయాలు చంద్రబాబు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

కృష్ణా పుష్కరాలకు రూ.250కోట్లు

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న కృష్ణా పుష్కరాలకు బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయించారు. వచ్చేఆగస్టు 12న ప్రారంభం కానున్న ఈ పుష్కరాలు కృష్ణా, గుంటూరు, కర్నూలు, జిల్లాల్లో 12రోజులపాటు నిర్వహించనున్నారు. గత ఏడాది ఎంతో వైభవంగా జరిగిన గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ.200కోట్లు కేటాయించగా, కృష్ణా పుష్కరాలకు అదనంగా రూ.50కోట్లు పెంచడం విశేషం. కాగా భక్తులకు సమకూర్చే వసతులకోసం సంబంధిత శాఖలు విడిగా పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేయనున్నాయి. పుష్కరాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు, వివిధ శాఖలు తమతమ పరిధిలో ఖర్చుచేయనున్న నిధులకు అదనం.

కృష్ణా – గోదావరి నదుల సంగమం జరిగే పవిత్ర ప్రదేశంలో భూగర్భ, నదీ జలాల వివరాలతో పెద్దఎత్తున ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఎంతెంత మేరకు నీటి నిల్వలు ఉన్నాయో యాత్రీకులు, సందర్శకులకు సరళంగా అర్థమయ్యేలా వివరాలు ప్రదర్శించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

229 స్నానఘాట్ల ఏర్పాటు

ఈ కృష్ణా పుష్కరాల నిర్వహణలో భాగంగా మొత్తం 229 స్నానఘాట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పుష్కరాలలో దాదాపు మూడున్నర కోట్ల మంది భక్తులు పుణ్య స్నాన మాచరించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రీకులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలేవీ జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీసు యంత్రాంగం ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

పుణ్యస్నాణాలకు తరలి వచ్చే భక్తులు,యాత్రీకుల రద్దీకి అనుగుణంగా రహదారులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఘాట్ల నిర్మాణం తదితర మౌలిక వసతి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ❖

విజయవాడకి గర్వకారణంగా సిటీస్క్వేర్

- మారనున్న స్వరాజ్య మైదానం రూపురేఖలు
- నగరం సేదతీరేలా అధునాతన సాంస్కృతిక కేంద్రం


విజయవాడ నగర స్వరూపం మారిపోతోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చొరవతో కొత్త శోభలు సంతరించుకున్న నగరానికి ఇప్పుడు మరో అద్భుత నిర్మాణం కనువిందు చేయబోతోంది. విజయవాడ నగర సుందరీకరణ లో భాగంగా ఇప్పుడు ఉన్న స్వరాజ్య మైదానంలో విజయవాడ సిటీ స్క్వేర్ ను నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ సిటీ స్క్వేర్ నమూనాను స్వయంగా ముఖ్యమంత్రే ధృవీకరించారు. చైనీస్ సంస్థ జీఐసిసి ఈ నమూనాకు రూపకల్పన చేసింది. నగర పౌర, సాంస్కృతిక జీవనానికి కేంద్రంగా ఈ నిర్మాణం ఉండబోతోంది. విజయవాడ స్క్వేర్ లో షాపింగ్ కాంప్లెక్సులు, పార్కింగ్ ఏరియాలు ఉంటాయి. ఈ నిర్మాణం వల్ల విజయవాడ స్వరాజ్యమైదానంలో సమావేశాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించుకోవటానికి గతంలో కంటే రెండున్నర రెట్లు ఎక్కువ స్థలం అందుబాటులోకి వస్తుంది. స్వరాజ్య మైదానం రైతు బజార్‌కు బదులుగా అలంకార్ థియేటర్ సమీపాన రూ. 4 కోట్ల వ్యయంతో నూతన మోడల్ రైతు బజారు ఏర్పాటు చేస్తారు. ఈ రైతు బజారులో 350 స్టాళ్లను అత్యంత అధునాతన రీతిలో ఏర్పాటు చేస్తారు.







సుగంధ రూపం!



తనను ఆరాధించడం గురించి బుద్ధుడు ఏమైనా చెప్పాడా?

క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఇప్పటి నేపాల్‌లోని లుంబిని వనంలో జన్మించిన గౌతమబుద్ధుడు 80 సంవత్సరాలు జీవించాడు. 45 సంవత్సరాలు ఉత్తర భారతదేశమంతా పర్యటించారు.

శక–కోసల–వజ్జి–అంగ–మగధ–కాశీ–వంశ–అవంతీ రాజ్యాలలోని ఆబాలగోపాలానికి బోధనలు చేసారు. తన 80వ ఏట దేహాన్ని పరిత్యజించాల్సిన సూచనలను గుర్తించారు. వైశాలి రాజ్యం నుంచి కొద్దిమంది భిక్షువులతో మూడు నెలలు ప్రయాణించి ఇప్పటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఖుషినగర్‌గా వ్యవహరించే కుశీనార చేరుకున్నారు. శ్రీరాముని కుమారుడైన కుశుడు కుశీనార రాజధానిగా పాలించాడంటారు.

తన ఆంతరంగికుడు, ఏకసంథాగ్రాహి అయిన ఆనందునితో బుద్ధుడు తాను దేహపరిత్యాగం చేయనున్న వార్తను, తన బోధనలను ఆచరించే ఎనిమిది మంది గణతంత్ర పాలకులకు తెలియజేయవలసినదిగా కోరాడు. మహాపరినిర్వాణం అనంతరం అస్థికలనూ ఎనిమిది భాగాలుగా విభజించి ఇవ్వవలసినదిగా భిక్షువులకు సూచించాడు. వైశాఖ పౌర్ణమి రోజున జన్మించి, జ్ఞానసిద్ధిని పొందిన బుద్ధుడు, అదే రోజున కుశీనారలో పరమపదించారు. ఎనిమిది రాజ్యాలకు చెందిన ఎనిమిది మంది పాలకులు బుద్ధుని అస్థికలకోసం వచ్చారు. ద్రోణ అనే ప్రమాణంతో ఒక బ్రాహ్మణుడు ఈ అస్థికలను భాగాలు చేసి పంచాడు. ప్రమాణపాత్రను తనతోనే ఉంచుకున్నాడు. అది శూన్యవాది బుద్ధుని అస్థికలను కొలిచిన పాత్ర కదా!

ఇప్పటి పాకిస్తాన్‌లోని స్వాత్ లోయ శాక్యపాలకుడు ఉత్తర సేనుడు తన వంతు అస్థికలను తీసుకుని తిరుగుప్రయాణమయ్యాడు. అస్థికలను తెస్తోన్న ఏనుగు ఉద్యాన్‌లో మరణించింది. అదేచోట, ఘలిగాయ్‌గా ఇప్పుడు వ్యవహరించే గ్రామంలో ఉత్తరసేనుడు స్తూపాన్ని నిర్మించాడు. ఆ స్థూపాన్ని సందర్శించిన హ్యూన్‌త్సాంగ్ ఆ ఉదంతాలను తన యాత్రాసాహిత్యంలో పేర్కొన్నాడు. చదువుకుంటామనే ఆడపిల్లలు మరణదండనకు గురవుతున్నారని లోకానికి వెల్లడించిన మలాలా, ఒకనాడు బౌద్ధతత్వం వెల్లివిరిసిన 'స్వాత్'లోయ వెన్నెలే!

ఇంతకీ, బుద్ధుడు తనను ఆరాధించవలసినదిగా చెప్పాడా? బుద్ధుడు పూర్తి ఆరోగ్యంతో వివిధ ప్రాంతాలు పర్యటించే రోజుల్లో ఆయనను సందర్శించేందుకు 'మహాజనులు' వచ్చేవారు. భిక్కులు కానివారు, బౌద్ధ ధర్మం గురించి పూర్తి అవగాహన లేనివారు, సాధారణ కుటుంబ జీవనం గడుపుతూ తమతమ ఆరాధనా పద్ధతులను పాటించే జనులను 'మహాజనులుగా, బహుజనులుగా' బుద్ధుడు



అభివర్ణించేవారు. వీరు బుద్ధుని సందర్శించుకునేందుకు రావడం, తమతమ సందేహాలను అడగడం, తీర్చుకోవడం పరిపాటి. కొన్ని సందర్భాలలో బుద్ధుడు పర్యటనల్లో ఉండేవారు. తాము వచ్చి వెళ్లామనేందుకు గుర్తుగా ఒకానొక చోట పువ్వులను, దండలను ఉంచి వెళ్లేవారు. ఈ చోటును 'గంధకుటి' అనేవారు. బుద్ధుడు ఈ గౌరవాన్ని మన్నించాడు. ఆనందుడు అడిగిన ఒక ప్రశ్నకు బదులిస్తూ తన తదనంతరం సాధారణ ప్రజలు, తాను జ్ఞానసిద్ధి పొందిన రావి వృక్షం, తదితర చిహ్నాలను తన బోధనలకు గుర్తుగా వాడవచ్చు అన్నారు. తన అస్థికలను కన్పించకుండా ఉంచి సాధారణ ప్రజలు సందర్శించుకునే వీలుగా చైత్యాలను నిర్మించవచ్చునని అన్నారు. తొలి నాళ్లలో బౌద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన అశోకుడు (క్రీ.పూ 304–266), బుద్ధగయలోని రావి వృక్షాన్ని నిర్మూలించడం గమనార్హం! రావి చివురునుంచి శాఖోపశాఖలుగా విస్తరించిన జ్ఞాన వృక్షాలను కళింగ యుద్ధానంతరం వ్యాప్తిచేసాడు. బుద్ధుని అస్థికలను కొన్నివేల భాగాలుగా పునర్విభజన చేసి స్థూపాలను నిర్మించాడు. బుద్ధుని అస్థికలు (ధాతువులు) గల స్థూపాలను శరీర స్థూపాలు అంటారు. ప్రతీకలైనా, స్తూపాలైనా తాను చెప్పిన బోధనలను అవగాహన చేసుకునేందుకు తాను నడిచిన మార్గాన్ని తెలుసుకునేందుకు సాధారణ జనులకు ఉపకరించాలని బుద్ధుడు ఆకాంక్షించారు. తాను చూపిన మార్గాన్ని విస్మరించి తనను గుర్తుంచుకోవడం నిరర్థకం అన్నారు.

సాధారణ జనులకు చేరువయ్యేందుకు బుద్ధుని ప్రతీకలు సరిపోవని, సాక్షాత్తూ బుద్ధుని రూపం కావాలని తదనంతర కాలంలో భిక్కుగురువులు భావించారు. క్రీ.పూ.రెండవ శతాబ్దం నుంచి క్రీ.శ.మూడవ శతాబ్దం వరకూ సాగిన అమరావతి స్థూప నిర్మాణంలో బౌద్ధధర్మంలోని పరిణామాలన్నీ కన్పించడం విశేషం! పాకిస్తాన్‌లోని స్వాత్‌లోయ గ్రీకు–రోమన్ శిల్పరీతులను ఆకళించుకున్న గాంధార స్కూల్‌కు జన్మస్థానం. ఆ శిల్పాలు రియలిజానికి ప్రాధాన్యతనిస్తాయి. బుద్ధుడు–ఇతరులు సహజప్రమాణాలలోనే ఉంటారు. మధుర శిల్పం, ముఖ్యంగా అమరావతి శిల్పం బుద్ధుని మానవాతీతునిగా చూపాయి. ఎత్తు–పొడవులతో సహా అన్ని ప్రమాణాల ప్రకారమూ బుద్ధుడు మానవాతీతుడు!

అమరావతి స్థూపపు గోళాకృతి స్లాబ్‌పై 4 అడుగుల 8.75 అంగుళాల ఎత్తు, 2 అడుగుల 10 అంగుళాల వెడల్పు కలిగిన పల్నాడ్‌మార్బుల్‌పై చెక్కిన శిల్పాలకు నకలుగా 1819 సెప్టెంబర్ 13వ తేదీన మెకంజీ టీం డ్రాయింగులను రూపొందించింది. జె.ముస్తి ప్రారంభించగా అబ్దుల్లా పూర్తి చేసిన డ్రాయింగ్, అమరావతి శిల్పం ఫొటోలోని ఒక భాగం బుద్ధుని మానవాతీత ప్రమాణాలకు ఉదాహరణలు. ఈ తరహా మరో రెండు డ్రాయింగ్‌లు బ్రిటిష్ లైబ్రరీలో ఉన్నాయి. ఇందుకు సంబంధించిన శిల్పాలు బ్రిటిష్ మ్యూజియంలో లేవు. ఎక్కడున్నదీ 'మానవాతీతునికే' తెలియాలి!

అమరావతి స్తూపంలో సామాజిక చిత్రాలు! తదుపరి వ్యాసాల్లో...

– పున్నా కృష్ణమూర్తి
7680950863

భూమి



పులగుర్త సాయి మల్లిక

కథ అంటే కొన్ని కల్పితమైన పాత్రల, సంఘటనల కూర్పు అయితే, ఇది కథ కాదు. అంతరాల సమాజంలో హెచ్చుతగ్గులనే కరుడుగట్టిన విలువలు బాల్యాన్ని ఎలా చిదిమేస్తుందో చెప్పే సంఘటన. అదే చితికి పోతున్న బాల్యాన్ని పొదువుకోవడానికి చిట్టి పొట్టి చేతులు కూడా చాలని నిరూపించే ఉదంతం. కులాలుగా, కుటుంబాలుగా... స్వార్థం కేంద్రంగా కుచించుకు పోతున్న మన ఇరుకు ఇళ్లలోంచి బైట లోగిళ్లలోకి లోకంలోకి చిన్నారుల్ని వేలు పట్టి నడిపించే ఆదర్శం. ఇంటర్మీడియెట్ చదువుతూ, ఇంకా పసితనం వీడని ఓ పదారేళ్ల చిన్నారి- పులగుర్త సాయి మల్లిక- పంచుతున్న ఆలోచన, అందిస్తున్న అనుభవం!

ఒక్కోసారి నాకు అనిపిస్తూంటుంది, అందరూ మంచి చెయ్యాలి, పేదవారికి సహాయం చెయ్యాలి, దానాలు చెయ్యాలి, వీటి వల్ల పుణ్యం వస్తుంది అని కొందరు అన్నప్పుడు, ఇవన్నీ నిజమేనా ? వీటిని నమ్మాలావద్దా? పుణ్యం కోసం ఇవన్నీ చెయ్యాలా? లేదా మన జీవితం మనదంటూ గుంపుతో సాగిపోవాలా అని నా మనసులో ఎన్నో ప్రశ్నలు తన్నుకువచ్చేవి.

కొద్ది రోజులుగా మాఇంటి ఎదురుగా ఓ ఇంటి కనస్ట్రక్షన్ జరుగుతోంది. దానిలో ఎంతోమంది పనిచేస్తున్నారు . వారిలో ఓ కుటుంబానికి చెందిన అక్కా తమ్ముడి గురించే ఇప్పుడు చెప్తాను.

నా ఒక స్నేహితురాలి పుట్టిన రోజుకి మూడు చాక్లెట్లు కొన్నాను. వాటిలో ఒకటి తనకి ఇవ్వడం మరిచిపోయాను. ఎలాగూ మిగిలిపోయింది కదా అని ఓ పనివాళ్ల పిల్లను ఇలా రమ్మని పిలిచి ఆ చాక్లెట్టుని ఇచ్చాను. అప్పుడు ఆ చిన్న ఐదేళ్ల పిల్ల చేసిన పని నా గుండెను కరిగించి, కళ్ళల్లో నీళ్ళు తెప్పించింది. చిన్నపిల్లలకు చాక్లెట్లన్నా, మిఠాయిలన్నా, ఎంత ఇష్టమో మన అందరికీ తెలిసిందే. కానీ ఆ చిన్న పాప తన ఇష్టాన్ని ఇంటి దాకా చంపుకుని, ఇంకో చిన్న పిల్లాడిని పిలిచి "నానీ ఇదిగో దీన్ని తిను "అంటూ దానిలో ఓ ముక్కను ఆ పిల్లాడికి ఇచ్చి, అప్పుడు మిగిలింది తాను తింది. అప్పటి నుండి నేను వారికి ఏదైనా కొంటే దానిని రెండు ముక్కలు చెయ్యటమో, లేదా రెండు కొనటమో చేసేదాన్ని. ప్రతి రోజు వాళ్ళకి ఏదో ఒకటి కొనివ్వడం నాకు అలవాటైపోయింది. ఆ క్షణం నుండి ఆ ఇద్దరు పిల్లలు నా జీవితంలో ఓ భాగం అయిపోయారు.

నేను కాలేజి నుండి ఇంటికి వచ్చానో లేదో ఆ ఇద్దరు పిల్లలూ "ఏయ్ అక్క వచ్చింది" "నాని అక్కొచ్చిందిరా " అంటూ హడావిడిగా నా దగ్గరకి పరిగెత్తుకు వచ్చి ఏమి తెచ్చానా అని ఆశగా చూసారే తప్ప , ఎప్పుడూ ఏమి తెచ్చానని అడగనేలేదు. వారి ఓర్పు చూసి నాకు ముచ్చటేసేది ఎప్పటికప్పుడే. నేను ఏవైనా కారంగా కరకరలాడేవి తెస్తే, ఆ పిల్ల వాటిని "కుర్కుర్లు" అనేది. తన తమ్ముడికి కుర్కుర్లు అని అనడం రాక, ఎంతో ముద్దుగా "తూతులు" అనేసే వాడు. అలా రోజూ వాళ్ళకి ఒకసారి తీపివి, మరోసారి కారపువి ఇచ్చేదాన్ని.

రోజూ ఇంటికి రాగానే సైకిల్ వేసుకుని గబ గబా షాపుకి వెళ్లేదాన్ని. వాళ్ళిద్దరికీ చెరొకటి కొని వాటిని వేరే వేరే సంచుల్లో వేసి కట్టేద్దాన్ని. నేను షాపు నుండి ఇంటికి వచ్చానోలేదో ఆ ఇద్దరు పిల్లలూ అక్కొచ్చిందిరోయ్ "అంటూ నేను ఇంటికి చేరుకోక ముందే సైకిల్ లోపల పెట్టడానికి తలుపులు తీసేసివుంచేవారు. సైకిల్ బెల్లు మోగగానే నేను వచ్చాననీ, ఏదోతెచ్చానని, వాళ్లకి ఇట్టే అర్థమైపోయేది.నేను తెచ్చినవి ఇవ్వగానే ఆ చిన్న పాప తన తమ్ముడికి ముందు సంచిని చింపి ఇచ్చి తన తమ్ముడు తినడం మొదలు పెట్టాకే తనూ తినేది.

ఒక రోజు అమ్మ ఇల్లు సర్దినప్పుడు, నాచిన్నప్పటి బొమ్మలన్నీ బయటకు తీసింది. వాటిలో అవసరంలేని బొమ్మలు తీసేసి మిగతావి అటకపైన పెట్టేసింది. అవన్నీటిని ఆ పిల్లలకు ఇద్దామనుకున్నాను. ఏదో ఓ చిన్న బొమ్మ ముందుగా తీసి వాళ్ళని ఇలా రమ్మని పిలిచి ఆ బొమ్మను ఇచ్చాను. నాకు అవసరమేలేని ఓ చిన్న బొమ్మ వారి మొహంలో ఎంతో సంతోషాన్ని తెస్తుందని అప్పటిదాకా అనుకోలేదు. ఆ సంతోషం వారి మొహంలో రోజూ చూడాలనుకున్నాను. అందుకని రోజుకు ఓ బొమ్మని ఇచ్చేదాన్ని.

అలా ఒక రోజు ఇద్దరి పిల్లలకూ చెరొక ఖాళీ పుస్తకం, పెన్ను ఇచ్చాను. ఆ చిన్న పిల్లవాడు అందరి పిల్లల్లాగానే, రెండు నిమిషాలు ఇష్టంగా రాసుకొని, తరువాత ఓ మూలన పారేసాడు. కానీ ఆ పిల్ల మాత్రం, ఎంతోసేపటికి గానీ ఆ పుస్తకాన్ని వదల్లేదు. ఎంతో ఇష్టంగా, శ్రద్ధగా రాసుకోనేది "అక్కా ఇప్పుడు రానా రాస్కునేకి ? మీ ఇంటికి వచ్చి రాస్కోనా? రేపు రావాల్నా? "అని జాలిగా అడిగేది. నేను తనకి అక్షరాలు నేర్చుకోవడంలో నేను సాయం చేసాను. ఓ రెండు గంటలకి పైగా చదువుకుందొక

రోజు. తర్వాత నాదగ్గరకి వచ్చి 'అక్కా ఇంకొద్దిసేపు రాస్కోనా' అని అడిగింది . నేను తనకు చదువు మీద అంత చిన్న వయసులోనే వున్న ఇష్టాన్నిచూసి ఆశ్చర్యపోయాను. తనను "నువ్వెప్పుడైనా బడికి వెళ్ళావా? ఏమైనా చదువుకున్నావా ? నువ్వెక్కడుండేదానివి?" అంటూ ఎన్నో ప్రశ్నలడిగాను. వాటికి సమాధానంగా తను ఇలా చెప్పింది. వాళ్ళు ఏదో పల్లెటూరులో ఉండేవారట. తనకు ఒక అక్క కూడా ఉందట. తనను హాస్టల్లో వేసారట. వాళ్ళ తమ్ముడు పిల్లల బడికి, తాను పెద్ద బడికీ, వెళ్లేవారట. ఏదో పని కోసం ఈ ఊరు వచ్చారని, కొద్ది రోజులిక్కడే ఉంటారని చెప్పింది. నేను "మరి ఇప్పుడు నువ్వు బడికి వెళ్ళవా ? "అని అడగగా తను ఇలా అంది. "నేనూ బడికి పోతే మాయమ్మ రోజూ పనికి పొతే. మ తమ్మున్ని చూడ్నీకి ఎవ్వరూ ఉండరని నన్ను బడికి పంపుతలే. "ఆ మాటలు విన్న నాకు ఎంతో బాధేసింది. చదువుకొనే వయసులో ఆ చిన్నపిల్లని తన తమ్ముని్న చూస్కోడానికి ఇంట్లో ఉంచేసారు. నేను ఆ పిల్లని "నువ్వు పెద్దయ్యాక ఏం చేస్తావు ? "అని అడిగాను .దానికి ఆ పిల్ల "నేనా ...నేనూ, పెద్దగైనాక ఊడుస్తా!" అని అంది. వాళ్ళ తల్లిదండ్రులనైతే నేను ఎలాగూ మార్చలేను కాబట్టి, నేను తనను ఇక్కడున్నన్ని రోజులూ చదివించాలనుకున్నాను

అప్పటినుండి ఆ పాపకు రోజుకు రెండుమూడు అక్షరాలు నేర్పేదాన్ని. తన ముద్దు ముద్దు పాదాల గజ్జలతో మా ఇంటికి వచ్చి, నాతోపాటూ రోజూ చదువుకొనేది. ఇక ఆపిల్ల వాళ్ళ తమ్ముడైతే తన అక్కతో తప్ప ఇంక ఎవ్వరితోనూ ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. సంతోషం లేదా బాధ వచ్చినప్పుడు మాత్రం గబగబా మాట్లాడేస్తాడు. మరి తనికి చపాతీలు బాగా ఇష్టమేమో. ఒకనాడు తను తన చిన్ని చేతులతో ఓ పెద్ద చెపాతి పట్టుకొనివచ్చి నాతో "మా యమ్మ సపాతి చేత్తోంది '' అని, అర్థమయ్యీ అర్థమవ్వనట్టుగా అనేసి గబగబా ఇంటికి వెళ్ళిపోయాడు. ఇంకోరోజు నేను ఆ ఇద్దరికి ఏదో తేవడానికి వెళ్తున్నానని అర్థమై, ఆ పిల్లవాడికి తెలియని సంతోషం వచ్చేసింది. అప్పుడు తను "చందమామ వేకివేంది" అని గట్టిగా అరవడం మొదలు పెట్టాడు. ఓ రెండు నిమిషాలు ఆలోచిస్తేకానీ నాకు అర్థమవ్వలేదు, తను "చందమామ పైకి పోయింది" అంటున్నాడని. అలా మరోసారి నా వద్దకు వచ్చి నాతో బాధగా "గాలిపటం చింజివేంది "అంటూ తన చిరిగిపోయిన గాలిపటం చూపించాడు. ముద్దుముద్దు మాటలతో తను నాకు ఎంతగానో ముద్దొచ్చేసేవాడు.

వాళ్లకు ఒక రోజు ఆడుకోడానికి ఏమీ దొరకలేదేమో రాళ్ళతో, కర్రపుల్లలతో ఆడుకుంటున్నారు. అది చూసి నా మనసుకు ఎంతో బాధగా అనిపించింది. నేను వాళ్ళకు బార్బీ బొమ్మలు, కారు బొమ్మలూ, వంట సామాన్లు, అలా ఎన్నో రకరకాల బొమ్మలు ఇచ్చాను. కొన్ని రోజుల తర్వాత నేను బయటకి వచ్చి చూసేసరికి వాళ్ళు మళ్ళీ రాళ్ళూరప్పలతోనే ఆడుకుంటున్నారు. అన్ని బొమ్మలిచ్చినా వాళ్ళకు ఆడుకోవడం రాదని అనుకున్నాను. కాని తర్వాత నాకు అర్థమైందేమింటంటే, నిజానికి ఆడుకోవడం ఆ ఇద్దరి పిల్లలకే బాగా వచ్చు. వారు ఇంట్లోనే కూర్చోకుండా, బయట వాతావరణంలో చిందుతూ, తుళ్ళుతూ ఆడుకుంటున్నారు. వారిని చూస్తే నాకు నా చిన్నప్పటి రోజులు గుర్తుకొచ్చాయి.

నేను ఒక రోజు బయటకు వెళ్ళేసరికి ఆ చిన్నపిల్ల ఒక బ్యాగ్గు పట్టుకుని నా దగ్గరకి వచ్చింది. నేను అందులో



ఏమున్నాయని అడుగగా, తను నేనిచ్చిన బొమ్మలన్నీ, ఒక్కొక్కటీ బయటకు తీసి చూపించింది. తను ఎంతో శ్రద్ధగా అన్ని బొమ్మలను జాగ్రత్తగా దాచుకుంది.

తను ఎప్పుడూ చిరిగిపోయిన, మాసిపోయిన బట్టలతో ఉండేది. తను కూడా అందరిలాగే మంచి బట్టలు వేసుకుంటే బాగుండుననుకున్నాను.

మా ఇంటి పక్కనున్న ఓ చిన్న పాప బట్టలేమైనా ఉంటే ఇవ్వమని వాళ్ళనడిగాను . వాళ్ళ అమ్మ కొన్ని బట్టలిచ్చి, తన చిన్న కొడుకు బట్టలు కూడా ఉన్నాయని అవి కూడా ఇచ్చింది. అవి నేను ఆ చిన్న పిల్ల దగ్గరకు తీసుకెళ్ళాను. ఆ పిల్ల తన బట్టలు తీసుకుని నావైపు జాలిగా చూసి "మా తమ్ముడుకి గుడిక బట్టలు తేలేదా? '' అని అడిగింది. తన తమ్ముడు బట్టలు కూడా ఇచ్చాక సంతోషంగా ఇంటికి వెళ్ళిపోయింది.

మరుసటి రోజు ఆ చిన్నపిల్లను పిలిచి "నీకు కొత్త బట్టలు కావాలా అని అడిగాను. దానికి ఆ పిల్ల ఎంతో ఆశగా "ఆ కావాలి" అంది. "ఇంకేంకావాల" ని అడిగాను. దానికి ఆ పిల్ల "ఆ ... ఇంకా నాకు గాజులు కావాలి, గొలుసులు కావాలి, చేతులకి పెట్టుకునే కోను ... గోర్ల పైంటు కావాలి" అని అంది. అంతేనా అవి చాలా అంటుండగానే తను "అక్కా ! బొట్టు బిల్లలు గుడిక కావాలి" అంది. నేను తనకు అవన్నీ వచ్చే పండుగకి కొనిస్తానన్నాను.

ప్రేమ అనే మాటకు అర్థం నాకు ఆ పిల్ల తన తమ్ముడి మీద చూపిన భావనని చూస్తే అర్థం అయ్యింది. ఒకసారి అన్నం తింటుండగా నేను తనను చూసాను. ఆ పాప తాను తిన్నంతసేపూ తమ్ముడిని "నాని ఓ ముద్ద బువ్వ తిందురా అంటూ పిలుస్తూనే వుంది.

నేను వాళ్ళకు రోజూ ఏదో ఒకటి కొనివ్వడం అందరికీ అంతగా నచ్చేది కాదు. ఈ అమ్మాయి అస్తమానూ వాళ్ళతో మాట్లాడి, ఏదో ఒకటి ఎందుకు కొనిస్తుంటుంది అన్నట్టుగా చూసేవారు. ఆ పిల్లలిద్దరినీ అందరూ విసుక్కునేవారు. నాకు ఎంతో బాధగా వుండేది.

పండుగకి నేను వేరే ఊరు వెళ్ళాల్సి వచ్చినప్పుడు, నా జీవితంలో మొదటిసారి నేను ఊరు వెళ్ళడానికి ఆలోచించాల్సివచ్చింది. ఆ పిల్లల్ని విడిచి వెళ్ళాలనిపించలేదు. ఓ వారం లేదా పది రోజులేగా, ఇట్టే గడిచిపోతాయిలే అంటూ నన్ను నేను సమర్థించుకొని ఎలాగోలా ఊరికి బయలుదేరాను. అక్కడ వాళ్ళ గురించి ఆలోచించని రోజు లేదు. ప్రతి రోజూ వాళ్ళ ముద్దు ముద్దు మాటలు, అమాయకపు మొహాలు నన్ను తిరిగి రమ్మని పిలుస్తున్నట్టుగా అనిపించేది.

నేను అనుకున్నట్టుగానే పది రోజులు ఇట్టే గడిచిపోయాయి. ఓ ఐదు గంటల ప్రయాణం చెయ్యాలి తిరిగి వెళ్ళాడానికి. ఆ ఐదు గంటలు ఎప్పుడు పూ-ర్తవుతాయా అని నేను ఎంతో ఎదురు చూసాను. అలా ఐదు గంటలు గడిచాయి. నేను వాళ్లని కలిసే సమయం దగ్గరపడింది. ఆటోలో ఇంటికి చేరుకున్నానోలేదో, వెంటనే సైకిలు తీసుకుని షాపుకి వెళ్ళి, ఈ సారి వాళ్ళ కోసం ఎక్కువ కుర్కుర్లే కొన్నాను. ఎన్నో క్షణాలు మిగల్లేదు వాళ్ళ మొహంలో తిరిగి సంతోషం చూడడానికి. అవి కొన్నానో లేదో ఇంటివైపు హడావిడిగా వెళ్ళాను.

కానీ ఆ రోజు ఎప్పుడూ ఉండే సందడి నాకు వినిపించలేదు. సైకిలు బెల్లు గట్టిగా మోగించాను, వాళ్ళు నిద్రపోయినా లేచి వస్తారని. కాని వాళ్ళకి మెలుకువ రాలేదేమో!! నేను ఇంటికి చేరుకోగానే నాకు ఒక విషయం అర్థం కాలేదు. నాకెందుకో ఇదివరకటలా ఏదో కనిపించలేదు. ముద్దు ముద్దు మాటలు వినిపించలేదు. అరుపులూ, కేకలూ, తుళ్ళింతలు వినిపించలేదు. ఎప్పుడూ ఘల్లు ఘల్లు మని తిరిగే చిన్ని చిన్ని పాదాలు వినిపించలేదూ, కనిపించ లేదూ. ఏమైందో అర్థంకాక, వీధిలో వాళ్ళని విషయం ఏమిటని అడిగాను. వాళ్ళు నాతో ఇలా అన్నారు "రోడ్డుకి అడ్డంగా గుడిసె వేసుకుని ఉంటున్నారనీ, చుట్టు పక్కలవారికి ఇబ్బందిగా ఉందనీ, ఓ పని వాళ్ళని ఈ వీధి నుండీ వెళ్ళిపోమన్నారు. ఐదు రోజుల క్రితమే వాళ్ళు ఈ వూరు వదిలి వెళ్ళిపోయారు "ఇది వినగానే నా మనసు చివుక్కుమంది. నేనంతగానో ప్రేమించే ఓ ఇద్దరి పిల్లల్ని నేను ఎప్పుడూ చూడలేకపోతానా – అనుకుని, వాళ్ళు వెళ్ళిపోయారంటే నమ్మశక్యంకాలేదు. ఇదంతా ఓ పీడకలైతే బాగుండుననిపించింది. కానీ నమ్మాల్సిందే.. ఇది నిజమే!! ఆ పిల్లలు నాకు ఇంకెప్పుడూ కనపడరు !!! వారి కోసం ఎంతో ఇష్టంగా తెచ్చినవి వారికి ఎలాగైనా ఇవ్వాలనిపించింది. కానీ వాళ్ళు లేరు కదా అనుకుని ఇంటికి బాధగా వచ్చేసాను. ఇంతలో అరుపులేవో వినిపించాయి. ఏదో మూలన వాళ్ళు వస్తారని ఉన్న నా ఆశ రేగి, బైటకు పరిగెత్తుకు వెళ్ళాను. కానీ వాళ్ళు ఎవరో వేరే పిల్లలు. ఆ తినేవి ఆ పిల్లలకు ఇచ్చేసాను. నేను ఎంతగానో ఇష్టపడే నా సొంత చెల్లి, తమ్ముడిగా అనుకున్న వాళ్ళు ఇకలేరు అనే బాధ వేరే ఏ బాధ ముందుకూడా ఆనదనిపించింది.

అసలు విషయానికి వస్తే, ఈ వీధిలో వాళ్ళు, ఆ ఇద్దరి పిల్లలను నేను చూసిన కళ్ళతో చూడలేదు. ఆ పిల్లల్ని అందరూ పనివాళ్లగానే చూసారే తప్ప, ఓ ఇద్దరు అమాయకపు చిన్న పిల్లలుగా చూడనేలేదు. వారి మురికి బట్టలు, పల్లెటూరి భాషను చూసి అందరూ అసహ్యించుకునేవారు. వారి అందమైన కళ్ళు, చిన్నిచేతులూ, ముద్దుముద్దు వచ్చీరాని మాటల్ని చూడటానికి ఎవ్వరికీ సమయం దొరకలేదు. వారి ఎన్నో తీపి గుర్తులు తప్ప, నా దగ్గర ఏమీ మిగల్లేదు. మా ఇంటి దగ్గర ఏ కన్‌స్ట్రక్షన్ జరిగినా, ఆ పిల్లల కోసం ఎదురు చూడడం మానేసి, ఎక్కడైనా పిల్లలు కనిపిస్తే, వారి మొహంలో సంతోషం కోసం వారికి ఏదోఒకటి కొనివ్వడం మొదలపెట్టాను. ఈ రకంగా నేను నాకు తెలియకుండానే, ఇతరులను సంతోషపెడుతూ మంచే చేస్తున్నానని నాకు అనిపించింది.

ఆ పిల్లలు ఎక్కడున్నా సంతోషంగా ఉంటారని నాకు తెలుసు, ఎందుకంటే వారికి సుఖం అంటే ఏమిటో తెలీదు కనుక వారు ఎలాంటి పరిస్థితులనైనా సంతోషంగా ఎదిరించగలరు.

వారు నాకు ఎప్పుడు గుర్తుకువచ్చినా, నా మొహంలో ఓ చిరునవ్వు మిగిలేది. ఇంతకీ ఆ పిల్ల పేరు చెప్పనేలేదు. భూమాత అంత సహనం ఉన్న ఆ పిల్ల పేరు భూమి. పూర్తిపేరు భూమిక.

– పులగుర్త సాయి మల్లిక



బుచ్చిబాబు

రససిద్ధుని శతజయంతి!

జూన్ 14, 2016తో బుచ్చిబాబు గారి శతజయంతి వేడుకలు ముగుస్తాయి. 1916- అదే జూన్ 14న పశ్చిమ గోదావరి జిల్లాలో పుట్టిన బుచ్చిబాబు గారు భౌతికంగా దూరమయ్యి కూడా సుమారు 50 ఏళ్లు (సెప్టెంబర్ 20, 1967). వారి శతజయంతి సందర్భంగా ఇక్కడ పచురిస్తున్న 'ఆ ఉ ఓ లు 'లో ఒక ప్రధాన పాత్ర గురించి కథకుడు ఇలా అంటాడు:

"అతనికి ఆస్తిపాస్తులక్కర్లేదు. సాహిత్యవ్యాసంగం, కళాజీవితం కావాలి. సౌందర్యం కోసం సౌకర్యం త్యాగం చేసిన వ్యక్తిత్వం, నిజాయితీగల ఆదర్శజీవి. అట్లాంటివారు సంఘంలో ఏ ఒకరిద్దరో వుంటారు. ఆ సమాజం నాగరికత, సంస్కృతులు వారిమీద ఆధారపడతాయి"

- ఇది అక్షరాలా కళాతపస్వి బుచ్చిబాబు గారికి అన్వయిస్తుంది. తెలుగు కథకి సౌందర్యాన్ని అబ్బి, ఖండకావ్య గౌరవం కల్పించే క్రమంలో సౌకర్యాన్నే కాదు, తనని తానే సమర్పించుకున్న అమృతజీవి బుచ్చిబాబు. కవి, కథకుడు, చిత్రకారుడు, నాటకకర్త, చింతనాశీలి... వంటి అనేకానేకముఖాలుగా విప్పారిన ఆయన సుకుమారమైన సృజనశీలతకి కుదుళ్లు మాత్రం బహు బలమైనవి- ప్రపంచ సాహిత్యం, ప్రాచీన వాఙ్మయం, నవీన శాస్త్ర విజ్ఞానం, తత్వశాస్త్రం, చరిత్ర...... ఇంకా ఎన్నో. ఈ జ్ఞానం, పాండిత్యం, శోధన , చివరికి ఆయన సృజన కూడా తనని తాను తెలుసుకోవడానికి, తనని మరింత అర్థం చేసుకోవడానికే. ఆ స్వచ్ఛమైన అన్వేషణే ఆయన్ని ఋషితుల్యుణ్ణి చేసింది. నూరేళ్ల క్రితం జన్మించి, 50 ఏళ్ల జీవితంలో సుమారు పాతిక- ముప్పై ఏళ్ళు అక్షరమై, ఆలోచనై, గుప్పెడు రంగులై... పరిమళించి, వికసించి, ప్రాయోపవేశం చేసిన బుచ్చిబాబు అనే రసజీవి మీద సమాజం నాగరికత, సంస్కృతులు వారిమీద ఆధారపడతాయి అనడంలో సందేహమేముంది?

తెలుగు జాతి ఆధునిక సాహితీ సాంస్కృతిక మూలధనం వంటి ఆ మహానుభావుడ్ని వారి కథ, వారి పెయింటింగ్స్ ద్వారానే స్మరించడం మా బాధ్యత, భాగ్యం!

- ఎడిటర్

ఆ ఉ ఓ లు

ఈ వృత్తాంతం ఏడెనిమిదేండ్ల క్రితం నాటిది. ఇన్నాళ్ళూ ఊరుకుని, ఇదంతా ఇప్పుడెందుకు వ్రాయాలనిపించిందో నిజానికి నాకే తెలియదు. వయస్సు పెరిగిన కొద్దీ, మనస్సు వెనకటి మనుషులమీదకీ, స్థలాలమీదకీ పోతూండడంవల్లనా? సంభవించేప్పుడు, అనుభవానికి స్వరూపం ఉండదు. అప్పట్లో అందలి ప్రయోజనం మనస్సులో నాటుకోకపోవచ్చు. కాని కాలం జరిగాక అదే ఒక జ్ఞాపకంగా అవతరించి, ప్రయోజనాల పరిశీలనకి పురిగొల్పొచ్చు; అసలీ వృత్తాంతంలో ఏదన్నా ప్రయోజనం ఉందా? లేక వూరికే కాలక్షేపానికి జ్ఞాపకం చేసుకొని, మానసికంగా ఊహలో విర్రవీగుదామనా యీ రచన? 'నిన్ను నువ్వు తెలుసుకో' అని ప్రపంచ తత్వాలు బోధిస్తున్నాయి. 'నువ్వు ఫలానా' అని ఆధునిక విజ్ఞాన శాస్త్రంగాని, మానసిక శాస్త్రంగాని యీ నాటి వరకు స్పష్టంగా తేల్చలేకపోయినప్పుడు నేనెందుకీ వృత్తాంతం వ్రాయదలిచానో కారణాలు తేల్చలేకపోతున్నానంటే, పాఠకుడు క్షమించలేకపోయినా, నన్ను నేను క్షమించుకోగలను.

ఏడెనిమిదేండ్లక్రితం, ఆ ఊళ్లో దూరపుచుట్టం తాలూకువారి పెండ్లి.

ముఖ్యంగా వెళ్లవలసిన పెండ్లి కాదు, ఆ వూరిప్పుడెలా వుందో చూడాలన్నది ఒక కారణం నే వెళ్ళడానికి. ఆ వూరిని బాగా ఎరుగుదును. నా చిన్నప్పుడు మా నాన్నగారు అక్కడ కొంతకాలం పనిచేశారు. నా బాల్యం అక్కడ గడిచింది. ఆ కాలవగట్టు చెరువులో తామరాకులు, పొలాల్లో గడ్డివాములు, స్కూలు తనిఖీ జరుగుతున్న సందర్భంలో కాల్చిన బాణాసంచా ఫలితంగా తగులబడి మా పిల్లలందరికీ మహదానందాన్ని సమకూర్చిన పాకల స్కూలు, గుడారం సినిమా, నటీమణుల బృందం వరుసగా నెలరోజులు ఆడిన నాటకాలు, వంతెన దిగువున సోడాకొట్టు, 'చెడుగుడి' ఆడిన కరణంగారింటి ప్రక్కన బందిలదిబ్బ-ఇవ్వన్నీ మళ్ళా చూడాలనిపించింది.

ఈ మారు నే వెళ్ళినప్పుడు ఆ వూరు మారిపోయింది. కొత్త స్కూలు భవనం లేచింది. సోడా దుకాణం ఐస్ పార్లరైంది. కరణంగారింటికి పక్క బందిలదొడ్డిలో కమ్యూనిటీ హాలు అవతరించింది. చెరువు గట్టున పార్కు, రేడియో సెట్టూ, ప్రక్కన భజనమందిరం, కాలువగట్టున రైస్ మిల్లు, ఆయిల్ మిల్లు, పుల్లలడితీ, లారీల ఖార్కానా, కొత్త సినిమా హాలు, ఎలక్ట్రిక్ దీపాలు, వీటితో బాగా మారిపోయి, నగ్నంగావున్న ఆ వూరు దుస్తులు ధరించుకున్నట్లుగా ఉంది- సగం కుట్టిన దుస్తులు.

పెండ్లి హడావిడి అయ్యాక, సాయంత్రం అలా షికారుకి బైలుదేరినప్పుడు, ఆ వూళ్ళో మరొక విశేషం గమనించాను- పేవ్‌మెంటుమీద పాత పుస్తకాల అమ్మకం. ఈ పాత పుస్తకాల దుకాణాలు నాగరికత వేసే నిచ్చెనలో చివరిమెట్టు. ప్రభుత్వ కార్యాలయాలు, దవాళీ బంట్రోతులు, పిండిమరలు, లారీలు, సినిమాహాలు, కాఫీహోటలు, ఫ్యాన్సీ సామానుకొట్టు, కర్మాగారాలు-ఇవన్నీ బస్తీలనుండి దిగుమతి అయిన పారిశ్రామిక నాగరికతా చిహ్నాలైనా పాతపుస్తకాల షాపుతోగాని, ఆ నాగరికతకి హృదయం సమకూరదు. అదెంత కుళ్ళిన మాసిన, చిరిగిన హృదయం అయినాసరే. బొంబాయి, కలకతా, లండన్, న్యూయార్క్, పారిస్ నగరాల ఆయువు పట్టుట పాత పుస్తకాల షాపులు. సాహితీ సమాజాల బహుకృతుల నందుకున్న ఉత్తమ గ్రంథాలన్నీ వీటిల్లోకి చేరుకుంటాయట. పదిపుటల గీతికా సంపుటిని లక్ష కాపీలు ప్రచురించి అవి అమ్ముడవక ఆరో అంతస్థుమీద నుంచి దూకి ఆత్మహత్యకి తలపడిన ప్రచురణకర్తకీ, యీ షాపులు శరణ్యం ఇస్తాయి. సాహిత్య రంగంలో ప్రతిష్ట, పలుకుబడి, స్థానం నిర్ణయించడానికి, పాతపుస్తకాల దుకాణం సూదంటురాళ్ళు. పేవ్‌మెంట్ మీది దుకాణం దగ్గరకు ఒక గ్రంథం చేరిదంటే, ఆ గ్రంథం రచయిత సాహిత్యజీవనం పరిసమాప్తమైందని భావించవచ్చునట. చిత్రం! పేవ్‌మెంట్ షాపుల్లోకి ఒక పుస్తకం వచ్చిందంటే, దాన్ని వ్రాసినాయన పరపతి హెచ్చినట్టు కూడా భావించవచ్చునట. ఈ తికమకలు తఫిసీళ్లు నాకర్థంకావు. ఈ సెకండ్ హాండ్ పుస్తకాలు ఎవరు, ఎందుకు, ఎట్లా అమ్ముతారో నాకు తెలియదు. ఎవరు, ఎందుకు, ఎట్లా కొని వ్యాపారం సాగించి అంతర్జాతీయ పుస్తక వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తులుగా చలమణీ అవుతారో నాకు తెలియదు. కాని,

మేధావులు, ప్రముఖ వ్యక్తులు ఏ పనిమీద ఏ పెద్దపట్నం సందర్శించినా వచ్చేముందు సెకండ్ హాండ్ పుస్తకాల షాపు దర్శించకుండా మాత్రం రారుట. కొత్త పుస్తకాల షాపులు ఎన్నో వుండగా పాతషాపుల కెందుకు వెళ్ళాల్సి వస్తుందో, పుస్తక ప్రియులు చెప్పగా విన్నాను. ఇతరత్రా దొరకనివీ, అపూర్వమైనవీ ఎన్నాళ్ళనుంచో వున్ను కావాలనుకుంటున్నవీ అప్రయత్నంగా యీ షాపుల్లో దొరుకుతాయేమో చూద్దామనే యీ పెద్దలందరూ వాట్లమీదికి ఎగబడ్డం అట.


ఆ ఊళ్ళో రోడ్డుప్రక్కన చాపమీద పరిచిన పాత పుస్తకాల వ్యాపారసంస్థను చూసి ఆశ్చర్యపడ్డాను. ఆ ఊళ్ళో పుస్తకాలమాట అటుంచి, ప్రతికే కొని చదివేవారు లేరనుకున్నాను గదా, యింక ఈ పాత పుస్తకాలను కొనేటందుకెవరుంటారు? స్కూలు, కాలేజీ విద్యార్థులు, 'టెక్స్ట్ బుక్కులు' ఎలానూ కొత్తవి పై నుంచి తెప్పించుకుంటారుగా? ఈ ఊళ్ళో ఈ పేవ్‌మెంటు మీద పాత పుస్తకాల ప్రదర్శన ఆవశ్యకత ఏమిటి అని ప్రశ్నించుకుంటూ అక్కడికి చేరాను.

పుస్తకాలు ఈతాకుల చాపమీద పరిచివున్నాయి. మధ్యన ఒక గల్లా పెట్టెలాంటిది వుంది. గజం దూరంలో ఎలక్ట్రిక్ దీప స్తంభం, మడిచేసిన ఒక గొడుగు మిగతావి పాత పుస్తకాలు. అవన్నీ నిజంగా పాతపుస్తకాలే. పాతవే కాదు, ప్రాచీనమైనవి కూడా. అన్నీ తెనుగు గ్రంథాలే. కొన్నింటికి అట్టలే లేవు, పమిటకొంగులేని చీరలా, కొన్నింటికి మధ్యకుట్టిన కంతలు తప్ప దారం లేదు. కొన్ని తుదిమొదళ్ళు లేని, పుస్తక కళేబరాలు, కొన్నింటి పుటలు, కదిపితే పొడుంగా విడిబోతున్నాయి. కొన్నింటిలో అచ్చు కనిపించడం లేదు. మరికొన్ని లెదర్ బైండింగ్ లో వున్నా–యమధర్మరాజు చర్మంలా–వాటి లోపల పుటల్లో సాలీళ్ళు, బొద్దింకలు, నెమలీకలు, ఈగలు, దోమలు వీటి కళేబరాలు, పురావస్తు పరిశోధకుడికి పిచ్చెత్తించేవిగా వున్నాయి. ఎండకి ఎండి, వానకి తడిసి, కొనవూపిరితో పడి వున్నాయి చాలా పుస్తకాలు. అక్కడవున్న కొన్ని పుస్తకాల పేర్లు 'ముకుంద విలాసం', కస్తూరి రంగకవి 'సాంబ నిఘంటువు', బహుజనపల్లి సీతారామాచార్యులుగారి 'ఉత్తమ చరిత్ర', ఆ పెద్ద పుస్తకం క్రింద కన్ను మీటుతున్నది దాసు శ్రీరామ పండితులవారి 'తెలుగునాడు' అన్న కావ్యం. పుటలు తిప్పి చూశాను. బ్రాహ్మణ శాఖలు మాట్లాడే వ్యవహారికాన్ని అనుకరిస్తూ 'అష్షే' 'శూస్సివషే' 'బలే చౌడషే.. కాదషే' లాంటి ఉదాహరణలున్నట్లు ఇప్పటికీ జ్ఞాపకమే.

ఆంగ్లకవి విలియమ్ కూపర్ రచించిన జాన్ గిల్పిన్ అను హాస్య కావ్యానికి 'దుర్మార్గ చరిత్రము' అన్న తెలుగు అనుసరణ నన్నాకర్షించిన మరో పుస్తకం. దొల్తాబారు హనుమాయమ్మగారి 'మన్వంతరము', గంగతపల్లె శంకరరావుగారి 'భారత సారము' అను గద్యము, గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు అబ్రహమ్ లింకన్ గూర్చి వ్రాసిన 'విస్మృత రాజకవి' అను గ్రంథం, 'వైశాఖ' పత్రికలు–బైండు చేసిన సంపుటాలు, అవటపల్లి నారాయణరావుగారి 'విశాలాంధ్రము', సీరము సుభద్రమ్మగారి నవల 'జాగిలం'... ఇంకా 'త్రిపురాంతక శతకం', 'కాశీమజిలీలు' మూడవభాగం. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ ఇలాంటివి అక్కడున్న పాతపుస్తకాలు. అవన్నీ యాభై అరవై ఏండ్లనాటి పుస్తకాలు. వాటిని గురించి నాకేమీ తెలియదు. వాటిల్లో దేన్నీ నా



బుచ్చిబాబు వర్ణచిత్రాలు



బుచ్చిబాబు వర్ణచిత్రాలు

జీవితంలో చదవను. కాని అవి ఉన్నాయని తెలుసుకుని, వాటి వెనకవున్న తెలుగు సాహితీ సంప్రదాయాన్ని తల్చుకుని ఆనాటి రచయితల్ని అభినందించకుండా ఉండలేను. ఎన్నో చెత్తపుస్తకాలు వస్తేనే గాని, ఒక మంచి పుస్తకం రాదంటారు. సమకాలిక గ్రంథాల విలువలు పరిశీలనకి అవి గీటురాయి. కాని వాటిని చెత్తపుస్తకాలు అనడానికి కూడా నాకు అర్హత లేదేమో. ఆ పుస్తకాలలో వస్తువుమీద, అవి వ్రాసిన వారిమీదా మనస్సు పోవనారంభించింది. ప్రస్తుతాన్నుండి, వెనకటిరోజులకు పారిపోవాలనిపించింది. నాకా ఊళ్ళో కర్మాగారాలు, విద్యుత్ దీపాలు, మరలు, లారీలు, సిమెంట్ కట్టడాలు నచ్చలేదు. బాల్యంలోనే ఎరుగున్న చెరువులో తామరాకులు, కాలవలో గేదెలని కడుగుతూ గేదెపై స్వారీచేస్తూ పాడుకుంటున్న పశువులకాపరీ, శ్రీరామనవమినాడు పందిట్లో హరికథలూ, మర్రిచెట్టుక్రింద పల్చటి చందమామ ఆకులమధ్య కనబడుతూ ఇలాయిబుడ్ల వెలుగులో ప్రాణాలుతోడే వూపుతో సాగే గొల్లుసుద్దులూ, చల్లటి పూరిపాకలు, తరవాణి కుండలూ, చెట్లనీడలో పొడుం పీలుస్తూ పెద్దల చదరంగపు ఎత్తులూ నాకవే ఇష్టం. ఆ జీవితం ఆ పుస్తకాల్లో ఉంది. పాత పత్రికల సంపుటాల్లో గోదావరి మీద వంతెన వేయడం, మొదటి రైలు వెళ్ళడం వార్త చూశాను. గతానికీ నాకు లంకె ఆనాటి పుస్తకాలు, పత్రికలు.

ఆ సాయంత్రం నా జేబులో డబ్బులేదు. తరువాత వచ్చి కొనాలనుకుని ఏయే పుస్తకాలు కొనాలో ఒక లిస్టు తయారు చేసుకుంటుండగా అలజడైంది. ఆయనొచ్చాడు. కొట్టాయన కాబోలు ధోవతి, చొక్కా, పైన తుండుగుడ్డ చామనఛాయ చదరంగా కనబడే నిండైన మొహం, పలకరిస్తున్నట్లు కనబడే కళ్ళు, దట్టమైన కనుబొమ్మలు, తాంబూలానికి డాగైన పళ్ళవరస, మధ్య పాపిడి క్రాపింగ్ మినహా, ఊహలో నిలిచిపోయే ప్రత్యేకత ఏమీలేదు. మధ్యపాపిడి ఇరుప్రక్కలా కాడలలా వ్రేళ్ళాడిన పొడుగాటి క్రాపింగ్. ఈ శతాబ్ద ప్రారంభంలో చిత్రకారుడు అలవరచుకున్న పద్ధతిని జ్ఞప్తికి తెస్తాయి. అందుకే అతనిరూపు నా ఊహలో నిలిచిపోయింది. వయస్సు నలభైలోపో నన్నుకున్నా.

"ఇది చూశారా?" అంటూ నా ముందుకి ఒక పుస్తకాన్ని తోశాడు. లేదన్నట్లు తల పంకించి, పుటలు తిరగెయ్యడం మొదలెట్టాను. ఒకదాని పేరు 'బాలవితంతు విలాపము' గ్రంథకర్త మంగిపూడి వేంకటశర్మ. దానిక్రింద ఆ గ్రంథకర్తదే 'నిరుద్ధ భారతం' అన్న మరో పుస్తకం కనిపించింది. గాంధీగారి హరిజన పత్రిక వ్యాసాల ధోరణిలో సాగిన రచన అది. ఉపోద్ఘాతంలో ఆయన్ని సమాజం వెలివేసిన ఉదంతం ఉంది. ఆయన గొప్ప సంస్కర్త. పుటలు ముందుకు తిప్పి ఒకదానిమీద వేలు మోపి 'చదవండి' అన్నాడు కొట్టాయన. అదొక పద్యం. నాకా పద్యం ఇప్పుడు జ్ఞాపకం లేదుకాని, "వస్తువులన్నీ పోతే పస్తుండవచ్చు కాని ప్రాణ సమానమైన పుస్తకం తడిసిపోతే ఎవడు సహించగలడు?" అన్న అర్థం సూచించే పద్యమది. ఈ పుస్తకం ఒకటి కొందామనుకున్నాను.

"చుస్తూ వుండండి" అని ఆయన లేచాడు 'మళ్ళా వస్తా' అని గొణుగుతూ. ఇంకా

పుస్తకాలు చూడ్డంలో నిమగ్నుణ్ణి అయ్యాను. 'కాశీమజిలీలు' కొనాలనిపించింది. చార్లెస్ లాంబో ఎవరో ఒకాయన క్రొత్త పుస్తకం బైటకొచ్చిందని వినగానే, వెళ్ళి పాతపుస్తకం చదువుకుంటానన్న సంగతి జ్ఞాపకం వచ్చింది. నా కప్పట్లో అలాగనిపించింది.

పుస్తకాల సంఖ్య పెరిగిపోతూంది. ఏది మంచిదో ఏది చదవనక్కర్లేదో ఎవరూ చెప్పరు. వీటిని అరికట్టడానికి పూనుకోవాలని 'నార్ ఉడ్' అనే ఆయన వ్యాసం వ్రాశాడు ఆంగ్లంలో. మనం కూడా అలాంటి ఉద్యమాన్ని లేవదీసి, గీతపై వ్యాఖ్యలు, సంస్కృత నాటకాల అనుసరణలు, నన్నయ రచనలో అరసున్న గూర్చిన విమర్శలు, ఇట్లాంటివి కొంత కాలం నిలిపివేసే మార్గాలు ఆలోచిస్తే బావుండుననుకొన్నాను. కాని ఈ విషయం బహిరంగంగా చెప్పే ధైర్యం లేదు నాకు. అలాంటి సూచనకు వెలేస్తారు. తంతారు, జైల్లో పెడతారు. మధ్య నాకెందుకు! తప్పకుండా కొనాలనుకున్న మరొక పుస్తకం బ్రౌన్ దొరగారు ఆంగ్లంలో వ్రాసిన వేమనశతకం. దానిధర ఎంత ఉంటుందో, అడగాలని అటూ ఇటూ చూశాను. ఎవ్వరూ కనబడలేదు. ఆ కొట్టాయన మధ్యలో ఇట్లా వెళ్ళిపోతే జనం చూడ్డానికొచ్చి పుస్తకాలని అపహరిస్తే ఏంగాను? ఆ పుస్తకాలని కొనకపోవడం సరిగాదా, అపహరించరని కూడా ఆయనకి తెలుసు కాబోలు!

బ్రౌన్ దొరగారి వేమన శతకం వైపుకి లాగుతోంది మనస్సు.

"ఇదెంతండీ" అన్నాను అప్రయత్నంగా.

"చివరలో వుంటుంది చూడండి" అన్న సమాధానం వినిపించింది. అది స్త్రీ కంఠం. పైకి చూశాను. ఒకామె పెట్టి ప్రక్కన కూర్చుని, సంచీలోంచి మరికొన్ని పుస్తకాలు పైకి తీసి చాపమీద అమరుస్తోంది. ఎక్కడ నుండి వచ్చిందో అస్తమిస్తూవున్న సూర్యుడి కిరణం ఆమె మొహాన్ని వెలిగించింది. తీక్షణానికి తట్టుకోలేక ఆమె కళ్ళు చిట్లిస్తోంది. అది చూసి నే నేమనుకుంటానో అని సిగ్గు ప్రకటిస్తూంది. సిగ్గంతా ఆమె అధరాలు బిగబట్టడంలో వుంది. విడినప్పుడు పళ్ళవరస తళ్ళుక్కుమంది. ఘోషాంలోకి బ్యాటరీ లైటేసి పెల్లగించిన వజ్రాలహారంలాగ. మనిషి ఎరుపుకాదు. వెడల్పుకి బదులు పొడుగ్గాసాగిన కళ్ళు, కిరణం తాకిడికి ముంగురుల నీడలుపడి, మరింత దట్టంగా కనిపించే తలకట్టు, తెలుపుమీద పచ్చపువ్వుల చీర కొంగు గాలికి తొలిగిన వక్షంపైన నా తల నీడ పడింది. ఆమె వయస్సు పాతిక-ముప్పై లోపు అనుకున్నాను. కాస్త కంగారుపడ్డాను. తలదించేసి పుస్తకాలు చూస్తున్నాగాని, అక్షరాలు సరిగ్గా కనబడ్డం లేదు. మనస్సెలాగో అయిపోయింది. ఆమెకేసి మళ్ళా చూడాలనిపించింది. ఏదో ఆకర్షణవుంది ఎక్కడో తెలియదు. మనిషి నలుపే విశేషం ఏమీలేదు. కాని ముఖంలో వివిధ భాగాల కూర్పు, అమరికలో ఒక క్రమం, లయ, నాజూకు ఉన్నాయనిపించింది. ఈ రకం అమరిక మామూలుగా అందరినీ ఆకర్షించదు-కొత్త మొహాలకోసం బైలుదేరిన ఏ ఒకరిద్దరు ఫిలిం డైరెక్టర్లనో తప్ప. ఆమెది అట్లాంటి అందం. తెరమీదా ఫొటోలోనూ, తైలవర్ణ చిత్రంలోనూ, నల్లరాతి శిల్పంలోనూ బైటపడి నిలబడి చూసేటట్టు చేసే ఒక ప్రత్యేక కూర్పు గల మొహవే-ఏమో.

"లేదా?" అంది.

ఉన్నదన్నట్లు తలవూపాను. ఆ పుస్తకం వెనక 'వంద' అంకె వేసుంది. వందరూపాయలా దాని వెల? వంద నయాపైసలా? అడగడానికి సిగ్గేసింది. అసలు నాకు స్త్రీతో బేరమాడ్డం చేతకాదు. వాళ్ళెంత చెబితే అంతా చెల్లించి, కొన్న వస్తువుని దుకాణంలో దిగవిడిచి పారిపోయే బాపతు నేను. అర్థం లేకుండా ఏవో పుస్తకాలు తిరగేస్తున్నాను. "కర్మదేవి" "పుష్పవేణి" అనే నాటకాలు మంగిపూడాయనవి. "రూపవతి" అనేది అట్లూరి వెంకటసీతమ్మగారి నవల. వెనకటావిడ వ్రాసిన ఆ నవల ఎలా వుందో కొని చదవాలనిపించింది. వెలకోసం ముందు, వెనక చూశాను. ఎక్కడా కనబడలేదు. ఎందుకో ఆమెను అడగలేకపోయాను. కిరణం కదిలి ఊదారంగులో కరిగిపోతూంది. విద్యుత్ దీపం వెలిగింది. జనం వత్తిడి వెన్ను వెనక స్ఫురిస్తోంది. కొందరు మూగారు పుస్తకాలు చూడ్డానికి. అడిగెయ్యనా? వందరూపాయలు పెట్టి పుస్తకం నేనెప్పుడూ కొనలేను. పాశ్చాత్యదేశాల నుండి వచ్చిన ఏ పరిశోధకుడో, పండితుడో కొనగల పుస్తకాన్ని మనవాళ్ళలో ఎవరైనా "ఊరికే దగ్గర వుండనివ్వండి. ఈ పుస్తకమూ, ఈ వందరూపాయలూ' అని చేతిలో పెడితే ఇందులో ఏదో కుట్రవుందని నాకొద్దు బాబూ అని తిరస్కరించి పారిపోయే మనం వంద రూపాయల పుస్తకమే! సీతమ్మగారి "రూపవతి" వెలెంతో తెగించి అడిగెయ్యాలి. తల పైకెత్తి చూశాను. ఆమె అటుతిరిగి ఏవో సర్దుతూంది. ఏమనాలి? "ఇదిగో ఇటు చూడండి" అని పిలవాలా? స్త్రీని "అండీ" అనగానే ఆమెని అగౌరవపరచడం అవుతుందా! అట్లాగంటే "ఏమిటండీ అంత పెద్దదాన్నిటండీ" అని తిప్పి కొడుతుందా? సకలించడం, దగ్గడం లాంటివి చేశాను. వెనక్కి తిరిగి మరికొన్ని కొత్తపుస్తకాలు సర్దుతోంది. వాటిలో ఈనాడు సాహిత్యరంగంలో పేరుపడ్డ రచయితల గ్రంథాలున్నాయి-కథలు, నవలలు, వ్యాసాలు, ఖండకావ్యాలు. వారి గ్రంథాలు పాత పుస్తకాల షాపులోకి చేరుకున్నాయంటే వారిపట్ల ఇదివరలోవున్న అభిమానం కాస్త సన్నగిల్లుతుందేమో. అభివందనాలతో గ్రంథకర్త మిత్రుడికి తన పుస్తకం కానుకగా యిస్తే, దాన్ని చదివారో లేదో తెలియదు గాని, పాతపుస్తకాల వ్యాపారి కమ్మి సొమ్ము చేసుకుంటున్నారనుకోవల్సివస్తుంది. బెర్నార్డుషా "అభినందనలతో" స్నేహితుడికిచ్చిన తన పుస్తకం పాత పుస్తకాల కొట్టులోకి చేరితే ,దాన్ని కొని "తిరిగి అభినందనలతో" అని వ్రాసి మళ్ళా ఆ స్నేహితుడికే పంపాడుట!

ఇప్పుడు పేర్చిన వాటిలో కొన్ని పాత ఇంగ్లీషు పుస్తకాలు కూడా వున్నాయి. మేరీ కోరెల్లీ, హాల్ కెయిన్, రేనాల్డ్స్ గార్ల నవలలు, ఎడ్గార్ వాలెస్ భీభత్స కథలు, జంతుశాస్త్రానికి సంబంధించిన శాస్త్ర గ్రంథాలు, ఎడిసన్ స్పెక్ టేటర్ వ్యాస సంపుటాలు మొదలైనవికూడా ఉన్నాయి. మరో పుస్తకం సంచిలోంచి తీసి కర్రపెట్టి మూతతీసి లోపల వుంచింది ఆమె. అదేమిటని తొంగి చూశాను. అది బాగా కొత్తగా కనబడుతున్న పుస్తకం.

"చూడొచ్చా?" అన్నాను.

నవ్వుతూ తీసి ఇచ్చింది.

"ఇది అమ్మర్లెండి" అంది ఆమె.

అది కొత్తపుస్తకం. "నగుమోము" అన్న పేరుతో ఖండకావ్య సంపుటి. ఇరవై పేజీలుంటుందేమో. వెల లేదు. అంకితం మటుకు "ఆమెకే" అని ఉంది. కవిపేరు "నా స్వామి" లోపలి గేయాలు సులువుగానే ఉన్నాయి. అదొక ప్రేమగాథ. అతడు ఆమెను ప్రేమిస్తాడు. పెండ్లి చేసుకుంటాడు. చేసుకున్నాక వారి ప్రేమ పెరిగి వర్ధిల్లుతుంది. ఆమెది ఎప్పుడూ నగుమోము. ఆ మోము కనలేకుండా ఒక్కరోజు గడవదు. అలాంటి ఇతివృత్తంగల కావ్యం అది. అంతమటుకే జ్ఞాపకంకూడా. ఇతివృత్తం నూతనమైందేనని వప్పుకోవాలి. మామూలుగా ప్రేమ భగ్నమైనప్పుడే కవి కలం పడతాడు. ఇందులో అలా కాక ప్రేయసి భార్యకావడం, భార్యయి కూడా ప్రేయసిగా వర్ధిల్లడం విశేషం. అసలు ప్రేయసి భార్య అయిందని తెలుసుకోగానే పాతకుడు ఆ పుస్తకాన్ని చదవక విడిచెయ్యడమే కాకుండా ఆ విధంగా దగాపోయినందుకు కోపగించి చించేస్తాడు కూడా- పాత పుస్తకాల షాపంటూ లేకపోతే.

కాని ఆ కావ్యం అమ్మకానికి లేదు. ఎందువల్లనో, అడిగే ధైర్యం లేదు. వెల ఎంతో ఎందుకమ్మరో ఆమె భర్తనడిగి తెలుసుకోవచ్చుననుకుని లేచాను.

"ఇక్కడున్నారా? రండి. పెళ్ళివారు మనకోసం చూస్తున్నారు" అన్నాడు సత్యం, ఆడపెళ్ళివారి తాలూకు చుట్టం. ఆ ఊరే. అక్కడే పరిచయం అయ్యాడు. పెండ్లి పందిట్లోకి చేరుకున్నాం.

ఆ రాత్రి భోజనాలయ్యాక వెడుతున్న అతిథులలో సాయంత్రం పరికరించిన పుస్తకాల కొట్టాయన్ని చూసి ఆశ్చర్యపడ్డాను. రోడ్డుమీది పాతపుస్తకాల కొట్టాయన్ని ఎందుకు పిలిచారో అని ఆశ్చర్యం. స్త్రీ జనంలో ఆవిడ కనబడుతుందేమోనని చూశాను. కనబడలేదు. ఆయన్ని గురించి సత్యాన్ని అడిగాను. ఆయన పేరు నారాయణ స్వామిట. "నా స్వామి" అంటారుట. అతని తాతగారు యాభై ఏండ్లక్రితం ఒక అచ్చుయంత్రం సంపాదించి దినపత్రిక, స్త్రీలకి మాసపత్రిక స్వయంగా ప్రచురించేవాడుట. పాత్రికేయుడుగా పేరుపడినవాడుట. కొంతభూమి, పుస్తక భాండాగారం స్వయంగా సంపాదించి సేకరించినవట. ఆయన అనంతరం భూమి, ఈ పుస్తకాలు తన కుమారుడికి అంటే నారాయణస్వామి తండ్రికి సంక్రమించాయిట. ఆ కుమారుని మొదటిభార్య కొడుకు నారాయణస్వామి. మొదటిభార్య చనిపోయింతర్వాత ఆయన రెండో వివాహం చేసుకున్నాడుట. ఆమెకు నలుగురు

సంతానంట. కొంతకాలానికి ఆయన చనిపోయాడు. ఆస్థుల పంపకంలో నారాయణ–స్వామికి, సవతితల్లి సంతానానికి తగాదా లేర్పడ్డాయిట. అవతలవారు మాకా "చెత్త" పుస్తకాలు అక్కర్లేదు, భూమే కావాలన్నారుట. తాతగారి ప్రతిభని, సంస్కారాన్ని, కృషిని అలా ఒక్క మాటలో చులకన చెయ్యటంతో నారాయణస్వామికి రోషం వచ్చేసి భూమి వాళ్ళకి విడిచేసి పుస్తకాలు, అచ్చుయంత్రం తన వాటాగా ఉంచుకున్నాడుట. ఆ గ్రంథాలన్నీ చదువుకుని సంస్కృతి, కళారాధనతో తృప్తి పడతాడుట. లోగడ ఒకటి రెండు చిన్న ఉద్యోగాలు చేశాడు కాని, వాటి నిబంధనలకు తట్టుకోలేక విడిచేసి పుస్తకాల షాపు పెట్టుకుని కాలం వెళ్ళబుచ్చుతాడుట. సత్యం ఇదంతా చెబుతుంటే "ఊ"కొడుతునే నారాయణ స్వామిని లోలోన అభినందించ సాగాను. నారాయణ–స్వామి "నగుమోము" వ్రాసిన కవి. అతను స్వేచ్ఛాజీవి. ఏ ఉద్యోగమూ చెయ్యలేదు. అతనికి ఆస్తిపాస్తులక్కర్లేదు. సాహిత్యవ్యాసంగం, కళాజీవితం కావాలి. సౌందర్యం కోసం సౌకర్యం త్యాగం చేసిన వ్యక్తిత్వం, నిజాయితీగల ఆదర్శజీవి. అట్లాంటివారు సంఘంలో ఏ ఒకరిద్దరో వుంటారు. ఆ సమాజం నాగరికత, సంస్కృతులు వారిమీద ఆధారపడతాయి. సత్యం ఇంకా చెబుతూనే వున్నాడు.

"ఆ పుస్తకాలు అమ్మే ఉద్దేశం వుందంటే నేను నమ్మను. అతనికా వుద్దేశమే లేదు. పుస్తకాలకి విపరీతమైన ధరలు చెబుతాడు, పది దగ్గర నుంచి, వందవరకూ. ఎవరు కొంటారు? అందులో ఈ ఊళ్ళో. బస్సుకోసం ఎదురుచూస్తూ తోచక, ఈ పుస్తకాలేమిటో చూద్దామని కాలక్షేపం కోసం వస్తారు జనం, కొనేందుకు కాదు. పోనీ ఏదన్నా కొందామంటే అన్నీ పది, ఇరవై, వందానూ. విద్యార్థినుల బృందం ఒకమ్మాయి పుస్తకాలు చూడ్డానికి వెళ్ళిందిట. వారం వారం వచ్చి బేరమాడిపోతూ వుండేది, తనకి కావాల్సిన పుస్తకాలను అతను వెల తగ్గించేవాడుకాడుట. "నీ పనిలా వుందా, ఉండు, ఇవన్నీ స్వంతం చేసుకుంటాను" అన్నట్లు ప్రేమకలాపం కొనసాగించిందిట. ఆఖరికి ఇద్దరూ పెండ్లి చేసుకోడం జరిగింది అని చెప్పుకుంటారు. కథ కంచికి, మనం ఇంటికి"

"కట్నం....?....."

"ఒకటే కట్నం. ప్రేమ కట్నం, పుస్తకాల సారె."

"ఎట్లా వుంటుంది?"

"కట్నామా?"

"ఛ, ఛ, భార్య–"

"ప్రేమించిన ఏ స్త్రీ బాగుండదు? " అన్నాడు సత్యం. "ఆ" అనడం తప్ప, ఏం చెయ్యను?

మర్నాడు పెళ్ళివారు మా ప్రయాణానికి ఒక బస్సు ఏర్పాటు చేశారు. బైలుదేరడానికి మరో గంటా టైముంది. పుస్తకాల కొట్టుకేసి బైలుదేరాను. అక్కడ ఏ పుస్తకమూ కొనగలననే ఆశలేదు. నా దగ్గర అంత డబ్బులేదు. ఏ ఒక్క పుస్తకం మీదా అంత మోజులేదు. ఎవరో అన్నట్లు నాకిష్టమైన పుస్తకం నేనే వ్రాసుకోవాలేమో.

ఓ విధంగా నారాయణస్వామి ఆ పనే చేశాడు. కవి కాలేనివాడు విమర్శకుడవుతాడన్నారు. అందులోనూ రాణించనివాడు పుస్తకాల దుకాణం పెట్టుకుంటాడా? "నా స్వామి" కవే, సందేహం లేదు. మంగిపూడి వేంకటశర్మగారి పుస్తకానికి విలువ కట్టగలిగిన విమర్శకుడు కూడా తుదకి పుస్తకాల షాపు కూడా పెట్టాడు. ఈ మూడింటికీ ఏదో ఒక రకం సంబంధం వున్నట్టు తోస్తుంది కాని, అదేమిటో చట్టుక్కున స్ఫురించడం లేదు.

తన పుస్తకం అమ్మకానికి లేదుట. ఎందుకు? పాత పుస్తకాల షాపులో కొత్త పుస్తకానికి స్థానం లేదనా? అడిగితే?

నే వెళ్ళేటప్పటికి గొడుగునీడన కూర్చుందామె. ఎర్ర రంగుచీర, తెల్ల జాకెట్టు, జడలో పూలు, చేతికి ఎర్రగాజులు, చెవులకి గుండ్రంగా చుట్టిన తీగెలు ధరించింది. తీక్షణంగా చూస్తే ఆమె కళ్ళ వెనక విషాద ఛాయలు, చరిత్ర గుహల చీకట్లు, సముద్రం మధ్యలో చెలించని విషాద గుండాలు, ప్రస్తుతాన్ని ఒక గాలిపటంగా ఎగరవేసి, శూన్యంలో దాని కదలికను తన చూపుతో నిర్ణయించే ఒక ఆకర్షణ– ఇవి నా ఊహకి గోచరించసాగాయి. ఆమె నవ్వులో చిదానందం నీడలు, పలుకులో మాధుర్యం ప్రతిధ్వనులు, కదలికలో చావుపుట్టుకల సమన్వయం–ఏదో ఒక శక్తి, నారాయణస్వామి ఊహని సృష్టికి పురిగొల్పి, లోకం సమర్పించే కానుకలను కాలదన్ని, నిశ్చలమనస్కుడై, ఆనందంతో జీవితపునౌకలో ఆమె చుక్కాని తిప్పుతుండగా, గానం చేస్తూ సాగిపోతూన్న ఆ ధన్యజీవిని అభినందించాలనిపించింది.

"ఆ పుస్తకం నిన్నటిది చూడొచ్చా?" అని అడిగాను.

ఏది అన్నట్లు ప్రశ్నార్థకంగా చూసింది. పెట్టెకేసి చూపించాను. పెట్టెలోంచి తీసింది.

"ఇది అమ్మరా?"

లేదన్నట్లు తల పంకించింది.

"ఎందువల్లనో అడగొచ్చా?"

"అదుగో వస్తున్నారు. వారినే అడగండి." అది ఆమె.

నారాయణస్వామి వచ్చాడు. కళ్ళకింద గీతలున్నాయి జీవితం వేసిన అడుగుజాడలు, అనుభవం మొహంపై వ్రాసిన ప్రేమలేఖ; విషాదంతో క్రుంగిపోయినా, మహదానందంతో మిడిసిపడుతున్నా, ఈ వయస్సు విప్పి పారేసిన దుస్తులని ఉతుక్కోవడం తప్పుదుకదా!

"మీ 'నగుమోము' కొన్ని భాగాలు చూచాను. చాలా బాగుంది. అయితే దాన్ని అమ్మరుట–నిజమేనా?" అని అడిగాను.

నారాయణస్వామి నవ్వుతున్నాడు. "ఉండండి" అని ఆమెకి సంజ్ఞ చేశాడు.

ఆమె మరో కుర్రవాడిని పిల్చి ఏదో చెప్పింది.

"రండి ఇలా కూర్చుందాం" అన్నాడు నారాయణస్వామి. పుస్తకాల వెనక చెట్టునీడలోకి నడిచాము.

"మీకు బాగుందా? సంతోషం" అన్నాడు.

"అవును. విషాదాంతమైన ప్రేమనే ఇన్నాళ్ళూ కావ్యంలో చూస్తూ వచ్చేము. సుఖాంతమైన ప్రేమని వస్తువుగా స్వీకరించి, విజయం సాధించారంటే, మిమ్మల్ని అభినందించాలి. ఆ పుస్తకం కొంటాను" అన్నాను.

"స్వయంగా అచ్చువేసిన పుస్తకం. ఇంట్లో కీటకాలు పాతపుస్తకాల జోలికి అంతగా పోవడం లేదు. ఈ కొత్త పుస్తకంలో వాసన ఏదన్నా వాటిని ఆకర్షిస్తుందేమో, అవి తినడమేకాకుండా, చుట్టుప్రక్కల వున్న ఎలుకల్ని కూడా రప్పించి, పండుగ చేసుకున్నాయి. మిగిలింది ఓ పాతిక కాపీలు వాటిలో ఇరవై నాలుగువరకు పనిమనిషి పేడనీళ్ళకి తడిసి పనికి రాకుండా పోయాయి. నిన్న చూపించాను, మంగిపూడి వారి పద్యం జ్ఞాపకం వుందా? వస్తువులన్నీ పోతే పస్తుండొచ్చు, కాని పుస్తకం తడిస్తే ఎవడు సహిస్తాడు? అన్న పద్యం. సరే చివరికి ఈ ఒక్క కాపీ మిగిలింది" అన్నాడు. ఇంతలో కుర్రాడు గ్లాసుల్తో చెఱుకురసం, కాస్త ఐస్ ముక్క తెచ్చాడు త్రాగుతున్నాం.

"మరోమారు అచ్చు వేసినప్పుడు పంపుదురు గాన్లెండి" అన్నాను. ఇంతలో బస్సు వచ్చి నిలిచింది. జనం రమ్మంటున్నారు.

"ఇంతకి మీరు అంతమంచి కావ్యం వ్రాయగలగడానికి ఆమె కారణం. ఆమెను కూడా అభినందించాలి" అన్నాను.

నారాయణస్వామి నవ్వుతున్నాడు.

"కొందరికి ప్రేయసిలుంటారు. కావ్యాలుండవు. నాకు కావ్యం వుంది, ప్రేయసి లేదు" అన్నాడు.

"అంటే ? ఆమె..." వేలు చూపుతూ అన్నాను.

"అదా. ఇక్కడే పిల్ల జమిందారుగారింట్లో పనిమనిషి, నాకు వీలుకుదరనప్పుడు, కాసేపు వచ్చి ఇక్కడ కూర్చోమంటాను. భార్య ఏనాడో పోయింది" అన్నాడు.

"ఓ" అన్నాను.

మానవుడు కల్పించిన భాషలో ఈ 'ఓ' 'ఆ' 'ఊ'–లు ఎంత ముఖ్యమైనవో అప్పుడు తెలిసొచ్చింది.

– బుచ్చిబాబు


కిడ్స్ కార్నర్



మిణుగురుల మిరుమిట్లు

మిణుగురు పురుగుల్ని చూసినా, లేకున్నా వాటి గురించి మాత్రం కచ్చితంగా వినే ఉంటారు కదా పిల్లలూ. మిణుగురులు స్వయం ప్రకాశకాలు. అంటే, చీకట్లో మెరిసే మిలమిల మిణుగురుల మీద కవులు ఎక్కువ కవితలు అల్లేస్తూ ఉంటారు. కాబట్టి, వాటిని చూడక పోయినా మిణుగురులు మాత్రం మిత్రులే. మీరు మాత్రం మిణుగురుని చూడటమే కాదు, పట్టుకోండి. అయితే, అలా పట్టుకోగానే ఆ మిణుగురులోంచి వచ్చే వెల్తుర్ని ఆపేస్తుంది. దాని మానాన దాన్ని వదిలేస్తే ఇక మెరుపు కలలు.... కలవరాలూ. ఇంతకీ ఆ కాంతి కథా కమామీషు ఏమిటి? ఆడ, మగ మిణుగురులు ఒక దానికొకటి రాసుకునే కాంతి ప్రేమలేఖ. మిణుగురుల కడుపులో ఒకానొక పదార్థం లూసిఫెరిన్ ఆక్సీకరణంలో కలవడం వలన కాంతి పుడుతుంది.

– మగ పురుగు, ఆడ పురుగు దగ్గరికి చేరినప్పుడు మిణుగురు నుంచి వచ్చే కాంతి మరింత పెరుగుతుంది. ఇందుకు మూల కారణం ఏమిటంటే ఆ సమయంలో మగ పురుగు తాలూతూ శ్వాస క్రియ వేగంగా జరగడం వలన దానికి లభించే ఆక్సిజన్ కూడా బాగా పెరగడమే!



దారి కనుక్కోండి



చుక్కలు కలపండి


చిన్నారి 'చిత్రం'





బిందు
ఎల్‌కెజి, గ్రా.దొండపూడి
పశ్చిమ గోదావరి జిల్లా

చిన్నారుల పెయింటింగ్స్‌ను apchiefeditor@gmail.comకు ఈ మెయిల్ చేస్తే ప్రచురిస్తాం.



రంగులు వేయండి

లక్ష్యాన్ని ఎంచుకోవడమెలా?





జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలంటే ఎవరైనా ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి. ఆ లక్ష్యం వేపు ముందుకు సాగుతుంటే అనేక ఇబ్బందులు ఎదురుకావచ్చు. అనేక వైఫల్యాలు ఎదుర్కోవలసి రావచ్చు. ఇవన్నీ మరింత లోతైన అనుభవాన్ని అంది పుచ్చుకోవడానికి తోడ్పడతాయి. అలాగే తమ ఆలోచనలను, ప్రవర్తనను సవరించుకోవడానికి కూడా ఉపకరిస్తాయి. ఒక్కోసారి తాము ఎంచుకోవలసిన లక్ష్యాన్ని మార్చుకొని, మరో గమ్యం వేపు సాగవచ్చు. ఇదంతా ఒక సహజపరిణామం. కాని మన యువతలో అత్యధిక శాతం మంది ఎదుర్కొనే అసలు మూల సమస్య ఒకటుంది. అసలు జీవితానికో లక్ష్యాన్ని ఏర్పరచుకోవడమెలా? ఈ విస్తృత ప్రపంచంలో తాము ఏ రంగంలో రాణించడం సాధ్యపడుతుంది? తాము స్కూళ్ళల్లో, కాలేజీల్లో చదువుకునే సమయంలో వారు చదువుపైనే పూర్తిగా కేంద్రీకరించి మరో విషయాన్ని పట్టించుకోరు. ఇక చదువు పూర్తవగానే ఏ పది శాతం మందికో ఉద్యోగాలు దొరుకుతాయి. మిగతా వారంతా ఎదుర్కొనే సమస్య ఒక్కటే! ఏం చేయాలి? ఏ రంగాన్ని ఎంచుకోవాలి? ఎందులోనూ కనీస అనుభవంగాని, అవగాహన గాని లేనప్పుడు అసలు ఒక లక్ష్యాన్ని ఎంచుకోవడమెలా ?


సురేష్ మంచి మార్కులతోనే ఇంజనీరింగ్ పాసయ్యాడు. తరువాత ఒకటి రెండు చిన్న ఉద్యోగాలు చేశాడు. అవి తనకు ఏ మాత్రం సంబంధించినవి కాకపోవడంతో అతను వాటిలో ఇమడలేక మానివేశాడు. అతనికింకా వివాహంకాలేదు. అతని తల్లితండ్రులిద్దరూ ఇతన్ని గురించి ప్రతిరోజూ దిగులు చెందుతూ తమ ఇంటికి వచ్చినవాళ్ళందరి దగ్గరా తమ గోడు వెళ్ళబోసుకొనేవారు. ఒకనాడు సురేష్ మేనమామ వస్తే అతని తల్లి తన వేదననిలా వెళ్ళబుచ్చింది. "వీడు నాలుగేళ్ళగా ఖాళీగా వుంటున్నాడు. ఏ పనీ చేయడు. ఉద్యోగం కోసం అసలు ప్రయత్నించడమే మానివేశాడు. వీడికి అసలు పెళ్ళి సంబంధాలే రావడం లేదు. ఏం చేస్తున్నాడని అందరూ అడుగుతుంటే చెప్పలేక సిగ్గుతో చచ్చిపోతున్నాను. పైగా వీడికి తిండి ధ్యాస ఎక్కువ. ఎప్పుడు ఏదో ఒకటి తిని కూర్చోవడం వలన బాగా లావవుతున్నాడు". అతని మేనమామ తరువాత సురేష్ తో ప్రశాంతంగా మాట్లాడాడు. తన అక్కతో కూడా విపులంగా మాట్లాడాడు. సురేష్‌కు స్వీట్స్ అంటే మహా ఇష్టం. తమ బంధువుల ఇళ్ళకుగాని, ఎక్కడైనా కొత్త ప్రాంతానికి గాని వెళితే అక్కడ ఏయే రకాల క్రొత్త స్వీట్స్ దొరుగుతాయో గమనించి, వాటిని తినడం పట్ల అమిత మక్కువ కనపరిచేవాడు. కొడుకు స్థిరపడడానికి ఏమైనా సలహాలు చెబుతాడేమోననుకుంటే తన తమ్ముడు తినుబండరాల వివరాలు తెలుసుకోవడం చూసి సురేష్ తల్లి అతనిపై మండిపడింది. "వాడికి ఆసక్తి వున్నరంగమే అతనోలక్ష్యాన్ని ఎంచుకోవడానికి మార్గం చూపుతుంది. దగ్గర్లోవున్న పట్టణంలో అతనితో ఒక మిఠాయి దుకాణం పెట్టించండి. నూతన తరహా స్వీట్స్ ఎలా చేయాలో, అతిరుచికరంగా చేయడమెలాగో, ప్రచారం ఎలా చేపట్టాలో అలాగే ఇతర అనుబంధ వ్యాపార పద్ధతులు నేర్చుకొనేందుకు నాకు తెలిసిన వాళ్ళ దగ్గర తర్ఫీదు ఇప్పించుతాను," అని అతను వివరించాడు. సురేష్ స్వీట్స్ షాపు పెట్టిన తరువాత మొదటి సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, వాటిని త్వరలోనే అధిగమించకలిగాడు. తరువాత ఏనాడూ ఊహించనంతటి లాభాలు పొందుతూ జీవితంలో స్థిరపడ్డాడు.

మరో గ్రామంలో సుధాకర్ తోపాటు కాలేజీ చదువు పూర్తి చేసి ఖాళీగా వుంటున్నవారు ఓ పదిమంది వున్నారు. అందరూ రోజూ కలిసి కాలక్షేపం కబుర్లు చెప్పుకొంటూ కాలం వెళ్ళబుచ్చేవాళ్ళు. సినీనటుల గురించి, జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగిన వారి గతం గురించి, వాళ్ళ వాళ్ళ బలహీనతలను గురించి రకరకాలుగా చెప్పుకొనేవాళ్ళు. వచ్చిన సినిమాలన్ని చూసేవాళ్ళు. ఆ సినిమాలను విశ్లేషించి, దర్శకుడు ఎలా తీయాల్సిందో, ఏయే పొరపాట్లు చేశాడో చెప్పుకొంటూ కాలక్షేపం చేసేవారు. ప్రతి ఒక్కరూ పనికిరాకుండా పోతున్నారని వాళ్ళ వాళ్ళ ఇళ్ళ దగ్గర సాధింపులు, వేధింపులు ఎదుర్కొనే వారు. వీళ్ళు ఎందుకూ పనికి రానివాళ్ళని ఊర్లోని పెద్దలందరూ ఒక నిర్ణయానికి వచ్చేశారు. సుధాకర్ అక్క బిడ్డను ప్రసవించడానికి వచ్చినప్పుడు తన తమ్ముడు, అతని మిత్రులు ఎలా కాలక్షేపం చేస్తున్నారో గుర్తించింది. వాళ్ళకు రెండు విలువైన కెమెరాలు, లైట్లు, ఒక కంప్యూటర్ కొనుక్కోవడానికి ఆర్థికసాయం కూడా చేసింది. చిన్న చిన్న సినిమాలు తీసి యూట్యూబ్ లో పెట్టండి. మీకు మంచి అనుభవం వస్తుంది. పైకి ఎదగడానికి తోడ్పడుతుంది,' అని చెప్పింది. సుధాకర్‌కు, అతని మిత్రులకు తక్షణమే ఒక లక్ష్యం ఏర్పడింది. ఎటువంటి చిత్రాలు తీయాలి అనే అశంపైనే వాళ్ళు నిరంతరం ఆలోచించసాగారు. జీవితంలో తమ ప్రతిభా సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి, వాటిని వ్యక్తం చేయడానికి వారికి చక్కటి అవకాశం లభించింది.

మాధవరావు తండ్రి ఒక టాక్సీ నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించేవాడు. మాధవరావుకు కార్లు నడపడమంటే మహా సరదా. ఇతను కాలేజీలో చదుకొంటున్నప్పుడు తండ్రికి పక్షవాతం వచ్చి మంచానపడ్డాడు. కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత మాధవరావుపై పడింది. తమకున్న కారు కూడా పాతబడిపోవడంతో దానిని టాక్సీగా ఎవరూ పిలవడం లేదు. ఎక్కడైనా డ్రైవరుగా జేరినా, వారిచ్చే జీతం తమ కుటుంబ పోషణకు సరిపోదు. తనకు డ్రైవింగు తప్ప మరేమి రాదు. అతను డ్రైవింగు స్కూలు పెట్టాలని నిర్ణయించుకొన్నాడు. తరువాత తన దగ్గర డ్రైవింగ్ నేర్చుకొన్న వారు బ్యాంకు రుణాలు పొందడానికి సాయపడుతూ, వాళ్ళతో కారు కొనిపించాడు. వాళ్ళందరినీ జతకూర్చి ఒక టాక్సీ సెంటర్ పెట్టాడు. మాధవరావుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమీషన్ వచ్చేది. ఎప్పుడూ ఎదురు చూడనంతటి ఆదాయం రాసాగింది. తరువాత మరో అయిదు పట్టణాలలో ఈ టాక్సీ సెంటర్ లను విస్తరించాడు. ఇతని వలన తమకు చక్కటి జీవనోపాధి లభిస్తోందని, జీవితంలో స్థిరపడకలిగామని అతని దగ్గర డ్రైవింగ్ నేర్చుకొని, స్వంతంగా కారు నడుపుకొంటున్న వారందరూ ఇతనిపట్ల కృతజ్ఞతా భావం ప్రకటించేవారు. జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవడమంటే మనకు పరిచయం, అనుభవం లేని రంగాన్ని ఎంచుకోవడం కాదు. మనకున్న అనుభవాన్ని విస్తరించుకోవడం మాత్రమే!.

– సి నరసింహారావు
మనోవైజ్ఞానిక విశ్లేషకులు

కవనవనం



అక్షరం : అస్తిత్వం




డాక్టర్ దేవరాజు మహారాజు

నా ఫోటో ఎందుకూ?
నా ముఖంలో ఏముందనీ?
అక్షరమే నా పేరూ, శరీరం
అక్షరమే నా చదువూ, ఉద్యోగం
అక్షరమే నా అస్తిత్వం!
అక్షరం లేకుంటే నేనేమిటీ – శూన్యం!!
అక్షరమే నా బలం అక్షరమే నా బలగం
అక్షరం లేని రక్త మాంసాలు, డిఎన్ఎ – ఆర్ఎన్ఏలు
జీవం, జీవితం ఎలా అవుతాయీ?
నా జనం కళ్ళతో స్పృశించే ప్రతి అక్షరం
అప్పుడప్పుడయినా నన్ను స్ఫురణకు తెస్తే
ఆ స్ఫురణే నా ఈ మెయిల్ ఐడి
అదే నా మొబైల్ నెంబరూ...అయినప్పుడు కదా
నేనొక శ్వాసిస్తున్న కవిగా
వీస్తున్న సృజన కారుడిగా సృష్టికర్తగా
కాలం తాడు మీద బాలెన్స్ చేస్తూ
నడుస్తున్న గారడీవాణ్ణి అవుతాను
ఆనందంగా సంభ్రమాశ్చరాల్ని
ఒకింత విస్మయాన్ని పంచుతాను

ఈ విశాల విశ్వపు నిర్మాతల్లో
నేను కూడా ఒక చిన్న జీవిని కావాలి!
మానవ మేధస్సు కడుతున్న అద్భుతమైన
అందమైన ఊహల కట్టడాలకు
నేను సైతం ఒక ఇసుక రేణువును
అందించాలని తపన పడుతున్న వాణ్ణి
తల్లడిల్లుతున్న వాణ్ణి! తపిస్తున్న వాణ్ణి!!
సాధనతోనే ఏదైనా సాధించగల మన్నట్లు
నా అక్షరాలు ఏ భాషలో అయితేనేం
నీకే భాష తెలిస్తే నా అక్షరాలు
ఆ భాషలోకి మారతాయి
హృదయానికి, మేధస్సుకు
అడ్డుగోడల భాష ఉండనే ఉండదు
అడ్డు తొలగించుకుని పోవడమే ఉంటుంది
అయినా కవిత్వానికి భాషేమిటీ?
సంగీతంలా కవిత్వమే ఓ భాష కదా?

కవి అంటే మానవీయ విలువల పరిరక్షకుడే కదా?
దయచేసి హృదయమున్న బాధ్యతగల కవిగా
మిగలనివ్వండి!
నా జనానికి రెండు మంచి మాటలు
చెప్పుకోనివ్వండి!!

– డాక్టర్ దేవరాజు మహారాజు



ఎక్కవలసిన మెట్లు

ప్రతి మనిషీ కోరుకునేది విజయాన్నే! విజయం ద్వారా కీర్తిని సంపదను, విలక్షణతను, విశిష్ఠతను, గౌరవాన్ని, ప్రశంసను పొంది, తన బలహీనతలను అధిగమిస్తూ, తన బలాలను వినియోగించుకుంటూ, అప్పటికే పొందిన విజయాన్ని మరింత సుస్థిరం చేసుకుంటూ సంఘంపై తనదైన ముద్రను బలంగా వేస్తూ, ఆదర్శనీయుడౌతాడు.

అయితే ఈ ప్రయత్నం, ప్రయాణం అంత తేలికగా సాగవు. ఎన్నో ఎక్కవలసిన మెట్లు, దాటవలసిన అవరోధాలు, నియంత్రించుకోవలసిన ఆగ్రహాలు, ఎదుర్కోవలసిన అవమానాలు...., ప్రయాణ వేగాన్ని నిలువరిస్తుంటయ్.

పట్టుదల, సడలని ఆత్మవిశ్వాసం, స్థైర్యం, ధైర్యం, సహనం, ప్రజ్ఞ, సమత్వం, సమన్వయం, ఆశావహ దృక్పథం, విశాల దృష్టి, క్షమ, ఔదార్యం, నిష్ఠ, త్యాగం, ప్రేమ, సేవ... వంటి ఎన్నో అంతరంగ శక్తులు మనకి మార్గదర్శనం చేస్తయ్. అపుడు వ్యక్తి స్థితి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకుని, ఆరాధనీయమౌతుంది.

ఇంత జరిగినా వినమ్రంగా ఉండగలిగితే, తనను తాను స్పష్టంగా తెలుసుకోగలిగితే అతడు విజేత అవుతాడు.

ఎవరినో జయించిన వాడు విజేత కాడు! తనను తాను జయించినవాడే విజేత!

విజేతలందరూ భిన్నంగా ఆలోచించి, విభిన్నంగా తమ కార్యక్రమాలను విజయ లక్ష్యంతో నడిపించి యువతకు దారి చూపించారు.

వారంతా విజేతలు ఎలా అయినారంటే...

ఏమి కావాలో, దాన్ని పొందటానికి ఏం చేయాలో ప్రణాళికబద్ధంగా పనిచేస్తూ తమలోని ప్రత్యేకతలను గుర్తెరిగి వాటిని పదునెక్కించారు.

నలుగురితో కలిసి పనిచేస్తూ, నలుగురినీ కలుపుకుంటూ, అందరితో ప్రేమపూర్వకంగా మెలిగారు. అహం తగ్గించుకున్నారు.

తాము చేస్తున్న పనిని ప్రేమించారు. ఆనందంగా, కర్తవ్యదీక్షగా తమ పని చేశారు.

సంక్లిష్టతను, సంక్షోభాన్ని సవాలుగా స్వీకరించారు.

సవాళ్ళలోనించి, ప్రతిభను ప్రజ్వలనం చేశారు.

కొత్త ఆలోచనలు చేశారు. వాటిని స్వాగతించారు. ఆచరించారు. అభివృద్ధికి కారకులైనారు. కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. వాటిని అధిగమించారు.

తమ చుట్టూ ఉన్న వారిలోని ప్రజ్ఞను గుర్తించారు. తమకంటే తెలివైన వారిని తమ వారిని చేసుకున్నారు. ఎప్పటికప్పుడు తమను తాము సమీక్షించుకున్నారు. సంస్కరించుకున్నారు.

విలువల విలువను తెలుసుకున్నారు. నియమబద్ధంగా ఉన్నారు. దేనికి పొంగలేదు, కుంగలేదు, లొంగలేదు. నిర్మాణాత్మకంగా ఆలోచించారు. వైఫల్యాలను దాటారు. చేయటం ఆపలేదు. అలసత్వాన్ని దరి చేరనీయలేదు. చేస్తూ, చేస్తూ సరిచూసుకుంటూ, సరి చేసుకుంటూ కర్తవ్య నిర్వహణ చేసారు.

సంఘాన్ని కార్యభూమికను చేసుకుని, సంఘంతో మమేకమైనారు. సంఘంతో పెరిగారు. సంఘాన్ని పెంచారు. సంఘానికి పంచారు.

సంఘాన్ని చదివారు. ఆదర్శవాదంతో ఆచరణవాదాన్ని సమన్వయం చేశారు...

ఇంతటి విజయానికీ వారి వారి ఆలోచన, దృక్పథం పునాదులైనయ్.

శోధన, సాధన ఏ పనినైనా శక్తివంతం చేస్తయ్.

మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఆలోచించాలి. వేగంగా పని చేయాలి. లక్ష్యాలను సాధించాలి. గమ్యాన్ని చేరుకోవాలి. మానవ జన్మను మహనీయం చేసుకోవాలి.

కార్య సాధకుడికి, కష్టం ఒక అవకాశం!

లక్ష్య సాధకుడికి, ప్రతి అడ్డంకీ ఒక ఎక్కవలసిన మెట్టు!

ఇదొక నిరంతర ప్రక్రియ! ఆగని రథచక్రం!

- వి.యస్.ఆర్. మూర్తి
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త


మీరూ శాసనాలు చదవొచ్చు

(క్రీ.శ 5వ శతాబ్ది)

మాధవవర్మ పాతగండిగూడెం రాగిరేకు శాసనం

పశ్చిమగోదావరి జిల్లా కామవరపు కోట మండలంలోని పాతగండిగూడెం గ్రామ శివారునగల కాళ్ల చెరువులో 1997 లో దొరికిన ఈ శాసనాలు విష్ణు కుండిన రాజుల చిక్కుళ్ల, తుండి, తుమ్మలగూడెం, రామతీర్థం రాగిరేకు శాసనాల్లోని విషయాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నాయి. విష్ణుకుండినరాజు గోవిందవర్మ, ఆయన కొడుకు మాధవవర్మ, మనుమడు విక్రమేంద్రవర్మల ప్రశస్తులతో ప్రారంభమైన ఈ శాసనంలో విక్రమేంద్ర వర్మను కళింగ, వేంగిరాజ్యాలకు అధిపతిగా వర్ణించటమైంది. అసనపురంలోని ఆర్యభిక్షు సంఘానికి చెందిన మహావిహారంలోని భిక్షువుల అవసరాలకు, విహార మరమ్మతులు చేసి అందంగా తీర్చిదిద్దటానికి, చకురక గ్రామంలోని వక్కలు పండే భూమిని, తాండి విష్టదాలవకుదూరు, కుడ్డుకాదు గ్రామాల్లోని భూమిని విక్రమేంద్రవర్మ సర్వ బాధా పరిహారంగా దానం చేసిన వివరాలు ఈ శాసనంలో ఉన్నాయి. (డా.ఎన్.ఎస్ రామచంద్రమూర్తి ఈ శాసనాన్ని పరిశీలించి 'బుద్ధిస్ట్ ఇన్‌స్క్రిప్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆనంద బుద్ధ విహార, సికింద్రాబాద్, 1998, పే.207 లో ప్రచురించారు.)

మొదటి రేకు - రెండోవైపు



స్వస్తి జయతి జగధిత హేతోర్రప్రతిహత శాసనస్థితి స్సతతమ్
సద్ధర్మచక్రవర్తి మునిస్త్రిలోకాశ్రయం: శ్రీమాన్ శ్రీమత: పు
రందర పుర ప్రతిస్పర్ధి విభవాతిశయ దసన పురాధ్భగవచ్ఛ్రీ
పర్వతస్వామి పాదానుద్యాతో బ్రహ్మక్షాత్ర తేజోనిధీనం విష్ణువిక్రమేణ

రెండో రేకు-మొదటి వైపు




విష్ణుకుండినా (0) షడభిజ్ఞా దశనాభిప్రసాదోపపాదిత స
గత శాసనావేత్య ప్రసాదస్యానేక మహావిహార ప్రతిష్ఠాపన
రత్నత్రయ పరివరతో సమధిగత విపుల పుణ్యసంభారస్య
మహారాజశ్రీ గోవిందవర్మణ: ప్రియనప్తేకాదశాశ్వమేధా

రెండో రేకు -రెండో వైపు




వభృధావ ధౌత జగత్కల్మషస్య క్రతు సహస్ర యాజిన: సర్వమే
ధావాప్త సర్వభూతస్వారాజ్యస్య బహు సువర్ణక దశకయా
జిన ఏకాదశ పౌండరీక ప్రాప్త సర్వార్థైర్యహా విద్యుసష్ఠిత
రాజసూయోపపాదిశాది రాజ్యస్యైకాదశ వాజపేయ యాగాది

మూడో రేకు- మొదటి వైపు



గత సామ్రాజ్య ప్రజాపత్యస్య పురుషమేధా ద్యనేక క్రత్వానుష్ఠాన జ
నిత పారమేశ్వస్య దివాగిదేవస్య మహారాజశ్రీమాధవవర్మ
ణో: ప్రియసూనుర్న్వయ విక్రమ స్వగురు ప్రాసాదాధిగతత్రి క
ళింగ వేంగి విషయాధిపత్య: శ్రుత ప్రజ్ఞామేధాకవిత్వ వా

మూడో రేకు-రెండో వైపు



గ్మీ న్యాదిభిరతిశయ గుణైకపేతో మహాబోధిసత్వం: శ్రీ విష్ణు
కుండివాకాటక కులద్వయ లలామభూత: పరమకారుణిక
శ్రీమాన్ విక్రమేంద్రవర్మాయత్ర సన్నిహితే భవిష్యత్ కాలాత్ సర్వ
పృథివీపతి తనురూపేణ సత్కారేణ సత్కార్యేత్వ మభినందయ

- ఈమని శివనాగిరెడ్డి-స్థపతి

వెండితెర వెనుక

బరువైన పాత్ర



'హీరో' అన్న తర్వాత 'ఆల్ రౌండర్' గా అన్ని రకాల ఫీట్స్ చేస్తూ ఉండాలి. బరువైన నాటకీయ సన్నివేశాల్లో నటించాలి. బరువైన లావుపాటి రౌడీల్ని సైతం తేలిగ్గా మట్టి కరిపించాలి. అలాగే పాటల సన్నివేశాలలో హీరోయిన్స్ లేదా ఐటమ్ డాన్సర్స్.... వాళ్లెంత బరువుగా ఉన్నా, సునాయాసంగా పైకి ఎత్తేయడం గిరగిరా తిప్పడం వంటి బరువైన పనులు చేయాలి. (సినిమాలో ఇన్ని బరువులు మోయడం వల్లే కాబోలు సాధారణంగా హీరోలకే ఎక్కువ పారితోషికం ఇస్తుంటారు)

ఒకసారి మెగాస్టార్ చిరంజీవిని "మీరు అలా ఎత్తుకున్న యువతుల్లో అందరికంటే బరువు ఎక్కువగా ఉన్న వారెవరు? "అని ఓ మిత్రుడు సరదాగా అడిగాడు. దానికి వెంటనే చిరంజీవి "ఇంకెవరు...జయమాలిని" అన్నారు. దీనిబట్టి అందరికంటే బరువైన తార జయమాలిని అన్నది చిత్ర ప్రపంచానికి తెలిసింది. మోసేవారికే తెలుస్తుంది ఆ బరువేమిటో!

'మరో చరిత్ర ' ప్రభావం

సినిమా వినోదం కోసమేనని ఎంతగా చెప్పుకున్నా



కొన్ని సినిమాల ప్రభావం-సామాన్య ప్రేక్షకుల మీద పడకుండా ఉండదు. ముఖ్యంగా మానసిక పరిపక్వత లేని యువతీయువకులైతే, సినిమా ప్రభావానికి తేలికగా గురవుతారు. ప్రముఖ దర్శకుడు కె.బాల చందర్ తీసిన (కమలహాసన్-సరిత నటించిన) 'మరోచరిత్ర' విషయంలో అలాగే జరిగింది. ఆ చిత్రం విడుదలైన తర్వాత కొన్ని ప్రాంతాల్లో - ప్రేమలో ఫెయిల్ అయిన యువతీ యువకులు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు వెలువడ్డాయి. కొందరైతే 'మరోచరిత్ర' చూసిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని రాసి మరీ చనిపోయారు. ఆ వార్తలు చదివాక కె.బాల చందర్ ఎంతగానో నొచ్చుకున్నారు. ఆ సినిమా ద్వారా తాను చెప్పదలచుకున్నది ఒకటైతే, ఇలా జరిగిందేమిటని బాధపడ్డారు. ఐనా, తాను చేసింది పొరపాటని ఫీలవుతూ జీవితం ఎంత విలువైనదో యువతీయువకులు తెలుసుకోవాలనీ, సమస్య ఎటువంటిదైనా, పోరాడి విజయం సాధించాలనీ గ్రహించేలా మరో సినిమా తీసి విడుదల చేశారు. అదే 'అక్టోబరు 2' పేరుతో తెలుగులో వచ్చింది. 'మరోచరిత్ర' తో చేసిన పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా ఈ సినిమా తీశానని బాలచందర్ బహిరంగంగా అంగీకరించారు.!

శ్రీశ్రీ రాసిన 'కలకానిది విలువైనది..బ్రతుకు కన్నీటి ధారలలోన బలిచేయకు' ('వెలుగునీడలు') పాట విన్న తర్వాత-ఆత్మహత్య చేసుకుందామని అనుకున్న ఓ యువకుడు-ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు కొన్ని సినిమాలు అలా కూడా ఉంటాయి మరి!.

ప్రకాశ్ రాజ్ లో తీరని ఆకలి!

నటుడు ప్రకాశ్ రాజ్ 'మెయిన్ స్ట్రీమ్' సినిమాల్లో మాస్ విలన్ పాత్రలు ధరిస్తాడు. కానీ అవకాశం వస్తే, విభిన్న తరహా పాత్రలు ధరించడానికి వెనుకాడడు. 'రియలిస్టిక్' సినిమాల్లో అయితే తన



పారితోషికం కూడా తగ్గించుకుని నటిస్తాడు. అలా ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన 'కాంజీవరం'లో నటించి, ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు.

"చాలా మంది-మూడు పూటలా భోజనం, ఓ మంచి ఇల్లు, వేసుకోడానికి చక్కని బట్టలు ఉంటే, "ఇక మనకేమిటి తక్కువ" అని, అటువంటి జీవనశైలికి అలవాటుపడిపోతారు. నేను తొలిరోజుల్లో -ఒక సినిమాలో "ఆపరేషన్ సక్సెస్" అనే చిన్న డైలాగ్ చెప్పే డాక్టర్ వేషం వేశాను. ఐదువందల రూపాయలు ఇచ్చారు. మరో సినిమాలో అంతా చేతులు కట్టుకుని హీరోతో పాటు నేనూ కనిపిస్తాను. చిన్న డైలాగ్ కూడా ఉండదు. 30 రోజులు ఆ షూటింగ్ లో ఆ పనే చేశాను. అలాంటి వేషాలు వేస్తూ, ఆ సంపాదనతో అలా సెటిల్ అయిన వారు చాలా మంది ఉన్నారు. కానీ నా తత్వానికి అది పడదు. జీవితంలో నేను ఎంతగా ముందుకు వెళ్లినా 'ఆ తర్వాత ఏమిటి? 'అని నన్ను నేను ప్రశ్నించుకుంటూనే ఉంటాను. అది నాలో తీరని ఆకలి. అందుకే 'స్టార్ డమ్' వచ్చిన తర్వాత కూడా నాలో రగులుతున్న ఆకలిని తీర్చుకోడానికి 'కాంజీవరం' లో నటించాను-నా మామూలు పారితోషికం ప్రమేయం లేకుండా! ఐనా, ఎవరో అడిగారు "ఆ సినిమాలో అందరికంటే ఎక్కువ పారితోషకం తీసుకున్నారట. నిజమేనా?" అని నిజమే. ఆ తర్వాత జాతీయస్థాయిలో ఉత్తమ నటుడిగా అవార్డును అందుకున్నాను. అంతకు మించిన పెద్ద పారితోషికం ఏముంటుంది?" అన్నారు ప్రకాశ్ రాజ్ నవ్వుతూ.

మైకాసురులకు జంధ్యాల జోక్

మైక్ దొరికితే చాలు...వినేవారి బాధను అర్థం చేసుకోకుండా, మాటల తుటాలతో బాది బాది వదిలిపెట్టేవారిని మైకాసురులంటారు ముద్దుగా. ప్రముఖ దర్శకులు జంధ్యాల ఏదైనా సభకు అధ్యక్షత



వహించవలసి వస్తే, అలాంటి మైకాసురులకు ముందస్తు హెచ్చరికగా ఓ జోక్ చెప్పేవారు. అదేమిటంటే " ఓ సభలో ఒక ప్రముఖుడు- తన భార్య కూడా సభలో ఉండడంతో రెచ్చిపోయి మరీ ప్రసంగిస్తున్నాడు మైకాసురుడిలా! అది ఎంతకీ ఆగటం లేదు. ఇంతలో ఆయనకు ఓ చీటీ వచ్చింది-భార్య దగ్గర్నుంచి! దాని మీద పెద్ద అక్షరాలతో 'కిస్' అని ఇంగ్లీషు అక్షరాలతో రాసి ఉంది. వెంటనే మంత్రం వేసినట్లుగా రెండో నిమిషంలో తన ప్రసంగాన్ని ముగించాడు మైకాసురుడు. ఆయన పక్కనే కూర్చుని ఉన్న మరో ప్రముఖుడు - ఆ చీటీ చూసి "మీ భార్యకు మీ మీద అంత ప్రేమన్న మాట" అన్నాడు. "అబ్బే...అది ప్రేమ కాదండీ...కిస్ అంటే 'కీపిట్ షార్ట్ స్టుపిడ్ " అని ఆ నాలుగు అక్షరాలలో నన్ను హెచ్చరించింది అని విచారంగా చెప్పాడు. కాబట్టి అలాంటి పరిస్థితి మన వక్తలకు రాకూడదు" అని అందరినీ నవ్వించేవారు జంధ్యాల.

– బి.కె.ఈశ్వర్

తెలుగు భాషకి విస్తృతి చాలా హెచ్చని అందరూ అంగీకరిస్తారు. దానికి ఒక కారణం వర్ణమాల. అందులో అచ్చులు, హల్లులు, ద్విత్వాక్షరాలు చేరి వున్నాయి. ప్రతి అక్షరానికి పలికే తీరు నిర్దేశితమై వుంది. పరుషాలు, సరళాలు, దంత్యాలు, తాలవ్యాలు, ఓష్ఠ్యాలు వగైరా పేర్లతో వుచ్ఛారణని సూచిస్తున్నాయి. కొన్ని భాషలలో రాయడం వేరు, పలకడం వేరుగా వుంటుంది. కొన్నింటిలో అసలు కొన్ని పలుకుబడులే వుండవు. కాని తెలుగు భాషకి సంపూర్ణత వుంది.

సౌలభ్యం కోసం ఆధునిక కాలంలో వర్ణమాలలోని కొన్ని అక్షరాలను కుదించారు. దాని వల్ల భాషకి పెద్దగా ఏర్పడిన నష్టమేమీ లేదు. అరసున్నలు అంతరించి చాలా కాలమైంది. గ్రాంథిక భాషని తేటపరచడానికి నాటి పెద్దలు వుద్యమాలే నడిపారు. భాషామూలాలను భాషా శాస్త్రవేత్తలు, వ్యాకరణ వేత్తలు పరిరక్షిస్తారు. సామాన్యులకోసం అక్షరాలలో వున్న కొన్ని బరువులను తగ్గించారు. భావాలు చెదరకుండా జాగ్రత్తపడ్డారు. వెయ్యేళ్ళక్రితం కూడా ఒకవైపు కావ్యభాష మరో వైపు జన భాష సమానంగా ఆదరణ పొందాయి. మహాకవుల పద్యాలు, జానపదాలు సమాంతరంగా జనం నాల్కలపై నాట్యమాడాయి. సామాన్యజనం వాడుకలోవున్న వ్యవహారిక భాషాపదాలను నాటి కవులు తమ పద్యాలలో పొదిగి రచనలకు కొత్త సొగసులు అద్దారు. ఎక్కడైనా, ఎప్పుడైనా అవసరాన్ని బట్టి భాషలు జీవిస్తాయి. వృద్ధి చెందుతాయి. నేటి సాంకేతిక యుగంలో సంకేత భాషకి వుండే గిరాకీ మరే భాషకీ వుండదు. అవి కొన్నాళ్లకు స్థానికతను సంతరించుకుంటాయి. దేశ భాషలకు చలనం వుండదు.

– సంపాదకుడు

మన సిరి సంపద– ఏరువాక

వచ్చిందో వచ్చిందో ఏరువాక

పల్లె వాకిలి కొచ్చిందో ఏరువాక

చల్లంగ మబ్బులు కరిగీ కరగంగ

గంగమ్మ చూసిందో నేలవంక



–జానపదాలను పాడుకుంటూ వ్యవసాయ పనులకు అరకలతో శ్రీకారం చుడతారు రైతులు. ఏటా జ్యేష్ఠ పూర్ణిమ నాడు (జూన్,20) యీ పర్వదినం వస్తుంది. ఈ తరుణంలో రుతుధర్మాల ప్రకారం తెలుగునేల తొలకరిస్తుంది. అప్పటిదాకా వేసవి ఎండలకు నెర్రలుబారి, గాలిపోసుకున్న నేల తడిసి మెత్తపడుతుంది. వ్యవసాయానికి అదును, దున్నడానికి పదును వస్తాయి. ఆ తరుణంలో నాగలి భుజాన వేసుకుని, దుక్కిటెద్దును వెంట తీసుకుని, నవధాన్యాలను గంపకెత్తుకుని, ఇల్లాలిని వెంటపెట్టుకుని రైతు పొలానికి బయలుదేరతాడు. సేద్యానికి మూలాలైన పశుసంపదని, భూమాతను, వ్యవసాయ పనిముట్లను పూజించడం యీ పూర్ణిమ ప్రాముఖ్యత. తియ్యని పొంగళ్లు పెట్టి, వరుణదేవుడికి, ఇంద్రుడికి, భూమాతకు నివేదిస్తారు. అప్పుడు మంగళవాద్యాలతో పొలానికి తరలి వెళ్తారు. తొలిదుక్కులు దున్నేటప్పుడు ఎద్దుతో జోడీగా కాడిని పడతారు. పశువుల శ్రమశక్తిని గౌరవిస్తారు.

ఏడాది పొడుగునా ఎరువుగా పోగేసిన పశు వ్యర్థాలను, నైపోగులను చేలకు తోలడం ఏరువాకలో ప్రారంభిస్తారు. విద్య ఆర్థిక విషయాలను సంవత్సరారంభం లాగే, ఏరువాకతో వ్యవసాయ సంవత్సరం మొదలవుతుంది. పల్లెల్లో రైతుల వద్ద పనిచేసే పాలేర్లు కమతగాళ్లు వారి ఏడాది గడువులు పూర్తి చేసుకుంటారు. కావాలంటే వేరే ఆసామి కమతంలోకి వెళ్తారు. జీతం పెంపులు వుంటాయి. పూర్వం పల్లె సీమల్లో అనేక వ్యవహారాలకు లావాదేవీలకు ఏరువాక ఒక మజిలీగా వుండేది.

తొలకరించే తరుణంలో సేద్యగాళ్లు కృతజ్ఞతలతో జరిపే యీ వేడుకని "కృషిపూర్ణిమ" "హలపూర్ణిమ" అని కూడా పిలుస్తారు. వేదకాలం నించి యీ ఏరువాక సంప్రదాయం కొనసాగుతోంది. కర్ణాటక ప్రాంతంలో "కారణిపబ్బం" పేరుతో యీ వుత్సవాన్ని జరుపుకుంటారు. విష్ణుపురాణం ఏరువాకని సీతాయజ్ఞంగా అభివర్ణించింది. సీత అంటే నాగేటి చాలు అనికూడా అర్థం. జనకుడు భూ యజ్ఞం చేసే వేళ సీత ఆమెకు లభించిందని ఐతిహ్యం. వేట పురుషుల విద్య అయితే, వ్యవసాయం స్త్రీలు కనిపెట్టిన చదువు. అయితే క్రమేపీ అది పురుషుల చేతిల్లోకి వెళ్లింది. పంట పండడానికి ముఖ్యంగా మూడు అంశాలుండాలి. అవి భూమి, కృషి, చంద్రుడు. భూమిపై వాతావరణం చంద్రుణ్ణిబట్టి మారుతూ వుంటాయి. అందుకే కార్తెలకు అంత ప్రాముఖ్యత వచ్చింది. సమస్త వ్యవసాయ పనులకు కార్తెలను అనుసరిస్తారు. తొలిరోజుల్లో ఇంటి చుట్టూ రకరకాల ధాన్యాలను పండించేవారు. తరువాత వ్యవసాయం వృత్తిగా మారి క్షేత్రాలు విస్తరించినపుడు పురుషుల చేతిల్లోకి వచ్చింది. స్త్రీలు యిప్పటికీ జరుపుకునే నోముల్లో– కందగౌరి, ఉల్లిగౌరి, చిక్కుళ్లగౌరి, గుమ్మడిగౌరి, బచ్చలిగౌరి, రేగులగౌరి, వెలగగౌరి మొదలైన పేర్లున్నాయి. అంటే గౌరిదేవిని సస్యాధిదేవతగా మన స్త్రీలు పూజించేవారు. మనది వ్యవసాయ దేశం. మనకు ఏరువాక గొప్ప పండగే కాదు, తొలిపండగ కూడా.

మన జాతీయాలు



చుక్కెదురు– నాలుగక్షరాల యీ పదం బోలెడు విషయం చెబుతుంది. ఫలానా వారికి పై కోర్టులో చుక్కెదురు. నీటి వివాదంలో సర్కారుకి ఢిల్లీలో చుక్కెదురు. ఐరాసలో బ్రిటన్ కి చుక్కెదురు– ఇలాంటి ప్రయోగాలను పత్రికల్లో, టీవీలో చదువుతూ వుంటాం. వింటుంటాం. వ్యవహారం ఎదురు తిరిగినపుడు, "చుక్కెదురు" అని వ్యక్తీకరిస్తారు.

చాలా శ్రమపడినపుడు "చుక్కలు కనిపించాయి" అనడం కద్దు. వాడు చుక్కలు చూపించాడు. అంటే చాలా కష్టపెట్టాడని అర్థం. వాడా, వాడు పట్టపగలు చుక్కలు చూపిస్తాడు–అంటే మాయమాటలు మాట్లాడతాడని అర్థం. చుక్కపొడిచింది–అంటే పొద్దుని సూచిస్తుంది. చుక్క, చక్కని చుక్క అందమైన యువతికి విశేషణాలు. చుక్క అంటే బొట్టు, బిందువు అని కూడా వుంది. చుక్కని ఇప్పుడు నానార్థాలలో వాడుతున్నారు. చుక్క, చుక్కేసుకోవడం, చుక్కేసుకున్నాడు–ఇవన్నీ మద్యానికి పర్యాయ పదాలైనాయి. రేచుక్క, పగటి చుక్క వేర్వేరు అర్థాలలో వాడుతున్నాం. అయితే, చుక్కెదురులో చుక్క అంటే నక్షత్రం. ఏదైనా ముఖ్యమైన పనులకు వెళ్ళేటప్పుడు వారి జన్మనక్షత్రాలను బట్టి ముహూర్తం నిర్ణయించుకుంటారు. ఆ పని సక్రమంగా కలిసిరానప్పుడు, ఆ నక్షత్రం ఎదురుకొట్టిందని, చుక్కెదురైందని వాడుకలోకి వచ్చింది.

* * *

ఈదాదు కోదాదు: ఒకరు ఓ పని సులువంటే కాదు బలువని (కష్టమని) మరొకరనడం. వీడు ఈదాదంటే

వాడు కోదాటంటాడు. ఎట్టా పొసుగుతుంది–ఇలా వాడతారు.

చెరువులో పశులకాపరి పిల్లలు యీదుతూ వుంటారు. కొందరు పశువులపై ఎక్కి నీళ్ల లోతులకి వెళు తుంటారు. అలా గోద (పశువు) మీదెక్కి ఆడుతూ వుంటారు. కాబట్టి గోదాడ, కోదాడ అయింది. "గోద" అంటే ఆటస్థలం, తాలింఖానా అని అర్థం. ఆరుబయట ఆడే ఆట గోదాట, గోదాడు, కోదాడు గా పరిణమించింది. ఈదు అంటే చలిగాలి. చలిలో ఆడడం ఈదాట అయింది. తెలుగు నిఘంటుకారులు ఈదాడు కోదాడు రెండు రకాల చెట్లని చెప్పారు. వివరణ యివ్వలేదు. ఈదాడు అంటే ఈతచెట్టు. హింతాళమంటారు సంస్కృతంలో కోదాండంటే తాటి చెట్టు. రెండు చెట్ల నుంచీ కల్లుతీస్తారు. బహుశా యీ వాడుక కల్లు రకాల లోంచి కూడా వచ్చి వుండచ్చు.

చామకూర వేంకటకవి విజయవిలాసంలో–

మీదన్ వియోగ సాగర

మీదన్ గలవా? లతాంగి యేమెఱుగ వయో

"యీదా" దన్నను మదనుడు

"కోదా" దనువాడు బిగువు కొనసాగునొకో.

అర్జునుడు విరహతప్తయైన సుభద్రను వియోగము సైపగలవాయని అడిగినట్టు కవి చిత్రీకరించాడు. ఇకపై ఎడబాటన్న సముద్రాన్ని యీదగలవా! మదునుడు గెంతు లేయిస్తాడు(కోదాడనువాడు) నీ బింకము సాగదు సుమాబి అని హెచ్చరించాడు. ఇక్కడ ఈత, తాడి కావు. ఈదడం, గెంతడం అనే భావంలోనే ఆ మాటల్ని అందంగా పొదిగాడు కవి.

మన పురాణాలలో దివ్యసభలు



మనకు బాగా పరిచయమైన సభ మయసభ. మహాభారతంలో సభాపర్వం ముఖ్యమైంది. ఇందులో మయుడు నిర్మించి ధర్మరాజుకి యిచ్చిన మయసభాభవన విశేషాలు, పాండవుల రాజసూయయాగం, శిశుపాల జరాసంధుల వధ, మాయాజూదం, పాండవ వనవాసం మొదలైన ఘట్టాలు వుంటాయి.

దివ్యసభలలో మొదటగా ఇంద్రసభ– విశ్వకర్మ ఎంతో శ్రమించి నిర్మించిన యీ సభ సూర్యుడిలా ప్రకాశిస్తూ వుంటుంది. దాని పొడవు వందన్నర ఆమడలు, వెడల్పు వంద ఆమడలు. దాని ఎత్తు అయిదు ఆమడలు. ఈ దివ్యసభ ఆకాశమార్గంలో కోరిన ఎత్తులో, కావల్సిన వేగంతో సంచరించగలదు. ఆ సభలో వార్థక్యం లేదు. శోకం లేదు. అలసట లేదు. భయం లేదు. అశుభం లేదు. ఆ మహాసభలో ఎన్నో దివ్య భవనాలున్నాయి. నందన వనాలు, దివ్య వృక్షాలున్నాయి. ఆ సభలో మహోన్నతమైన ఆసనం మీద దేవేంద్రుడు ఆసీనుడవుతాడు. పక్కన శచీదేవి కూచుంటుంది. సిద్ధులూ సాధ్యులూ దేవరుషులు, దేవమునులు సభామండపంలో కొలువు తీరతారు. సుందరులైన గంధర్వులు గానం చేస్తుండగా, అప్సరసలు నాట్యం చేస్తుంటారు. అప్పుడే విరిసినట్టుండే పద్మాల తోరణాలతో ఇంద్రసభ వైభవంగా వుంటుంది.

యమసభని కూడా విశ్వకర్మే రూపొందించాడు. వంద ఆమడల చదరంలో వుండే యీ సభకామరూపిణి. ఏ రూపం ధరించాలంటే ఆ రూపం ధరించగలదు. అక్కడ అప్రియ మైంది, ప్రతికూలమైంది ఏదీ వుండదు. రుచికరమైన భక్ష్యభోజ్యాలు సదా సిద్ధంగా వుంటాయి. యమసభలో ఎల్లప్పుడూ, అన్ని వైపుల నుంచీ పవిత్రమైన పరిమళం వీస్తూవుంటుంది. ఉగ్రమైన తపస్సు చేసిన వారూ, సత్యవ్రతులూ, శాంతచిత్తులూ, సన్యాసులూ, పుణ్యకర్మలతో పరిశు ద్ధులైన వారూ మాత్రమే యమసభకు వెళతారు.

మరో అద్భుతం వరుణసభ. విశ్వకర్మ యమసభ పరిమాణంలోనే యీ సభను నిర్మించాడు. ఇందులో రత్నాలతో తయారైన వృక్షాలుంటాయి. వివిధ రంగులలో లతలూ పొదలూ కనిపిస్తూవుంటాయి. అందమైన పిట్టలు మధురమధురంగా పాటలు పాడుతుంటాయి. దివ్యమైన వస్త్రాలు నగలు ధరించి వరుణదేవుడు వారుణీదేవితో కొలువు తీరతాడు. లౌ సుకి, తక్షకుడు యింకా అనేకమంది నాగులు అక్కడ ఉపాసిస్తూ వుంటారు. సముద్రాలూ, నదులూ వరుణుణ్ణి సేవిస్తూ వుంటాయి. అంతేకాదు, భూమ్మీది చిన్నా పెద్దా సెలయేళ్లు, నదులు, జలాశయాలు, సరోవరాలు, చెరువులు, చెలములు, కోనేళ్లు, నూతులూ, నేలబావులు యింకా దిక్కులు, భూచరాలు, జలచరాలు, కొండలు వరుణదేవుని భజిస్తూ కనిపిస్తాయి.

మరో మహత్తరమైన దివ్యసభ కుబేరసభ. వంద ఆమడల పొడవు, డెభై ఆమడల వెడల్పుతో, తెల్లగా స్వచ్ఛంగా వెలిగిపోతూ వుంటుంది. కుబేరుడు గాఢ తపస్సు చేసి ఆ సభను పొందాడు. కైలాస శిఖరంలా ఆకాశం అంటుతూ ప్రకాశిస్తుంటుంది. రత్నఖచిత బంగారు భవనాలతో ధగధగ లాడుతూ వుంటుంది. ఆ సభలో దివ్య సింహాసనం మీద రత్న కుండలాలతో కుబేరుడు వెలిగిపోతూ కనిపిస్తాడు. మిశ్రకేశి, రంభ, చిత్రసేన, శుచిస్మిత, చారుసేన, ఘృతాచి, మేనక, పుంజికస్థల, విశ్వాచి, సహజన్య, ప్రమ్లోచ, ఊర్వశి, ఇర, వర్గ, సౌరభేయి, సమీచి, బుద్బుద, లత మొదలైన అప్సరసలు తమ నృత్యకౌశలం ప్రదర్శించి కుబేరుణ్ణి వినోదింపచేస్తుంటారు. కుబేరుసభ ఆకాశ మార్గాన సంచరిస్తూ వుంటుంది.

బ్రహ్మసభ యిలా వుంటుందని చెప్పడం ఎవ్వరితరం కాదు. బ్రహ్మదేవుడి మనస్సంకల్పంతో రూపుదిద్దుకుంది. ఆ సభను దర్శించడం కష్టసాధ్యం. బ్రహ్మసభ క్షణ క్షణం తన రూపం స్వభావం మార్చుకుంటూ వుంటుంది. బ్రహ్మ దేవమాయ ద్వారా ఆసభలో లోకసృష్టి చేస్తూ వుంటాడు. ప్రజాపతులు ఆయనను కొలుస్తూ వుంటారు. బ్రహ్మసభ సకల భోగాలకు, సకల సౌఖ్యాలకు, సకల సంపదలకూ నిలయంగా వుంటుంది. ఇతర లోకాలలో యిలాంటి గొప్ప గొప్ప సభలున్నా నరలోకంలో విశిష్టమైంది మయసభే.

ఈ సభల్లో సత్యమెంతో తెలియదు. ఊహే అనుకున్నా అది గొప్ప ఊహ! కాని సాంకేతిక యుగంలో ఎన్నో వూహకందని విచిత్రాలను చూస్తున్నాం. అతిపెద్ద విమానాలు నేడు ఈతకొలనులతో, వంటశాలతో, సమస్త సదుపాయాలతో ఆకాశవీధిలో విహరిస్తున్నాయి. అపర కుబేరులు నివాస భవనాల గురించి ఎన్నో విశేషాలు వింటున్నాం. సమస్త సేవలకు మర మనుషులు వచ్చారు. చలిని వేడిని నియంత్రించే వ్యవస్థ రానే వచ్చింది. రేపు వచ్చే నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో, యీ దివ్య సభలకు సాటిగా ఒక ప్రాంగణం రాగల అవకాశం వుంది.

పొడుపు – విడుపు

హరించి పోతుంది ముత్యం కాదు. సమస్త దేవుళ్లకు వెలుగిస్తుంది కాగడా కాదు.

[illegible]

– శ్రీరమణ

మనవి

చక్కని తెలుగు మాటలు, కమ్మటి పదప్రయోగాలు మీరు కన్నవి విన్నవి–యీ శీర్షిక ద్వారా పదిమందికీ పంచవచ్చు. అది భాషా సేవ అవుతుంది. తెలుగు తల్లి మురిసి దీవిస్తుంది.

– సంపాదకుడు, ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక

కొత్తపుస్తకం

మంత్రలిపిలో దాక్కొన్న కవిమాంత్రికుడు కొనకంచి !



మంత్రలిపి (కవిత్వం) కొనకంచి
వెల: 150/-, పేజీలు: 224, ప్రతులకు: తోపుడుబండి, ఇంకా అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.


కొనకంచి లక్ష్మీ నరసింహారావు కవిత్వానికీ, వచనానికీ కొత్తవాడు కాదు! 'పూర్ణిమ', 'గ్రహణం', 'అశ్రువు', 'చూపులు వాలిన చోటు' లాంటి ఎన్నో కవితాసంపుటాల్ని రచించిన వాడు. పుస్తకానికీ పుస్తకానికీ కొత్త ఆలోచనల్ని ఆవిష్కరిస్తున్న వాడు! మరి ఈ కవితాసంకలనానికి 'మంత్రలిపి' అనే పేరు ఎందుకు పెట్టాడు అనే సందేహం నాకూ వచ్చింది. ఒక అచ్చమైన అస్పష్ట కవి అజంతా కవితా సంకలనం "స్వప్నలిపి"ని గుర్తు చేస్తోందికదూ! పోలికలేమైనా ఉన్నాయా అని చూస్తే పెద్దగా ఏమీ కనిపించవు. కొనకంచి ఒక విస్పష్ట కవిగా మనకి ఈ సంకలనంలో కన్పిస్తాడు!

"పిడికెడు మట్టికూడా లేని చోట, విత్తనం మళ్ళీ మొలకెత్తేందుకు, దశాబ్దాల అర్ధఆత్మహత్యలో నిద్రించటం, ఏంటో నాకు మాత్రమే తెలుసు" అంటూ మనల్ని ఆశ్చర్య పరుస్తాడు, గొప్పలు పోతాడు. ప్రేయసిపై ప్రేమ ఒలకపోస్తూ "పగిలిన ముక్కలన్నీ నువ్వే ఐనప్పుడు, నేను ఏ ముక్కలో మిగిలున్నానో, నా అస్తిత్వం ఏమిటో, ఎంత వెదికినా కానరావటల్లేదు" అంటూ కవితాత్మకంగా వాళ్లిద్దరి మధ్య గల అద్వైతాన్ని గొప్పగా వ్యక్తీకరిస్తాడు కొనకంచి. ప్రేమని అంత గొప్పగా కవిత్వీకరిస్తూనే సామాజిక సమస్యల్ని కూడా అంతే శక్తివంతంగా స్పృశిస్తాడు.

"ఇంటి తలుపు తెరవగానే, డబ్బులేని రోగం పెళ్ళాం రూపంలో మంచి నీళ్ళు తెచ్చి ఇస్తుంది. మాయ-మాయ-మాయ" అంటూ ఈ సమస్యలన్నింటికీ గ్లోబలైజేషన్ కారణమంటూ నిర్ధారిస్తాడు. "అరువుతెచ్చుకున్న గాంధారీ అంధత్వంతో, రాత్రి ఎలాగో గడిపేసి, మళ్ళీ ఉదయాన్నే రోడ్డు ఎక్కితే చాలు.. , నీకు తెలియకుండానే, నిన్ను పొడుచుకు తినేందుకు లిబరలైజేషన్ భూతం వచ్చి నీ మీద వాలుతుంది" అంటూ చురకలు తగిలిస్తాడు. నిజమే కదా! ఈ వ్యవస్థలో మనిషి డబ్బయితే సంపాదించు కొగల్గుతున్నాడు కానీ సామాజిక సాంసారిక సంబంధాలూ సంస్కృతీ కళ్ళముందే ధ్వంసం అవుతున్నామౌనంగానే భరిస్తున్నాడు తప్ప, ఏం చెయ్యలేని అశక్తుడుగా మిగిలిపోతున్నాడు. ఈ అసక్తతని గొప్ప వ్యక్తీకరణతో మన కళ్ళముందు ఆవిష్కరిస్తాడు కొనకంచి. కవిత్వంలో వచనంగా తేలిపోకుండా పచ్చి నిజాల్ని నిక్కచ్చిగా నొక్కి వక్కాణించగలగటం అంత సులభమైన విషయం కాదు. ఈ శక్తిని ఈ సంకలనంలోని చాలా కవితలలో ప్రదర్శించగలిగాడు కొనకంచి. సాహిత్యప్రియులందరూ తప్పక కొని చదువుకోవలసిన కవితా సంకలనం ఇది. ఇంత మంచి కవిత్వాన్ని మనకందించినందుకు కవికి శుభాభినందనలు!

- డాక్టర్ సుమనశ్రీ

అనంతపురం జిల్లా సాహితీమూర్తులు



అనంతపురం జిల్లా సాహితీమూర్తులు జయ-సుమన్, పేజీలు: 124, వెల: రూ 100/- ప్రతులకు: ఇ.జె.నరేష్ కుమార్ (జయసుమన్), 3-774-ఎ, తపోవనం, 3వ క్రాస్, అనంతపురము 515004 .

గత శతాబ్దంలో అనంతపురం జిల్లాకు చెందిన 25 మంది సాహితీమూర్తుల, ఐదుగురు సమాజ, సేవాతత్పరుల జీవిత రచనా విశేషాలను జయసుమన్ సేకరించి గ్రంథ రూపంలో అందించాడు. వీరిలో లబ్ధప్రతిష్ఠులైన చిలుకూరి నారాయణరావు (1889-1951), ఆచార్యం తూమాటి దొణప్పల (1926-1996) రేఖా మాత్రపు పరిచయాలున్నాయి. ప్రముఖ పాత్రికేయులు సాధన పత్రిక సంపాదకులు పప్పూరు రామాచార్యులు (1896-1972) సిరిపి ఆంజనేయులు (1890-1974) ప్రముఖ పాత్రికేయుడు తిరుమల రామచంద్ర (1913-1997), స్వాతంత్ర్య, సమ-రయోధుడు, పాత్రికేయుడు, పెన్నేటి పాట రచయిత విద్వాన్ విశ్వం (1915-1987) వంటి వారి జీవిత కథనాలున్నాయి .


సంగీత సాహిత్యం కళానిధి, విమర్శక చక్రవర్తి, అన్నమాచార్య సంకీర్తనల స్వరకర్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ (1893-1979) లలిత కళాకోవికుడిగా, రాజకీయ నాయకుడిగా ప్రసిద్ధుడైన పైడి లక్ష్మయ్య (1904-1987), బహు భాషాకోవిదులు, బహుగ్రంథ కర్త, సరస్వతీ పుత్ర- పుట్టపర్తి నారాయణాచార్యులు (1914-1990) వంటి ప్రముఖుల గాథలున్నాయి. ప్రముఖ కవి బెళ్లూరి శ్రీనివాసమూర్తి (1910-1981), కడపలో బ్రౌన్ గ్రంథాలయ స్థాపనకు కారకులు, బ్రౌన్ శాస్త్రిగా ప్రసిద్ధులైన జానమద్ది హనుమచ్ఛాస్త్రీ (1925-2014) సర్దేశాయి తిరుమలరావు (1928-1994), హాస్య రచయిత ఆమళ్లదిన్నె గోపీనాథ్ (1933-2007) వంటి ప్రముఖుల జీవిత రచనా విశేషాలున్నాయి.

ఈ గ్రంథంలో సమాజ సేవాతత్పరులు కల్లూరి సుబ్బారావు (1897-1993), ప్రముఖ పారిశ్రామిక వేత్త కాశెంశెట్టి రాధాకృష్ణయ్య (1919-2008) జీవిత సర్వస్వాన్ని పేదల ఉద్ధరణకే అంకితం చేసిన స్పెయిన్ దేశీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ (1920-2010) ఆధ్యాత్మిక ప్రవచనాలతో విద్యా వైద్యం జ్యోతులతో పుట్టపర్తిని ప్రగతిపథంలో నిలిపిన పుట్టపర్తి సాయిబాబా (1926-2011) మానవ సేవే మాధవ సేవగా భావించి హోమియోవైద్య సేవలందించిన డా. జి.వి చలపతి (1927-2005) వంటి వారి జీవిత విశేష కథనాలున్నాయి.

ఈ గ్రంథంలో నాగ సముద్రం వాసుదేవరావు, కల్లూరు అహోబలరావు వంటి 11 మంది అజ్ఞాత రచయితల జీవిత విశేషాలు వర్తమాన రచయితలకెంతో ప్రయోజనాత్మకం. సాహితీమూర్తుల స్వదస్తూరీలను సేకరించి ప్రచురించడం ప్రశంసనీయం. భౌగోళక స్వరూపం వంటి అంశాలతో అనంతపురం విజ్ఞాన సమాచార దర్శినిగా రచయిత రూపొందించాడు. సాహితీ ప్రియులు, చారిత్రిక అభిమానులు ప్రాథమిక సమాచారం కోసం చదువదగిన గ్రంథం అనంతపురం జిల్లా సాహితీమూర్తులు.

- డా. పి.వి. సుబ్బారావు

కాల్‌ఫీల్డ్ తెలుగు మాట్లాడుతున్నాడు



కేచర్ ఇన్ ద రై, రచయిత: జె.డి.శాలింజర్ అనువాదకుడు: ఎన్. టామ్ సాయర్, వెల: పేజీలు: ప్రచురణ: టామ్ సాయర్ బుక్స్

ఈపాటికే కాల్‌ఫీల్డ్ ఖచ్చితంగా తమిళంలోనూ, మలయాళంలోనూ మాట్లాడేసి ఉంటాడు. మనం మట్టుకు, బారోడ్ కూడా కాదు, సినానిమస్ వెర్షన్లతో సరిపుచ్చుకున్నాం (ఏ మాయదారి థెసారస్సో "ఫోనీస్" అనే పదానికి "ఇంబెసైల్ ముండాకొడుకు" అన్న సమానార్థకం చూపెట్టే ఉంటుందని నా అనుమానం). శాలింజర్ నవల 'కేచర్ ఇన్ ద రై' పబ్లిష్ అయిన 66 ఏళ్ళ తర్వాత ఇప్పుడు టామ్ సాయర్ దీన్ని తెలుగులోకి తర్జుమా చేశాడు.

1951లో 'కేచర్ ఇన్ ద రై' పబ్లిష్ అయ్యాక ఈ నవల్లోని 16ఏళ్ళ ప్రధానపాత్ర హోల్డెన్ కాల్‌ఫీల్డ్ ఎందరో టీనేజర్లకు దగ్గరి స్నేహితుడయ్యాడు. చిన్నప్పటి అమాయకత్వానికి, పెద్దల ప్రాపంచిక కాపట్యానికి మధ్య పొసగని పళ్ళచక్రాల ఇరుకునపడి నలిగిపోతున్న వారికి ఈ పుస్తకం ఆసరానిచ్చింది. శాలింజర్ ఈ నవలని రాస్తున్నప్పుడు ఒక మానసిక సంక్షోభంలో ఉన్నాడు. ఈ న్యూయార్క్ యూదు యువకుడి సాఫీ జీవిత గమనాన్ని రెండవ ప్రపంచ యుద్ధానుభవం నిలువరించింది. తిరిగి మునుపటి మార్దవం వైపు వెళ్ళలేని, కప్పిపుచ్చుకుని ముందుకుసాగలేని స్థితిలో ఉన్నాడు. ఈ నవల్లో కూడా హోల్డెన్ కాల్‌ఫీల్డ్, ఆ స్థాయి సంక్షోభంలో కాకపోయినా, అదే సంకటస్థితిలో ఉంటాడు. సరిగా చదవట్లేదని స్కూలు నుంచి వెళ్ళగొట్టేశాక, ఆ వార్తని వెంటనే ఇంట్లో పెద్దోళ్ళ నెత్తిన పడేయలేక, అతను రోజంతా న్యూయార్క్ వీధుల్లో గడపటమే ఈ నవల్లో జరిగే కథ. దాదాపు అలాంటి కథ మధ్యే ఉన్న టామ్ సాయర్ అనే మరో కుర్రాడ్ని ఈ పుస్తకం అక్కునజేర్చుకుంది, అతనీ పుస్తకానువాదాన్ని ఒక సంభాషణలాగా వ్యక్తీకరణలాగా నిర్వహించుకున్నాడు. ఐడియల్‌గా హోల్డెన్ కాల్‌ఫీల్డ్‌ని హోల్డెన్ కాల్‌ఫీల్డే అనువదించుకోవాలి. ఆరకంగా చూస్తే ఈ పుస్తకానువాదం సార్థకం. అసలు మార్క్ ట్వెయిన్ పాత్ర పేరునే పెట్టుకొన్న ఒక మనిషి 'కేచర్ ఇన్ ద రై'ని అనువదించటం మరో చిత్రం. మార్క్ ట్వెయిన్ మరో నవల 'హకల్ బెరీఫిన్' అంటే శాలింజర్ కు చాలా ఇష్టం. కాల్‌ఫీల్డ్ కథ చెప్పే టోన్‌కి హకల్ బెరీఫిన్ పాత్రనే ఆయన ప్రేరణగా తీసుకొన్నాడని కొందరంటారు. ఈ కనెక్షన్ నాకు చిత్రమనిపించింది. ప్రతి అనువాదకుడు ఎంతోకొంత మూలంపై ఇంటర్ప్రిటేషన్‌కు పాల్పడాలి, ముందున్న ఎన్నో దారుల్లో ఏదోవొక దారిని నిర్ణయించుకోవాలి. అనువాదకుడి పని అంచనా మీద సాగుతుంది. మూల రచయితలాగా అతన్ని గత్యంతరం లేని ఒకే మార్గం ముందుకు నడిపించదు, 'లె మో జస్ట్' (ఒక్కగానొక్కమాట) కోసం ఆరాటపడితే బుర్రబద్దలవుతుంది తప్ప దొరికి చావదు. ఈ నవల అనువాదంలో టామ్ సాయర్ ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాడు. అందులో ఒకటి మూలంలో కాల్‌ఫీల్డ్ ఊతపదాల్లా వాడే చాలా మాటల్ని అలాగే ఇంగ్లీషులో ఉంచేయటం. కాల్ ఫీల్డ్ తెలుగులో కూడా "ఫోనీ"లని "ఫోనీస్" అనే అంటాడు. "ఓల్డ్", "గాడ్‌డామ్", "కిల్స్ మీ" లాంటి మాటల్ని యథాతథంగా వాడతాడు. మరో ప్రత్యామ్నాయ మార్గం ఈ మాటల్ని ఇప్పటి తెలుగు కుర్రాళ్ళు వాడే "లింగో"లోకి మార్చటం. అయితే అదెంత నప్పుతుందో అనుమానమే. యువతలో ప్రతీ తరం తనదైన సరదా భాషని తయారు చేసుకుంటుంది. నిజానికి అమెరికాలోనే ఇప్పుడు కాల్‌ఫీల్డ్ వాడే కొన్ని పదాల్ని అదే అర్థంలో వాడే యువత లేదు. వాడితే వాళ్ళని శిలాజాలుగా భావించే అవకాశం కూడా ఉంది. కాబట్టి కాల్‌ఫీల్డ్ మాటతీరును ఇప్పటి తెలుగు కుర్రాళ్ళ భాషలోకి మార్చినా అదెంత కాలం చెలామణీలో ఉంటుందో తెలీదు. ఒక కాలం చెల్లిన భాషని మరో కాలం చెల్లిపోబోయే భాషలోకి అనువదించాలన్న నిర్ణయాన్ని తీసుకోకుండా టామ్ సాయర్ మంచి పని చేశాడు. ఒరిజినల్కి ఎంతో దగ్గరగా, అందులో ఏ ఒక్క వాక్యాన్నీ వదలకుండా, తెలుగు నుడికారపు రుబ్బురోట్లో పడేసి వాటిని వంకర్లు తిప్పకుండా అనువదించాడు. తద్వారా తన అనువాదాన్ని మూలానికి ఒక మెట్టు కింద దాకా తీసుకుపోగలిగాడు. ఇది ఎంతో కష్టమైన విన్యాసం. టామ్‌కి మనం థాంక్స్ చెప్పుకోవాలి.

– మెహెర్


స్వీకారం




కథానిక-పాఠాలు
అరసం సాహిత్య పాఠశాల
వెల : రూ.100/-
పేజీలు : 182
ప్రతులకు :
విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచీలు, నవచేతన బుక్ హౌస్ బ్రాంచీలు



నా జీవితంలో 'అమ్మ'
ఎమ్. త్రిమూర్తులు
(ఫో: 7207226633)
వెల : రూ.50/-
పేజీలు : 122
ప్రతులకు : అన్ని పుస్తక కేంద్రాలలో



అమరావతి
నేడు–నాడు–రేపు
వెల : రూ.150/-
పేజీలు : 176
ప్రతులకు : దాసరి ఆళ్వారస్వామి(జర్నలిస్టు), కుందేరు, (వయా)ఆకునూరు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా-521 245, ఫోన్: 9393818199



మనోధర్మం
(కథల సంపుటి)
ఇందూ రమణ
వెల : రూ.180/-
పేజీలు : 238
ప్రతులకు :
విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలలో

శ్రీరమణీయం

నీలాటి రేవులో రుషి పత్నుల ముచ్చట్లు

నీలాటి రేవు రుషి పత్నులకైనా, మునికాంతులకైనా మంచి ఆట విడుపు. కుటీరాలు శుభ్రం చేసి, తొలి సంజెలో పతిదేవుళ్ల పూజాదికాలకు సమస్తం సమకూర్చి, ఖాళీ కడవలతో రేవుకి వస్తారు. అందరూ ఆ పొద్దుకే అక్కడ చేరతారు. ఎవరికి తోచిన రేవులో వాళ్లు, వారి వారి హితవరులతో కూడి ఆ మాట యీ మాట మాట్లాడుకుంటారు. కష్టం సుఖం వెళ్లబోసుకుంటారు. అలాంటి వూహకిది అక్షర రూపం–

"ఏవిటొదినా నిన్న సాయంత్రం మీ వీధంతా సందడి సందడిగా వుంది. ఏవిటో విశేషం...?"

"ఆс ఏముంది. రాజుగారి పల్లకీ వచ్చింది. ఇంకేముంది పిల్లలందరికీ ఆట కదా"

"పల్లకీ ఏమన్నా విశేషం తెచ్చిందా ఏమిటి?"

"అయ్యోరామ, అంత అదృష్టం కూడానా...మేడి, రావి సమిధలు పట్టు తాళ్లతో కట్టి, సభక్తికంగా పల్లకీలో పంపారు. దానికి ఆరుగురు బోయీలు, ఇద్దరు రక్షకులూను..."

"ఏవిటోలే...మన వారిదంతా బోడిగొప్పు...మాటి మాటికీ మేం సర్వసంగపరిత్యాగులం, నహి నహి అంటూ పటాటోపం వెళ్లబోస్తారాయె. ఆ తరాజులు సత్యవాక్కులుగా పరిగణించి యిలాంటి పనికిమాలినవన్నీ పల్లకీల్లో పంపిస్తారు."

"బాగా చెప్పావ్ వదినా. ఆ మధ్య రాజుగారు అంత లావు యజ్ఞం చేశారా. నలభై రోజులపాటు మీ అన్నయ్య యజ్ఞకుండం దగ్గరే పగలూ...రాత్రి..."

"అబ్బో...సెగ...పొగ..."

"కాదుమరీ...పూర్ణాహుతి పూర్తయే సరికి యీయన మోహం మసిపూసిన మారేడుకాయ అయింది. తిరిగి పాతరూపు వచ్చేసరికి నా తలప్రాణం తోకకి వచ్చింది..."

"బాధ దేనికిలే వదినా, ఇహంలో లేకపోయినా పరంలో అన్నీ సుఖాలే మనకి..."


"అయ్యో రామ, అందులో మాత్రం మనకేమున్నాయి. రంభలు ఊర్వశులు ఆ యొక్క పురుషపుంగవులకే కదా. ఇంతే... ఇహాన పరాన మన బతుకులిలా వెళ్లిపోవల్సిందే..."

"ఏవిటి వదినా మరదళ్లు సరసాలాడుకుంటున్నారు. మేము వినకూడదు కాబోసు" అంటూ మూడో కాంత ముచ్చట్లలో చేరింది.

"సరసాలేముంటాయి, అన్నీ విరసాలే..."

"బాగా చెప్పావ్ పిన్నీ. పేరుకి మాత్రం అంతా సర్వసంగ పరిత్యాగులు. ముని పల్లెలో ఎక్కడ చూసినా చూలింతలు, బాలింతలు, వుయ్యాలలు...ఏ అంగానికి స్వస్తిచెప్పి పరిత్యాగులయ్యారో ఆదేవుడికే తెలియాలి. (అందరూ ఒక్కసారి చుట్టూచూసి, ఆనక నవ్వుకుందురు)

"అమ్మలక్కలు హాయిగా నవ్వుతున్నారు. నాకేనా నవ్వుకి కరువు" అంటూ మరో మునికాంత రేవు మారి దగ్గరగా వచ్చింది.



నీళ్ల లోపలికి వెళుతూ, అక్కడి తామరాకులను, పూలను తెచ్చే వుత్సాహంలో వున్న మునిబాలకులను, రుషిబాలికలను వారు మందలించారు. ఒడ్డుకి రమ్మని అచ్చతెలుగులో హెచ్చరించారు.

"ఏమిటో నమ్మా, వీడికి వుపనయనమై మూడేళ్లయింది. ప్రవర చెప్పుకోవడం రాదు, ఎట్లా బతుకుతాడో ఏమో..." అని ఒక తల్లి నిట్టూర్చింది.

"ఏం పర్వాలేదు. వాని జాతకం ఎట్లావుందో ఎవరు చూశారు?"

"అది నిజం పిన్నీ. నా రోజుల్లో నాకో మంచి సమ్మంధం వస్తే కాదన్నారు. కోట గుర్రపుశాలలో జీవాలకు గుగ్గిళ్లు వేసేవాడు. పైరాబడి, పలుకుబడీను...అంటూ నా తల్లిగారు ముచ్చట పడ్డారు. నాజాతకం.... పదహారు పన్నాలూ చదివేశాడని యిదిగో యీ జటాయ్ ని తెచ్చి కట్టారు..."

'ఒక్క క్షణం అంతా నిశ్శబ్దం ఆవరించింది.

"దీనికేంగాని, ఆమధ్య ఘనాపాటీ గారింట్లో పుటాలుపెట్టి ఇప్పపూల కషాయం కాస్తున్నాడని మునిపల్లె యవత్తూ గుప్పుమంది...తర్వాత ఏమైందో పాపం..." అది కషాయం కాదు, (లోగొంతుకలో) సారాయం..."

"ఆс చూశాంలే...వూరికే అనుకోడమే గాని అదేం పెద్ద విశేషంగా వుండదంటారు మీ బాబాయి"

"లోకో భిన్న రుచి. పోనిద్దూ. మొన్న ఏకాదశినాడు అబ్బిగాడు కందమూలాలు తెచ్చాడు. వండి వారిస్తే అమృతతుల్యం అన్నారు. ఏదో కొత్తరకాలు కలిశాయి. దాంతో రుచిపక్వమైంది. నాకేం తెల్సు అవి పుట్టగొడుగులుట. ఒకానొక మాంస విశేషణమట. నేలనపండునట!"

"మరేం చేశారు అయితే..."

"ఏం చేస్తాం తిన్నాం. శేషాలుంటే పిల్లలు రాత్రికి కూడా తిన్నారు. దానికి ప్రాయశ్చిత్తం వుందిలేయని భరోసా యిచ్చారీయన. వారేం చెబితే అదే కదా నాకు వేదం..."

"ఔనౌను ...ఇంతకీ విరుడుడేమిటో...?"

"తెల్లార్లూ తాటాకు గ్రంథాలు కుళ్లపొడిచారు. తీరా తెల్లారుజామున చెరకసంహితలో వుంది, మూడు గెడల చెరకురసం తాగద్దన్నారు–పుచ్చుకోమన్నారని చెప్పి బరువు దించారు"

"తాళ పత్రాలు చదవడం రావాలేగాని, అన్నిటికీ వుపాయాలుంటాయ్ తల్లీ."

"అందరు మనమే కాబట్టి మీకో ముక్క చెప్పాలి. అమావాశ్య రోజున జాతరలో అభావం జరిగిందంట...."

"ఏమిటో.."

"చింతచెట్టు వీధిలో చిన్న దీక్షితులు కోయపిల్ల కొంగట్టుకున్నాట్ట...కానిపని చేసి కలశారాధనంటే సహిస్తారా.. దేహశుద్ధి చేశారట..."

"హవ్వ..హవ్వ...'

'ఆఖరికి కాళ్లా వేళ్లా పడితే, సిగతరిగి వదిలేశారట"

"అదా సంగతి! ఏదో పైత్యప్రకోపంతో అవస్థపడుతున్నాడనీ, అందుమీద శిరోముండనం గావించి, నిమ్మకాయలంటుతున్నామనీ చెబుతున్నారుగా..."

"ఆс పైత్య ప్రకోపమే. దీక్షితులు పెద్దాయన బావ మరిది కాబట్టి చెల్లిపోయింది. కమ్ముకున్నారు...."

'అయినా మనకేల...పోనిద్దురూ!"

"కిందటి మాసంలో రాజావారి వృద్ధమాత కాలం చేసినపుడు మీకేం పంపారు?"

"తాటాకుగొడుగు, పాంకోళ్లు, తోటకూడకాడలూ...మీకేమి వచ్చాయో...?"

"రెండు గంధపు చెక్కలు, ఒకసాన..."

"మా కుటీరానికి అన్నగారడిగారని జింక చర్మం జమ చేశారు. రాజులింతే...మాంసాలు వారు భక్షించి జింక చర్మాలు శ్రోత్రీయులకు కానుకలుగా సమర్పించి పాపపరిహారం చేసుకుంటారు. ఒకసారి పులిగోళ్లు కావాలని అడిగా. మన రాజావారికి అంత దృశ్యం లేదు. జింకలు లేళ్లు, దుప్పులు...వాటిని కూడా చెట్లకు బంధించి, రాజుగారి ముచ్చట తీరుస్తామని దండనాయకుడు తేటపరిచాడు."

"అయినా, మనకేలపోనిద్దురూ..."

"ఇక బయలుదేరదాం...యిప్పటికే పరిత్యాగులు అగ్గిమీద గుగ్గిలాలు అవుతూ వుంటారు...."

"బాగా చెప్పావ్. భోగాలకు కరువు గాని సంభోగాలకు కొరత లేదు" – శివశివాయనుచు నీరు పుక్కలించి వుమియును.

– శ్రీరమణ

అన్ని వేళలా... అన్ని చోట్లా తానై...



విశాఖలో జరిగిన అంతర్జాతీయ నౌకాదళ ప్రదర్శనలో...



అమరావతి శంకుస్థాపనలో



విశాఖలో జాతీయ ప్రొ కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమంలో



నీరు ప్రగతి కార్యక్రమంలో తానూ ఓ చేయి కలిపి..



క్యాంపు కార్యాలయంలో సాయం కోరి వచ్చిన వారితో..



జన చైతన్య యాత్ర సందర్భంగా ప్రసంగం



వెలగపూడిలో సచివాలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ...

Regd. No.HD - 962/2015-17
Published on 01-06-2016

ఆంధ్రప్రదేశ్

RNI No. 10926/1957
Posting: 4th & 5th





MOHAN PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 533101.
ఫోన్ : 0883 - 2462565
e-mail : mohanpublications@gmail.com

మావద్ద లభించు గ్రంథములు



వ్రత కథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ. 10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీవ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీవ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీకుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీవ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00
28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00

31. లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32. శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33. శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34. కాలభైరవ నిత్యపూజ	10-00
35. శివపూజ	10-00
36. వీరభద్ర పూజ	10-00
37. ఆంజనేయ నిత్యపూజ	10-00
38. నాగేంద్ర స్వామి పూజ	10-00
39. సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40. రామదేవుని కథ	10-00
41. శివదేవుని కథ	10-00
42. లక్ష్మీనరసింహపూజ	10-00
43. వేంకటేశ్వరపూజ	10-00
44. బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45. సూర్య నిత్యపూజ	10-00
46. నవగ్రహ నిత్యపూజ	10-00
47. రుక్మిణీ కల్యాణం	25-00
48. ఉమామహేశ్వర వ్రతం	36-00
49. శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50. 16 సోమవారముల వ్రతము	25-00
51. పార్వతీకల్యాణం	25-00
52. సహస్రకమలవర్తి వ్రతము	25-00
53. పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54. అష్టనాగపూజ	36-00
55. పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56. ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57. ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58. ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59. ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60. హనుమద్ వ్రతం	36-00
61. పంచాయతన పూజ	63-00
62. 28 వ్రతములు	120-00
63. కలశపూజలు (9ఒకేసారి)	150-00
64. కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65. హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66. గోమాత	40-00



స్తోత్రాలు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00
30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00

36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00
65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00



శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00
24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00



జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72.00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	45.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	30.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	30.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	30.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00
25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00

41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00
60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00

81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరారత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోష్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
95.	శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96.	రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97.	ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98.	ముహూర్తమార్తాండం	63-00
99.	లఘుజాతకం	63-00
100.	జాతకాలంకారము	63-00
101.	మేషలగ్న ఫలితములు	99-00
102.	వృషభ లగ్న ఫలితములు	99-00
103.	మిధున లగ్న ఫలితములు	99-00
104.	కర్కాటక లగ్న ఫలితములు	99-00
105.	సింహలగ్న ఫలితములు	99-00
106.	కన్యలగ్న ఫలితములు	99-00
107.	తుల లగ్న ఫలితములు	99-00
108.	వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109.	ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110.	మకర లగ్న ఫలితములు	99-00
111.	కుంభ లగ్న ఫలితములు	99-00
112.	మీన లగ్న ఫలితములు	99-00
113.	నారద సంహిత	200-00
114.	పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115.	తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116.	సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117.	రాహు కేతువుల యోగము	99-00
118.	ఛాయాగ్రహములు	99-00
119.	జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00
129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00



వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00
5. గృహవాస్తు చిట్కాలు	63-00
6. వాస్తు పూజ	63-00
7. వాస్తు సూత్రములు	63-00
8. వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9. గృహవాస్తు వర్గులు	99-00
10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13. ఆధునిక గృహవాస్తు	99-00
14. శుభవాస్తు	270-00
15. వాస్తుయంత్ర రత్నావళి	120-00
16. వాస్తుశాస్త్రం	120-00
17. హౌస్ ప్లాన్స్	63-00
18. గృహనిర్మాణ వాస్తు	63-00
19. వాస్తు రెమెడీస్	63-00
20. గృహవాస్తు దర్పణం	63-00
21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22. వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23. వాస్తుశిరోమణి ,,	120-00
24. వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25. పంచవాస్తు పారిజాతం ,,	120-00
26. వాస్తుడిండిమమ్ ,,	63-00
27. వాస్తుదుందిభి ,,	120-00
28. విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29. కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30. జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32. వాస్తు జ్యోతి	63-00
33. మన ఇల్లు-మనవాస్తు	99-00
34. వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35. వాస్తు దర్పణం	120-00



మంత్రశాస్త్రాలు



1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00
4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00

36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00



గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00

14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00
16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00
51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00

54. దేవుళ్ళు డాట్ కామ్		99-00
55. గణపతిభాష్యం		99-00
56. యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి		99-00
57. నవయోగులు		99-00
58. ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు		99-00
59. సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)		99-00
60. సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)		216-00
61. సకలదేవతా సహస్రనామములు		99-00
62. ఆధ్యాత్మిక సూక్తి నిధి		99-00
63. బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు		99-00
64. సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు		99-00
65. శ్రీ లక్ష్మీసన్నిధి		99-00
66. శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం		99-00
67. మార్షల్‌ఆర్ట్స (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)		99-00
68. మ్యాజిక్‌గైడ్		99-00
69. చదరంగం		99-00
70. పంచముఖ హనుమత్ వైభవం		63-00
71. గరుడపురాణం		40-00
72. మాఘపురాణం		36-00
73. శివపురాణం		36-00
74. వైశాఖపురాణం		36-00
75. కార్తీక పురాణం		36-00
76. కార్తీక పురాణం (చిన్నది)		25-00
77. సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ		63-00
78. పెద్దబాలశిక్ష		50-00
79. గాయత్రీ మహిమ		36-00
80. వృక్షదేవతలు		63-00
81. యాజుష స్మార్త సంస్కార చంద్రిక		200-00
82. సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్		150-00
83. చతుర్వేదములు		120-00
84. నవగ్రహారాధన		120-00
85. తాళపత్ర సమాహార గోపురం		120-00
86. మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)		250-00
87. మానవధర్మములు		120-00
88. వేదమంత్ర సంహిత		120-00
89. సహస్రలింగార్చన		120-00
90. శ్రీ శివగీత		120-00
91. ద్వాదశఉపనిషత్తులు		120-00
92. పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93. బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94. బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95. బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00

96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	63-00
97. దక్షిణావృత శంఖములు	63-00
98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	36-00
99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	270-00
100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని	99-00
101. చిలుకూరి బాలాజీచరిత్ర	36-00
102. భగవత్‌స్తుతి	63-00
103. సూర్యోపాసన	36-00
104. కాశీఖండం	250-00
105. దేవీభాగవతం	360-00
106. శ్రీ ఆంజనేయం	216-00
107. ధర్మసందేహాలు	216-00
108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు	250-00
109. రామాయణం	600-00
110. పోతన భాగవతం	900-00
111. శివమంత్రములు	63-00



వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం	36-00
2. మూలికావైద్య చిట్కాలు	36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4. గృహవైద్య రహస్యాలు	36-00
5. గృహవైద్యసారం	36-00
6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7. ప్రకృతివైద్యం	36-00
8. ఆహారం-వైద్యం	99-00
9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10. ఆయుర్వేదమ్	36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13. ఏకమూలికావైద్యం	99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17. ఒబెసిటీ	99-00
18. హెల్త్‌గైడ్	99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20. ఫుడ్‌థెరపి	63-00

21. న్యాచురల్‌థెరపి	99-00
22. సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23. కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24. యోగామంత్ర	63-00
25. యోగా మండే టు సండే	63-00
26. హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27. హెల్త్‌ఫైల్	108-00
28. వస్తుగుణపాఠం	250-00
29. రసాయన వాజీకరణ తంత్రం	150-00
30. వస్తుగుణ మకరందం	400-00
31. నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32. నాటువైద్యం (చిన్నది)	99-00
33. ప్రాణాయామము-యోగ	63-00



అయ్యప్ప - భవానీ రకాలు

1. శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2. శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3. శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4. శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5. హారతిగైకొనుమా	40-00
6. శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7. శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8. శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00
9. శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10. భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11. దేవీలీలామృతం	99-00
12. శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13. దేవీ భక్తిగీతాలు	20-00
14. భవానీదీక్ష P	10-00
15. దేవీ భక్తిమాల F	10-00
16. శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17. అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00



భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00



హిట్ సాంగ్స్



1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00
5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00



స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకములు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు	595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు	
విశ్వకర్మ ప్రకాశము	80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన ..	250-00
నారద సంహిత ..	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము ..	60-00
మయమతము - వచనము ..	80-00
బృహత్సంహిత - వచనము ..	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి	......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)	....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ..	....
వాస్తు విజ్ఞాన చంద్రిక ..	....
మహాదశా పారిజాతం ..	....
వాస్తు నారాయణీయం ..	120-00
యోగావళీఖండం ..	120-00
ముహూర్తసింధువు	150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)	1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)	370-00
నిర్ణయసింధు (2భాగాలు)	590-00
సాయి... ..	45-00
శ్రీ దుర్గానందలహరి ..	200-00
ఆరతిసాయిబాబా ..	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)	500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర	100-00



సుమారు 100 సం॥రాలు నాటి ప్రాచీన ప్రతులు (జిరాక్స్ ప్రింట్)

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00
హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00
వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00

శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్తంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00